ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-10-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 254 పేజీలు: 16 వెల: 6.50

71 మందితో బీహార్ బిజెపి తొలి జాబితా

అమెరికా అధ్యక్షునికి మాజీల ప్రశంసలు

5లో


# విశాఖలో గూగుల్ ఎఐ హాబ్

## 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు

## సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రుల సమక్షంలో ప్రకటించిన గూగుల్

## ఇది గొప్ప చారిత్రక ఒప్పందం: ముఖ్యమంత్రి

## అమెరికా వెలుపల విశాఖలోనే అతిపెద్ద డేటా సెంటర్



గురువారం న్యూఢిల్లీలో గూగుల్‌తో ఒప్పందంలో సిఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్, మంత్రి నారాలోకేష్, గూగుల్ ప్రతినిధులు

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతీ కుటుంబానికి ఏఐని దగ్గర చేసేలా ప్రయత్నిస్తామని సిఎం చంద్రబాబు అన్నారు. ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖలో అడుగుపెడుతోందని తెలిపారు.గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని అభివృద్ధి చేశామని, ప్రస్తుతం విశాఖను కూడా ఐటీ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై అధికారిక ప్రకటన వెలువడింది. విశాఖలో 6 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటును ధ్రువీకరిస్తూ ఇన్వెస్ట్ ఇండియా కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ కూడా అధికారికంగా వెల్లడించింది. ఒక గిగావాట్ సామర్థ్యంతో ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో నిర్మాణంకానుంది. గ్రీన్‌ఎనర్జీ వినియోగంతో గేమ్ ఛేంజర్‌గా నిలవనుంది. మూడు సముద్రపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ల ద్వారా విశాఖలో ఈ కేంద్రం ఏర్పాటు కానుంది. >>2

## కొత్త టెక్నాలజీతో పాఠ్యాంశాలు

### ప్రపంచ వేదికపై విశాఖ గూగుల్ హాబ్ కీలక పాత్ర:మంత్రి లోకేష్

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త టెక్నాలజీలకు అనుగుణంగా ఏపీలో పాఠ్యాంశాలు ఉంటాయని ఎపి మానవ వనరుల మంత్రి నారాలోకేష్ అన్నారు. విశాఖ ఎఐ హాబ్ కేవలం ఆంధ్రప్రదేశ్, గూగుల్‌కే కాదు... యావత్ భారతదేశానికి చరిత్రాత్మకమైంది. గూగుల్ డేటా సెంటర్ గ్రామీణ స్థాయిలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, విస్తృతమైన సేవలను అందించబోతోంది. ఈ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ముందుండి నడిపించడం గర్వకారణంగా భావిస్తున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని తాజ్ మాన్ సింగ్ హోటల్‌లో విశాఖ ఎఐ హాబ్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - గూగుల్ ప్రతినిధి బృందం నడుమ కీలక అవగాహన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. విశాఖపట్నంలో ఏర్పా >>2



## మావోయిస్టు అగ్రనేత మల్లోజుల లొంగుబాటు

### మరో 62 మంది కూడా అదే బాట

### మల్లోజులపై పలు రాష్ట్రాల్లో రూ.10 కోట్ల రివార్డులు

### జనజీవన స్రవంతిలో కలిసే నక్సలైట్లకు పునరావాసం

### చత్తీస్‌గఢ్ డి.సిఎం విజయ్ శర్మ

**హైదరాబాద్/చర్ల, అక్టోబరు 14, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది, గత కొన్ని రోజులుగా పార్టీపై దిక్కార స్వరం వినిపిస్తూ, ఆయుధాలు వీడి లొంగిపోవాలని చెబుతున్న పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, పొలిట్ బ్యూరో సభ్యుడు, పార్టీ మహారాష్ట్ర అధిపతి కూడా అయిన మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనూ, అలియాస్ భూపతి, ఊరఫ్ భరత్ 62 మంది అనుచరులతో కలిసి మంగళవారం నాడు మహారాష్ట్రలోని గడ్చిరోలి పోలీసుల ఎదుట లొంగిపోయారు. మల్లోజుల లొంగిపోతున్నట్లు దాదాపు నెల రోజులుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆయన పెద్ద సంఖ్యలో అనుచరులతో కలిసి లొంగిపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

మావోయిస్టు పార్టీలో 52 ఏళ్లుగా అనేక హోదాల్లో కొనసాగిన 69 ఏళ్ల మల్లోజుల వేణుగోపాల్ రావు ఇంతకు ముందుగా ప్రకటించినట్లుగా తన అనుచరులు 62 మందితో కలిసి గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయారు. మల్లోజుల తన అనుచరులతో కలిసి లొంగిపోతున్నట్లు ముందుగానే పోలీసులకు సమాచారం అందడంతో దానికి అనుగుణంగా పోలీసులు గడ్చిరోలి జిల్లా పోలీసు కార్యా >>2



## భగ్గుమన్న బస్సు

### 20 మంది ప్రయాణికులు సజీవ దహనం

### రాజస్థాన్‌లో తీవ్ర విషాదం

**జైసల్మేర్, అక్టోబరు 14:** రాజస్థాన్‌లో మంగళవారం ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. కదులుతున్న బస్సులో మంటలు చెలరేగాయి. దాంతో 20 మంది ప్రయాణికులు సజీవదహనమయ్యారు. వివరాలిలా ఉన్నాయి. జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్ వెళ్తున్న ప్రైవేటు బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు పిల్లలు, నలుగురు మహిళలు ఉన్నట్లు తెలుస్తున్నది. గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. తీవ్రగాయాలైన వారిని జోధ్‌పూర్‌కు తరలించారు. కదులున్న బస్సులోనే ఒక్కసారిగా పొగలు వచ్చాయి. కొద్ది నిమిషాల్లోనే >>2

## కాకినాడ సెజ్ రైతులకు 2180 ఎకరాలు వెనక్కి

### ఎన్నికల హామీని నిలబెట్టుకున్న డిసిఎం పవన్

### భూముల రిజిస్ట్రేషన్‌కు స్టాంప్ డ్యూటీ, ఫీజుల రద్దు

### రెవెన్యూ శాఖ కీలక ఉత్తర్వులు



**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) పరిధిలోని భూములను తిరిగి రైతులకు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిలబెట్టుకున్నారు. సెజ్ పరిధిలోని 2,180 ఎకరాల భూములకు స్టాంప్, రిజిస్ట్రేషన్ డ్యూటీలను మినహాయించి తిరిగి రైతులకు రిజిస్ట్రేషన్ చేసేలా నిర్ణయం తీసుకుంది కూటమి ప్రభుత్వం.పవన్ కల్యాణ్ చొరవ తీసుకొని ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించారు. దీంతో కాకినాడ తీరంలోని తొండంగి, ఉప్పాడ కొత్తపల్లి మండలాల పరిధిలో సుమారు 1,551 మంది రైతులకు మేలు జరుగనుంది. అయితే, సిఎం చంద్రబాబు నాయుడుతో ఈ విషయంపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా చర్చించారు. ఈ క్రమంలో రిజిస్ట్రేషన్ రుసుములు, స్టాంప్ డ్యూటీ మినహాయింపునిస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు సిఎం చంద్రబాబు. దీంతో డి.సిఎం పవన్ కల్యాణ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన కీలక హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చింది. కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) పరిధిలోని భూముల సమస్యకు పరిష్కారం చూపుతూ, రైతుల పక్షాన నిలుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. సెజ్ కోసం సేకరించిన 2,180ఎకరాలభూమిని తిరిగి రైతులకే అప్పగించాలని ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.గత సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో పిఠాపురం నుంచి పోటీ చేసిన పవన్ కల్యాణ్, కాకినాడ సెజ్ రైతుల సమస్యను పరిష్కరిస్తానని బలంగా హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం జీవో జారీ చేసినా, క్షేత్రస్థాయిలో భూములు రైతులకు రిజిస్ట్రేషన్ కాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పవన్ దృష్టికి తీసుకువచ్చారు. పిల్లల చదువులు, పెళ్లిళ్ల వంటి అవసరాలకు కూడా భూమిని వాడుకోలేకపోతున్నామని రైతులు ఆయన వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన పవన్, తాను అధికారంలోకి రాగానే ఈ సమస్యను పరిష్కరిస్తానని మాట ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన చొరవతో ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆమోదంతో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఈ వ్యవహారంపై దృష్టి సారించారు. ఫలితంగా, కాకినాడ సెజ్ పరిధిలోని 2,180 ఎకరాల భూములను తిరిగి రైతులకు అప్పగించాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాలు ఇచ్చారు. ఈ భూములను రైతుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసేందుకు ఎలాంటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుములు వసూలు చేయవద్దని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో కాకినాడ తీరంలోని తొండంగి, ఉప్పాడ కొత్తపల్లి మండలాలకు చెందిన సుమారు 1,551 మంది రైతులకు భారీ ఊరట లభించనుంది. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ స్పందిస్తూ, తన ఎన్నికల హామీ పట్ల సానుకూలంగా స్పందించి, రైతుల పక్షాన నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## మిథున్ రెడ్డి నివాసంలో సిట్ సోదాలు

### పలు కీలక పత్రాలు స్వాధీనం

**తిరుపతిరూరల్, అక్టోబరు14 ప్రభాతవార్త:** రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి నివాసంలో మంగళవారం సిట్ అధికారులు నిర్వహించిన సోదాలు ముగిశాయి. లిక్కర్ స్కాం కేసు విచారణలో భాగంగా తిరుపతిలోని మిథున్‌రెడ్డి నివాసంలో సిట్ అధికారులు సోదాలు చేపట్టినట్లు సమాచారం. ఇంట్లో వున్న మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సిట్ అధికారులు కొన్ని ముఖ్యమైన ప్రశ్నలు అడిగి, వివరణ కోరినట్లు విశ్వసనీయ సమాచారం. సోదాలు అనంతరం సిట్ అధికారులు పలు కీలక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఇదే కేసు విచారణలో భాగంగా హైదరాబాద్, బెంగళూరు నగరాలలోని ఎంపి మిథున్‌రెడ్డికి చెందిన నివాసాలు, కార్యాలయాల్లో కూడా సోదాలు చేసి, >>2

## ఐపిఎస్ అధికారి సంజయ్‌కు కోర్టులో చుక్కెదురు

### రెండో సారి బెయిలు పిటీషన్ కొట్టివేత

**విజయవాడ, అక్టోబరు 14,పభాతవార్త ప్రతినిధి:** ఐపిఎస్ అధికారి సంజయ్‌కు ఎసిబి కోర్టులో మరోసారి చుక్కెదురైంది. ఆయన రెండోసారి దాఖలు చేసుకున్నబెయిలు పిటీషన్‌ను సోమవారం విజయవాడలోని ఎసిబి కోర్టు కొట్టేసింది. గత ప్రభుత్వ హయాంలో అగ్నిమాపక శాఖ డిజి,సిఐడి,ఎడిజిగా పనిచేసిన సమయంలో సంజయ్ అక్రమాలకు పాల్పడ్డారన్న కేసులో అభియోగాలు ఎదుర్కొంటూ జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

తొలిసారి దాఖలు చేసుకున్న బెయిలు పిటీషన్‌ను గత నెల 18న కోర్టు తోసిపుచ్చింది. తాజాగా వేసిన బెయిలు పిటీ షన్‌పై గతవారం ఎసిబి కోర్టులో ఇరు పక్షాల >>2

## డిజిపి నిద్రపోతున్నారా?

### రాష్ట్ర పోలీసులపై హైకోర్టు ఆగ్రహం

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర పోలీసులపై హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. పరకామణిలో చోరికేసుకు సంబంధించి గతంలో ఇచ్చిన ఆదేశాలను ఆమలు చేయకపోవడంపై జరిగిన విచారణలో తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తిరుమల పరకాణి నుంచి 72,000 రూపాయల విలువ చేసే 900 అమెరికా డాలర్లు చోరీ అయిన సంగతి తెలిసిందే. దీనిపై గతంలో విచారణ జరిసిన హైకోర్టు తిరుమల వన్ టౌన్ పోలీసులు నమోదు చేసిన కేసు రికార్డులను సీజ్ చేయాలని ఆదేశించింది. అయితే, ఆ ఆదేశాలు అమలు కాకపోవడంతో తాజా విచారణలో ఆగ్రహం వ్యక్తం చేసింది. గత నెల 19న ఆదేశాలు ఇస్తే, ఇప్పటి వరకు ఎందుకు అమలు చేయలేదని నిలదీసింది. సాంకేతిక కారణాలను సాకుగా చూపడాన్ని ఉపేక్షి ంచబోమని చెప్పింది. ఇంత జాప్యమెందుకుని నిలదీసింది.

డిజిపి నిద్రపోతున్నారా అంటూ ప్రశ్నించింది. కోర్టు ఉత్తర్వులను అమలు చేయనప్పుడు పోలీసు శాఖను మూసివేయాలంది. రికార్డులను సీజ్ చేయకపోవడం వల్ల ఇప్పటికే వాటిని తార్మమారు చేసి ఉంటారన్న అనుమానాన్ని వ్యక్తం చేసింది. గత ఆదేశాలకు అనుగుణంగా రికార్డుల సీజ్, టిటిడి బోర్డు తీర్మానాలకు సంబంధించిన రికార్డులను కూడా జప్తు చేయాలని సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్‌ను ఆదేశించింది. వీటిని సీల్డ్ కవర్‌లో పెట్టి హైకోర్టు రిజిస్ట్రార్ ( జ్యుడిషియల్) ద్వారా అందజేయాలని డీజీని ఆదేశించింది. విచారణను ఈ నెల 17కి వాయిదా వేస్తూ జస్టిస్ గన్నమనేని రామకఅష్ణ ప్రసాద్ ఆదేశాలిచ్చారు.

## మరింత వేగంగా ఎఐ ఆవిష్కరణలు

### విశాఖ గూగుల్ హాబ్‌పై ప్రధాని మోడీతో సంస్థ సిఇఒ సుందర్ పిచాయ్

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం...గూగుల్ మధ్య చారిత్రక ఒప్పందం,జరిగింది. ఈ సందర్భంగా టెక్ దిగ్గజం గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్...భారత ప్రధాని నరేంద్రమోడీతో ఫోన్‌లో మాట్లాడారు. తమ కంపెనీ తొలి ఏఐ హాబ్ విశేషాలను ప్రధానితో పంచుకున్నారు. ఈ విషయాన్ని సుంఆదర్ పిచాయ్ తన 'ఎక్స్'పోస్ట్‌లో వెల్లడించారు. 'విశాఖపట్నంలో గూగుల్ తొలి ఏఐ హాబ్‌కు సంబంధించిన ప్రణాళికలను పంచుకునేందుకు ప్రధాని మోడీతో మాట్లాడా...ఈ ఏఐ హాబ్ ఓ కీలక మైలురాయిగా నిలవనుంది.

ఈ హాబ్‌లో గిగావాట్ సామర్థ్యం ఉండే హైపర్ స్కేల్ డేటా సెంటర్, అంతర్జాతీయ సబ్‌సీ గేట్‌వే, భారీ స్థాయిలో ఇంధన మౌలిక సదుపాయాలు ఉండనున్నాయి. ఈ హాబ్‌తో ఆధునాతన సాంతేతికతను భారత్‌లో సంస్థలకు,వినియోగదారులకు అందించనున్నాం. కృతిమ మేథ ఆవిష్కరనలను మరింత వేగవంతం చేస్తాం.'అని సుందర్ పిచాయ్ రాసుకొచ్చారు. ఢిల్లీ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,గూగుల్ మధ్య మంగళవారం ఈ ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్,ఐటీ,కమ్యూనికేషన్‌ల శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్,రాష్ట్ర మంత్రి నారా లోకేష్,గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ రానున్న ఐదేళ్లలో సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. భారత్‌లో ఈ కంపెనీకి ఇదే అతి పెద్ద పెట్టుబడి. ఈ ఒప్పందం సందర్భంగా గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈఓ థామస్ కురియన్ మాట్లాడుతూ...గ్లోబల్ కనెక్టివిటీ హాబ్‌గా విశాఖ మారనుందని తెలిపారు. విశాఖ నుంచి 12 దేశాలతో సబ్‌సీ-కేబుల్ విధానం ద్వారా అనుసంధానం చేస్తామని చెప్పారు.

## మలేసియాలో చిన్నారులను కబళిస్తున్న వింత వైరస్

5లో

## నకిలీ మద్యం కేసు: జోగి రమేష్ పాత్రపై పోలీసు విచారణ



**విజయవాడ, అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపుతున్న నకిలీ మద్యం కేసు మరో మలుపు తిరిగింది. ఈ కేసులో మాజీ మంత్రి, వైఎస్సార్సీ నేత జోగి రమేష్ పాత్రపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ప్రధాన నిందితుడు ఎ1 జనార్దన్ తాజాగా విడుదల చేసిన వీడియోలో,జోగి రమేష్ చెబితేనే నకిలీ మద్యం తయారుచేశానని చెప్పారు. ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ కావడంతో పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుడుజనార్ధన్ ఆఫ్రికా >>2

# పరకామణి చోరీపై విస్తృత దర్యాప్తు



పరకామణిభవనంలో పరిశీలిస్తున్న సిఐడి డిజి

### తిరుమలలో సిఐడి డిజి రవిశంకర్

### లెక్కింపు, భద్రతపై స్వయంగా పరిశీలన

### పోలీసులనుంచి సిడి రికార్డులు, సిసి ఫుటేజ్ స్వాధీనం

**తిరుమల,అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణి లెక్కింపులో 2023వ సంవత్సరంలో జరిగిన చోరీ కేసుకు సంబంధించి నమోదైన ఎఫ్‌ఐఆర్‌పై నిందితుడ్ని అప్పటి పోలీసు అధికారులు, గత పాలకమండలి పెద్దలు తప్పించారనే ఆరోపణలపై హైకోర్టు ఆదేశాలతో సిఐడి అధికారులు పునర్విచారణ మొదలుపెట్టారు. ఈ కేసు పురోగతి జాప్యంపై తాజాగా హైకోర్టు ధర్మాసనం తీవ్ర అసహనం,ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. 2023లో పరకామణిలో చోరీ జరిగిన ఘటనపై నమోదైన కేసుపై తిరుమల వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో సిడి రికార్డులు, ఎఫ్‌ఐఆర్‌ను పరిశీలించారు. అనంతరం వాటిని స్వాధీనం చేసుకున్నారు. 2023 మార్చినెలలో తిరుమల పరాకమణి భవనంలో కరెన్సీనోట్లు, నాణేలు,విదేశీ కరెన్సీ లెక్కింపు సమయంలో అక్కడ విధుల్లో ఉన్న సివి రవికుమార్ 920 డాలర్లు విదేశీ >>2

## హైకోర్టుకు ముగ్గురు జడ్జిల బదలీ

**విజయవాడ,అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తులు బదిలీ అయ్యారు. రాష్ట్రపతి ఆమోదం మేరకు తాజాగా బదిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయి గుజరాత్ హైకోర్టు నుంచి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్, అలహాబాద్ హైకోర్టు నుంచి జస్టిస్ దూండి రమేష్, కలకత్తా హైకోర్టు నుంచి జస్టిస్ సుబేందు సమంత తాజాగా ఏపీ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ??ముగ్గురు జడ్జిలను ఏపీ హైకోర్టుకు బదిలీ చేయాలని గతంలో సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది.

15-10pg2exHMNWJQER.qxd:15-10pg2exHMNWJQER.qxd 1/1/02 6:38 AM Page 1





గురువారం న్యూఢిల్లీలో గూగుల్‌తో ఒప్పందంలో సిఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్, మంత్రి నారాలోకేష్

# భగ్గుమన్న బస్సు

>> బస్సంతా మంటలు వ్యాపించాయి. ఇప్పటి వరకు సమాచారం మేరకు.. జైసల్మేర్‌-జోధ్‌పూర్ హైవేలోని థైయత్ గ్రామం సమీపంలో మధ్యాహ్నం 3.30గంటల ప్రాంతంలో ఈ దుర్ఘ టన జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 57 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు ఎప్పటిలాగే మధ్యాహ్నం మూడు గంటలకు జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్‌కు బయలుదేరింది. దాదాపు 20 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత, బస్సు వెనుక నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. డ్రైవర్, ప్రయాణికులు తేరుకునేలోపే బస్సంతా మంటలు వ్యాపించాయి. బస్సులో చిక్కుకున్న వారంతా కేవలువేశారు. పలువురు ప్రయాణి కులు కిటికీలు పగులగొట్టి బయటపడ్డారు.

చాలామంది లగేజీ అంతా మంటల్లో కాలిపో యింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులంతా అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్, పోలీసు సిబ్బందికి సమాచారం అందిం చారు. అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే, బస్సులో మంటలు వ్యాపించడానికి కారణాలు మాత్రం తెలియరాలేదు. ఈ విషయంపై దర్యాప్తు చేస్తు న్నట్లు పోలీసులు తెలిపారు.



హార్యానా ఐపిఎస్ అధికారి పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను మంగళవారం చండీఘర్‌లో పరామర్శించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# విశాఖలో గూగుల్ ఎఐ హబ్

>> ముంబయికి రెండు రెట్ల సామర్థ్యంతో రూపుదిద్దుకోనుంది. విశాఖలోని మధురవాడ దగ్గర 500 ఎకరాల్లో డేటా సిటీని అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హౌసింగ్ డేటా సెంటర్లు, కృత్రిమ మేధ (ఏఐ) హబ్‌ల ఏర్పాటుకు అందులో చోటు కల్పించనుంది. డీప్ టెక్నాలజీ, బిగ్ డేటా, ఏఐ రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా విస్తృత అవకాశాలున్నాయని భావిస్తున్న ప్రభుత్వం వాటిని అందిపుచ్చుకోవడానికి ఈ డేటా సిటీపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖలో ఐటీ రంగం అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా 2030 నాటికి గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని భారత కరెన్సీలో (రూ.1.33 లక్షల కోట్లు) విశాఖలో పెట్టనుంది. అమెరికా వెలుపల ప్రపంచంలోనే భారీ పెట్టుబడిగా గూగుల్ సంస్థ స్పష్టం చేసింది. గిగావాట్ స్కేల్ కంప్యూటింగ్ సామర్థ్యంతో ఏఐ డేటా హబ్ ను గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయనుంది. గూగుల్ జెమిని ఏఐ, గూగుల్ సెర్చ్, గూగుల్ వర్క్ స్పేస్, యూట్యూబ్, క్లౌడ్, జీమెయిల్ లాంటి సేవలను ఈ హబ్ ద్వారా అందించనుంది. భారత్ దేశంతో పాటు దక్షి ణాసియా దేశాలైన సింగపూర్, మలేసియా సహా ఆస్ట్రేలియా లాంటి దేశాలకు విశాఖ ఏఐ డేటా హబ్ నుంచే గూగుల్ సేవలు అందనున్నాయి. మొత్తంగా విశాఖ నుంచి 12 దేశాలకు కనెక్టివిటీ ఏర్పాటు చేసుకునేలా అవసరమైన మౌలిక సదుపాయాలను గూగుల్ సమకూర్చుకోనుంది. ఇందులో భాగంగా సబ్ సీ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ నిర్మిస్తోంది. రెండు మిలియన్ మైళ్ల కంటే పొడవైన సబ్ సీ కేబుల్ ద్వారా ప్రపంచానికి కనెక్టివిటీ కేంద్రంగా విశాఖ మారనుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గూగుల్ యూజర్లకు మరింత వేగంగా సేవలు అందించేలా ఈ ఏఐ డేటా హబ్ సేవలు అందించనుంది. ఈ క్రమంలో మంగళవారం విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై దిల్లీలో ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్‌తో ఎపి ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా భారత్ ఏఐ శక్తి పేరిట నిర్వహించిన కార్యక్రమంలో సిఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చాం, ప్రస్తుతం విశాఖకు గూగుల్‌ను తీసుకొస్తున్నామని అన్నారు. సాంకేతికతలో కొత్త ఆవిష్కరణలు వస్తున్నాయి. డిజిటల్ కనెక్టివిటీ, డేటా సెంటర్, ఎఐ, రియల్‌టైమ్ డేటా కలెక్షన్లు ముఖ్యమైనవి. సాంకేతికను అందిపుచ్చుకోవడంలో ఎపి ముందు ఉంటుంది. 2047 నాటికి వికసిత్ భారత్ మనందరి లక్ష్యమని వెల్లడించారు. హార్డ్ వర్క్ కాదు, స్మార్ట్ వర్క్ నినాదం తీసుకొచ్చామన్నారు. ఐదేళ్లలో గూగుల్ 15 బిలియన్ డాలర్లు ఖర్చు పెడతామనడం సంతోషదాయకం అని సీఎం అన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ప్రధాని మోదీ కీలకంగా వ్యవహరించారు. ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్ కు ధన్యవాదాలు సీఎం తెలియజేశారు. గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకురావడంలో లోకేష్ ప్రధాన పాత్ర పోషించారన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్ లకు ధన్యవాదాలన్నారు . ఇతర దేశాలతో పోలిస్తే టెక్నాలజీ అందిపుచ్చుకోవటంలో భారత్ ప్రత్యేకం. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలన్నది మా లక్ష్యమన్నారు.

**సీ కేబుల్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తుండటం మంచి పరిణామం: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**

ఈ ప్రాజెక్టు అత్యంత వేగంగా అమల్లోకి రావటం దేశప్రగతిలో అత్యంత కీలకంగా మారుతుందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ విజనరీ నేతలు ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు లాంటి వారి ఆలోచనలు, తీసుకువచ్చిన విధానాలవల్ల ఈప్రాజెక్టు సాకారం అవుతోంద న్నారు. ప్రోగ్రెసివ్ పాలసీలు, నిర్ణయాల్లో డైనమిజం వల్లే ఇదిసాధ్యం అన్నారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి చేరుకోవడానికి ఇలాంటిపోటీ అవసరమన్నారు. ఏపీ కచ్చితంగా సాంకేతికరంగంలో తాను అనుకున్న లక్ష్యాలను సాధిస్తోంద న్నారు. సరైన సమయంలో సరైన నాయకులువస్తే అభివృద్ధి వేగవంతమవు తుంది అని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

**గూగుల్ నిర్ణయానికి ధన్యవాదాలు: కేంద్రమంత్రి అశ్విన్ వైష్ణవ్**

విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని గూగుల్ నిర్ణయానికి ధన్యవాదాలని కేంద్రమంత్రి అశ్విన్ వైష్ణవ్ అన్నారు. దేశంలోని ప్రతీ ఒక్కరి జీవితాలను ఈ నిర్ణయం మారుస్తుందన్నారు. టెక్నాలజీకి ఎక్కువగా ప్రాధాన్య మిచ్చే ఆంధ్రప్రదేశ్‌లాంటి రాష్ట్రాలు దేశ ప్రగతికి కీలకంగా నిలుస్తున్నాయన్నారు. ఎఐ ద్వారా చాలా మంది టెక్ నిపుణుల్లో ఆందోళన ఏర్పడిందన్నారు. కానీ వారి నైపుణ్యాలను పెంచుకోవడం ద్వారా మరిన్ని అవకాశాలు వస్తున్నాయి. డేటా సెంటర్ పాలసీ ద్వారా ఈ తరహా డేటా సెంటర్లు ఏర్పాటు అవుతున్నాయి. వీటితో పాటు సముద్రగర్భ సీ కేబుల్ వ్యవస్థ ద్వారా దక్షి ణాసియా, ఆస్ట్రేలియా లాంటి దేశాలకు విశాఖ కనెక్ట్ అవుతోంది. టెక్నాలజీని అందిపుచ్చుకోవటంలో వివిధ రాష్ట్రాలు కూడా పోటీ పడుతున్నాయి. 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి చేరుకోవడానికి ఇలాంటి పోటీ అవసరమని కేంద్రమంత్రి అశ్విన్ వైష్ణవ్ అన్నారు.

**విశాఖ నుంచి 12 దేశాలతో సబ్ సీకేబుల్ విధానం ద్వారా అనుసంధానం చేస్తాం: గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సిఇఒ థామస్ కురియన్**

గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సిఇఒ గ్లోబల్ కనెక్టివిటీ హబ్‌గా విశాఖ మారనున్నదని గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సిఇఒ థామస్ కురియన్ తెలిపారు. విశాఖ నుంచి 12 దేశాలతో సబ్ సీకేబుల్ విధానం ద్వారా అనుసంధానం చేస్తాం. అమెరికా వెలుపల పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టడం ఇదే తొలిసారి. ఈ డేటా సెంటర్ ద్వారా ప్రపంచస్థాయి ఎఐ నిపుణులు తయారయ్యేందుకు అవకాశం ఉంది. వచ్చే ఐదేళ్లల్లో 15 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులకు అవకాశం ఉంది. భారత్‌కే కాదు, విశాఖ నుంచి వివిధ దేశాలకు కనెక్టివిటీకి అవకాశం ఉంది అని గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సిఇఒ థామస్ కురియన్ అన్నారు.

## కొత్త టెక్నాలజీతో పాఠ్యాంశాలు

>> టుకానున్న ఎఐ హబ్ కేవలం భారతదేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు సేవలు అందించడం మాత్రమే కాదు.. ప్రపంచ వేదికపై భారత్ కీలకపాత్ర పోషించేలా చేస్తుంది, అందుకే యావత్ కేంద్ర, రాష్ట్ర నాయకత్వం ఈ ప్రాజెక్టు కోసం సమష్టిగా కలసి పనిచేసిందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తే ఎంతటి అద్భుతాలు సాధించవచ్చో ఈ ప్రాజెక్టు ద్వారా స్పష్టమవుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుల విజనరీ లీడర్ షిప్, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మార్గదర్శకత్వంలో పనిచేయడం ఆనందంగా ఉంది. సమాచార,ప్రసార శాఖల మంత్రి అశ్వనీ వైష్ణవ్ ఈ ప్రాజెక్ట్ రప్పించడా నికి అద్భుతమైన సహకారం అందించారు. అందరి సమష్టికృషితో భారతదేశం లోనే అత్యుత్తమ ప్రాజెక్ట్ ఆవిష్కృతమైంది. అంతర్జాతీయంగా అధునాతన సాంకేతికతలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మన యువత నైపుణ్యం పెంచుకోవాలి, కృత్రిమ మేధస్సును (ఎఐ)ని స్వీకరించాలి, పాఠ్యాంశాలను పునర్వ్యవస్థీకరించాలి. మన యువతను కొత్త అవకాశాలకు సిద్ధం చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లో మరో ముఖ్యమైన శాఖ రియల్ టైం గవర్నెన్స్. దీనిద్వారా కృత్రిమ మేధస్సు ఆధారిత పద్ధతులను అమలుచేయడం ద్వారా రైతులు, కూలీలు వంటి వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి వినియోగిస్తున్నాం. తద్వారా సమాజంలో వెనుకబడిన వర్గాల వారి ఆదాయం పెంచడమే లక్ష్యం. విజనరీ లీడర్ చంద్రబాబునాయుడు గారి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏదైనా ఒక నిర్ణయం తీసుకుంటే దానిని కచ్చితంగా అమలు చేస్తుంది. మా లక్ష్యాలను అధిగమించేందుకు గూగుల్ మార్గదర్శకత్వం వహించి సహకరించాల్సిందిగా కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్ ఎప్పటి నుంచో అధునాతన సాంకేతికతను ప్రోత్సహిస్తోంది. ఇది ఒక సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## ప్రాణభయంతో దేశం వీడి పారిపోయిన మడగాస్కర్ అధ్యక్షుడు

**అంటానానారివో(మడగాస్కర్), అక్టోబరు 14:** ద్వీప దేశం మడగాస్కర్‌లో రాజకీయ సంక్షోభం తీవ్ర స్థాయికి చేరింది. దేశవ్యాప్తంగా వెల్లువెత్తిన ప్రజా నిరసనలతో ప్రాణభయంతో దేశం విడిచి పారిపోయిన అధ్యక్షుడు ఆండ్రీ రజోలినా, తన అధికారాన్ని కాపాడుకునేందుకు అనవసర చర్యలకు పాల్పడ్డారు. తనపై ప్రవేశపెట్టనున్న అభిశంసన తీర్మానాన్ని అడ్డుకునే లక్ష్యంతో, ఏకంగా జాతీయ అసెంబ్లీని రద్దు చేస్తూ ఈరోజు సోషల్ మీడియా ద్వారా ఒక డిక్రీ జారీ చేశారు. ప్రస్తుతం ఆయన ఆచూకీ ఎవరికీ తెలియదు. దేశంలో శాంతిభద్రతలను పునరుద్ధరించి, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు రజోలినా మరో సోషల్ మీడియా పోస్టులో సమర్థించుకున్నారు. అసెంబ్లీని రద్దు చేస్తూ జారీ చేసిన ఈ డిక్రీ, రేడియో లేదా టెలివిజన్‌లో ప్రసారం అయిన వెంటనే అమల్లోకి వస్తుందని అధ్యక్ష భవనం ఫేస్‌బుక్‌లో పేర్కొంది. అయితే, అధ్యక్షుడి ఈ చర్య చట్టబద్ధం కాదని ప్రతిపక్ష నేత సిటెనీ రాండ్రియానసోలోనియాకో కొట్టిపారేశారు. జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడిని సంప్రదించకుండా తీసుకున్న ఈ నిర్ణయం చెల్లదని ఆయన స్పష్టం చేశారు. సోమవారం రాత్రి సోషల్ మీడియా ద్వారా మాట్లాడిన రజోలినా, తన ప్రాణాలకు ముప్పు ఉండటంతో దేశం విడిచి ఒక సురక్షిత ప్రాంతానికి వెళ్లినట్లు అంగీకరించారు. ఆయన ఆదివారమే ఫ్రాన్స్‌కు చెందిన సైనిక విమానంలో దేశం దాటినట్లు సైనిక వర్గాలు తెలిపాయి. మరోవైపు, దేశంలో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారుతోంది. గతవారం సైన్యంలోని కొన్ని కీలక విభాగాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాయి.

నిరసనకారులపై కాల్పులు జరపాలన్న ఆదేశాలను పాటించబోమని అవి ప్రకటించాయి. తాజాగా, సైన్యంతోపాటు పోలీసు బలగాలుకూడా ఆందోళన కారులకు మద్దతుగా నిలవడం అధ్యక్షుడికి పెద్ద ఎదురుదెబ్బగా మారింది. సెప్టెంబర్ 25న నీరు, విద్యుత్ కోతలకు వ్యతిరేకంగా జెన్‌జీ యువత ప్రారంభించిన ఈనిరసనలు, అనతికాలంలోనే నిరుద్యోగం, పేదరికం, ప్రభుత్వ అవినీతి వంటి అంశాలతో దేశవ్యాప్తంగా విస్తరించాయి. ఈ ఆందో ళనల్లో ఇప్పటివరకు 22 మంది మరణించగా, 100 మందికి పైగా గాయపడినట్లు ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. దేశ సైన్యం, పోలీసులు కూడా ప్రజలపక్షాన నిలవడంతో రజోలినా పాలనకు గడ్డుకాలం మొదలైంది.

# జపాన్‌లో ఉధృతమవుతున్న మరో ఇన్‌ఫ్లుయెంజా!

**టోక్యో, అక్టోబరు 14:** కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఒక పెద్ద సంక్షోభం పొంచి ఉంది. జపాన్ మరో ఇన్‌ఫ్లుయేంజా మహమ్మారిని ప్రకటించింది. వాస్తవానికి ఆ దేశంలో ఫ్లూ కేసుల సంఖ్య అకస్మాత్తుగా పెరిగింది. అందువల్ల ఈ వ్యాధిని ఎదుర్కోవడానికి మొదటి నుండి చర్యలు ప్రకటించారు. జపాన్‌లో 4,000 మందికి పైగా ఆసుపత్రి పాలయ్యారు. చాలా చోట్ల పాఠశాలలు మూసివేశారు. జపాన్‌లో ఫ్లూ రోగులు కొత్త కాదు, కానీ ఈ సంవత్సరం వారు పెరిగే సీజన్ కంటే చాలా ముందుగానే సమస్య తలెత్తింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం సాధారణ వ్యాప్తి అనుకోడాలని లేదని, ఐదు వారాల ముందుగానే వచ్చిందని ఇది ఆసియా అంతటా వైరస్ వ్యాప్తి నమూనాలో మార్పును సూచిస్తుందని హెచ్చరిస్తున్నారు. ముందు జాగ్రత్త చర్యగా వీలైనంత త్వరగా టీకాలు వేయించుకోవాలని ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ పౌరులను కోరింది. ఈ కేసుల ప్రారంభ పెరుగుదల ఆసుపత్రి వ్యవస్థలపై ఒత్తిడిని కలిగిస్తుందని వైద్యులు హెచ్చరించారు. దీనిని కాలానుగుణ ఫ్లూ వ్యాప్తి అని పిలుస్తున్నప్పటికీ, దాని తీవ్రత, సమయం భారతదేశంతో సహా ఇతర దేశాలకు హెచ్చరిక గంటలు లేవనెత్తాయి. ఎందుకంటే శీతాకాలం సమీపిస్తోంది, శ్వాసకోశ సమస్యలు పెరుగుతు న్నాయి.

అధికారులవివరాల ప్రకారం జపాన్‌లోని 47 ప్రిఫెక్చర్లలో 28 చోట్ల కేసుల సంఖ్య పెరిగింది. ముఖ్యంగా టోక్యో, ఒకినావా, కగోషిమాలో మరిన్ని కేసులు కనుగొన్నారు. అక్కడ 130కి పైగా పాఠశాలలు, పిల్లల సంరక్షణ కేంద్రాలు తాత్కాలికంగా మూసివేశారు. వైద్యుల ప్రకారం ఈ సంవత్సరం వ్యాప్తి అనేక కారణాల వల్ల మరింత తీవ్రంగా మారింది. ఇందులో ఫ్లూ వైరస్ విభిన్న జాతి కూడా ఉంది, ఇది మునుపటి కంటే శక్తివంతమైనదని చెబుతారు. అలాగే కోవిడ్19 మహమ్మారి సమయంలో సంవత్సరాల తరబడి తక్కువ సంపర్కం కారణంగా రోగనిరోధక శక్తిలో హెచ్చుతగ్గులు కూడా కేసుల సంఖ్య పెరగడానికి ఒక కారణం. అదనంగా క్రమరహిత వాతావరణం కూడా వైరస్ వ్యాప్తిని పెంచుతోంది. వైద్యులు కూడా దీనికి కారణం ఫ్లూకు వ్యతిరేకంగా టీకాలు వేయడం తగ్గడమేనని ఆపాదించారు. మహమ్మారి తర్వాత చాలా మంది నిర్లక్ష్యంగా మారారు, వార్షిక ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోవడానికి సమయం తీసుకోరు, దీనివల్ల వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది. నిరంతర పర్యవేక్షణ, టీకాలు వేయడం చాలా అవసరం. వృద్ధులు, పిల్లలు, ఇప్పటికే అనారోగ్యంతో ఉన్న వ్యక్తులు టీకాలు వేయించుకోవాలని వైద్యులు పదే పదే విజ్ఞప్తి చేస్తున్నారు

### 130కిపైగా పాఠశాలలు మూసివేత

### టీకాలు వేయించుకోవాలని వైద్య ఆరోగ్యఅధికారుల హెచ్చరిక

# సిట్ సోదాలు

>> పలు కీలక ఆధారాలు, పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. లిక్కర్ స్కాంకు సంబంధించి కీలక ఆధారాలు సేకరణలో భాగంగా సోదాలు చేసినట్లు తెలుస్తోంది. తిరుపతిలో ఎంపి మిథున్‌రెడ్డి ఇంట్లో ఉన్న ఫలంగా సిట్ అధికారులు సోదాలు నిర్వ హించడంపై రాజకీయ వర్గాల్లో చర్చకొనసాగు తుంది. సిట్ అధికారుల సోదాలు నేపథ్యంలో ఎంపి నివాసం వద్ద భారీ బందోబస్త్ భద్రతను కల్పించారు. సోదాలు అనంతరం సిట్ అధికా రులు ఎలాంటి ప్రకటన వెల్లడించలేదు.

## కోర్టులో చుక్కెదురు

>> వాదనలు ముగిసాయి. సంజయ్ అవి నీతికి పాల్పడ్డారని మరిన్ని ఆధారాలు సేకరిం చాల్సిన దృష్ట్యా నిందితుడికి బెయిల్ ఇవ్వొద్దని ప్రాసిక్యూషన్ తరపు న్యాయవాది వాదించారు. ఈ వాదనలను పరిగణలోకి తీసుకుంటూ... బెయిలు పిటీషన్‌ను ఏసీబీ కోర్టు న్యాయాధికారి భాస్కరరావు డిస్మిస్ చేస్తూ తీర్పు వెల్లడించారు.

## పోలీసు విచారణ

>> వెళ్లే ముందు రోజు మాజీ మంత్రి జోగి రమేష్ నివాసానికి వచ్చినట్లు అధికారులకు సమాచారం వచ్చింది. ఈ సమాచారాన్ని ధృవీకరించేందుకు పోలీసులు జోగి రమేష్ ఇంటి పరిసర ప్రాంతాల్లో సిసి టివి పుటేజ్‌లను సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా జోగి నివాసంతో పాటు సమీప ఇళ్లలో ఉన్న సిసి టివి కెమారాల నుంచి పుటేజ్‌ను కూడా సేకరిస్తున్నారు. ఈ వీడియో ఆధారాలపై జోగి రమేష్ పాత్రపై మరిత స్పష్టత వచ్చే ఛాన్స్ ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

## వారం - వర్జ్యం

15-10-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
నవమి ఉ.10.37
పుష్యమి మ.12.23
వర్జ్యం : రా.1.13-2.52
దు.ఉ.11.31-మ.12.18
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంత ప్రయాణాలలో వస్తు భద్రత పట్ల విశేష జాగ్రత్తలు పాటించండి.

**వృషభం:** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మిథునం:** ఆధ్యాత్మిక విషయాలలో మత సంబంధమైన విషయాలలో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం :** తప్పుకు తిరగకుండా ప్రతి సవాలును ధైర్యంగా ఎదుర్కొని అనుకూల ఫలితాలు సాధిస్తారు.

**సింహం:** అన్ని పనులు మీరే స్వయంగా చూసుకోవలసి వస్తుంది.

**కన్య :** లావాదేవీలు, మధ్యవర్తిత్వము మొదలయిన వాటి విషయ వ్యవహారాలలో ఖాగ్రత్తలు అవసరం.

**తుల :** వృత్తి పరంగా అభివృద్ధి సాధిస్తారు. తనఖాలు విడిపిస్తారు.

**వృశ్చికం:** ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడం కాస్త జాప్యం జరుగుతుంది.

**ధనుస్సు:** నమ్మకాలకు తావివ్వకుండా రొటీన్ సంతకాల విషయంలో బంధుత్వాలకు అతీతంగా వ్యవహరించండి.

**మకరం:** మీ మేధస్సు నలుగులలో ప్రశంసించబడుతుంది. ప్రయాణాలు.

**కుంభం:** గృహావసరాల ఖర్చులు మితి మీరుతాయి. ఆర్థిక ఒడిదుడుకులు చికాకు కలిగిస్తాయి.

**మీనం :** ఇంటా బయటా సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మల్లోజుల లొంగుబాటు

>> లయంలో తగిన ఏర్పాట్లు చేశారు. ఇటీవల కాలంలో ఛత్తీస్‌ఘడ్, తెలంగాణలోనే పదుల సంఖ్యలో నక్సలైట్లు లొంగిపోయారు. కానీ మహారాష్ట్రలో తాజాగా 62 మంది అనుచరులతో పార్టీ సీనియర్ నాయకుడు, గెరిల్లా వ్యూహకర్త మల్లోజుల లొంగిపోవడం సంచలనం రేపింది. మల్లోజులపై వివిధ రాష్ట్రాలలో మొత్తం పది కోట్ల రూపాయల రివార్డు వుండగా ఆయనతో పాటు లొంగిపోయిన 62 మందిపై లక్ష రూపాయల నుంచి పది లక్షల రూపాయల వరకు రివార్డు వుంది. లొంగిపోయిన వారిలో 25 మంది నక్సలైట్లు తమ వద్ద వున్న ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మల్లోజుల తన అనుచరులతో కలిసి లొంగిపోయిన విషయాన్ని గడ్చిరోలి పోలీసులు ధృవీకరించారు. మల్లోజుల తన అనుచరులతో కలిసి లొంగిపోవడం మావోయిస్టు పార్టీకి తీరని నష్టమని గడ్చిరోలి పోలీసు అధికారులు తెలిపారు. మిగతా మావోయిస్టులు కూడా పోలీసులకు లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలవాలని వారు కోరారు. మల్లోజులతో పాటు 62 మంది నక్సలైట్లు గడ్చిరోలి పోలీసులకు లొంపోయిన విషయమై రాష్ట్ర నిఘా వర్గాలకు సమాచారం అందింది. వాస్తవానికి మల్లోజుల తెలంగాణ పోలీసులకు లొంగిపోతారని వార్తలు వచ్చాయి. ఒక దశలో ఆయన బెంగళూరులో అనారోగ్యంతో ఒక ఆసుపత్రిలో తెలంగాణ పోలీసుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారని వార్తలు వెలువడ్డాయి. మావోయిస్టు కీలక నేత మల్లోజుల కిషన్‌జీ సతీమణి పోతుల సుజాతతో పాటు మరో ముగ్గురు ముఖ్య నేతలు నెల రోజుల వ్యవధిలో తెలంగాణ పోలీసులకు లొంగిపోవడం తెలిసిందే. ఈనేపథ్యంలో భూపతి కూడా తెలంగాణ పోలీసులకు లొంగిపోతారని మావోయిస్టు పార్టీ భావించింది. పోలీసులకు లొంగిపోయే ముందు ఆయన తన ఆయుధాలను పార్టీకి అప్పగించాలని మావోయిస్టు పార్టీ డిమాండ్ చేసింది. దీనిపై నెల రోజులుగా చర్చసాగుతున్న తరుణంలో మల్లోజుల వేణుగోపాల్ రావు గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయారు. మల్లోజుల 62 మంది అనుచరులతో కలిసి గడ్చిరోలి పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయాన్ని ఛత్తీస్‌ఘడ్ ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ ధృవీకరిం చారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన రాంచిలో మీడియాతో మాట్లాడుతూ మల్లోజుల లొంగిపోవడంతో మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలిందని అన్నారు. నక్సలైట్లు ఇప్పటికైనా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని, లొంగిపోయిన మా వోయిస్టులకు సర్కారు పునరావాసం కల్పిస్తుందని, వారిని అన్ని విధాల ఆదుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఛత్తీస్‌ఘడ్ ప్రజలు నక్సలిజం అంతం కావాలని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.

# పరకామణి చోరీపై విస్తృత దర్యాప్తు

>> కరెన్సీని చోరీ చేశాడు. ఆరోజే అక్కడ నిఘాలో ఉన్న ఎవిఎస్ఒ వై.సతీశ్‌కుమార్ గమనించి అతన్ని పట్టుకున్నాడు. ఆ తరువాత తిరుమల వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో 24/2023 ఎఫ్ఐఆర్ కూడా నమోదైంది. తదనంతరం ఈ కేసు తిరుపతి రెండవ అదనపు మున్సిఫ్ కోర్టులో విచారణ చేపట్టారు. 2023మేనెల 20వతేదీ ఛార్జిషీట్ ఫైల్ చేశారు. అయితే ఈ కేసును అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, కొందరు పోలీస్ అధికారులు మధ్యవర్తిత్వం జరిపి అదే సంవత్సరం సెప్టెంబర్ 9వతేదీ లోక్‌అదాలత్‌లో 582 కేసుగా విచారణ సాగింది. గతంలో వైసిపి ప్రభుత్వంలోని పెద్దలు, గత టిటిడి బోర్డులో పెద్దలు, ఓ ఉన్నతాధికారి, ఓ పోలీస్ అధికారి కీలకంగా వ్యవహరించి వాటాలు పంచుకుని లోక్‌అదాలత్‌లో రాజీచేశారనేది ప్రధాన ఆరోపణ వచ్చింది. అంతేగాక నిందితుడైన రవికుమార్ 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను టిటిడికి విరాళంగా ఇచ్చాడు. ఈ కేసు మూసివేయడంపై శ్రీనివాసులు అనే వ్యక్తి హైకోర్టులో ఫిర్యాదు చేయడంతో గత నెల 20వతేదీ కేసు విచారణ చేపట్టిన ధర్మాసనం పూర్తిస్థాయిలో దేవుని పరకామణిలో సొమ్మును కాజేసిన రవికుమార్‌ను తప్పించిన పోలీస్ అధికారి, టిటిడి ఉన్నతాధికారి ఎవరనే కోణంలో కేసును పునర్విచారణ చేయాలని సిఐడి ఐజిని ఆదేశించింది. ఆ సమయంలోనే ఈ విషయంపై తిరుమల పరకా మణిలో అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయని బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి కూడా ఆరోపిం చారు. ఈ చోరీకి సంబంధించి మూడురోజుల్లో ఈకేసు వివరాలు సిఐడి ఐజి ద్వారా న్యాయస్థానానికి అందజేయాలని ఆదేశాలిచ్చింది. అయితే పోలీసు ఉన్నతాదికారులు జాప్యం చేయడంతో దీనిపై సోమవారం జరిగిన విచారణలో సిఐడి డిజికి స్పష్టమైన ఆదేశాలివ్వడంతో మంగళవారం ఉదయం రవిశంకర్‌అయ్యన్నార్ తిరుమలకు చేరుకున్నారు. తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, 1టౌన్ సిఐ విజయకుమార్, టిటిడి విజిలెన్స్ వింగ్ విఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్ ,ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్‌తో కలసి పరకామణి భవనాన్ని తనిఖీ చేశారు. స్వయంగా పరకామణి భవనంలోకి చేరుకుని కానుకల లెక్కింపు,నోట్లు,నాణేలు వేరు చేయడం, లెక్కించడం, భద్రతాపరమైన అంశాలను స్వయంగా గమనించారు .అక్కడ సిసికెమెరా ఆపరేటర్ చంద్రను కూడా విచారణ చేశారు. కొన్ని సిసిపుటేజీలు స్వాదీనం చేసుకున్నారు. మరీ రానున్నరోజుల్లో ఈ కేసుపై హైకోర్టు న్యాయస్థానం ధర్మాసనం వెలువడించే ఆదేశాలు,తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**అన్ని ఫైళ్లు, సిసిపుటేజీ హైకోర్టుకు సమర్పిస్తాం:సిఐడి డిజి రవిశంకర్‌అయ్యన్నార్**

2023లో తిరుమల పరకామణిలో జరిగిన చోరీ కేసుకు సంబంధించి సిడి ఫైళ్ళు, రికార్డులు, సిసిపుటేజీలను తిరుమల పోలీసుల నుండి స్వాధీనం చేసుకున్నాం. అప్పట్లో రికార్డులన్నీ కూడా తీసుకుని వాటికి సంబం ధించి ప్రొసీడింగ్స్ హైకోర్టుకు సమర్పించనున్నట్లు సిఐడి రవిశంకర్ మీడియాకు తెలిపారు. బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి కొన్ని ఆధారాలను సిఐడికి సమర్పించారు.

## గ్రామీణ పోస్టాఫీసుల్లో రైల్వే రిజర్వేషన్

### మరింత విస్తృతంగా ప్రయాణికులకు సౌకర్యాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** దేశవ్యాప్తంగా ఎంపికచేసిన పోస్టాఫీసులలో రైల్వే రిజర్వేషన్ టిక్కెట్లను బుక్ చేసుకునే సౌకర్యం ప్రారంభం అవుతోంది. రైల్వే స్టేషన్లు లేదా కౌంటర్లు లేని మారుమూల ప్రాంతాల్లోని ప్రజల కోసం, రైల్వే మంత్రిత్వ శాఖతో కలిసి రైల్వే రిజర్వేషన్ టిక్కెట్లను పోస్టాఫీసుల్లో బుక్ చేసుకునే సేవను ప్రారంభించింది. ఈ సదుపాయం ద్వారా అన్ని తరగతుల రైల్వే రిజర్వేషన్ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. రైల్ హెడ్ లేదా రైల్వే కౌంటర్లు లేని ప్రాంతాలపై దృష్టి సారించి ఈ సేవ ప్రారంభించింది. ప్రస్తుతం దేశం అంతటా 333 పోస్టాఫీసులలో రైల్వే టిక్కెట్ బుకింగ్ సేవ అందుబాటులో ఉంది. ఇందులో ఎక్కువ భాగం గ్రామీణ, పాక్షిక గ్రామీణ ప్రాంతాలలో ఉన్నాయి. తద్వారా రైల్వే ప్రయాణ సౌలభ్యాన్ని మెరుగుపరుస్తున్నాయి. ఇప్పుడు రైల్వే టికెటింగ్ సేవను జోడించడం ద్వారా తమ సేవలను మరింత విస్తరించింది. పోస్టాఫీసు ఇంటి వద్దకే రైల్వే టిక్కెట్లను డెలివరీ చేసే సేవను కూడా అందిస్తుంది. రైల్వే టిక్కెట్లను బుక్ చేసుకోవాలనుకునే ప్రయాణీకులు ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ కౌంటర్ ఉన్న పోస్టాఫీసుకు వెళ్లాలి. సాధారణంగా ఇవి రైల్వే స్టేషన్ లేదా కౌంటర్లు లేని ప్రాంతాలలో ఉంటాయి. ఇండియా పోస్ట్ వెబ్‌సైట్‌లో వివరాలు తెలుసుకోవచ్చు. కౌంటర్ వద్ద ఉన్న సిబ్బందికి మీ ప్రయాణ సమాచారాన్ని తెలియచేసి అక్కడ ఉన్న రిజర్వేషన్ ఫాం నింపి, టికెట్ డబ్బు కట్టాలి. పోస్టాఫీసు ద్వారా రైల్వే టిక్కెట్లను బుక్ చేసుకునే సదుపాయం అందుబాటులోకి రావడంతో, ముఖ్యంగా మారుమూల ప్రాంతాల ప్రజలు రైల్వే ప్రయాణ సేవలను మరింత సులభంగా పొందగలుగుతారని కేంద్రం భావిస్తోంది

## తెలంగాణ ఆలయాల్లో కానుకల సమర్పణకు ఇ-హుండీలు

**హైదరాబాద్,అక్టోబర్ 14, ప్రభాతవార్త :** అంతా డిజిటల్ మయం అయిపోవడంతో చాలా మంది క్యాష్‌ను మెయింటేన్ చేయడం లేదు. దీంతో పుణ్యక్షేత్రాల దర్శనాలకు వెళ్లినప్పుడు హుండీలో వేయడానికి క్యాష్ లేక చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. ఈ సమస్యను పరిష్కరించడానికి తెలంగాణ ప్రభుత్వం కొత్త విధానం తీసుకొచ్చింది. తెలంగాణలోని ప్రధాన ఆలయాల్లో ఇ-హుండీ విధానానికి శ్రీకారం చుట్టింది. ఇతర సేవల కోసం కూడా డిజిటల్ చెల్లింపుల విధానాన్ని అమలులోకి తెచ్చింది. అందులో భాగంగా.. భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం, వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయం, బాసర జ్ఞాన సరస్వతి ఆలయాల్లోనూ క్యూఆర్ కోడ్‌తో డిజిటల్ పేమెంట్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది. త్వరలో అన్ని దేవాలయాల్లో అమలు చేయనున్నారు. ఇప్పుడు అంతా డిజిటల్ మయం అయిపోయింది.

చాలా మంది చేతిలో క్యాష్ ఉండటం లేదు. తీర్థ యాత్రలు, పుణ్యక్షేత్రాల దర్శనానికి వెళ్లినప్పుడు.. హుండీల్లో డబ్బులు వేయాలనుకున్నప్పుడు చేతిలో క్యాష్ లేక ఇబ్బంది పడుతుంటాం. అలాంటి సమస్యలకు చెక్ పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. ఆలయాల్లో భక్తులకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు దేవాదాయ శాఖ అన్ని రకాల సేవలకు డిజిటల్ చెల్లింపుల (ఈ పేమెంట్స్) విధానాన్ని తీసుకొచ్చింది. ఈ పేమెంట్స్ విధానం ప్రకారం ఇకపై హుండీల్లో నేరుగా డబ్బులు వేయలేకున్నా.. ఫోన్‌పే, గూగుల్ పే వంటి వ్యాలెట్లతో కానుకలు చెల్లించొచ్చు. అందులో భాగంగా ఇ-హుండీలను ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా ఆలయంలో జరిగే వివిధ సేవలకు ప్రత్యేక డిజిటల్ అకౌంట్లను కూడా కేటాయించనుంది దేవాదాయ శాఖ.

15-10Pg3exHMNWJQELC.qxd:15-10Pg3exHMNWJQELC.qxd 1/1/02 6:09 AM Page 1



# అవినీతి అక్రమాలకు కేరాఫ్ భూమన, అనుచరులు

## ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి స్వామీజీ



మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతున్న శ్రీనివాసానంద సరస్వతి స్వామీజీ

**తిరుపతి హెల్త్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** అవినీతి అక్రమాలకు భూమన కరుణాకర్ రెడ్డి, తన అనుచరులు కేరాఫ్ అడ్రెస్ అని ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసానంద సరస్వతి సామీజీ పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమన కరుణాకర్ రెడ్డి పగటి వేషాలను ప్రజలు నమ్ముతారనుకోవడం అతని భ్రమ అని, పుణ్యక్షేత్రాలు తిరిగినంత మాత్రానా హింధువు కాలేదని, ఆయన చేసిన పాపాలు పోవు అని అన్నారు. రాజకీయ ఉనికి కోసం పనికట్టుకుని తిరుమలను, టిటిడిని విమర్శించడం మానుకోవాలని లేదంటే తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. గత వైసిపి హయాంలో తిరుమల స్వామి వారి ఆలయంలోనే జగన్ రెడ్డి గోవిందా గోవిందా అన్నప్పుడు అప్పుడు ఎక్కడికి పోయావు కరుణాకర్ రెడ్డి అని ఆయన ప్రశ్నించారు. వైసిపి హయాంలో గోవిందరాజ స్వామి దేవాలయం విమాన గోపురం పై ఉన్న విగ్రహాలను విరగొట్టి గోపురానికి గుండు కొడితే అప్పుడు ఏమి చేస్తున్నామని విమర్శించారు. వైసిపి హయాంలో తిరుమల అన్నదానంలో ప్రతి రోజు అన్నం ముద్దలు ముద్దలుగా భక్తులకు పెడుతూ ఉంటే ఆ అన్నం తినకుండా సగంలోనే భక్తులు లేచి వెళ్ళిపోయే వాళ్ళు అప్పుడు ఎక్కడికి పోయావ్ అని అన్నారు.

తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయానికి మించి విశాఖ శారద పీఠం వారు భవనం ఎత్తు కడితే అప్పుడు ఏమి చేస్తున్నావని ప్రశ్నించారు. తిరుమల హుండీ సొమ్ముకు కన్నం వేసి 100 కోట్లు పైగా దోచు కున్న సివి రవి కుమార్ వ్యవహారం బయటపడి నప్పుడు అప్పుడు ఎక్కడికి వెళ్ళావు సెటిల్‌మెంట్ చేశావా అని ఎద్దేవా చేసారు.

వైసిపి హయాంలో తిరుమల శేషాచలం కొండల్లో ఎర్రచందనం చెట్లు దోచుకునప్పుడు అప్పుడు ఏమి చేస్తున్నావని అన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి క్రైస్తవుడని, తన కుమార్తెను క్రిస్టియన్ మత సంప్రదాయం ప్రకారం ఓ క్రైస్తవుడికి ఇచ్చి వివాహం జరిపించారని హిందుత్వం గురించి తిరుమల గురించి మాట్లాడుతూ ఉంటే దెయ్యాలు వేదాలు వల్లించి నట్లు ఉందని అన్నారు. ఇప్పటికైనా టిటిడి మీద విమర్శలు చేయడం మానుకో లేదంటే తగిన రీతిలో బుద్ధి చెబుతామని ఆయన తెలిపారు.



# కర్నూలుకు చేరుకున్న డిజిపి

## మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ

**కర్నూలు, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ఈనెల 16 తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కర్నూల్ పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్ల పై మంగళవారం రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా కర్నూల్ నగరంలోని బి.క్యాంప్ దగ్గర ఉన్న పోలీసు అతిథి గృహం చేరుకున్నారు. ఈ సందర్భంగా కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఏపీ రాష్ట్ర డిజిపిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందచేశారు.

# ఎక్సైజ్ సురక్ష యాప్ బీర్స్‌కు వర్తించదు: మంత్రి కొల్లు రవీంద్ర



ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ గురించి వివరిస్తున్న మంత్రి రవీంద్ర

**విజయవాడ, అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** బీర్స్ పై ఎక్సైజ్ అడ్హీసివ్ లేబుల్స్ ఇవ్వబడలేదని, బీర్స్ పై ఉన్న క్యూఆర్ కోడ్ యాప్‌కు సంబంధం లేకుండా, బీర్ కంపెనీలు స్వయంగా ఇస్తున్నాయని, ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ బీర్స్ కు వర్తించదని మంత్రి కొల్లు రవీంద్రచేసారు. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ కేవలం మద్యం సీసాలకు మాత్రమే వర్తిస్తుందని , బీర్స్‌కు ఈ యాప్ ఉపయోగపడదని వివరించారు. బీర్స్ నకిలీగా తయారు చేయడం అత్యంత అరుదైనది కాబట్టి, ఈ రకమైన పర్యవేక్షణ అవసరం లేకపోతోంది.ఇక ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర నేతృత్వంలో ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా, డైరెక్టర్ చామకూరి శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ తదితర అధికారులు వర్చువల్ గా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డెప్యూటీ కమిషనర్లు నుంచి స్టేషన్ హౌస్ ఆఫీసర్ల వరకు అందరూ ఫీల్డ్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటీవల వచ్చిన నకిలీ మద్యం ఆరోపణలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్ చట్టాల అమలులో నిరక్ష ్యంవహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో బెల్ట్ షాపులు లేదా అనధికారికంగా మద్యం విక్రయించే కేంద్రాలు ఎక్కడా ఉండకూ దదని, వాటిపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని మంత్రి సూచించారు. ఎక్సైజ్ డైరెక్టర్ చమకూరి శ్రీధర్ ఈ సందర్భంగా ఏపీ ఎక్సైజ్ సురక్ష" మొబైల్ యాప్ పనితీరును ప్రత్యక్షంగా ప్రదర్శించారు. లైసెన్సుదారులు ఈ యాప్‌ను వెంటనే ఇన్‌స్టాల్ చేసి యాక్టివేట్ చేయాలని ఆయన సూచించారు. అక్టోబర్ 16 నుండి రాష్ట్రంలోని అన్ని రిటైల్ లిక్కర్ విక్ర యాలు తప్పనిసరిగా ఏపీ ఎక్సైజ్ సురక్ష (రిటైలర్) యాప్ ద్వారా మాత్రమే జరగాలి, ప్రతి మద్యం సీసాపై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి దాని నిజమైనదా కాదా అనేది నిర్ధారించాలి అని కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రభుత్వం పారదర్శకత, వినియోగదారుల భద్రత, నకిలీ మద్యం నిర్మూలన కు కట్టుబడి ఉందని, సాంకేతిక ఆధారిత చర్యలతో ఎక్సైజ్ శాఖ పనితీరును బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆయన పలు బార్లు తనిఖీ చేసారు.ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ గురించి వివరించారు.



# పనిచేసేవారికే గుర్తింపు

## వైసిపి కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ, అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీలో ఉత్సాహంగా పనిచేసేవారికి గుర్తింపు ఉంటుందని, ప్రాధాన్యత ఇవ్వాలని వైసిపి కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన పార్టీ రాష్ట్ర కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ పదవులను బాధ్యతగా భావించి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. నకిలీ మద్యంపై సిఎం చంద్రబాబు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. తప్పుల మీద తప్పులు చేస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకోవాలని, ప్రతి అనుబంధ విభాగాన్ని వాడుకోవాలని తెలిపారు. నియోజకవర్గం, పార్టీ కేంద్ర కార్యాలయానికి కళ్లు, చెవుల్లా పనిచేయాలన్నారు. మద్యం కల్తీ జరుగుతోందని, బెల్టుషాపులు విచ్చలవిడిగా ఉన్నాయని, వాటిని అరికట్టకుండా వైసిపిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. ఇక కేతిరెడ్డి నకిలీ మద్యం వెనుక ప్రభుత్వ పెద్దలు ఉన్నారని, అందుకే కేసు విచారణ సక్రమంగా జరగడం లేదని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి విమర్శించారు. కేసు దర్యాప్తును సిబిఐకి అప్పగించాలన్నారు. నకిలీ మద్యం కేసులో టిడిపి నేతలు అడ్డంగా దొరికా రని, పొంతనలేని ప్రకటనలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం దందాను జోగి రమేష్ బయటపెడితే ఆయననే ఇరికించే పనిచేస్తున్నారని విమర్శించారు.

# బొల్లా వ్యాఖ్యలపై మహిళా కమిషన్ సీరియస్..

## మహిళలకు క్షమాపణలు చెప్పకుంటే తీవ్రంగా పరిగణిస్తాం

## హెచ్చరించిన డాక్టర్ రాయపాటి శైలజ



**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలను కించపరిచే విధంగా వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వ్యాఖ్యలు చేయడాన్ని ఖిరాష్ట్ర మహిళా కమిషనఖి తీవ్రంగా ఖండిస్తున్నట్లు కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ చెప్పారు. "ఆడవాళ్ళంతా తాగుబోతులు" అన్న మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వ్యాఖ్యలపై మంగళవారం మీడియా కథనాలు దుమారం రేగాయి. ఈ వ్యవహారంపై మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ మీడియాతో మాట్లాడి తీవ్రంగా స్పందించారు. మహిళలను అవమానపరుస్తూ చేసిన ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి మచ్చగా చెప్పారు. అలాగే, ఆయన దిగజారుడు మాటల్ని బట్టి బొల్లా బ్రహ్మనాయుడుకి మహిళల పట్ల ఉన్న చులకన భావం అర్థమవుతుందన్నారు. మహిళలను అగౌరవపరిచినందుకు బహిరంగ క్షమాపణలు చెప్పాల్సిన నైతిక బాధ్యత బ్రహ్మనాయుడు పై ఉందన్నారు. అలా చేయకుంటే మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణిస్తుందని రాయపాటి శైలజ హెచ్చరించారు. ప్రజాప్రతినిధుల మాటలు ప్రజలు ఆదర్శవంతంగా స్వీకరించేలా ఉండాలి తప్ప అసహ్యించుకునేలా ఉండరాదని హితవు చెప్పారు. సంస్కారవంతులెవరూ బొల్లా బ్రహ్మనాయుడు మాదిరిగా మాట్లాడరని చెప్పారు. మహిళలను అవమానించే నాయకులు ప్రజాసేవకు అనర్హులని రాయపాటి శైలజ అన్నారు. ఒక మహిళపై ఎవరైనా వ్యాఖ్యలు చేసే ముందు వారింట్లో తల్లి, చెల్లి, భార్య, నిత్యం పూజించే దేవత కూడా మహిళనే అనేది గుర్తుపెట్టుకోవాలన్నారు. మహిళల గౌరవాన్ని దెబ్బ తీసే ప్రతీ వ్యాఖ్యను కూడా కమిషన్ తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంటుందని తెలిపారు. మహిళల్ని తూలనాడుతూ వ్యాఖ్యలకు పాల్పడే రాజకీయ నేతలపై నిఘాపెట్టి ప్రభుత్వ పెద్దలు సైతం ఇలాంటి విషసంస్కృతిని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ గుర్తుచేశారు.

# గూగుల్ రాకతో పెట్టుబడుల వెల్లువ -మంత్రి బిసి జనార్ధనరెడ్డి

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** గూగుల్‌తో చారిత్రాత్మక ఒప్పందం చేసుకోవడంపై మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా రాష్ట్ర ప్రతిష్టను తిరిగి నిలబెట్టి,పెట్టుబడుల హబ్‌గా ఏపీని తీర్చిదిద్దడంలో నారా లోకేష్ కృషి అనిర్వచనీయం. చంద్రబాబు, లోకేష్ అథ్వర్యంలో కేవలం 15 నెలల కాలంలో 7 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఆమోదం తెలపడంతో పాటు 6.2 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా అడుగులు పడటం రాష్ట్ర చరిత్రలోనే ఒక కీలకమైన మైలురాయి. ఇక,ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో గూగుల్ రాక ఒక గేమ్ ఛేంజర్ అని మంత్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. అయితే ప్రతిష్టాత్మక గూగుల్ రాకతో...ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడుల వరద వెల్లువలా వస్తోందని మంత్రి జనార్ధనరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. సిఎం చంద్రబాబు నాయకత్వరంలో ఏపీలో పెట్టుబడులకు సానుకూల వాతావరణం కొనసాగుతుంది.

## ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా

# తిరుపతి, విశాఖపట్నంలను గుర్తించండి

## పర్యాటక మంత్రుల సమావేశంలో కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు మంత్రి కందుల వినతి



రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పర్యాటక మంత్రుల సమావేశంలో ప్రసంగిస్తున్న కందుల దుర్గేష్

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ పర్యాటక రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు మరింత కేంద్ర సహకారం అందించాలని, కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రకారం ఏపీలోని తిరుపతి, విశాఖపట్నంలను ప్రపంచ పర్యాటక గమ్యస్థానాలుగా తీర్చిదిద్దాలని కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు మంత్రి కందుల దుర్గేష్ విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 14, 15 తేదీల్లో రాజస్థాన్ లోని ఉదయ్ పూర్‌లోని ఓ హోటల్లో కేంద్ర పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలు. కేంద్రపాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో జరుగుతున్న సమావేశంలో ఏపీ ప్రభుత్వం తరపున మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడిచిన 15 నెలల కాలంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధికి తీసుకున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ మిషన్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్ తరపున విశాఖపట్నం, తిరుపతిలను ప్రధాన గమ్యస్థానాలుగా ప్రతిపాది స్తున్నామని, ఈ ప్రాంతాలు తమ రాష్ట్ర వైవిధ్యాన్ని, సంసిద్ధతను, అంతర్జాతీయ ప్రమాణాలను ప్రతిబింబింపజేస్తాయని వెల్లడించారు. కేంద్ర బడ్జెట్ 2025-26 పేరా సముద్రతీర, మెరైన్ గమ్యస్థానంగా విశాఖ,అధ్యాత్మిక, సాంస్కృతిక గమ్యస్థానంగా తిరుపతిని తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. జాతీయ మిషన్ లక్ష్యాలను సాధించడంలో ఏపీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని మంత్రి ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల 50 పర్యాటక గమ్యస్థానాలను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన జాతీయ మిషన్ పై చర్చించడానికి ఏర్పాటు చేసిన ఈ చారిత్రాత్మక సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించడం గర్వంగా భావిస్తున్నానన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 2024-29 నూతన పర్యాటక విధానం ప్రకటించిందని తద్వారా సమగ్ర, పెట్టు బడి ఆధారిత విధానాన్ని అవలం బిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. గడిచిన 15 నెలల్లో దాదాపు రూ.12,000 కోట్ల పర్యాటక పెట్టుబడులతో పాటు తాజ్, ఐటీసీ, ఒబెరాయ్, హిల్టన్, లెమన్ ట్రీ వంటి ప్రపంచ ప్రసిద్ధ బ్రాండ్లతో కూడిన 21 హోటల్ మరియు రిసార్ట్‌ప్రాజెక్టులను ఏపీకి వచ్చేలా ఆకర్షించామన్నారు. రూ.4,500 కోట్లతో ఈ ప్రాజెక్టుల ద్వారా ఇప్పటివరకు 18,000 మందికి పైగా ఉద్యోగాలను సృష్టించామన్నారు. అంతేగాక గ్రామీణ, గిరిజన పర్యాటక సర్క్యూట్‌లలో 10,000 హోమ్‌స్టేలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏపీకి ప్రత్యేకమైన పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్ నర్ షిప్) నమూనా ద్వారా పర్యాటక గమ్య స్థానాల అభివృద్ధిని ఏకీకృతం చేస్తున్నామని తెలిపారు. తద్వారా స్థానిక సంఘాలు, వ్యాపారవేత్తలు, అంతర్జాతీయ భాగస్వాములను ఒకే వేదికపై తీసుకువచ్చి కలిసి పని చేస్తున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు.2029 నాటికి పర్యాటకరంగం రాష్ట్ర జీవీఏలో వాటాను 4.6 నుండి 8 కు పెంచడం, 5లక్షల కొత్త ఉద్యోగాలను సృష్టించడం, 50,000 హోటళ్లను ఏర్పాటు చేసే లక్ష ్యంతో పని చేస్తున్నామన్నారు.

భారతదేశపు తొలి ఓషనేరియం, మెరైన్ ఎక్స్‌పీరియన్స్ పార్క్‌గా తీర్చిదిద్దాలని ఏపీ ప్రభుత్వం సంకల్పించినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, క్రూయిజ్ టెర్మినల్, భీమిలి-రుషికొండ పర్యాటక కారిడార్‌ను ఒక శక్తివంతమైన తీరప్రాంత హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలను కాన్ఫరెన్స్ లో వివరించారు. తీరప్రాంతం,ఆధ్యాత్మికం కలగవలసిన ఈ రెండు ప్రాజెక్టులు భారతదేశ వైవిధ్యాన్ని, ప్రపంచస్థాయి పర్యాటక అనుభవాలను సృష్టించడానికి ఆంధ్రప్రదేశ్ సామర్థ్యాన్ని తెలుపుతాయని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు వివరించారు. జాతీయ మిషన్ రూపకల్పనలో భాగంగా తాము ఏపీ పర్యాటక గమ్యస్థాన అభివృద్ధిపై దృష్టి పెడతామని టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట అన్నారు.

# తిరుమల సమాచారం

## 30న తిరుమలేశునికి పుష్పయాగం: ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 30వతేదీ గురువారం పుష్పయాగ మహోత్సవం ఆగమోక్తంగా నిర్వహించనున్నారు. 29వతేదీ సాయంత్రం అంకురార్పణ జరగనుంది. పుష్పయాగంరోజు ఆలయంలో ఉదయం రెండవ అర్చన, రెండవ గంట,నైవేద్యం అనంతరం ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి సంపంగి ప్రాకారంలోని కల్యాణమండపానికి వేంచేపు చేస్తారు, అక్కడ విశేష స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. 30వతేదీ మధ్యాహ్నం 1గంట నుండి చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, కనకాంబరాలు, జాజి,రోజా,తామర, మల్లి, వృక్షి, బిల్వపత్రం, తులసి, పన్నీరు ఆరురకాల ఆకులతో 12రకాల పుష్పాలతో ఉత్సవమూర్తులకు పుష్పాలు, పత్రాలతో పుష్పయాగం నిర్వహిస్తారు.సాయంత్రం ఉత్సవమూర్తులు ఆలయమాడవీదుల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఆ రోజు ఆర్జితసేవలు తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం రద్దయ్యాయి. వేకువజామున తోమాల,అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు.29వతేదీ బుధవారం సాయంత్రం సహస్రదీపాలంకార సేవ రద్దయ్యింది.

## నవంబరు17నుండి తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు



**తిరుమల,అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** సిరులతల్లి తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో నవంబర్ 17వతేదీ నుండి 25వతేదీ వరకు తొమ్మిదిరోజులపాటు వార్షిక కార్తీకమాస బ్రహ్మోత్సవాలు వేడుకగా జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు 16వతేదీ సాయంత్రం అంకురార్పణ నిర్వహిస్తారు. నవంబర్ 11న ఆలయంలో కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం చేపడతారు. బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8గంటల నుండి 10గంటల వరకు ,రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు అమ్మవారి వాహనసేవలు ఊరేగింపు జరుగుతుంది. అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లుపై టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఆలయ డిప్యూటీ ఇఒ పి.హారీంద్రనాథ్‌తో కలసి సమావేశమై సమీక్షించారు. కాగా బ్రహ్మోత్సవాల్లో ఎంతో విశిష్టతవున్న గజవాహనం శుక్రవారం జరగనుండటం, చివరగా పంచమీతీర్థం మంగళవారం అత్యంత ప్రధానమైన రోజులు. భద్రతపరంగా, భక్తులకు సౌకర్యాలపై రాజీలేని ధోరణితో పనిచేయాలని నిర్ణయించారు.

**నవంబర్ 17నుండి బ్రహ్మోత్సవాలు**

| తేదీ | ఉదయం | రాత్రి |
|---|---|---|
| 17 సోమవారం | ధ్వజారోహణం | చిన్నశేషవాహనం |
| 18 మంగళవారం | పెద్దశేషవాహనం | హంసవాహనం |
| 19బుధవారం | సింహవాహనం | ముత్యపుపందిరివాహనం |
| 20 గురువారం | కల్పవృక్షవాహనం | హనుమంతవాహనం |
| 21 శుక్రవారం | పల్లకీఉత్సవం | గజవాహనం |
| 22శనివారం | సర్వభూపాలవాహనం, | స్వర్ణరథం (సాయంత్రం) గరుడవాహనం |
| 23 ఆదివారం | సూర్యప్రభవాహనం | చంద్రప్రభ వాహనం |
| 24 సోమవారం | రథోత్సవం | అశ్వవా హనం |
| 25 మంగళవారం | పంచమీతీర్థం, | ధ్వజావరోహణం |

# తిరుమల పోలీసుల సేవలు భేష్



**తిరుమల, అక్టోబరు 14ప్రభాతవార్త ప్రతి నిధి:** తిరుమల అన్నదానంభవనం క్యాలైన్లో భక్తుడు చరవాణీలు చోరీకి గురవడం, దీనిపై పోలీసులు సకాలంలో స్పందించి పట్టుకోవడం ఆనందం కలిగించిందని భక్తుడు తెలిపారు. బమ్మిడి అరుణ్ కుమార్ భక్తుడు ఈనెల 10వతేదీ తిరుమలకు వచ్చాడు.. తిరుమలలో స్వామివారి దర్శనానంతరం చరవాణీలు తీసుకుని అన్నదానం భవనం క్యూలైన్లోకి వెళ్ళాడు. ఆ సమయంలో తనజేబులోని చరవాణీలను ఎవరో చోరీచేశారు. ఆరోజు మధ్యాహ్నం వెంటనే సిసిటివి కమాండ్ కేంద్రానికి వెళ్ళి పిర్యాదు చేశాడు.వివరాలు తెలపడంతో తిరుమల 1టౌన్ పోలీసులు ఏఎస్ఐ ఆనంద్, కానిస్టేబుల్ అశ్రద్ధ చేయకుండా సాంకేతికతతో నైపుణ్యంతో పోగోట్టుకున్న చరవాణీలను సాయంత్రానికి రికవరీ చేశారని భక్తుడు టిటిడికి రాసిన లేఖ మంగళవారం చేరింది. ఆ లేఖలో పోలీసుల స్పందన,

### భక్తుని అభినందనలు

సాయం కృతజ్ఞత లుతో ధన్యవాదాలు తెలిపాడు.

# మహారాష్ట్రలో చిక్కిన ఆంధ్రా వాంటెడ్ క్రిమినల్

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాత వార్తప్రతినిధి:** దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఓ వాంటెడ్ క్రిమినల్ పోలీసులకు చిక్కాడు. ఆంధ్రప్రదేశ్ పోలీసులు మహారాష్ట్ర ఏటీఎస్ సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో నిందితుడిని సోమవారం అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని అధికారులు మంగళవారం వెల్లడించారు. నిందితుడు తౌసిఫ్ షేక్‌పై ఆంధ్రాలో పలు కేసులు ఉన్నాయి. తీవ్రవాద భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ అతడు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని అధికారులు తెలిపారు. నిందితుడికి కొంతమంది విదేశీ పౌరులతోనూ సంబంధాలు ఉన్నట్లు వెల్లడించారు. ఓ కేసులోఅతడు వాంటెడ్ నిందితుడిగా ఉన్నట్లు పేర్కొన్నారు. గత కొంతకాలంగా పరారీలో ఉన్న షేక్ గురించి ఇటీవల ఆంధ్రప్రదేశ్ పోలీసులకు లీడ్ దొరికింది. దీంతో వారు మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) కు సమాచారమిచ్చారు. అనంతరం రెండు రాష్ట్రాల పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి మాలేగావ్‌లో నిందితుడని అరెస్ట్ చేశారు.

# శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,అక్టోబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన పెరటాసి మాసంలో మంగళవారం ఉదయం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం మనస్సు ఆనందంగా ఉందని పలువురు ప్రముఖులు తెలిపారు. ఉదయం విఐపి బ్రేక్‌లో రేమాండ్స్ గ్రూప్ అధినేత ,ఎండి గౌతమ్‌సింఘా నియా, ఎన్జీఓ అధ్యక్షుడు విద్యాసాగర్, ఎస్పీ బాలుసతీమణి సావిత్రి బాలసుబ్రమణ్యం, ముంబై సినీదర్శకుడు మధు ర్భండార్కర్, ఎంపిమాగుంట శ్రీనివాసులురెడ్డి కుటుంబంతో కలసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# రోడ్లపైకి 190కొత్త 108 వాహనాలు

## గోల్డెన్ అవర్‌లోగానే ఆస్పత్రులకు తరలింపు

## వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

**సచివాలయం,అక్టోబరు 14,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం 190కొత్త 108 అంబులెన్స్‌లను రోడ్లపైకి తీసుకురా బోతున్నట్లు వైద్యఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.దీంతో రోడ్డు,ఇతర ప్రమాద క్షతగాత్రులను ఇప్పటికంటె మరింత వేగంగా ఆస్పత్రులకు తరలించేందుకు వీలుకలుగుతుంది. కూటమి ప్రభుత్వం టెండరు నిబంధన లల్లో పేర్కొన్న ప్రకారం సిద్ధమైన ఈ కొత్త అంబులెన్స్‌లను త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ పచ్చజెండా ఊపి ప్రారంభించనున్నారు.గత ప్రభుత్వ హాయాంలో డొక్కు,తుక్కుగా తయారై తరచూ మరమ్మత్తులకు గురవుతున్న అంబులెన్స్‌లను తొలగించి, వాటి స్తానంలో కొత్త అంబులెన్స్‌లను నడపనున్నారు.

**నిందితుడైన వ్యక్తి యొక్క హాజరు కోరే బహిరంగ ప్రకటన**

**సెక్షన్ 82 Cr.P.C. చూడండి**

ఇది ఇలా ఉండగా నిందితుడైన వ్యక్తి శ్రీ S.V.V.N సోమేశ్వరరావు మేనేజింగ్ డైరెక్టర్ M/s శ్రీ వెంకట పద్మావతి ఏజెన్సీస్, ఇం.నం. 3/7B, శంకవరం (మం) కాకినాడ రోడ్, కత్తిపూడి, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్-562101 మరియు వద్ద కూడా : రావికంపాడు (గ్రా) తొండంగి (మం) తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్ -562101, వారు ఢిల్లీ, ప్రసాద్‌నగర్, PS వద్ద 138 NI చట్టం సెక్షన్ క్రింద కేస్ CC No. 2795/2017 ప్రకారం నేరం చేసారని (లేదా వేసినట్లుగా అనుమానింపబడ్డాడని) నా ఎదుట ఫిర్యాదు చేయబడింది. మరియు దానిపై జారీ చేయబడిన వారంట్ ఆఫ్ అరెస్ట్‌కు తిరిగి వచ్చిందనీ సదరు పై పేర్కొనబడిన నిందితుడు దొరకడం జరగలేదని మరియు ఇది ఇలా ఉండగా పై సదరు నిందితుడు తప్పించుకు పారిపోయాడని (లేదా సదరు వారంట్ సర్వీస్ తప్పించుకోవటానికి తనంతట తాను రహస్యంగా దాగి ఉన్నాడని) నాకు సంతృప్తి కలిగే విధంగా చూపించినందున ఈ కేస్‌లో 82 Cr.P.C. సెక్షన్ క్రింద ప్రొసీడింగ్స్‌కు ఉపక్రమించటమైనది. సదరు శ్రీ S.V.V.N సోమేశ్వరరావు CC No. 2795/2017 U/s 138 NI చట్టం ఢిల్లీ, ప్రసాద్‌నగర్ PS వద్ద నిందితుడు, 23-12-2025న సదరు ఫిర్యాదుకు జవాబు చెప్పవలసి వున్నందున ఈ కోర్టు ఎదుట హాజరు కావలసిన అవసరం ఉందని ఇందుమూలముగా ఈ బహిరంగ ప్రకటన చేయడమైనది.

ఉత్తర్వు చే: Ms. ఆరుషి పర్వాల్,
జుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్-05,
NI యాక్ట్ (సెంట్రల్),
Tis హజారీ కోర్ట్, ఢిల్లీ.

DP/13809/CD/2025

15-10 pg4.qxd:15-10 pg4.qxd 1/1/02 6:04 AM Page 1



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

బంగారంలోని ప్రతికణానికి విలువ ఉన్నట్లే, జీవితంలోని ప్రతిక్షణానికి విలువ ఉంది.

-జార్జి ఇలియట్

# పశ్చిమాసియా పరవశం!


ఇప్పుడక్కడ తుపాకీ పేలుళ్లు, మిస్సైళ్ల గర్జనలు వినపడవు. కనపడేవన్నీ ఉద్విగ్న సన్నివేశాలు. ఆత్మీయ పలకరింపుల మధ్య ఇజ్రాయెలీ బందీల ఆనందబాష్పాలు, హమాస్ చెర నుంచి విడుదలైన ఇజ్రాయెలీలు కాని, ఇజ్రాయెల్ విడుదల చేసిన 1968 మంది పాలస్తీనియన్‌లు ఒక్కసారిగా ఇలాంటి మధురక్షణాలను చవి చూశారు. ఇంతకాలం బందీలుగా నాలుగు గోడల మధ్య ఇక చివరి రోజులేనను కున్న తరుణంలో ఒక్కసారిగా వారిలో కాంతిరేఖ ప్రసరించింది. నవోదయం వెలుగు చూసింది. 738 రోజులు చీకట్లో మగ్గినవారు ఇప్పుడు స్వేచ్ఛాజీవులు. పశ్చిమాసియాలో శాంతికపోతాలు ఎగురు తున్నాయడానికివే సాక్షీభూతాలు. ఈసారి యుద్ధవిరమణ తంత్రంలో శ్వేతసౌధాధినేత ట్రంప్‌దే పైచేయి. ఎవరేమ నుకున్నా హమాస్, ఇజ్రాయెల్‌ల మధ్య సంధి కుదర్చడ మంటే మాటలు కాదు. ఇరుపక్షాల వారు ఒకరిపై ఒకరు రగిలిపోతున్నారు. వారి మధ్య కుదిరిన శాంతి ఒప్పందాలలో భాగంగా తొలిదశలో ఇరుపక్షాలు సోమవారం బందీలను పరస్పరం విడుదల చేశాయి. సజీవంగానైనా, నిర్జీవంగానైనా సరే 'మా వాళ్లు మాక్కావాలన్న' ధోరణిలో ఇజ్రాయెల్ పట్టుపట్టడంతో తొలి విడతగా తమ ఆధీనంలో ఉన్న 20మందిని సజీవంగా గాజా మూడు ప్రాంతాల నుంచి రెడ్‌క్రాస్ సంస్థకు అప్పగించింది. పాలస్తీనా ఖైదీల విడుదల ప్రక్రియ కూడా సజావుగానే సాగింది. ఇజ్రాయెల్ ఆక్రమణలో ఉన్న వెస్ట్ బ్యాంక్‌లోని పలు జైళ్లలో బందీగా ఉన్న పాలస్తీనియన్లు తమ ఆత్మీయులను కలుసుకోగలరు. ఈ శాంతి ఒప్పందం అమలయ్యే వరకు హమాస్ చెరలో ఉన్న ఇజ్రాయెలీలు కాని, ఇటు వెస్ట్ బ్యాంక్‌లో మగ్గుతున్న పాలస్తీనియన్లు కానీ తాము సజీవంగా బయటపడతామని ఏనాడూ అనుకోలేదు. ఇక మానవతాసాయం కూడా అనుకున్నట్లుగానే ఏర్పాట్లు జరిగాయి. గాజా పునర్నిర్మాణానికి సహాయం చేస్తామని, పాలస్తీనీయులు ఉగ్రవాదాన్ని, హింసను వదిలిపెట్టాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హమాస్‌ను హెచ్చరిస్తూనే ఉగ్రవాదంపై ఇజ్రాయెల్ విజయం సాధించినట్లు ప్రకటించారు. ఇరుపక్షాల మధ్య శాంతి ఒప్పందం అమలు, సయోధ్యకు సంపూర్ణ స్థాయిలో సిద్ధం చేయడం వంటి అంశాల పర్యవేక్షణకు ట్రంప్ స్వయంగా ఈజిప్టుకు హాజరవడం విశేషించదగినది. ట్రంప్ మధ్యవర్తిత్వానికి కృతజ్ఞతగా ఈజిప్ట్ పార్ల మెంట్‌లో ఆయనకు సభ్యులంతా నిలబడి ఒక్కసారిగా చప్పట్లు కొట్టారు. అదే అత్యున్నత గౌరవం. ఇది చరిత్రలోనే లిఖించదగిన విషయం. గాజా స్ట్రిప్‌ను మరుభూమిగా మార్చిన రెండేళ్ల యుద్ధానికి ఎలాగైతేనేం తెరపడింది. అది తాత్కాలికమా? శాశ్వతమా అన్నదానిపై ఇంకా స్పష్టత లేదు. కాలమే నిర్ణయిస్తుంది. పాలస్తీనా ప్రాంతానికి చెందిన పాలస్తీనియన్లు విడుదలై ఊపిరి పీల్చుకుంటు న్నారు. తమ తమ ఇళ్లకు చేరుకునే సరికి అవి శిథిలమై, కూలిన భవనాలను, కూల్చినఇళ్లను చూసుకుని బావురు మం టున్నారు. గాజా, ఇజ్రాయెల్‌ల మధ్య తుది ఒప్పం దాలు కుదిరి అమల్లోకి వచ్చేవరకు శాంతినినెలకొల్పడానికి తాను కట్టుబడిఉంటానని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్వయంగా ప్రకటించడమే ఈ ఒప్పంద సారాంశం. నెతన్యాహు ఎంతకైనా తెగిస్తాడని ప్రతీతి. అతనే స్వీయనిర్ణయాన్ని నిర్ద్వందంగా ప్రకటించారని హమాస్ నేతలు నమ్మి ముందుకు రావడం అటుఇటూ ఇరుపక్షాలను శాంతిమార్గంలో పయనింప చేసేందుకు మార్గం సుగమమయ్యింది. ఇక ముందు గాజాను నిస్సైనికీకరణ చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ శాంతి ఒప్పందా ల నేపథ్యం కనపడుతోంది. ఎవరెంతగా పోరాడారు. ఎవరి లక్ష్యాలు ఏమిటి? ఎవరు విజేతలయ్యారనేది ట్రంప్ చెప్పినంత సులభం కాదు. ఇరువర్గాలు భారీగానే నష్టపోయాయి. జననష్టం, ఆస్తినష్టాల విషయానికొస్తే ఇజ్రాయెల్ దాడుల్లో 67,800 మందిచనిపోయారు. వారిలో సగం మందికి పైగా మహిళలు, చిన్నారులే. ఇప్పటి శాంతి ఒప్పందంతో తమసొంత ప్రాంతాల్లోనే బందీలుగా ఉన్న పాలస్తీనియన్లకు స్వేచ్ఛ వచ్చినందుకు ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియాగుటెరస్ ఎంతో సంతోషం వ్యక్తంచేశారు. యుద్ధాలతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని, ఇకపై గాజా స్ట్రిప్ ఇజ్రాయెల్‌లు శాంతి ధామాలని ట్రంప్ స్వయంగా ప్రకటించారు. అంతే తప్ప ఈ దేశాల మధ్య యుద్ధానికి ప్రధాన కారణమైన 'పాలస్తీనాఅంశంపై ట్రంప్ ఏమీ మాట్లాడలేదు. దీనిపై ఎలాంటిఒప్పందమూ జరుగలేదు. కాల్పుల విరమణ అన్నది ప్రధానాంశం. అయితే గాజా పునర్నిర్మాణం కోసం సుమారు రూ. 4.7 లక్షల కోట్ల అవసరమౌతుందన్న అంచనాలు వేశారు. అన్నీ ఇజ్రాయెల్ నేతృత్వంలోనే జరుగుతాయన్నది సుస్పష్టం. కాగా 'హమా స్' దళాలకు ఎలాంటి పని చెప్పకుండా గాజాలో పాలస్తీనా భద్రతా దళాల్ని ఏర్పాటు చేయమన్నారు. అంటేపాలస్తీనా సమస్యకు పరిష్కారం లభించనట్లే! ప్రత్యేక 'పాలస్తీనా' ఏర్పాటు అన్నది హమాస్ ఆకాంక్ష. శాంతి ఒప్పందాలు స్వాగతించదగినవే. ఇరుపక్షాలు శషభిషలు లేకుండా వాటి అమలు చేయడమూ మంచిదే. గాజా అంటే అతిచిన్న ప్రాంతం. ఈయుద్ధంలో పరమ కిరాతంగా ఊచకోతకోసిన చరిత్ర ఇజ్రాయెల్‌దే. ఒకనాటి ఐక్యరాజ్యసమితి తీర్మానం మేరకు 56 శాతం భూభాగం ఇజ్రాయెల్‌ది కాగా 43 శాతం భూభాగం పాలస్తీనాకివ్వాలి. కానీ నిన్న మొన్నటి యుద్ధంలో ఇజ్రాయెల్ పాలస్తీనా భూభాగాన్ని ఆక్రమించుకుంది. పాలస్తీనా ప్రజల్లో అశాంతికి మూలకారణమయ్యిం ది. ఈ వివాదాలు ముగిసి పాలస్తీనాకు స్వతంత్ర దేశంగా గుర్తించబడినప్పుడే అక్కడ పూర్తిస్థాయి శాంతి నెలకొల్పినట్లవుతుంది. దానికోసం ఎదురు చూడాల్సిందే.

ధైర్యంతో అన్ని సమస్యల్ని పరిష్కరించుకోవచ్చు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనైనా ధైర్యాన్ని కోల్పోరాదు.



హెచ్.లాంగ్‌ఫెలో

మన జీవితం మనం చేసిన పనులను బట్టి అంచనా వేస్తారు. కానీ జీవించిన కాలాన్ని బట్టి కాదు.



షేక్ స్పియర్

# ప్రజావాక్కు



## రిజర్వేషన్ సాధనకు బీసీల కదలిక అవసరం

బీసీ సమాజం దేశంలో పెద్దసంఖ్యలో ఉన్నప్పటికీ, రాజకీయ, ఆర్థిక, విద్యారంగాల్లో ఇంకా తగిన స్థానం పొందలేకపోయింది. అందువల్ల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అనేది సముచిత హక్కు. ఈ హక్కును సాధించడానికి బీసీలు ఒకటిగా కదలిక చేయడం అత్యవసరం. మొదటగా బీసీ సంఘాలు, విద్యార్థిసంఘాలు, ఉద్యోగుల సంఘాలు ఐక్యతతో ముందుకు రావాలి. ఈ సమస్యపై అవగాహన సదస్సులు, చర్చాకార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలి. ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇవ్వడం, ఎమ్మెల్యేలు, ఎంపీలను కలవడం వంటి చర్యల ద్వారా రాజకీయఒత్తిడి తీసుకురావాలి. అలాగే సోషల్ మీడియా, వార్తామాధ్యమాల ద్వారా ప్రజాభిప్రాయం మేల్కొలపాలి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## దారి తప్పిన వర్షం

దారితప్పిన వర్షంతో రైతులు ఆగం ఆగం అవుతున్నారు. చేతికాడికి వచ్చిన తెల్ల బంగారం దండగ దోషాలుకు అమ్ముకోవలసిన పరిస్థితిఉంది. దీనివల్ల దళారులు లాభం పొందుతారు తప్ప రైతన్నఆగం అయితుండు. క్యూమలో నింబస్ మేఘాల ప్రభావంవల్లనే ఈ పరిస్థితి దాపురించింది. బహుశా కోతుల గురించి కూడా రైతు కమిషన్ ఆలోచించే పరిస్థితి వచ్చిందంటే పరిస్థితి చెయ్యి దాటిపోయిందని అర్థం అవుతున్నది. స్వామినాథన్ కమిటీ సిఫారసులుగాల్లో కలిసిపోయాయి. 2007లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం వేసిన జయంతి గోష్ కమిటీ నివేదిక బుట్టదాఖలు అయ్యింది. ఇన్ని ఒడిదుడుకుల మధ్య కూడా రైతన్నలు కాడిని నాగలిని నమ్ముకొని రేపటి ఉదయం కోసం ఎదురు చూస్తుంటారు.

- యార కొమురయ్య, అక్కపల్లి గూడెం

## రీ పట్టాలు ఇవ్వండి

రాష్ట్రంలోని మండల కేంద్రాలలో ఉన్న ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలనీలలో రెవిన్యూ రికార్డుల ప్రకారం కొలతలుచూసి కొనుగోలు, అమ్మకాలు జరిగిన స్థలంలో వికలాంగుల ఇడ్లస్థలాలు కబ్జాలుచేశారు. ఇటీవల కొనుగోలు చేసిన వారికి రికార్డులు చూసి ప్రభుత్వం రీ పట్టాలు ఇవ్వాలి. కాలనీ భూ సమస్యలు పరిష్కారం చేసి న్యాయం చేయాలి. రీ పట్టాలు కొనుగోలు చేసిన వారికి ఇవ్వండి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

## పెరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు

భారతదేశం యువశక్తికి నిలయమని మనం గర్విస్తున్న తరుణంలో, విద్యాసంస్థల్లో చోటుచేసుకుంటున్న విద్యార్థుల ఆత్మహత్యలు మనల్ని తీవ్రంగా కలవరపెడుతున్నాయి. నేటి విద్యావ్యవస్థ కేవలంమార్కుల పరుగుపందెంగా మారి, విద్యార్థులను అపారమైన ఒత్తిడికి గురిచేస్తోంది. తల్లిదండ్రుల అధిక అంచనాలు, కోచింగ్ కేంద్రాల వ్యాపార ధోరణి, విద్యాసంస్థల్లో మానసిక సంక్షేమానికి ప్రాధాన్యత లేకపోవడం ఈ విషాదానికి ప్రధాన కారణాలు. ఈ నిశ్శబ్ద వేదనలను అర్థం చేసుకోవడంలో మన సమాజం విఫలమవుతోంది. ఐఐటీ వంటి ప్రఖ్యాత సంస్థల్లోనేఆత్మహత్యలు జరగడం మనవిద్యావ్యవస్థలోని లోపాలను స్పష్టంగా చూపిస్తోంది. విద్యార్థి మానసిక ఆరోగ్యం ఒక ప్రాథమిక హక్కుగా గుర్తించాల్సిన సమయం ఇది. ఈ మార్పు తక్షణమే రాకపోతే, దేశ భవిష్యత్తుకు తీరని నష్టం వాటిల్లుతుంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## మహిళలకు ప్రత్యేక బస్సులుండాలి

తెలుగురాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం బాగానే ఉంది. అయితే తెల్లరేషన్ కార్డు ఉన్నవారికి ఉచిత బియ్యం ఇచ్చినట్లు, బస్సుల్లో కూడా తెల్ల రేషన్ కార్డు ఉంటే ఉచిత ప్రయాణానికి అనుమతి ఇస్తే బస్సుల్లో రద్దీ తగ్గుతుంది. ఎందుకంటే ఉచిత బస్సు అనగానే బస్సు నిండా మహిళలునిండిపోతున్నారు. పురుషులకు కేటాయించినసీట్లను కూడా వారే ఆక్రమించుకొంటున్నారు. ప్రతి బస్సులో సగంసీట్లు మహిళలకు, మిగతా సగం సీట్లు పురుషులకు కేటాయిస్తే బస్సుల్లో గొడవలుజరగకుండా ఉంటాయి. అంతేకాకుండామహిళల కోసమే కొన్ని బస్సులునడిపితే, బస్సుల్లోరద్దీ కూడా చాలావరకు తగ్గించవచ్చు. ఈ దిశగా ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలి.

- కాయల నాగేంద్ర, హైదరాబాద్

## లైంగిక దాడులను అరికట్టాలి

సమాజంలో చిన్నారులు భవిష్యత్తు పౌరులు మాత్రమే కాదు, నేటి బాధ్యతగా కూడా భావించాలి. కానీ ఇటీవల చిన్నారులపై లైంగిక దాడుల సంఖ్య ప్రమాదకరంగా పెరుగుతోంది. యునిసెఫ్ నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 53శాతం బాలికలు లైంగిక వేధింపులకు గురవుతుండగా, వాటిలో 90శాతం దాడులు కుటుంబసభ్యులు లేదా పరిచయస్తులచే జరుగుతుండటం మన మానవత్వాన్ని కలవరపెడుతోంది. ఇలాంటి దాడులు పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీస్తున్నాయి.

- కె.రామారావు, నల్గొండ జిల్లా

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నకిలీ డాక్టరేట్లతో ప్రతిభకు మకిలి!

***ఈ మధ్యకాలంలో రూ. 150 ఇస్తే చాలు ఆన్లైన్లో డాక్టరేట్ ఇస్తున్నట్టు ధ్రువపత్రాలను పప్పుబెల్లాలవలే పంచేస్తున్నారు. అలా ధ్రువపత్రాలను పొందినవారు వాటిని సామాజిక మాధ్యమాలలో పెట్టుకుని తెలుగు సాహిత్యాన్ని తామే ఉద్ధరిస్తున్నట్టు గొప్పలు చెప్పుకుంటున్నారు. ప్రముఖులు ఇటువంటి నకిలీ సంస్థలు ఇచ్చే డాక్టరేట్లు, పురస్కార సభలకు వెళ్లి వారి స్థాయిని తగ్గించుకోవద్దని రచయితలు సూచిస్తున్నారు. డాక్టరేట్లు, పురస్కారం ఇచ్చేవాడి అర్హత ఏమిటి అని ఎవరూ ప్రశ్నించడం లేదు. ఇటువంటి నకిలీ సంస్థలపై ప్రభుత్వం దృష్టిపెట్టి తీవ్రస్థాయి చర్యలు చేపట్టి, వారి ఆటలు సాగకుండా అడ్డుకట్ట వేసి ప్రతిభావంతుల ఆత్మగౌరవాన్ని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది.***



షేక్ అబ్దుల్ హాకీం జాని

ఈ మధ్య కాలంలో నకిలీ డాక్టరేట్లను ప్రదానం చేసే సంస్థలు తెలుగు రాష్ట్రాలలో కలకలం సృష్టించాయి. గౌరవప్రదమైన డాక్టరేట్లను ఒక ప్రహసనంగా మార్చారు. పేరుకు ముందు డాక్టర్ అని పెట్టుకోవడం ఫ్యాషన్గా మారిపోయింది. కొందరు సాహితీవేత్తలు, కళాకారులు ఏదో ఒక బిరుదును పేరుకుముందు తగిలించుకుని తమ ప్రతిభకు తార్యాణంలా వాటిని సమాజానికి చూపే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని కళాసంస్థలు, సామాజిక సంస్థలు అవార్డుల పేరుతో సన్మానాలు, సత్కారాలు చేయడం తెలుగురాష్ట్రాలలో సర్వసాధారణంగా మారిపోయింది. కొంతమంది వ్యక్తులు ఏకంగా గౌరవ డాక్టరేట్లు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గొప్పగొప్ప యూనివర్సిటీలు ఇచ్చే డాక్టరేట్లను ఆయా సంస్థలు ఎగతాళి చేసేలా డాక్టరేట్లు ఇవ్వడం మొదలు పెట్టారు. వీటికోసం ఆయా సంస్థలు ఒక్కొక్కరి నంచి రూ.20వేల నుంచి రూ.50 వేల వరకు కూడా వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి సంస్థలు చేసే నకిలీ డాక్టరేట్ల అమ్మకాల వ్యాపారం వల్ల సామాజిక, సాంస్కృతిక, సాహితీ, కళల రంగాల్లో సేవ చేస్తూ వస్తున్న నిజమైన సంస్థలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నకిలీ డాక్టరేట్లు ఇచ్చేవారు, తీసుకునేవారు ఇరువర్గాల వారు లాజిక్‌గా మాట్లాడుతుంటారు. ఆ సంస్థ ఇస్తుంది కాబట్టి మేము తీసుకుంటున్నామని తీసుకునే వారు చెబుతుంటే, మాకు ఐఎస్ఓ గుర్తింపు ఉంది. కాబట్టి మేము డాక్టరేట్లను ఇచ్చే అర్హత పొందాము, డాక్టరేట్లు తీసుకునే వారు అంగీకరిస్తున్నారు కాబట్టే మేము ఇస్తున్నాము అని ఇచ్చేనమ్మ వాయినం, పుచ్చుకోమ్మ వాయినంలో ఇరువర్గాలు మాట్లాడుతున్నారు. అసలు డాక్టరేట్ ఎలా వస్తుంది అనేమూలాలల్లోకి వెళితే అనేక విషయాలు బహిర్గతమౌతాయి. వైద్య విద్యను అభ్యసించిన వారికి పేరుకుముందు డాక్టర్ అని పెట్టుకోవడానికి అర్హత ఉంది. అదేవిధంగా విశ్వవిద్యాలయాలలో అనేక సంవత్సరాలపాటు పరిశోధనలు చేసినవారు పట్టా పొందితే డాక్టరేట్ వస్తుంది. పలు రంగాలలో జీవితాంతం కృషిచేసిన వారి ప్రతిభను మెచ్చి యూజీసీ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలు గౌరవడాక్టరేట్ ఇస్తాయి. ఈ రకమైన మూడు డాక్టరేట్లు పొందడమంటే ఆషామాషీ కాదు. అకుంఠిత దీక్షతో ఏళ్ళతరబడి కష్టపడి పనిచేస్తేనే అవి లభ్యమౌతాయి. అలా డాక్టరేట్లు పొందిన వారికి సమాజంలో ఎంతో గౌరవమర్యాదలు కూడా లభిస్తాయి. ఇటువంటి గౌరవమర్యాదలను అడ్డదారిలో పొందాలని కొందరు ప్రాకులాడుతున్నారు. కేవలం కీర్తికాంక్షతో తపించే ఇటువంటి వారి వద్ద డబ్బులు తీసుకుని కొన్ని సంస్థల వారు నకిలీ గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేస్తున్నారు. కీర్తి కండూతి కలవారు ఇటువంటి నకిలీ డాక్టరేట్లు కొనుక్కుని తమ పేరుకు ముందు డాక్టర్ అని పెట్టుకుని ఈ సమాజాన్ని తామే ఉద్ధరిస్తున్నట్టు పోజులు కొడుతుంటారు. ఇటువంటి వారి బలహీనతలను తెలుసుకున్న సంస్థలు మాకు ఐఎస్ఓ గుర్తింపు ఉంది. మా సంస్థ డాక్టరేట్లు ఇవ్వడానికి నిజమైన అర్హతకలిగిందని నమ్మబలికి నకిలీ డాక్టరేట్లను పప్పుబెల్లాలవలే పంచేస్తున్నారు. దీనివల్ల విశ్వవిద్యాలయల్లో కష్టపడి చదివి నిజమైన డాక్టరేట్లు సాధించిన పరిశోధకులు, వైద్య విద్యను అభ్యసించిన డాక్టర్లు, యూజీసీ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల నుండి ప్రతిభతో గౌరవ డాక్టరేట్లు పొందిన వారి ఆత్మగౌరవం దెబ్బతింటుంది. అటువంటి ప్రతిభగలవారి గౌరవం కాపాడాలంటే నకిలీ డాక్టరేట్లను అరికట్టవలసిన అవసరం ఉంది. ఇటువంటి సంస్థలు రూ.20 వేల నుండి రూ.50 వేల వరకు ఒక్కొక్కరి నుండి వసూలు చేసి పేరొందిన



గొప్పకళాక్షేత్రంలో వైభవంగా నకిలీ డాక్టరేట్ల ప్రదాన సభను నిర్వహిస్తున్నారు. తమాషా విషయమేమిటంటే ఇటువంటి దోపిడీ సంస్థలు అతిథులుగా పిలవగానే పద్మశ్రీ పురస్కార గ్రహీతలు మొదలుకుని, కేంద్రసాహిత్య అకాడెమీ పురస్కార గ్రహీతలు, కళారత్న అవార్డు గ్రహీతలు, ప్రముఖులుగా ప్రశంసలందుకుంటున్నవారు సైతం ఎగబడి అతిథులుగా వెళుతున్నారు. అటువంటి వారంతా పురస్కార ప్రదాతలుగా ఉండటం వల్ల ఆ పురస్కారం చాలాగొప్పదనే భావన చూసే వారికి ఇంతమంది ప్రముఖుల చేతులమీదుగా ఈ నకిలీ గౌరవ డాక్టరేట్ అందుకున్న కలుగుతుంది. ఇదోరకమైన మాయ. వారు తమ పట్టణాలకు వెళ్ళి గౌరవ డాక్టరేట్ పొందినట్టు పత్రికలకు ప్రకటనలు ఇచ్చి తాము ప్రతిభావంతులమని సమాజానికి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఫోటోలలో ప్రముఖులు ఉండటంతో ఇది చాలా గౌరవప్రదమైన డాక్టరేట్ అని భ్రమపడి విలేకర్లు విపరీతంగా కవరేజ్ ఇస్తున్నారు. ఆ డాక్టరేట్ నకిలీది అని తెలిసేలోపు అందుకున్న వారు ప్రతిభావంతులుగా గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఇటువంటి నకిలీ డాక్టరేట్ల ప్రదాన కార్యక్రమానికి ప్రముఖులు వెళ్ళడం మానుకుంటేనే వీటిని అరికట్టడానికి అస్కారం ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. మంచి, చెడు విజ్ఞత తెలిసిన విద్యాధికులు కూడా అనాలోచితంగా ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొని నకిలీ డాక్టరేట్లకు ఎక్కడలేని గుర్తింపును ఇస్తున్నారు. కాబట్టి ఇటువంటి సంస్థలు ప్రముఖులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించినప్పుడు 'ఇవి నకిలీ డాక్టరేట్లు, వీటిని ప్రదానం చేయడం తప్పు' అని నిర్వాహులను మందలించవలసిన బాధ్యత వారిపై ఉంది. ముఖ్య అతిథులుగా వెళ్ళి పేపర్లో ఫోటోలు వేయించుకుందామని భావిస్తే తమ ప్రతిష్ఠ కూడా దిగజారిపోతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. మాకు ఐఎస్ఓ గుర్తింపు ఉంది కాబట్టి మా సంస్థ గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేయడానికి అర్హత పొందిందని కొన్ని సంస్థలవారు బుకాయిస్తున్నారు. ఈ నేపథ్యలో ఐఎస్ఓ అంటే ఏమిటో తెలుసుకుందాం.

### ఐఎస్ఓ అంటే ఏమిటి?

ఐఎస్ఓ అంటే (ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్) ఈసంస్థ స్విట్జర్లాండ్లోని జెనీవాలో ఉన్న ఒక అంతర్జాతీయ ప్రమాణ సంస్థ. ఇది ఉత్పత్తులు, సేవలు, నాణ్యత నిర్వహణ వ్యవస్థలు ఇత్యాది వాటికి ప్రమాణాలు ఇవ్వడం మాత్రమే చేస్తుంది. ఐఎస్ఓ9001 క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఐఎస్ఓ 14001 ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్. ఇలాంటి వాటి ద్వారా ఒక సంస్థ పని నాణ్యత, విధాన పద్ధతులు సరైనవా అనిమాత్రమే నిర్ధారిస్తారు. అంతే కానీ ఐఎస్ఓ ఎప్పుడూ విద్యా అర్హతలు ఇవ్వదు. డాక్టరేట్లు ఇవ్వవడానికి అనుమతి అంతకన్నా ఇవ్వదు. ఐఎస్ఓ సర్టిఫికేట్ ఉన్నప్పటికీ అది విద్యా గుర్తింపు కాదు. నిజమైన డాక్టరేట్లను యూజీసీ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలు, కేంద్ర, రాష్ట్రప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, డీమ్డ్‌యూనివర్సిటీలు, విదేశీ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలుమాత్రమే చట్టబద్ధమైన డాక్టరేట్లు ఇవ్వగలవు. కులం బలంగా పని చేస్తున్న ఈ రోజుల్లో మతపరమైన డాక్టరేట్లు ఇచ్చేవారు ఒక అడుగు ముందుకు వేసి పద్యకవులు, వచన కవులకు కూడా డాక్టరేట్లు ఇవ్వడం ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాలలోని పలురంగాలలో ప్రతిభావంతులకుడాక్ట రేట్లు ఇస్తున్నామని కొన్ని విదేశాలకు చెందిన విశ్వవిద్యాల యాలు సైతం హైదరాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతా లలో ఒకరోజు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆసక్తి ఉన్న వంద మందిని సేకరించి ఒక్కొక్కరి నుండి రూ.50 వేలువసూలు చేసి అట్టహాసంగా కార్యక్రమాన్ని జరిపిగౌరవ డాక్టరేట్లు ఇస్తున్నారు. ఈ విధంగా వారు ఒక్కరోజు నిర్వహించిన కార్యక్రమానికిగాను రూ. 50లక్షలు సంపాదించుకుంటున్నారు. ఆ విశ్వవిద్యాలయానికి గుర్తింపు ఉందో?లేదో ఎవరు చూడరు. రూ.50 వేలు చెల్లించి గౌరవ డాక్టరేట్ తెచ్చేసి సమాజంలో రాత్రికిరాత్రి పేరుప్రఖ్యాతులు సంపాదించుకోవాలనే తపన తప్ప వీరివల్ల సమాజానికి ఎటువంటి ఉపయోగం లేదని గ్రహించలేకపోతున్నారు. ఇలా నకిలీ డాక్టరేట్లు ఇచ్చే సంస్థలు తెలుగు రాష్ట్రాలలో చాలా ఉన్నాయి. ఈ మధ్యకాలంలో రూ. 150 ఇస్తే చాలు ఆన్లైన్లో డాక్టరేట్ ఇస్తున్నట్టు ధ్రువపత్రాలను పప్పుబెల్లాలవలే పంచేస్తున్నారు. అలా ధ్రువపత్రాలను పొందినవారు వాటిని సామాజిక మాధ్యమాలలో పెట్టుకుని తెలుగు సాహిత్యాన్ని తామే ఉద్ధరిస్తున్నట్టు గొప్పలు చెప్పుకుంటున్నారు. ప్రముఖులు ఇటువంటి నకిలీ సంస్థలు ఇచ్చే డాక్టరేట్లు, పురస్కార సభలకు వెళ్ళి వారి స్థాయిని. తగ్గించుకోవద్దని రచయితలు సూచిస్తున్నారు. డాక్టరేట్లు, పురస్కారం ఇచ్చేవాడి అర్హత ఏమిటి అని ఎవరూ ప్రశ్నించడం లేదు. ఇటువంటి నకిలీ సంస్థలపై ప్రభుత్వ దృష్టిపెట్టి తీవ్రస్థాయి చర్యలు చేపట్టి, వారి ఆటలు సాగకుండా అడ్డుకట్ట వేసి ప్రతిభావంతుల ఆత్మగౌరవాన్ని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# మైక్రో ఫైనాన్స్‌ల ఆగడాలను ఆపలేమా?

కామిడి సతీష్ రెడ్డి

ఉభయ తెలుగు రాష్ట్రాలలో మైక్రో ఫైనాన్స్‌ల ఆగడాలు శృతిమించి పోతున్నాయి. గతంలో పలువురు పేదమహిళల ప్రాణాలు బలిగొన్న మైక్రోఫైనాన్స్‌లు మళ్లీ విజృంభిస్తున్నాయి. పేద కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా పతనం చేస్తూ వారిపాలిట శాపంగా మారిన మైక్రో ఫైనాన్స్‌లను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ప్రభుత్వం నిషేధించింది. తిరిగి పుంజుకున్న మైక్రో ఫైనాన్స్‌లు ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుంటూ పడగ విప్పుతున్నాయి. తీసుకున్న రుణాన్ని ప్రతీవారం చెల్లించాల్సిన మైక్రోఫైనాన్స్‌ల ఊబిలో పేదవర్గాలు కూరుకుపోతున్నాయి. మరోసారి పాత దుర్ఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని పలువురు కోరుతున్నారు. సమభావన సంఘాలు, స్త్రీనిధి, ముద్ర తదితర రూపకాలలో ప్రభుత్వం రుణాలను అందిస్తున్నప్పటికీ పలువురు మహిళలు తక్షణ ఆర్థిక అవసరాల కోసం మైక్రో ఫైనాన్స్‌లను ఆశ్రయిస్తున్నారు. కానీ తిరిగి చెల్లింపులో ఇబ్బందులకు గురవుతూ మానసిక, ఆర్థికక్షోభకు గురవుతుండగా నెలవారీగా చెల్లించాల్సిన బ్యాంకు లింకేజీ రుణాలను చెల్లించలేకపోతున్నారు. దీంతో మైక్రో ఫైనాన్స్‌ల ఆగడాలను ప్రారంభంలోనే నియంత్రించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. భారత బ్యాంకింగ్ వ్యవస్థలో రుణాల చెల్లింపులో మహిళా సంఘాలే అగ్రగామిగా ఉంటున్నాయి. ఏ ఒక్క సభ్యురాలు రుణ వాయిదాల చెల్లింపులో ఆలస్యం చేసినా మిగతా సభ్యులు బాధ్యత వహిస్తూ ఆ మహిళతో రుణ వాయిదా చెల్లింపచేయడమో లేదా తామే భరించడమో చేస్తున్నారు. దీంతో మహిళా సంఘాల రికవరి సుమారు 100 శాతంగా ఉంటోంది. దీంతో మహిళల ఆర్థిక అవసరాలు, రుణాల చెల్లింపులో నిజాయితీని ఆసరాగా చేసుకుంటూ పలు మైక్రోఫైనాన్స్‌లు విజృంభిస్తున్నాయి. ఆర్‌బీఐ అనుమతులు, నిబంధనల మేరకే మైక్రోరుణాల మంజూరు ప్రక్రియను నిర్వహిస్తున్నామంటూ మైక్రోఫైనాన్స్‌ల ఏజెంట్లు



పట్టణాలలోని బస్తీలు, గ్రామాల్లో ఇల్లిలు తిరుగుతున్నారు. 10మందితో సంఘాలు ఏర్పాటు చేయించి రుణ మంజూరు తంతును పూర్తిచేసి వారంవారం రుణ వాయిదాలను వసూలు చేస్తున్నారు. మొదటి విడతగా ఒక్కో సభ్యురాలికి రూ. 30వేల మైక్రోరుణం మంజూరు చేస్తూ క్రమేపీ రుణ పరపతిని పెంచుతున్నారు. అంతేకాక ఆస్తులపై మార్టిగేజీ లోన్‌లు కూడా ఇస్తున్నారు. దీంతో పలువురు మహిళలు సంఘాలుగా ఏర్పడిన స్తోమతకు మించి మైక్రోరుణాలను స్వీకరిస్తూ చెల్లించలేక చతకిలపడుతున్నారు. రుణవాయిదా చెల్లించే రోజున ఇంటికి తాళం పెట్టి వెళ్తున్న సందర్భాలు, ఫోన్‌లో అందుబాటులో ఉండని పరిస్థితులు పెరుగుతున్నాయి. దీంతో సంఘం మిగతా సభ్యులు, మైక్రో ఫైనాన్స్ ప్రతినిధులు సభ్యురాళ్ల ఇంటి ముందు గొడవలు చేస్తున్నారు. గతంలో రుణగ్రహీతలు అయిన సభ్యురాళ్ల మరణిస్తే రుణ చెల్లింపు జరిపే వరకు అంత్యక్రియలు నిర్వహించకుండా అడ్డుకున్న పరిస్థితులు ఉండేవి. నేడు కూడా అలాంటి దుర్ఘటనలు పునరావృత్తమయ్యే ప్రమాదాలున్నాయని పలువురు అంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నిజిల్లా డివిజన్, మండలకేంద్రాల్లో వేలాది మైక్రో ఫైనాన్స్‌లు వున్నాయని చెన్నయి రాష్ట్రం నుండే కార్య కలాపాలు నిర్వహిస్తూ ఉన్నాయి. రూ.30 వేల నుంచి రూ.2లక్షల వరకు ఇస్తున్న రుణాలను 48 వారాల్లో సమ వాయిదాలతో చెల్లించాల్సి ఉంటుంది. ఒక్క వాయిదా చెల్లింపులో ఆలస్యం జరిగినా భారీ జరిమానాతో వసూళ్లు చేస్తున్నారు. సకాలంలో వాయిదాలు చెల్లించని రుణగ్రహీతల పరువును బజారులో నిలదీస్తున్నారు. ఈ క్రమంలో మైక్రో ఫైనాన్స్‌లను నిషేధించాలంటూ మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేనిపక్షంలో పలు పేదకుటుంబాలు విచ్ఛిన్నమయ్యే ప్రమాదాలు ఉన్నాయి. అవగాహన రాహిత్యం, ఆర్థిక అవసరాల కోసం అధికవడ్డీతో రుణాలుతీసుకుంటున్న పలువురు మహిళలు వాయిదాలు చెల్లించలేక మొహం చాటేస్తున్న పరిస్థితి ఉంది. స్తోమతకు మించి రుణాలు మంజూరు జరుగుతుండడంతో తిరిగి చెల్లించలేక ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. ప్రభుత్వం స్పందించకుంటే త్వరలోనే గత దుర్ఘటనలు పునరావృత్తమయ్యే ప్రమాదం ఉంది.

# రెవెన్యూ వ్యవస్థలో పర్యవేక్షణ అవసరం

తరిగోపుల నారాయణస్వామి

ప్రస్తుత కాలంలో మన సమాజంలో ఎదురవుతున్న సమస్యలలో ఒకటి రెవెన్యూ వ్యవస్థలో నెలకొన్న అవ్యవస్థలు. సాధారణ ప్రజలు తమ హక్కుల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ నిస్సహాయ స్థితిలో పడుతున్నారు. ప్రభుత్వం పౌరుల సేవ కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాలు కొంతమంది బలవంతుల ఆధీనంలోకి వెళ్లినట్లు అనిపిస్తోంది. సత్యం చెప్పాలంటే, ప్రజలకు సహాయం చేయాల్సిన కొందరు అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. గ్రామాల్లో భూము లపై హక్కుల నిర్ధారణ, వారసత్వ హక్కులు, సర్వే వివ రాలు వంటి ప్రాథమిక సేవలు సకాలంలో అందుబాటులో ఉండాలి. కానీ వాస్తవంలో ఇది చాలా అరుదుగా జరుగు తోంది. ప్రజలు దరఖాస్తులు వేసినా నెలల తరబడి సమా ధానాలు రాకపోవడం సాధారణ విషయంగా మారింది. కొన్నిసార్లు ఫైళ్లను కావాలనే ఆపివేయడం కూడా జరుగు తోందన్న అనుమానం ప్రజల్లో ఉంది. గ్రామస్థాయిలో భూ సమస్యలు చిన్న చిన్న అపార్థాల వల్ల పెద్ద సమస్యలుగా మారిపోతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన రెవెన్యూ వ్యవస్థలోని సిబ్బంది తగిన సమయానికి చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. దాంతో సమస్యలు పెరిగి కోర్టుల దాకా వెళ్లే పరిస్థితి ఏర్పడుతోంది. సాధారణ ప్రజలకు ఇది చాలా భారంగా మారుతోంది. రీ సర్వే పనులు చేపట్టినప్పటి నుండి చాలా చోట్ల భూముల సరిహద్దులు తప్పుగా నమోదు చేయబడటం, పాత రికార్డులతో కొత్త వివరాలు సరిపోలకపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రజలు తమ పూర్వీకుల నుండి వస్తున్న భూములకు కూడా హక్కులు నిర్ధారించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. భూములపై హక్కుల నిర్ధారణలో కొంత హక్కుదారుల కంటే బలమైన సంబంధాలు కలిగిన వారు తమ ఆధీనంలో పత్రాలు మలుచుకుని, అసలు హక్కుదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ పరిస్థితి గ్రామీణ ప్రజల్లో న్యాయం మీద నమ్మకాన్ని తగ్గిస్తోంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కూడా పలు అవ్యవస్థలు చోటు చేసుకుంటు



న్నాయి. ఒక భూమి పై రెండు మూడు రకాల పత్రాలు తయారు అవుతున్న సంఘటనలు తరచూ వినిపిస్తున్నాయి. ఇది ప్రజల్లో భయాన్ని కలిగిస్తోంది. భూమి కొనుగోలు చేసిన తర్వాత కూడా తామే నిజమైన యజమానులమా కాదా అన్న అనుమానం వారికి మిగిలిపోతోంది. దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం ఒక పెద్ద సమస్యగా ఉంది. ఒక సాధారణ సర్టిఫికెట్ పొందడానికి కూడా వారాల తరబడి తిరగాల్సిన పరిస్థితి. ఆన్లైన్ వ్యవస్థలు వచ్చినప్పటికీ వాటి ద్వారా పూర్తి పరిష్కారం లభించడం లేదు. సాంకేతిక లోపాలు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల సిబ్బంది తీరుతో ప్రజలు భయ పడి సరైన సమాచారం అడగకుండానే వెళ్లిపోతున్నారు. ప్రజాసేవకులు కావాల్సిన వారు బలవంతుల పక్షాన నిలబడి ప్రజలను వెనక్కి తగ్గేలా చేస్తున్నారనే భావన పెరుగుతోంది. సమస్యలు పెరగడానికి ప్రధాన కారణం పర్యవేక్షణ లోపం. ఉన్నతాధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయకపోవడం వల్ల క్రింద స్థాయిలో అనేక అక్రమాలు జరుగుతున్నాయి. ఫిర్యాదులు చేసినా సరైన స్పందన లేకపోవడం కూడా ప్రజలలో నిరాశను పెంచు తోంది. ఈ పరిస్థితుల్లో సాధారణ ప్రజలు న్యాయం కోసం మధ్యవర్తులు, రాజకీయ నాయకులు లేదా న్యాయవాదుల సహాయం తీసుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. ఇది సమయ పరంగా, ఆర్థికపరంగా భారంగా మారుతోంది. రెవెన్యూ వ్యవస్థపై ప్రజలకు తిరిగి నమ్మకం కలిగించాలంటే కఠిన మైన చర్యలు అవసరం. ఫైళ్ల ఆలస్యం, తప్పు రికార్డులు, బలవంతుల ఆధిపత్యం, సిబ్బంది నిర్లక్ష్యం వంటి అంశాల ను సీరియస్‌గా పరిగణించి తక్షణ పరిష్కారం చేయాలి. ప్రజలు హక్కుల కోసం అధికారులను వేడుకోవాల్సిన పరి స్థితి కాకుండా, వారు స్వయంగా సేవలు అందేలా వ్యవస్థ మారాలి. పారదర్శకత, బాధ్యత, సమయపాలన వంటి విలువలను రెవెన్యూ వ్యవస్థలో అమలు చేయాలి. ప్రజల భూముల సమస్యలు పరిష్కారమైతే సమాజంలో శాంతి, న్యాయం నెలకొంటుంది. ఈ సమస్యలను వాయిదా వేస్తే సామాజిక అసమానతలు పెరుగుతాయి. అందుకే రెవెన్యూ వ్యవస్థలో తక్షణ సంస్కరణలు అవసరం. రెవెన్యూ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తే గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. లేకపోతే బలవంతులు మాత్రమే లాభపడే పరిస్థితి కొనసాగుతుంది. అందుకే ప్రభుత్వ యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలి. ఈ సమస్యలను ప్రతి పౌరుడు సీరియస్‌గా పరిగణించి, సమాజంలో న్యాయం

15-10Pg5.qxd:15-10Pg5.qxd 1/1/02 5:57 AM Page 1



# 71 మందితో బీహార్ బిజెపి తొలి జాబితా

## కేంద్ర మాజీ మంత్రి, ఇద్దరు డి.సిఎంలకు చోటు, స్పీకర్ నందకిశోర్ యాదవ్‌కు దక్కని కమలం టిక్కెట్

**పాట్నా, అక్టోబరు 14:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బిజెపి 71 మంది పేర్లతో తొలి జాబితా విడుదల చేసింది. ఇందులో 9 మంది మహిళలకు కమలం పార్టీ టికెట్లు ఇచ్చింది. ఈ జాబితాలో మాజీ కేంద్ర మంత్రి రాంక్రిపాల్ యాదవ్, ఇద్దరు డిప్యూటీ సిఎంలు పేర్లుండగా, స్పీకర్ నందకిశోర్ యాదవ్‌కు చోటు దక్కలేదు. డిప్యూటీ సిఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హాల తారాపూర్, లఖిసరాయ్‌ల నుంచి పోటీ చేస్తుండగా, మాజీ కేంద్ర మంత్రి రాంక్రిపాల్ యాదవ్ దానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతున్నారు. ఇక అసెంబ్లీ స్పీకర్ నందకిశోర్ యాదవ్ 2010 నుంచి పాట్నా సాహిబ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఈసారి ఆ స్థానం నుంచి రత్నేష్ కుశ్వాహాను బిజెపి బరిలోకి దించింది. సీనియర్ బిజెపి నేత, మాజీ మంత్రి తార్‌కిశోర్ ప్రసాద్ (కటిహార్), ఆరోగ్య మంత్రి మంగల్ పాండే (సివాన్), మరో మంత్రి నితిన్ నబిన్ (బంకిపూర్) లకు తొలి జాబితాలోనే టికెట్లు దక్కించుకున్నారు. కామన్‌వెల్త్ గేమ్స్ గోల్డ్ మెడలిస్ట్ శ్రేయాసి సింగ్ మరోమారు జముయి నియోజకవర్గంలో తన భవితవ్యం తేల్చుకోనున్నారు. 243 బీహార్ అసెంబ్లీలో ఎన్‌డిఎ కూటమి తరఫున బిజెపి 101, జెడియు 101, ఎల్‌జెపి(ఆర్‌వి) 29, ఆర్‌ఎల్‌ఎం 6, హెచ్‌ఎఎం 6 సీట్లలో పోటీ చేస్తున్నాయి. ఈ మేరకు కూటమిలోని పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు కుదిరిన విషయం తెలిసిందే.







### ప్రశాంత్ కిశోర్ 65 మందితో రెండో జాబితా

ప్రశాంత్ కిశోర్ తన జన్ సురాజ్ పార్టీ తరఫున 65 మంది అభ్యర్థుల పేర్లతో రెండో జాబితాను విడుదల చేశారు. ప్రతి వర్గానికి ప్రాతినిధ్యం కల్పిస్తామని చెబుతూ వస్తున్న ప్రశాంత్ కిశోర్ ఆమేరకు కుల, మత, వర్గ సమీకరణాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. అత్యంత వెనుకబడిన తరగతులకు చెందిన 14 మందికి పీకే అవకాశం కల్పించారు. అలాగే మైనారిటీలకు 14 సీట్లు కేటాయించారు. మరో 10 మంది ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులను జన్ సూరజ్ పార్టీ తరఫున పోటీ చేయిస్తున్నారు. దీంతో ఇప్పటి వరకు 116 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన ప్రశాంత్ కిశోర్, ఏ స్థానం నుంచి పోటీ చేస్తున్నది ఇంకా వెల్లడించలేదు. అసలు పోటీ చేస్తాడా లేదా అన్నదానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. 1989 భాగల్పూర్ అల్లర్ల బాధితుల తరఫున ఉచితంగా వాదించిన లాయర్ అభయ్ కాంత్ ఝా, సివాన్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ షానవాజ్ ఆలం బధారియా నుంచి పోటీ చేయనున్నారు. రిటైర్డ్ పోలీస్ అధికారి నస్రుల్లా ఖాన్ నోఖా (రోహ్తాస్) నుంచి, ప్రొఫెసర్ శశికాంత్ ప్రసాద్ పుల్వారీ నుంచి బరిలోకి దిగుతున్నారు. మొదటి జాబితా(51)లోని అభ్యర్థులలో 49 మంది తొలిసారి పోటీ చేస్తున్న వారే. మలి జాబితాలోనూ వైద్యులు, న్యాయవాదులు, సివిల్ సర్వీసెస్ మాజీ అధికారులున్నారు.

### తండ్రి టికెట్లిచ్చాడు.. కొడుకు వెనక్కి తీసుకున్నాడు

బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మహాకూటమిలో కీలక భాగస్వామి ఆర్‌జెడిలో తండ్రి, కొడుకుల మధ్య టికెట్ల పంచాయతీ రచ్చకెక్కింది. సోమవారం మధ్యాహ్నం అధినేత లాలూప్రసాద్ యాదవ్ తమ పార్టీ విధేయులు కొందరికి ఫోన్ చేసి, ఇంటికి ఆహ్వానించారు. వారికి స్వయంగా బి.ఫారాలు అందజేశారు. కార్యకర్తలు, అనుచరులతో సంబరాలు చేసుకుంటూ స్వస్థలాలకు వెళ్లిపోయారు. టికెట్ల విషయం తెలిసిన లాలూ తనయుడు తేజస్వి యాదవ్ తండ్రి లాలూపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎవరెవరికి టికెట్లు తీసుకున్నారో వారందరికీ రాత్రి ఫోన్ చేసి, ఆయా బి.ఫారాలు వెనక్కి తీసుకున్నాడు. మహాఘట్ బంధన్‌కు సంబంధించి సీట్ల సర్దుబాటు ఇంకా కొలిక్కి రాలేదు. అప్పుడే టికెట్ల కేటాయింపు మంచిది కాదని, అందుకే తేజస్వి యాదవ్ ఆ నిర్ణయం తీసుకున్నారని ఆర్‌జెడి పార్టీ వర్గాలు తెలిపాయి. తండ్రి టికెట్లు ఇస్తే, కొడుకు వెనక్కి తీసేసుకున్నాడంటూ బీహార్ రాజకీయ వర్గాలలో చర్చనీయాంశమైంది.

**మహాకూటమికి కుదిరిన సీట్ల సర్దుబాటు?**

ఆర్‌జెడి- కాంగ్రెస్ నేతృత్వంలోని మహాఘట్ బంధన్ కూటమిలో సీట్ల సర్దుబాటు కొలిక్కి వచ్చినట్లు సమాచారం. ఆర్‌జెడి 135, కాంగ్రెస్ 61 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. మిగిలిన సీట్లలో కూటమిలోని పార్టీలకు కేటాయించాలని సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు ఆర్‌జెడి పార్టీ వర్గాలు తెలిపాయి. మరోవైపు సిపిఐ(ఎంఎల్) 18 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది.

# పాక్ పిఎం ప్రశంసలతో ట్రంప్ ఉక్కిరిబిక్కిరి



**ఇస్లామాబాద్, అక్టోబరు 14:** ఇజ్రాయెల్-హామాస్‌ల యుద్ధం ముగింపునకు సంబంధించి ఈజిప్టులోని షర్మ్-షేక్‌లో శాంతి ఒప్పందంపై దేశాధినేతలు సంతకాలు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ ట్రంప్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. ఆయనంత గొప్ప అధ్యక్షుడు లేడన్నట్లు వ్యాఖ్యలు చేశారు. షరీఫ్ మాటలకు ట్రంప్ ఉక్కిరిబిక్కిరి అయిపోయారు. చివరకు తాను మాట్లాడాల్సింది ఏమి లేదంటూ చేతులెత్తేసి ఇంటికి వెళ్లిపోదామంటూ షరీఫ్‌తో చమత్కరించారు. షెహబాజ్ మాట్లాడుతూ 'ఈ రోజు చరిత్రలో గొప్ప రోజులలో ఒకటి. ఎందుకంటే అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలో అవిశ్రాంత ప్రయత్నాల తర్వాత గాజాలో శాంతి సాధన అయ్యింది. ఆయన నిజంగా శాంతిని కోరుకునేవాడు. ట్రంప్ ఈ ప్రపంచాన్ని శాంతి, శ్రేయస్సుతో జీవించేలా చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేశారు' అని కొనియాడారు. ఈ సందర్భంగా భారత్-పాక్ మధ్య జరిగిన ఘర్షణను కూడా ట్రంపే ఆపారంటూ క్రెడిట్ ఇచ్చేశారు. 'భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని ఆపడంతోపాటు కాల్పుల విరమణ సాధించడానికి ట్రంప్ అసాధారణ ప్రయత్నాలు చేశారు. భారత్-పాక్ రెండూ అణ్వస్త్ర శక్తులు. ఆ నాలుగు రోజుల్లో ట్రంప్, ఆయన అద్భుతమైన బృందంతో జోక్యం చేసుకోకపోతే.. ఆ ఘర్షణలు పశ్చిమాసియాకు విస్తరించి ఉండేవి. ఏం జరిగిందో చెప్పేందుకు కూడా ఎవరూ మిగిలేవారు కాదు. ఇందుకుగాను నోబెల్ శాంతి బహుమతికి పాక్ ఆయన్ను నామినేట్ చేసింది. ఇది అందుకునేందుకు ఆయన అర్హుడు. ఇప్పటివరకు ఏడు యుద్ధాలు ఆపారు. ఇది ఎనిమిదవది' అంటూ షరీఫ్ తన ప్రసంగాన్ని ముగించారు. షరీఫ్ ప్రసంగం నేపథ్యంలో అక్కడే ఉన్న ఇటలీ ప్రధాని జార్జియా మెలోని నోటిమీద చేయి వేసుకొని చూస్తూ ఉండిపోయారు. షరీఫ్ ప్రసంగం తర్వాత ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. షరీఫ్ ప్రసంశలతో ఉబ్బితబ్బిబ్బయిన ట్రంప్ ఇది తాను ఊహించలేదన్నారు. ఇంకా తాను మాట్లాడేందుకు ఏమీ లేదంటూ ఇంటికి వెళ్దాం అంటూ చమత్కరించారు. దీంతో ఆ ప్రాంగణం మొత్తం నవ్వులు విరిశాయి.

### షరీఫ్ సమక్షంలోనే ట్రంప్ భారత్‌పై పొగడ్తలు

#### ఆ దేశంతో గొడవ పడకండి అంటూ పాక్ ప్రధానికి హితవు

**కైరో, అక్టోబరు 14:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై పొగడ్తలు కురిపించారు. ఇండియా చాలా గొప్ప దేశమని, తన స్నేహితుడు అక్కడ ఉన్నత పదవిలో ఉన్నాడని వ్యాఖ్యానించారు. ఈజిప్ట్‌లో జరిగిన పీస్‌సమ్మిట్‌లో ట్రంప్ ఈ వ్యాఖ్యలుచేశారు. ఈ సమిట్‌కు ప్రపంచ దేశాల అధ్యక్షులు, ప్రధానులు, ప్రతినిధులు హాజరయ్యారు. ట్రంప్ వెనకే పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ఉన్నారు. ట్రంప్ తన ప్రసంగంలో భాగంగా భారత్‌ను పొగడడంతో పాటు ఇండియా, పాక్ సామరస్యంగా కలిసి ఉంటాయని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతటితో ఆగకుండా తన వెనకే ఉన్న పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను ఇదే విషయమై అక్కడికక్కడే ప్రశ్నించారు. భారత్‌తో గొడవ పడకుండా కలిసి ఉంటారు కదా?అని అడగగా షెహబాజ్ షరీఫ్‌కు ఏం చెప్పాలో అర్థంకాక అలాగే అన్నట్లు నవ్వుతూ తలూపడం కనిపించింది.




### మీరు చాలా అందంగా ఉన్నారు..

#### ఇటలీ ప్రధానిపై అమెరికా అధ్యక్షుడు ప్రశంసలు

**కైరో, అక్టోబరు 14:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనదైన శైలిలో మరో సారి వార్తల్లో నిలిచారు. ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీని ఉద్దేశించి ఆయన చేసిన కొన్ని సరదా వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఓ అంతర్జాతీయ కార్యక్రమంలో ఇతర దేశాధినేతల సమక్షంలో మెలోనీ అందాన్ని ఆయన బహిరంగంగా ప్రశంసించారు. ఈజిప్టులో జరిగిన ఓ శాంతి ఒప్పందంపై సంతకాల కార్యక్రమానికి ట్రంప్, మెలోనీ సహా పలువురు నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, నిజానికి ఇలాంటి మాటలు చెప్పడానికి నాకు అనుమతి లేదు. బహుశా ఇలామాట్లాడితే నారాజకీయ జీవితం కూడా ముగిసిపోవచ్చు. అయినా సరే నేను ఆ అవకాశాన్ని తీసుకుంటున్నానని అన్నారు. అనంతరం మెలోనీ వైపు చూస్తూ, మిమ్మల్ని అందంగా ఉన్నారని పిలవడంలో మీకు ఎలాంటిఅభ్యంతరంలేదు కదా? ఎందుకంటే మీరునిజంగానే అలా ఉన్నారని పేర్కొన్నారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలతో అక్కడి వాతావరణం ఒక్కసారిగా ఆహ్లాదకరంగా మారింది. ప్రధాని మెలోనీతో పాటు అక్కడ ఉన్న ఇతర నేతలందరూ నవ్వులు చిందించారు. అనంతరం ట్రంప్ మాట్లాడుతూ జార్జియా మెలోనీ ఒక అద్భుతమైన నాయకురాలని కొనియాడారు. శాంతి ఒప్పందం కోసం ఆమె ఇక్కడికి వచ్చినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించినవీడియోలు ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.


# అమెరికా అధ్యక్షుడికి మాజీల ప్రశంసలు

## గాజా శాంతి ఒప్పందంపై ప్రపంచనేతల హర్షం



**కైరో, అక్టోబరు 14:** అమెరికా రాజకీయాల్లో అరుదుగా కనిపించే దృశ్యం ఆవిష్కృతమైంది. ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఆయన రాజకీయ ప్రత్యర్థులు, మాజీ అధ్యక్షులు జో బైడెన్, బిల్ క్లింటన్ ప్రశంసల వర్షం కురిపించారు. ఇజ్రాయెల్‌హమాస్ మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరదించుతూ, ట్రంప్ చొరవతో కుదిరిన శాంతి ఒప్పందమే ఈ అనూహ్య పరిణామానికి కారణమైంది. ఈ ఒప్పందంలో భాగంగా, రెండేళ్లుగా హమాస్ చెరలో ఉన్న 20 మంది ఇజ్రాయెలీ బందీలు సురక్షితంగా తమ స్వదేశానికి చేరుకున్నారు. ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళికలో భాగంగా ఈ కీలక ముందడుగు పడింది. ఈ ఒప్పందంపై మాజీ అధ్యక్షుడు జో బైడెన్ హర్షం వ్యక్తం చేశారు. గాజా ఒప్పందాన్ని ఆయన స్వాగతించారు. ఇలాంటి ఒప్పందం కుదిరేలా చూడటం సులభమైన విషయం కాదు. బందీల విడుదల చాలా సంతోషాన్నిచ్చిందని ఆయన అన్నారు. అమెరికా, ప్రపంచ దేశాల మద్దతుతో మధ్యప్రాచ్యం శాంతి బాట పడుతోందని బైడెన్ వ్యాఖ్యానించారు. మరో మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ కూడా ట్రంప్ దౌత్యాన్ని కొనియాడారు. హమాస్ దాడితో మొదలైన ఘర్షణలో జరిగిన మానవ నష్టం తీవ్రంగా బాధించింది. ఇప్పుడు కాల్పుల విరమణ జరగడం, 20 మంది బందీలు విడుదల కావడం, గాజాకు మానవతా సాయం అందడం గొప్ప విషయం. ఈ ఘనత అధ్యక్షుడు ట్రంప్, ఆయన బృందం, ఖతార్ వంటి దేశాలకు దక్కుతుందని క్లింటన్ ప్రశంసించారు. రాజకీయ ప్రత్యర్థుల నుంచి వస్తున్న ఈ పొగడ్తలపై అధ్యక్షుడు ట్రంప్ స్పందిస్తూ, ఇదంతా చాలా బాగుంది. వారు వాస్తవాలు మాట్లాడుతున్నారని అన్నారు. కాగా, ఈజిప్టులోని షర్మ్ ఎల్‌షేక్‌లో ఈ చారిత్రక శాంతి ఒప్పందంపై అధికారికంగా సంతకాలు జరిగాయి. పలు దేశాల అగ్రనేతల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఈ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలి సంతకం చేయగా, ఆ తర్వాత ఈజిప్టు, ఖతార్, తుర్కియే అధినేతలు సంతకాలు చేశారు.

# పింఛన్ విత్‌డ్రాలలో భారీ మార్పులకు ఇపిఎఫ్‌ఒ నిర్ణయం





**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ఏడుకోట్లకు పైగా పీఎఫ్ చందాదారుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని పాక్షిక విత్‌డ్రాలకు సంబంధించిన నిబంధనలు సరళీకరిస్తూ ఈపీఎఫ్‌వో బోర్డు నిర్ణయం తీసుకుంది. చందాదారులు తమ ఈపీఎఫ్ ఖాతా నిల్వలో వంద శాతం వరకు విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంటుంది. కేంద్ర కార్మిక శాఖ మంత్రి మాండవీయ నేతృత్వంలో జరిగిన ఈపీఎఫ్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ) సమావేశంలో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నట్టు కార్మిక మంత్రిత్వ శాఖ సోమవారం వెల్లడించింది. ఈపీఎఫ్ సభ్యుల సౌకర్యార్థం ఈపీఎఫ్ స్కీమ్‌లోని పాక్షిక విత్‌డ్రా నిబంధనలను సులభతరం చేయాలని సీబీటీ నిర్ణయించింది. తాజా నిర్ణయంమేరకు చందాదారులు ఉద్యోగి, యజమాని వాటాతో సహా ప్రావిడెంట్ ఫండ్‌లోని అర్హమైన బ్యాలెన్స్‌లో వంద శాతం వరకు విత్‌డ్రాచేసుకునే అవకాశం ఉంటుంది. ఈమేరకు 13 క్లిష్టమైన నిబంధనలను ఒక నిబంధనగా క్రమబద్ధీకరించింది. దీనిని మూడు రకాలుగా వర్గీకరించింది. అవి ముఖ్యమైన అవసరాలు (అనారోగ్యం, విద్య, వివాహం), గృహ అవసరాలు, ప్రత్యేక పరిస్థితులు. మరోవైపు ఉపసంహరణ పరిమితులను కూడా సరళీకరించారు. విద్య కోసం విత్‌డ్రాలు పదిసార్ల వరకు, వివాహం కోసం ఐదుసార్ల వరకు అనుమతించారు. ఇక అన్ని పాక్షిక విత్‌డ్రాలకు సంబంధించిన కనీస సర్వీసును 12 నెలలకు తగ్గించారు. ఇంతకు ముందు ప్రత్యేక పరిస్థితుల కింద చందాదారు పాక్షిక ఉపసంహరణకు సంబంధించి ప్రకృతి విపత్తు, సంస్థల లాకౌట్లు/మూసివేతలు, నిరుద్యోగం, మహమ్మారుల విజృంభణ వంటి కారణాలను స్పష్టం చేయాల్సిన అవసరం ఉండేది. ఇప్పుడు చందాదారు ఏ కారణాన్ని పేర్కొనకుండానే దరఖాస్తు చేసుకో వచ్చు. పీఎఫ్ ఖాతాలో జమ చేసే మొత్తంలో 25 శాతాన్ని కనీస నిల్వగా ఉంచాలన్న నిబంధన తీసుకువచ్చారు. దీంతో ఈపీఎఫ్‌వో అందించే అధిక వడ్డీ రేటు (ప్రస్తుతం 8.25 శాతం వడ్డీ) ప్రయోజనాన్ని సభ్యులు పొందడానికి అవకాశం ఏర్పడుతుంది. ఇది పదవీ విరమణ సమయానికి నిధిని కూడబెట్టుకోవడానికి దోహదపడనుంది. ఈపీఎఫ్ ముందస్తు ఫైనల్ సెటిల్‌మెంట్‌ను పొందే వ్యవధిని ప్రస్తుత 2 నెలల నుంచి 12 నెలలకు మార్చారు. అలాగే తుది పెన్షన్ ఉపసంహరణ వ్యవధిని 2 నెలల నుంచి 36 నెలలకు మార్చారు. కాగా ఈపీఎఫ్ 95 పెన్షనర్ల ఇంటి వద్దనే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ (డీఎల్‌సీ) సర్వీసులు అందించడానికి గాను ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు (ఐపీపీబీ)తో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకోవడానికి బోర్డు ఆమోదం తెలిపింది. కాగా. వచ్చే నెల 1నుంచి పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు (డీఎల్‌సీ) ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది. ఈ కార్యక్రమం 30 వరకు అమలు కానుంది.



# సముద్రంలోనూ యుఎస్-చైనా ట్రేడ్ వార్

## నౌకలపై సైతం ప్రత్యేక ఫీజులు

**బీజింగ్, అక్టోబరు 14:** అమెరికా-చైనా మధ్య ఇటీవల వాణిజ్య ఉద్రిక్తతలు మరోసారి భగ్గు మన్న సంగతి తెలిసిందే. బీజింగ్‌పై అదనంగా 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనతో ఇరు దేశాల మధ్య మళ్లీ వాణిజ్య యుద్ధం రాజుకుంది. తాజాగా ఇరు దేశాలు నౌకలపై పరస్పర ప్రత్యేక ఫీజులు ప్రకటించాయి. అమెరికా యాజమాన్యం నిర్వహణలో ఉన్న నౌకలు, యుఎస్ నిర్వహించే లేదా ఆ దేశ జెండాలతో వచ్చే ఓడలపై ప్రత్యేక ఛార్జీలను వసూలు చేస్తున్నట్లు చైనా మంగళవారం ప్రకటించింది. అయితే, చైనా నిర్మించిన నౌకలకు ఈ ఫీజుల నుంచి మినహాయింపు ఉంటుందని స్పష్టం చేసింది. అటు అమెరికా కూడా మంగళవారం నుంచి ఈ ఫీజులు వసూలు ప్రారంభించింది.

**చివరి వరకూ పోరాడతాం: చైనా:** మరోవైపు, అమెరికా అదనపు సుంకాలపై చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పందించింది. 'వాణిజ్య యుద్ధం, టారిఫ్‌ల అంశంపై మా వైఖరి స్థిరంగా ఉంది. మీరు (అమెరికాను ఉద్దేశిస్తూ) యుద్ధం కోరుకుంటే మే చివరి వరకూ పోరాడతాం. అదే చర్చలు కావాలనుకుంటే మా తలుపులు తెరిచే ఉన్నాయి' అని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి వెల్లడించారు.

ప్రపంచంలో ఎక్కడా దొరకని అరుదైన ఖనిజాల ఎగుమతిపై ఇటీవల చైనా నియంత్రణలు విధించింది. ఇకపై విదేశీ కంపెనీలు వాటిని దిగుమతి చేసుకోవాలంటే ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఇది ట్రంప్‌నకు కోపం తెప్పించింది. దీంతో బీజింగ్‌పై 100 శాతం అదనపు సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. అవి నవంబరు 1వ తేదీ నుంచి గానీ, అంతకు ముందు నుంచి గానీ అమలులోకి వస్తాయని తెలిపారు. దీంతోపాటు చైనాకు అమెరికా సంస్థలు ఎగుమతి చేసే కీలక సాఫ్ట్‌వేర్‌ల పైనా నియంత్రణలు విధిస్తామని వెల్లడించారు.

# అఫ్ఘాన్‌తో సంబంధాలు నిలిపేశాం..

## పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్



**ఇస్లామాబాద్, అక్టోబరు 14:** అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్ సరిహద్దుల్లో ఇరుదేశాల బలగాల మధ్య ఘర్షణలు తీవ్రతరమయ్యాయి. ఈ క్రమంలో పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అఫ్ఘాన్‌తో ఉన్న అన్ని సంబంధాలను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు సంబంధించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'ప్రస్తుతం ప్రతిష్టంభన నెలకొంది. శత్రుత్వాలు లేవని మీరు చెప్పొచ్చు. కానీ ప్రస్తుత పరిస్థితులు దానికి ప్రతికూలంగా ఉన్నాయి. నేటికి దానితో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి సంబంధాలు లేవు' అని పేర్కొన్నారు. ఈ క్రమంలో రెండు దేశాల మధ్య ఉన్న శత్రుత్వం తిరిగి ప్రారంభమవుతుందన్నారు. ఈ సందర్భంగా చర్చలకు అవకాశం ఉంటుందా అనే ప్రశ్నకు.. బెదరింపులతో కూడి చర్చలు సరికావన్నారు. బెదరింపులపై చర్యల తర్వాత చర్చలకు అంగీకరిస్తామన్నారు. ఈ సందర్భంగా పాక్ సైనిక ప్రతిస్పందనకు ఆసిఫ్ మద్దతిచ్చారు. దాడికి ప్రతిదాడి సహజమన్నారు. పౌరులను, వారు ఉన్న ప్రాంతాలను లక్ష్యంగా చేసుకోలేదన్నారు. కేవలం వారి రహస్య స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. అఫ్ఘాన్ పలు ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం కల్పిస్తోందని ఆరోపించారు. అక్కడ అంతర్జాతీయ ఉగ్రవాదం ఉందని ప్రపంచానికి తెలుసన్నారు. తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్ (టిటిపి) చీఫ్ నూర్ వలీ మోహస్సూద్ గురించి అడగ్గా తాము లక్ష్యంగా చేసుకున్న వ్యక్తి వారి భూభాగంలోనే ఉన్నారని ఆసిఫ్ బదులిచ్చారు. ఈ సందర్భంగా దౌత్య ప్రయత్నాలలో నిజాయితీ అవసరమన్నారు.

పొరుగు దేశాలు మాతో సంతోషంగానే ఉన్నాయి. తాజా ఉద్రిక్తతలపై అఫ్ఘానిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ మాట్లాడారు. పాక్ తప్ప, పొరుగు దేశాలన్నీ తమతో సంతోషం గానే ఉన్నాయన్నారు. తమకు ఎవరితోనూ గొడ వలు అక్కర్లేదన్నారు. అఫ్ఘాన్‌లో శాంతి ఉందన్నారు.

# సంక్షిప్తంగా..

## మలేసియాలో చిన్నారులను కబళిస్తున్న వింతవైరస్..



**కౌలాలంపూర్, అక్టోబరు 14:** మలేషియాలో వేల మంది చిన్నారులు ఫ్లూ తరహా వ్యాధి బారినపడటం కలకలానికి దారి తీసింది. కొవిడ్ సంక్షోభం తొలి రోజులను గుర్తుకు తెస్తున్న ఈ పరిణామంతో అప్రమత్తమైన ప్రభుత్వం వెంటనే పలు స్కూళ్లకు సెలవులు ప్రకటించింది. అయితే, ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకునేందుకు తగిన అనుభవం వైద్య సిబ్బందికి ఉందని అక్కడి వైద్య శాఖ డైరెక్టర్ జనరల్ మహమ్మద్ ఆజమ్ అహ్మద్ తెలిపారు. ఇన్‌ఫెక్షన్ల వ్యాప్తి నిరోధానికి సంబంధించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా ఫాలో కావాలని స్కూల్ యాజమాన్యాలకు సూచించారు. ఎన్ని స్కూళ్లకు సెలవులు ప్రకటించారనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు . దేశ వైద్య శాఖ సమాచారం ప్రకారం, పలు ప్రాంతాల్లో చిన్నారులు ఫ్లూ తరహా ఇన్‌ఫెక్షన్ల బారిన పడ్డారు. 97 ప్రాంతాల్లో కేసుల సంఖ్య అధికంగా ఉంది. అంతకుముందుకు 14 ప్రాంతాల్లో కేసుల సంఖ్య ఎక్కువగా ఉండగా కేవలం వారం రోజుల్లో ఇన్‌ఫెక్షన్ క్లస్టర్ల సంఖ్య 97కు చేరుకుంది.

## మిలిటెంట్ల చొరబాట్లను భగ్నంచేసిన ఆర్మీ

**శ్రీనగర్, అక్టోబరు 14:** జమ్మూకశ్మీర్‌లో నియంత్రణ రేఖ వెంబడి సోమవారం మరోసారి ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. కుప్వారా జిల్లాలోని మచిల్, దుద్నియాల్ సెక్టర్‌లో చొరబాటు యత్నాలను భద్రతా దళాలు భగ్నం చేశాయి. ఇద్దరు ఉగ్రవాదులను మట్టుపెట్టాయి .మచ్చిల్ సెక్టర్‌లో నియంత్రణ రేఖకు సమీపంలో సోమవారంరాత్రి భద్రతా దళాలు ఉగ్రవాదుల కదలిక ల్ని గుర్తించాయి. ఈ క్రమంలో ఎన్‌కౌం టర్ జరగ్గా భారత సైన్యం జరిపిన కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఇక దుద్నియాల్ సెక్టర్‌లో పేలుళ్లు సంభవించడం ఆందోళనకు దారి తీసింది.దీంతో, భద్రతాదళాలు ఆ ప్రాంతమంతా జల్లెడ పట్టాయి. సరిహద్దు వెంబడి మళ్లీ చొరబాట్లకు ప్రయ త్నాలు మొదలయ్యాయన్న ఆందోళన వ్యక్తమవు తోంది. ఇప్పటికే భద్రతా దళాలు అనుమా నాస్పద ప్రాంతాల్లో ఉగ్రవాద ఏరివేత చర్యలు ప్రారంభించాయి. ఉగ్రవాదులకు సహకరిస్తున్న హ్యాండర్లు, సానుభూతిపరుల నెట్‌వర్క్‌ను ధ్వంసం చేసే పనిలో ఉన్నాయి.

## మరోదాడికి సిద్ధం అవుతున్న పాక్: మనోజ్‌కుమార్

**న్యూఢిల్లీ,అక్టోబరు 14:**పాకిస్థాన్ మరో దాడికి ప్రయత్నించే అవకాశం ఉందని వెస్టర్న్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్ కటియార్ హెచ్చరించారు. జమ్ము కశ్మీర్‌లో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ తరహాలో పాకిస్థాన్ మరో దాడికి ప్రయత్నిస్తే భారత్ నుంచి తీవ్ర ప్రతిస్పందన ఉంటుందని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా గట్టిగా బదులిచ్చినప్పటికీ పాకిస్థాన్ తన వైఖరిని మార్చుకోవడం లేదని విమర్శించారు. పాకిస్థాన్ ప్రతి కదలికపై దృష్టి సారించామని మనోజ్‌కుమార్ వెల్లడించారు. ఈసారి అలాంటి దుశ్చర్యకు పాల్పడితే మనం ఇచ్చే సమాధానం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. పాకిస్థాన్ దుందుడుకు చర్యలకు పాల్పడితే ఈసారి గట్టి గుణపాఠం చెబుతామని భారత సైన్యం గత నెలలోనే స్పష్టం చేసింది. ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌కు సమీపంలో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్‌లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన విషయం తెలిసిందే.

## ఫ్లాట్‌కొనాలని వెళ్లి 31వ అంతస్తు పైనుంచి పడి మృతి



**లక్నో, అక్టోబరు 14:** ఒక వ్యక్తి ఫ్లాట్ కొనుగోలు చేయాలని భావించి స్నేహితుడితో కలిసి అపార్ట్‌మెంట్ బిల్డింగ్ వద్దకు వెళ్లిన ఒక వ్యక్తి లోపల భవనం చూద్దామని 31వ అంతస్తు వరకూ వెళ్లి ఆపైనుంచి పడి చనిపోయిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. ప్రాపర్టీ డీలర్‌ను కలిసి మాట్లాడిన వెనువెంటనే ఆ బిల్డింగ్ 31వ అంతస్తు నుంచి కిందపడి అతడు మరణించాడు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. 27 ఏళ్ల సత్యం త్రిపాఠి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. ఇందిరపురంలో నిర్మించిన సాయా గోల్డ్ అవెన్యూ సొసైటీలోని ఒక ఎత్తైన అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ కొనుగోలు చేయాలని అతడు భావించాడు. ఆదివారం రాత్రి 8 గంటలకు సత్యం త్రిపాఠి తన స్నేహితుడు కార్తీక్ సింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారితో కలిసి ఫ్లాట్ చూడటానికి ఆ అపార్ట్‌మెంట్ బిల్డింగ్ వద్దకు వెళ్లాడు. ఆ ముగ్గురు సుమారు 50 నిమిషాలు అక్కడ ఉండి మాట్లాడుకున్నారు. ఇంతలో సత్యం త్రిపాఠి ఉన్నట్టుండి బిల్డింగ్ 31వ అంతస్తు నుంచి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడ్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు.

15-10pg6exHMNWJQE.qxd:15-10pg6exHMNWJQE.qxd 1/1/02 5:55 AM Page 1





## తిరుపతిలో డ్రగ్ ఇంజక్షన్స్ కలకలం

### ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

తిరుపతి, అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతిలో మత్తుకోసం డ్రగ్స్ ఇంజక్షన్‌లు వాడుతున్న ముగ్గురు వ్యక్తులను తిరుపతిలోని ఆర్‌సి రైల్వేగేట్ పట్టాలపై పోలీసులు పట్టుకున్నారు. డ్రోన్ సాయంతో దీన్ని గమనించిన పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని మత్తు ఇంజక్షన్‌లు తీసుకుంటున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి వారిని వెస్టుపోలీసుస్టేషన్‌లో ఉంచి విచారణ చేశారు. కౌన్సెలింగ్ ఇచ్చారు. యువత, వ్యక్తులు మత్తుకు బానిసలు కాకూడదని, జీవితం నాశనం చేసుకోవద్దని ఎస్పీ సుబ్బరాయుడు విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన గమనించాలని సూచించారు.



## తప్పుడు పోస్టులపై కఠిన చర్యలు

### ఇద్దరు వైసిపి నేతలు అరెస్టు

తిరుపతి, అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతిలో కల్తీమద్యం కలకలం, ప్రజల భద్రత ఎక్కడ అని తప్పుడు వీడియో సామాజిక మాధ్యమంలో ప్రచారం చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేసినట్లు తిరుపతి అదనపు ఎస్పీ రవి మనోహరచారి తెలిపారు. అరెస్టు అయినవారిలో చంద్రశేఖర్ వెంకటేశ్ (25), ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం వద్ద వ్యక్తిగత సహాయకుడుగా పని చేస్తున్నాడు. మరొకరు బ్రుంగి నవీన్(38) వైసిపి సోషల్ మీడియా టీం సభ్యుడుగా ఉన్నాడని తెలిపారు. అయితే ఇదంతా అసత్య ఆరోపణలేనని, ప్రభుత్వంపై తప్పుడు పోస్టులు పెడితే చట్టపరంగా చర్యలు తప్పవని అదనపు ఎస్పీ రవి మనోహరచారి హెచ్చరించారు.

## విద్యుదాఘాతంతో యువకుడు మృతి

తిరుపతిరూరల్, అక్టోబరు 14 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా తిరుపతిరూరల్ మండలం అవిలాల గ్రామ పంచాయతీలో విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ముని కుమార్ (38) అనే వ్యక్తి మృతి చెందాడు. మంగళ వారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు



ఇంటిలో మంటలు చెల రేగాయి. ఇంట్లో నిద్రించే మునికుమార్, అతని తల్లి అప్రమత్తమై బయటకు వచ్చేసారు. ఇంట్లో ఉండే విలువైన వస్తువులు కాలిపోతాయని గమనించిన మునికుమార్ వాటిని తీసుకురావటానికి మళ్లీ ఇంట్లోకి వెళ్ళి అగ్నికి ఆహుతి అయ్యాడు. దట్టమైన పొగ మధ్యలో చిక్కుకొని, ఉక్కిరిబిక్కిరై ఊపిరాడక మృతి చెందాడు. కొడుకు మరణించడంతో వృద్దురాలైన తల్లి కన్నీరు మున్నీరయ్యారు. మునికుమార్‌కు ఇంకా పెళ్ళికాలేదని, ఆ ఇంట్లో తల్లి కొడుకు మాత్రమే ఉండేవారని స్థానికులు తెలిపారు. మునికుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయాకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.



## దుర్గమ్మవారి దర్శనం ఆనందకరం: కేరళ డిజిపి

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 14 ప్రభాతవార్త: దుర్గమ్మవారిని దర్శించుకోవటం ఎంతో సంతోషంగా వుందని కేరళ రాష్ట్ర డిజిపి ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. డిజిపి దంపతులకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ రాధాకృష్ణ దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

### డిప్యూటి సిఎంకు దుర్గమ్మవారి వేదాశీర్వచనం



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు దుర్గమ్మవారి ఆశీర్వచనాలను వేదపండితులు అందించారు. మంగళవారం ఆయన కార్యాలయానికి వెళ్ళిన రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఇఓ వికె శీనా నాయక్‌ల బృందం ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదాలు, జ్ఞాపిక, శేషవస్త్రం అందించారు.

# వేదాల ప్రాశస్త్యాన్ని విశ్వవ్యాప్తం చేయాలి

### నందంపూడి వేద సభలో మాజీ సిజెఐ జస్టిస్ ఎన్‌వి రమణ



ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 14 ప్రభాతవార్త: వేద భూమిగా పేరొందిన భారతదేశంలో వేదాలకు తగిన గుర్తింపు లభించడం లేదని, వేద సభలు గ్రామ స్థాయిలో కాకుండా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో నిర్వహిస్తే వేదాల ప్రాశస్త్యాన్ని విశ్వవ్యాప్తంగా చాటి చెప్పడంతో పాటు వేదాలకు, వేద పండితులకు ఎంతో గుర్తింపు లభించి వారి ఆర్థిక సమస్యలు తీరుతాయని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ అభిప్రాయపడ్డారు. నందంపూడిలో వడ్లమాని లక్ష్మీనారాయణ అవధాని స్మృత్యర్థం ఆయన కుమార్డు సుబ్రహ్మణ్య ఘనాపాటి ఆధ్వర్యంలో వడ్లమాని లక్ష్మీనారాయణ మెమోరియల్ ట్రస్ట్ పేరిట వేద సభను మంగళవారం నిర్వహించారు. మహా మహోపాధ్యాయ శాస్త్రనిధి బ్రహ్మశ్రీ విశ్వనాధ గోపాలకృష్ణశాస్త్రి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకటరమణ మాట్లాడుతూ భారతదేశం సంస్కృతి, సాంప్రదాయాలకు పుట్టినిల్లని, దక్షిణ భారతదేశంలోని కోనసీమ ప్రాంతం వేద పండితులకు పుట్టిల్లన్నారు. వేద పండింతులకు ఎన్నో ఆర్థిక సమస్యలు ఉన్నాయని అయినప్పటికీ వేదాల ప్రాశస్త్యాన్ని, అర్థాలను సమాజానికి చాటిచెబుతున్నారన్నారు. వేదాలను పఠించడం వలన మాతృ భాషను, సంస్కృతిని పెంపొందించుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా వడ్లమాని లక్ష్మీనారాయణ అవధాని మోమోరియల్ ట్రస్టుకు రూ.2 లక్షలను విరాళంగా ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి ఆస్థాన వేద పండితులు ఉపాధ్యాయుల కాశీపతి సోమయాజి ఘనాపాటి, టిటిడి శ్రీ వెంకటేశ్వర హయ్యర్ వేదిక్ స్టడీస్ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ దువ్వూరి ఫణి యజ్ఞేశ్వరయాజులు, టిటిడి బోర్డు మాజీ సభ్యులు డొక్కా నాథ్ బాబు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పేరి కామేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు వడ్లమాని పద్మావతి, అనుపిండి బాబ్జి, నూకల శంభూ ప్రసాద్, వడ్లమాని కామేశ్వరరావు, అరిగెల బలరామ్మూర్తి, పితాని వీరాస్వామి, డీఎస్పీ సుంకర మురళీమోహన్, సిఐ ఆర్. భీమరాజు, తహసీల్దార్ బి. చిన్నబాబు, అధిక సంఖ్యలో టిటిడి ఆస్థాన వేదపండితులు పాల్గొన్నారు.

### సింహతలాటం బహుకరణ..

వడ్లమాని సుబ్రహ్మణ్య అవధాని తన మనమడు ప్రముఖ వేదపండితుడు ఉపాధ్యాయుల సుబ్రహ్మణ్య రవితేజ ఘనాపాటికి బహుకరించిన సింహతలాటం, ఒక లక్ష రూపాయల నగదును జస్టిస్ వెంకటరమణ రవితేజ ఘనాపాటి చేతికి అలంకరించి, నగదును అందించి సత్కరించారు.

# సులభ దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు

### శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓ డి.బాపిరెడ్డి

శ్రీకాళహస్తి, అక్టోబరు 14 ప్రభాతవార్త: రానున్న కార్తీక మాసం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ముఖ్యంగా మహిళా భక్తులకు సులభ దర్శనం కోసం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి డి.బాపిరెడ్డి మంగళవారం వివరించారు. కార్తీక మాసంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి స్థానిక భక్తులే కాకుండా మహిళా, పొరుగు రాష్ట్రాల నుంచి భక్తుల సంఖ్య అధికంగా ఉంటుందని కాబట్టి ప్రత్యేక ఏర్పాట్లుతో పాటు దర్శన వేళలు మార్పు చేస్తున్నట్లు వివరించారు. ఈ నెల 20 నుంచి కొత్త పూజా విధానాలను అమలు చేస్తునట్లు వివరించారు. పలు మార్పులు చేస్తున్నట్లు వివరించారు. స్వామి అమ్మవార్ల అభిషేకం, మహాన్యాస పూర్వక ఏకాధశ రుద్రాభిషేకాలు, మృత్యుంజయస్వామి చేయదల్చుకున్న భక్తులు ప్రత్యేక వెబ్‌సెట్‌ను రూపొందించినట్లు వివరించారు. అభిషేకం టిక్కెట్లును వెబ్‌సైట్ ద్వారానే నమోదు చేసుకోవాలని ఇఓ సూచించారు. టిక్కెట్లు అన్‌లైన్‌లో నమోదు చేసుకున్న తరువాత భక్తులు దర్శనానికి అభిషేకాలకు వచ్చిన వార ఆధార్ కార్డు, ఇతర వివరాలను కౌంటర్ నందు పరిశీలించిన పిమ్మటే అనుమతించబడుతుందని కౌంటర్లలో ఎలాంటి పరిస్థితిలో అనుమతించబడదని ఇవో తేల్చిచెప్పారు.



కుమారస్వామి తిప్పపై వెలిసిన సుబ్రమణ్యం స్వామి

### కుమారస్వామికి ప్రత్యేక అలంకారాలు

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి(సుబ్రమణ్యం స్వామి) ఆలయంలో మంగళవారం విశేష పూజలు, అభిషేకాలు అలంకారాలు నిర్వహించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆలయంలోని మూకేశ్వర తీర్థం ఎదురుగా ఉన్న వళ్ళీ దేవసేన సమేత చెంగల్వరాయ స్వామి ఆలయంలోనూ, రంగుల గోపురం పక్కనే ఉన్న సుబ్రమణ్యం స్వామి ఆలయంలో, తేరువీధిలోని షణ్ముఖ స్వామి ఆలయంలో అలాగే కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయంలో మంగళవారం పూజలు నిర్వహించారు. విశేషంగా పూజలు నిర్వహించారు. గతంలో ఇక్కడ మొక్కుబడిగా పూజలు నిర్వహించే వారు. అయితే గత మూడు వారాలుగా ఇక్కడ దేవస్థానం ప్రత్యేక ఆర్చకుని నియమించారు. అలంకారాలను ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్‌ను నియమించారు. ఆయన సారథ్యంలో అలంకారాలు కళ్ళు మిరుమిట్లు గొల్పేలా తీర్చిదిద్దుతున్నారు.

# చిట్టీల పేరుతో రూ.2 కోట్లకు కుచ్చుటోపి

జగ్గయ్యపేట/ పెనుగంచిప్రోలు, అక్టోబరు 14 ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ పరిధిలోని పెనుగంచిప్రోలులో చిట్టీలు బంగారం స్కీమ్‌ల పేరుతో జరిగిన భారీ మోసం మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలతోపాటు సేకరించిన సమాచారం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. లక్ష్మీదుర్గా గోల్డ్ లక్కీ డ్రా స్కీమ్ పేరుతో చెన్నా దుర్గారావు అనే ఫర్నిచర్ వ్యాపారి ప్రజల్ని నమి ్మంచాడు. 22 నెలల కాల పరిమితితో నెలసరి వాయిదాల సొమ్ము సేకరించి ప్రతి నెలా లక్కీ డ్రా అంటూ ప్రచారం చేశాడు. ప్రతి నెల రూ.3 వేలు చెల్లించాలని, ప్రతి నెల 10వ తేదీన తమ దుకాణం వద్ద డ్రా తీస్తామని, డ్రాలో గెలిచిన వారికి 10 గ్రాముల బంగారం ఇస్తామని, గ్రూపుకు 79 మంది సభ్యులతో 22 నెలల్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ఇస్తామని నమ్మించి పలు గ్రూపుల్లో సభ్యులను చేర్పించాడు. 2023 నుండి ఈ వ్యాపారాన్ని మొదలుపెట్టాడు. అయితే ఐదు రోజుల క్రితం దుకాణం మూసివేసి ఇంటికి తాళంవేసి కుటుంబంతో సహ కన్పించకుండా పోయాడు. ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ చేయటంతో సభ్యులుగా చేరిన బాధితులు తాము మోసపోయామని గ్రహించి లబోదిబో అంటూ పోలీసులకు ఫిర్యాదుచేశారు. లక్కీడ్రా పేరుతో దాదాపు రూ.2 కోట్లకు పైబడి వసూలుచేసి పరారైనట్లు పోలీసులు చెప్తున్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు జగ్గయ్యపేట సిఐ వెంకటేశ ్వర్లు మీడియాకు తెలిపారు. అత్యాశకు పోతే మోసపోవటం తప్పదని పలు మార్లు హెచ్చరికలు చేస్తున్నా అమాయకంగా మోసగాళ్ళను నమ్మి నష్టపోతున్నారంటూ పోలీసులు అంటున్నారు.

# అండర్-23 క్రికెట్ టోర్నీకి జగ్గయ్యపేట క్రీడాకారులు



క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర

జగ్గయ్యపేట, అక్టోబరు 14 ప్రభాతవార్త: ఆ ంధ్రా క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న అండర్-23 కల్నల్ సికె నాయుడు మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్స్‌కు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట క్రీడాకారులు టి. వరుణ్‌సాత్విక్, ఎన్.రాజేష్ ఎంపికయ్యారు. ఈసందర్భంగా మంగళవారం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర క్రీడాకరులను అభినందించారు. ఎంపికైన ఇరువురు యువకులు స్థానిక జిల్లా పరిషత్ బాలుర హైస్కూలు క్రీడా మైదానంలో ఏసిఏ, కెడిసిఏ బివి సాగర్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నెక్స్ట్ అకాడమిలో శిక్షణ పొందుతున్నారు. వరుణ్ సాత్విక్ పాల్గొనే ఆల్ ఇండియా టోర్నమెంట్ ఈనెల 16వ తేదీ నుండి అనంతపురంలో ప్రారంభం కానుంది. అలాగే రాజేష్ ప్రస్తుతం హర్యానాలో జరుగుతున్న ఆల్ ఇండియా వన్‌డే టోర్నమెంట్‌లో పాల్గొంటున్నట్లు కోచ్ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

### జగ్గయ్యపేట కరాటే యోధులు గిన్నీస్ బుక్ రికార్డు

చెన్నైలోని ఎస్ఐవిఇటి కాలేజీలో ఈనెల 5వ తేదీన జరిగిన వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ (డబ్ల్యూకెఎంఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఈవెంట్‌లో భారత కరాటే మాస్టర్లు చరిత్ర సృష్టించారు. ఈప్రపంచ రికార్డు ప్రయత్నంలో లక్షమంది కరాటే మాస్టర్లు, విద్యార్థులు భాగస్వాములై నిరంతరంగా 30 నిముషాలపాటు పంచులు, బ్లాకులు, కిక్స్ చేసి చైనా దేశం ముందుగా సాధించిన 80 వేల మంది 20 నిముషాల రికార్డును అధిగమించారు. ఈ చారిత్రాత్మక ఘనతకు జగ్గయ్యపేటకు చెందిన కరాటే గురువు మాస్టర్ ఫైజ్‌మీరా షరీఫ్, ఆయన కుమారుడు మొహ్మద్ అల్లాహ్ షరీఫ్, అలాగే విద్యార్థి అబ్దుల్ చంద్ కూడా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిన జట్టులో భాగస్వాములయ్యారు. ఈసందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ కరాటే మాస్టర్ ఫైజ్‌మీరా షరీఫ్, మొహ్మద్ అల్లాహ్ షరీఫ్, అజ్మీర్ చంద్రికలను శాలువాలతో సత్కరించి అభినందించారు.

చంద్రబాబు, లోకేష్‌లకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే గుగూల్ కంపెనీతో ఎంఓయు చేసుకుని న్యూఢిల్లీ నుండి తిరిగి స్వగృహానికి విచ్చేసిన రాష్ట్ర సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌కు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మంగళవారం స్వాగతం పలికారు. ఉండవల్లిలో వారి నివాసం వద్ద స్వాగతం పలికి తన సంతోషాన్ని వ్యక్తపర్చారు.



కరాటేలో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిన జగ్గయ్యపేట చిన్నారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

## జగ్గయ్యపేట మల్లిఖార్జునరావుకు రాష్ట్ర శ్రేష్ట విద్యా సేవా పురస్కారం

జగ్గయ్యపేట, అక్టోబరు 14 ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన చేగు విద్యాలయ ప్రధాన కార్యదర్శి, విద్యాదాన వితరణశీలి, షరాబు వ్యాపారి కొత్తమాసు మల్లిఖార్జునరావును రాష్ట్ర, జిల్లా శ్రేష్ట విద్యా సేవా పురస్కారం వరించింది. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఏపిపిఎస్‌ఏ- డెమెక్రటిక్ వారు ఇటీవల గుంటూరులో నిర్వహించిన సభలో రాష్ట్ర, జిల్లా శ్రేష్ట విద్యా సేవా అవార్డు పురస్కారాన్ని ప్రధానం చేసింది. ఈసందర్భంగా స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, జగ్గయ్యపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తాడేపల్లి సోమేశ్వరరావు (సోమయ్య), చేగు విద్యాలయ ప్రిన్సిపాల్ రాయపూడి నరసింహారావు, కరస్పాండెంట్ పెనుగొండ వెంకటరాజీవ్ తదితర ప్రముఖులు, పలు విద్యాలయాల ఉపాధ్యాయులు మల్లిఖార్జునరావును అభినందించారు.





## రైళ్లలో ఆకస్మిక తనిఖీలు

### ఒక్క రోజే రూ.కోటికి పైగా ఆదాయం

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 14 ప్రభాతవార్త: ప్రస్తుత దీపావళి, ఛాత్ పండుగల సీజన్‌లో నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో టిక్కెట్‌లు లేకుండా/ సరైన టిక్కెట్‌లు లేని ప్రయాణికుల నుంచి రికార్డు స్థాయిలో దక్షిణ మధ్య రైల్వే కోటి రూపాయలకు పైగా అపరాధ రుసుము వసూలు చేసి రికార్డు నెలకొల్పింది. దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఇతి పాండే ఆదేశాల మేరకు మంగళవారం రైల్వేజోన్ వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు జరిగాయి. ఈ ప్రత్యేక టికెట్ తనిఖీలలో జోన్ ఒకే రోజు అత్యధికంగా రూ.1.08 కోట్ల రూపాయలను రైల్వే జోన్ సాధించింది. టికెట్ లేని ప్రయాణం లేదా అనధికారికంగా ప్రయాణించిన ప్రయాణీకుల నుంచి మొత్తం 16,105 కేసులను నమోదు చేసి, ఆ మొత్తాన్ని వసూలు చేయబడ్డాయి. మంగళవారం ప్రత్యేక స్క్వాడ్ బృందాలు నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో దక్షిణ మధ్య రైల్వే జోన్ చరిత్రలో ఒకే రోజు ఆదాయం కోటిరూపాయల మైలురాయిని దాటడం ఇదే ప్రథమం. భారతీయ రైల్వే అన్నిజోన్ల కంటే మంగళవారం నిర్వహించిన తనిఖీల్లో ఒక కోటి, ఎనిమిది లక్షల రూపాయలను వసూలు చేయడం రికార్డు. ఈ తనిఖీలలో డివిజన్‌ల వారిగా వసూలు చేసిన మొత్తం వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడ డివిజన్‌లో అత్యధికంగా రూ.36.91 లక్షలు, గుంతకల్లు డివిజన్ రూ.28 లక్షలు, సికింద్రాబాద్ డివిజన్ రూ.27.9 లక్షలు, గుంటూరు డివిజన్ రూ.6.46 లక్షలు, హైదరాబాద్ డివిజన్ రూ.4.6 లక్షలు, నాందేడ్ డివిజన్ రూ.4.08 లక్షలు వసూలు చేశారు.




## జాల్నా-తిరుపతి మధ్య ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 14 ప్రభాతవార్త: ప్రయాణీకుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే రాయలసీమ జిల్లాల మీదుగా జాల్నా-తిరుచానూరు- జాల్నా మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. జాల్నా నుంచి తిరుచానూరు వెళ్ళే నెంబర్ 07653 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈనెల 19 నుంచి నవంబర్ 30 వరకు ప్రతి ఆదివారం జాల్నా నుంచి బయలుదేరుతుంది. మార్గమధ్యలో ఈరైలు గుల్బర్గా, షాహ్ బాద్, వాడి, యాద్గీర్, క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, కదిరి, మదనపల్లి, పీలేరు, పాకాల, తిరుపతి స్టేషన్‌లలో నిలుస్తోంది. తిరుచానూరు నుంచి జాల్నా వెళ్ళే నెంబర్ 07654 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 20 నుంచి డిసెంబర్ 01 వరకు ప్రతి సోమవారం బయలుదేరుతుంది. ఈరైలు మార్గమధ్యలో రేణిగుంట, రాజంపేట, కడప, ఎర్రగుంట్ల, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం, రాయచూరు, క్రిష్ణా, యాద్గీర్, వాడి, షాహ్ బాద్, గుల్బర్గా స్టేషన్లతోపాటు ఈ మార్గంలోని కర్ణాటక, మహారాష్ట్రలలోని ముఖ్యమైన స్టేషన్‌లలో నిలుస్తాయి.

## ఏపీ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండిగా సివి ప్రవీణ్ ఆదిత్య నియామకం

విజయవాడ, అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండిగా సివి ప్రవీణ్ ఆదిత్య నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. ఏపీఏడీసీఎల్ పూర్తిగా ఏపీ ప్రభుత్వ యాజమాన్య పరిధిలో పని చేస్తున్నది. ఏపీఏడీసీఎల్ పరిధిలో కుప్పం (చిత్తూరు), ఓర్వకల్లు (కర్నూలు), దగదర్తి (నెల్లూరు) గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల పనులు వేగవంతం చేస్తున్న క్రమంలో ఏపీ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండిగా సివి ప్రవీణ్ ఆదిత్య నియమితులయ్యారు.



## పాకాలలో ఇద్దరు బాలురను సమయస్ఫూర్తితో రక్షించిన పోలీసులు

పాకాల, అక్టోబరు 14, ప్రభాతవార్త: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల పోలీసులు తమ సమయస్ఫూర్తి, అప్రమత్తతతో 11 సంవత్సరాలు, 12సంవత్సరాలు వయసున్న ఇద్దరు బాలురను సురక్షితంగా రక్షించారు. ఈ సందర్భంగా పాకాల ఎస్ఐ ఆర్.మురళి మోహన్ మాట్లాడుతూ పాకాల రైల్వే స్టేషన్ పరిసరాల్లో ఇద్దరు బాలురు అనుమానాస్పదంగా తిరుగుతున్నారని రైల్వే పోలీసు నుండి అందిన సమాచారం పై తాము వెంటనే స్పందించి అక్కడికి చేరుకుని బాలురను సురక్షితంగా తీసుకువచ్చి ఆశ్రమం కల్పించామన్నారు. ప్రాథమిక విచారణలో, బాలురు ఈనెల 11వ తేదీ శనివారం ఉదయం 9 గంటల సమయంలో ఇంటి నుండి బయలుదేరి తిరిగి వెళ్లకపోవడంతో, తల్లి శ్రీలక్ష్మి శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, బాలురు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మిస్సయిన బాలురు కుమ్మర వరుణ్(12) తండ్రి మోహన్ రాజు, తరుణ్ (11)తండ్రి సురేంద్ర (సూరి) ఇద్దరూ శ్రీ సత్యసాయి జిల్లా, చెన్నేకొత్తపల్లి మండలం, మేడాపురం గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. తాము చెన్నేకొత్తపల్లి పోలీస్ స్టేషన్‌తో సమన్వయం జరిపి అక్కడి నుండి కానిస్టేబుల్ శ్రీరాములు, హెడ్‌కానిస్టేబుల్ పోతులయ్య కలిసి బాలుర తల్లితండ్రులను పాకాల పోలీస్ స్టేషన్‌కి తీసుకువచ్చారు. ఇద్దరు బాలురను వారి తల్లిదండ్రుల వద్దకు సురక్షితంగా అప్పగించామని చెప్పారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు పాకాల పోలీసుల సమయస్ఫూర్తి, సేవాభావాన్ని ప్రశంసిస్తూ అభినందించారు.

# అందరిని ఆహ్లాదపరిచే చిత్రం 'మిత్రమండలి'

కామెడీగా ఆద్యంతం నవ్వించేలా బీవీ వర్క్స్ బ్యానర్ మీద బన్నీవాస్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్ మీద కళ్యాణ్ మంతెన, భాను ప్రతాప, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ఈ మూవీలో ప్రియదర్శి, నిహారిక ఎన్ ఎం హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమాకు విజయేందర్ దర్శకత్వం వహించారు. బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, సత్య, విష్ణు ఓయి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా, విటివి గణేష్ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రాన్ని అక్టోబర్ 16న విడుదల చేస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ఇక రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న క్రమంలో సోమవారం (అక్టోబర్ 13) నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ హీరో శ్రీవిష్ణు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినకార్యక్రమంలో..శ్రీవిష్ణుమాట్లాడుతూ,తిప్పరా మీసం టైంలో విజయ్ ఏడీగా పని చేశారు. 'మిత్ర మండలి' పెద్ద హిట్ అవుతుంది. విజయ్ కోసం ఫ్రెండ్స్ అందరూ ఇలా వచ్చి సపోర్ట్ చేయడం ఆనందంగా ఉంది. ప్రియదర్శి ఎప్పుడూ ఎనర్జీగానే ఉంటాడు. ఆయన మంచి కథల్ని ఎంచుకుంటూ ఉంటాడు. ఇలానే ఎప్పుడూ మంచి కథలు, సినిమాల్ని చేస్తూ వెళ్లాలి. నిహారిక రీల్స్ నేను చూస్తుండేవాడిని. తెలుగులో ఆమె ఇంకా ఎన్నో చిత్రాలు చేయాలి. ఈ చిత్రంలో పాటలు బాగున్నాయి. ప్రియదర్శి



మాట్లాడుతూ, మా"మిత్ర మండలి'మూవీ ఈవెంట్ కోసం వచ్చిన శ్రీ విష్ణుకి థాంక్స్.'మిత్ర మండలి'సినిమా బాగా వచ్చింది. ఈ చిత్రం మీకు నచ్చకపోతే.. నెక్స్ట్ వచ్చే నా ఏ సినిమాని కూడా చూడకండి.'మిత్ర మండలితో దీపావళిని మేం మీ కోసం ముందుగానే తీసుకు వస్తున్నాం. అక్టోబర్ 16న ఫ్రెండ్స్, ఫ్యామిలీతో వెళ్లి మా చిత్రాన్ని చూడండి అని అన్నారు. బన్నీ వాస్ మాట్లాడుతూ,మా కోసం వచ్చిన శ్రీ విష్ణుకి . 'మిత్ర మండలి' కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ప్రియదర్శి నాకు వ్యక్తిగతంగా చాలా ఇష్టమైన వ్యక్తి. 'మిత్ర మండలి'చిత్రం చాలా బాగా వచ్చింది. మా సినిమాను అక్టోబర్ 16న రిలీజ్ చేస్తున్నాం. అందరూ వచ్చి మా మూవీని చూసి ఎంజాయ్ చేయండి. విజయ్, అనుదీప్, కళ్యాణ్, ఆదిత్య హాసన్ ఫ్రెండ్‌షిప్ చూస్తుంటే నాకు ఆనందంగా ఉంది. విజేందర్ అన్న చాలా మంచి వ్యక్తి. భాను, కళ్యాణ్‌లకు థాంక్స్. నా టీం ట్రైలర్ కింద నెగెటివ్ కామెంట్లు చూపించింది. ఎక్కడ నవ్వాలి అనే కామెంట్ ఉంది. సినిమాకు రండి ప్రతీ సీన్‌కు నవ్వుతారు. నా సినిమానే ఆడాలని నేను ఎప్పుడూ స్వార్థంగా ఆలోచించను. అన్ని సినిమాలు ఆడాలి.. అన్నీ హిట్ అవ్వాలి. మంచి చిత్రాల్ని ఆడియెన్స్ ఎప్పుడూ ఆదరిస్తారు. మన మూవీ బాగుండాలని పక్కన చిత్రాల్ని తక్కువ చేయడం, ట్రోలింగ్ చేయించడం, నెగెటివ్ ప్రచారం చేయించడం తప్పు. పోటీ అనేది ఎప్పుడూ ధర్మంగా ఉండాలి. నేను ధర్మం వైపు ఉంటాను. అక్టోబర్ 16న రాబోతోన్న నాలుగు చిత్రాలు పెద్ద హిట్ అవ్వాలి అని అన్నారు.నిహారిక ఎన్ ఎం మాట్లాడుతూ., 'మిత్రమండలి' తో నేను తెలుగు పరిశ్రమలోకి వస్తున్నాను. అందరి సహకారంతో ఇక్కడి వరకు వచ్చాం. మా కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. అక్టోబర్ 16న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి హిట్ చేయండి అని అన్నారు. డైరెక్టర్ విజయేందర్ మాట్లాడుతూ. ఈ ప్రయాణంలో సపోర్ట్ చేసిన బన్నీ వాస్‌కి థాంక్స్. 'మిత్ర మండలి' సినిమా చాలా బాగా వచ్చింది. అందరూ చూసి సక్సెస్ చేయండి అని అన్నారు.'మిత్ర మండలి' ప్రయాణం నాకెంతో మెమరబుల్‌గా ఉంటుంది. ఈ మూవీతో నాకు మంచి మిత్ర బృందం దొరికింది. ఈ చిత్రం, అందులోని పాత్రలు అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటాయి. అక్టోబర్ 16న ఈ మూవీ రాబోతోంది. ఈ సినిమాతో మీ దీపావళి మరింత కలర్ ఫులర్‌గా మారుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకులు అనుదీప్ కేవీ, కళ్యాణ్ శంకర్, వివేక్ ఆత్రేయ, ఆదిత్య హాసన్ వంటి వారు సందడి చేశారు.




# ఆకట్టుకున్న 'మీసాలపిల్ల' లిరికల్ సాంగ్ రిలీజ్

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మన శంకర వర ప్రసాద్ గారు ఫస్ట్ సింగిల్ ప్రోమోకు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ వీడియో రికార్డ్ వ్యూస్‌ను సాధించింది, ఇప్పటికే లెక్కలేనన్ని ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ తో సంచలనం సృష్టించింది. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నయనతార కథానాయిక. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్ పైసాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్‌బాక్స్ ఎంటర్ టైన్ మెంట్స్‌తో కలిసిభారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను అర్చన గర్వంగా సమర్పిస్తు న్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న మీసాల పిల్ల లిరికల్ వీడియో విడుదలైంది. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ ట్రాక్ పవర్ ఫుల్ ఎలక్ట్రానిక్ బీట్స్, పంచ్ బాస్ లైన్స్, మెలోడీలతో అదిరిపోయింది. భాస్కరభట్ల సాహిత్యం ప్రత్యేకఆకర్షణగా నిలిచింది. ఉదిత్ నారాయణ్ చాలాకాలం తర్వాత మెగాస్టాం"సినిమా కోసం పాడటా నికి తిరిగి రావడం బిగ్గెస్ట్ హైలైట్‌లలో ఒకటి. నోస్టాల్జిక్ వాయిస్ మరింత వైబ్ యాడ్ చేసింది. శ్వేతా మోహన్ వోకల్స్ మరింత బ్యూటీని యాడ్ చేసింది చిరంజీవి చార్మింగ్, స్టైలిష్ సూట్‌లో కనిపిస్తూ తన ట్రేడ్‌మార్క్ మెగా గ్రేస్‌ను స్టైలిష్ డ్యాన్స్ మూవ్స్‌తో అదరగొట్టారు. విజయ్ పొలాకి అందించిన కొరియోగ్రఫీ ఫ్యాన్స్‌కు విజువల్ ట్రీట్‌లా మారింది. చిరంజీవి విన్టేజ్ డ్యాన్స్ స్టైల్ ప్రేక్షకులుని అద్భుతంగా అలరించ్చింది. నయనతార అందమైన చీరలో మెరిసింది. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ మ్యాజికల్‌గా వుంది. మ్యూజిక్ కంపోజిషన్, లిరిక్స్, కొరియోగ్రఫీ, లీడ్ పెయిర్ కెమిస్ట్రీ.. ఇవన్నీ కలిసి కలర్ ఫుల్ సెట్‌ల మధ్య అద్భుతమైన వైబ్ క్రియేట్ చేశాయి. మీసాల పిల్ల పాట ఇన్‌స్టంట్ చార్ట్‌బస్టర్‌గా నిలుస్తోంది. 'మన శంకర వర ప్రసాద్ గారు' చిత్రానికి స్ట్రాంగ్ టెక్నికల్ టీమ్ పని చేస్తోంది. సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా, తమ్మిరాజు ఎడిటర్‌గా, ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఎస్. కృష్ణ, జి. ఆది నారాయణ సహ రచయితలు. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా పనిచేస్తున్నారు.మన శంకరవరప్రసాద్ గారు 2026లో సంక్రాంతి పండుగ సందర్భంగా థియేటర్లలోకి రానుంది.నటీనటులు: మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వీటీవీ గణేష్. సాంకేతిక సిబ్బంది: రచన,దర్శకత్వం అనిల్ రావిపూడి నిర్మాతలు : సాహు గారపాటి , సుష్మిత కొణిదెల,బ్యానర్లు: షైన్ స్క్రీన్స్ గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్,సమర్పణ : అర్చన, సంగీతం: భీమ్స్ సిసిరోలియో,డీవోపీ : సమీర్ రెడ్డిప్రొడక్షన్ డిజైనర్, ఎ.ఎస్. ప్రకాష్ఎడిటర్ : తమ్మిరాజు, రైటర్స్ : ఎస్ కృష్ణ, జి ఆది నారాయణ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : ఎస్ కృష్ణ,సూపర్‌వైజర్: నరేంద్ర లోగిసా, లైన్ ప్రొడ్యూసర్: నవీన్ గారపాటి,ఎడిషినల్ డైలాగ్స్ : అజ్జు ,మహంకాళి, తిరుమల నాగ్: చీఫ్ కోడైరెక్టర్: సత్యం బెల్లంకొండ: పిఆర్ఓ: వంశీశేఖర్,మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా .



# అర్థం తెలియక క్యూట్ అనుకుని వాడేశా 'తెలుసు కదా' సినిమా



'తెలుసు కదా' సినిమా ప్రమోషన్లలో నటి రాశీ ఖన్నా వివాదాస్పద వ్యాఖ్య .ఇంటర్వ్యూలో 'పిచ్చి ము....డ' అనే బూతు పదం వాడటంతో దుమారం సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఎదుర్కోవడంతో తాజాగా వివరణప్రముఖ కథానాయిక రాశీ ఖన్నా ఇటీవల చేసిన ఓ వ్యాఖ్య సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపింది. ఓ ఇంటర్వ్యూలో ఆమె వాడిన అభ్యంతరకర పదంపై పెద్ద ఎత్తున ట్రోలింగ్ జరగడంతో, దీనిపై ఆమె తాజాగా వివరణ ఇచ్చారు. తాను ఆ పదాన్ని బూతు అని తెలియక వాడానని, అదొక క్యూట్ వర్డ్ అని భావించానని స్పష్టం చేశారు.సిద్ధు జొన్నలగడ్డ, రాశీ ఖన్నా జంటగా నటించిన తాజా చిత్రం 'తెలుసు కదా'. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా చిత్రబృందం వరుస ఇంటర్వ్యూలు ఇస్తోంది. ఈ క్రమంలో ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న రాశీ ఖన్నా, హీరో సిద్ధు గురించి మాట్లాడుతూ.. అతని కాన్ఫిడెన్స్ చూసి తానొక 'పిచ్చి ము..డ'లా చూస్తూ ఉండిపోయానని వ్యాఖ్యానించారు. ఈ వీడియో క్లిప్ క్షణాల్లో వైరల్ అవ్వడంతో, నెటిజన్లు ఆమెపై విమర్శలు గుప్పించారు.ఈ వివాదంపై రాశీ ఖన్నా స్పందిస్తూ, నిజంగా అది ఒక బూతు పదమని నాకు తెలియదు. నేను దాన్ని ఓ అందమైన, క్యూట్ వర్డ్ అనుకున్నాను. అందుకే అలా అనేశాను. తర్వాత నా స్నేహితురాలు ఫోన్ చేసి దాని అసలు అర్థం చెప్పింది అనిచెప్పుకొచ్చారు. ఆమెకు మద్దతుగా హీరో సిద్ధు జొన్నలగడ్డ కూడా మాట్లాడారు. తమ సినిమాలో ఒక బొమ్మ పాత్ర ఈ పదాన్ని వాడుతుందని, రాశీకి దాని అసలు అర్థం తెలియదని, క్యూట్ వర్డ్ అనే భ్రమలోనే ఆమె మాట్లాడిందని ఆయన తెలిపారు. ఈ వివరణ తర్వాత కూడా కొందరు నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కాగా, శ్రీనిధి శెట్టి మరో కీలక పాత్రలో నటిస్తున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# కబడ్డీ బ్యాక్ డ్రాప్‌లో 'బైసన్' ట్రైలర్



నీలం స్టూడియోస్, అప్లాజ్ ఎంటర్టైన్మెంట్ నిర్మాణంలో, ప్రముఖదర్శకుడుపా రంజిత్ సమర్పణలో మారి సెల్వరాజ్ దర్శకు డుగా ధృవ్ విక్రమ్ హీరోగా నటిస్తున్న చిత్రం బైసన్.ఈ చిత్రాన్ని అక్టోబర్ 24న జగదంబే ఫిలిమ్స్ ప్రొడ్యూసర్ బాలాజీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు.తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను హీరో దగ్గుబాటి రానా రిలీజ్ చేసి టీమ్‌కుబెస్ట్‌విషెస్ అందించారు.1990 బ్యాక్ డ్రాప్ పీరియాడిక్ నేపథ్యంలో కబడ్డీ ఆట కథాంశంతో వచ్చిన ఈ ట్రైలర్‌రా అండ్ రస్టిక్‌గా ఇంట్రెస్టింగ్‌గా సాగింది. తమ గ్రామంలో ముందు కబడ్డీ పిచ్చి పుట్టాకే మనిషి పుడతాడు అని కాన్సెప్ట్‌ను తెలియజేసేలా ఉంది ట్రైలర్. ఓ వైపు ఆట కోసం తను కన్న కల, మరోవైపు తీరని పగతో పాటు తండ్రీ కొడుకుల రిలేషన్‌తో సాగిన ట్రైలర్ ఆకట్టుకుంది. అలాగే రాజకీయ పరమైన అంశాలు, కుటుంబాల ఎమోషన్ వంటి అన్నిరకాల ఎలిమెంట్స్‌తో కంప్లీట్ యాక్షన్ డ్రామాగా ట్రైలర్‌ను కట్ చేశారు. ఫస్ట్‌షాట్‌లో ఆంబోతు పుర్రెను చూపించడం, చివరిలో అదే పుర్రెను హీరో తండ్రి నీళ్లలో పడేయడం వంటి సీన్స్ సినిమాపై క్యూరియాసిటీని క్రియేట్ చేశాయి. ఒకప్పుడు తన కొడుకు కలలకు వ్యతిరేకంగా ఉన్న తండ్రి తర్వాత అతడిని విజయ శిఖరాలకు తీసుకెళ్లేలా ప్రోత్సహించే సీన్ హృదయానికి హత్తుకునేలా ఉంది. రియలిస్టిక్ విజువల్స్, అదిరిపోయే బ్యాగ్రౌండ్ మ్యూజిక్‌తో పాటు హృదయన్ని హత్తుకునేలా ఉన్న ఎమోషన్ సీన్స్‌తో సాగిన ఈ ట్రైలర్ ధృవ్ కెరీర్లో మరో మైలు రాయిగా నిలుస్తుంది. హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్‌తో లవ్ ట్రాక్ ఆకట్టుకుంది. మరో హీరోయిన్ గా రెజిషా విజయన్ ఇంపార్టెంట్ రోల్‌లో కనిపించింది. పశుపతి, కలైయరసన్, హరికృష్ణన్, అళగమ్ పెరుమాళ్, అరువి మదన్ ప్రధాన పాత్రలు పోషించారు. సమీర్ నాయర్, దీపక్ సెగల్, పా రంజిత్, అదితి ఆనంద్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి నివాస్ కే ప్రసన్న సంగీత దర్శకుడుగా వ్యవహరిస్తున్నారు.ట్రైలర్ రిలీజ్ సందర్భంగా జగదాంబే ఫిలిమ్స్ ప్రొడ్యూసర్ బాలాజీ మాట్లాడుతూ,"ఈ చిత్ర ట్రైలర్ ఆసక్తికరంగా ఉంటూనే థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో అందర్నీ ఆకట్టుకుంటుంది. ఈ ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వస్తుంది. ధృవ్ తనదైన యాక్షన్ పర్ఫామెన్స్‌తో ఆకట్టుకున్నారు. స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ సినిమాలకు తెలుగులో మంచి ఆదరణ దక్కుతుంది. అలాగే ఇప్పుడు కబడ్డీ బ్యాక్ గ్రౌండ్‌లో రాబోతున్న ఈ సినిమా కూడా తెలుగులో మంచి విజయాన్ని అందుకుంటుందని నమ్ముతున్నా. ఈ చిత్రాన్ని నాకు తెలుగులో విడుదల చేసే అవకాశాన్నిచ్చిన నీలం స్టూడియోస్, అప్లాజ్ ఎంటర్టైన్మెంట్ సంస్థలకు ధన్యవాదాలు" అని అన్నారు.

# 'ఆర్యన్ 'అక్టోబరు 31న విడుదల



హీరోనితిన్ తండ్రి సుధాకర్‌రెడ్డిఈ చిత్రాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో శ్రేష్ట్ మూవీస్ ద్వారా విడుదల చేయనున్నారు. అనేక బ్లాక్ బస్టర్లను అందించిన ప్రొడక్షన్, డిస్ట్రిబ్యూషన్ బ్యానర్ మద్దతుతో ఈ చిత్రం తెలుగురాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది . శ్రేష్ట్ మూవీస్ గతంలో విక్రమ్, అమరన్, థగ్ లైఫ్ వంటి చిత్రాలను విడుదలచేశారు. సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానసచౌదరి కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో విష్ణు విశాల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నారు. సాయి రోనక్, తారక్ పొన్నప్ప, మాల పార్వతి, అవినాష్, అభిషేక్ జోసెఫ్ జార్జ్ సహాయక పాత్రల్లో నటిస్తున్నారు.విష్ణువిశాల్ ఫైర్ చిత్రానికి దర్శకత్వం వహించిన మను ఆనంద్ ఈ చిత్రానికి సహ రచయితగా పనిచేశారు. హరీష్ కన్నన్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా, గిబ్రాన్ సంగీతం, శాన్‌లోకేష్ ఎడిటర్. ట్రైలర్, ఆడియో లాంచ్‌కు సంబంధించిన అప్‌డేట్‌లు త్వరలో అనౌన్స్ చేస్తారు.తారాగణం : విష్ణు విశాల్, సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి,నిర్మాణం : విష్ణు విశాల్ (విష్ణు విశాల్ స్టూడియోస్), దర్శకత్వం: ప్రవీణ్ కె: నిర్మాతలు: శుభ్ర, ఆర్యన్ రమేష్, విష్ణువిశాల్ తెలుగురిలీజ్: శ్రేష్ట్ మూవీస్‌డిఓపి: హరీష్ కన్నన్.సంగీతం : జిబ్రాన్.ఎడిటర్ :శాన్ లోకేష్. స్టంట్స్ స్టంట్ సిల్వా, పిసి స్టంట్స్ ప్రభు.ఎడిషల్ స్క్రీన్ ప్లే మను ఆనంద్. ప్రొడక్షన్ డిజైన్. ఎస్.జయచంద్రన్,కాస్ట్యూమ్ డిజైనర్, స్టైలిస్ట్ వినోద్, సుందర్, పిఆర్ఓ: వంశీఖకర్

# 'అరి' సినిమాకు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే హ్యాపీగా ఉంది

**డైరెక్టర్ జయశంకర్**

ఆర్వీ సినిమాస్ పతాకంపై రామిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ( ఆర్వీ రెడ్డి ) సమర్పణలో శ్రీనివాస్ రామిరెడ్డి, డి, శేషురెడ్డి మారంరెడ్డి, డా. తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, బీరం సుధాకర్ రెడ్డి నిర్మించిన సినిమా 'అరి' . లింగ గుణపనేని కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు.



వినోద్ వర్మ, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటించారు. "పేపర్ బాయ్ చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది.'అరి' సినిమా ఏషియన్ సురేష్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈ నెల 10వ తేదీన వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చి ప్రేక్షాకదరణతో మంచి వసూళ్లు సాధిస్తోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో సినిమా సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నటుడు వినోద్ వర్మ మాట్లాడుతూ మా "అరి' సినిమాకు ప్రేక్షకులు అందిస్తున్న ఆదరణ చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. అరిషడ్వర్గాల నేపథ్యంలో జయశంకర్ సినిమా రూపొందించినప్పుడు ఇందులో ఏదో ఒక ఎమోషన్ ప్రేక్షకులకు తప్పకుండా కనెక్ట్ అవుతుందని నమ్మాను. మా నమ్మకాన్ని నిజం చేస్తూ ఆడియెన్స్ విజయాన్ని అందించారు. పేపర్ బాయ్ సినిమాలో అవకాశం ఇచ్చి నాకు గుర్తింపు తీసుకొచ్చిన దర్శకుడు జయశంకర్...ఈ చిత్రంలో లీడ్ రోల్ ఇచ్చి మరింతగా పేరుతెచ్చుకునేలా చేశారు. ఈ పాత్రలో నటిస్తున్నప్పుడు నా క్యారెక్టర్ కు న్యాయం చేస్తున్నానా లేదా అనేది మాత్రమే ఆలోచించాను. ఆ క్యారెక్టర్ ను బాగా ప్లే చేసేందుకు ప్రయత్నించాను. ఈ సినిమా చిత్రీకరణ సమయంలో జయశంకర్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. సక్సెస్ ఫుల్ గా సినిమాను మన ముందుకు తీసుకొచ్చాను. నటన పట్ల నా ప్యాషన్ ను గుర్తించి మా పేరెంట్స్ ఎంకరేజ్ చేయడం వల్లే ఈ రోజు ఈ వేదిక మీద ఉండగలిగాను.'అరి' సినిమాను సక్సెస్ చేసిన ప్రేక్షకులకు, సపోర్ట్ చేసిన మీడియాకు థ్యాంక్స్. అన్నారు. దర్శకుడు జయశంకర్ మాట్లాడుతూ 'అరి' సినిమాను సక్సెస్ చేసిన ప్రేక్షకులకు, మంచి రివ్యూస్, రేటింగ్స్ ఇచ్చిన మీడియా వారికి థ్యాంక్స్. మూవీకి స్లోగా ఓపెనింగ్స్ వచ్చి పికప్ అవుతుందని ముందే అనుకున్నాం. అయితే రెండో రోజునే శ్రీకాంత్ అయ్యంగార్ ఇష్యూ వల్ల మా సినిమా పోస్టర్స్ ను థియేటర్స్ దగ్గర చించివేయడం చూసి బాధగా అనిపించింది. ఎంతో కష్టపడి చేసిన సినిమాకు ఇలా జరుగుతుందేంటని ఇబ్బందిపడ్డాం. ఆ తర్వాత ఆ వివాదం సద్దుమణిగింది. థర్డ్ డే నుంచి అరి సినిమా థియేటర్స్ లో ప్రేక్షకుల సందడి కనిపించింది. అరిషడ్వర్గాల గురించి ఎంతోమంది గొప్పవాళ్లు చెబుతూ వచ్చారు గానీ వాటికి పరిష్కారం చూపించలేదు. ఈ ఆలోచనతోనే అరి చిత్రాన్ని రూపొందించాను. నేను చూసిన సినిమాలు కొన్ని ఇలాంటి కాన్సెప్ట్ తో చిత్రాన్ని చేసేందుకు స్ఫూర్తినిచ్చాయి. ఈ సినిమా కథతో త్వరలోనే పుస్తకాన్ని తీసుకొస్తున్నాం. మా సినిమా ఇప్పుడే ఓటీటీలోకి రావడం లేదు.

# న్యాక్యారెక్టర్ షాకింగ్‌గా ఉంటుంది : హీరో




మిరాయ్ లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'తెలుసు కదా'. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్ ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. 'తెలుసు కదా' అక్టోబర్ 17న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**నీరజ ఈ కథ ఎప్పుడు చెప్పారు?**

ఏడాదిన్నర క్రితమే చెప్పారు. నాకు చాలా నచ్చింది. చాలా ఎక్సైట్ అయ్యాను. అయితే క్యారెక్టరైజేషన్ మీద ఇంకా వర్క్ చేద్దాము అని చెప్పాను. టిల్లు స్క్వేర్ చేసిన తర్వాత అనుకుంటున్న సినిమా కాబట్టి క్యారెక్టరైజేషన్ స్ట్రాంగ్ గా వుండాలని భావించాం.

**తెలుసు కదాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఇందులో నా క్యారెక్టర్ చాలా స్ట్రాంగ్ గా ఉండబోతుంది. కచ్చితంగా ఆడియన్స్‌ని షాక్ చేస్తుందని నమ్ముతున్నాను.

**ఈ సినిమాలో ఒక యూనిక్ పాయింట్ ఉందని డైరెక్ట్ గా చెప్పారు మీరు ఒప్పుకోవడానికి కారణం కూడా అదేనా?**

అవునండి. తను చెప్పిన కథ లో ఒక యూనిక్ నెస్ ఉంది.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

విశ్వ, కృతి తో నాకు మంచి అనుబంధం ఉంది. నాకు చాలా ఫ్రీడం ఇస్తారు. దేనికి వెనకడుగు వేయరు. వారితో కలిసి వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. అంతకుముందు మిస్టర్ బచ్చన్ లో కూడా చేశాను.

**హీరోయిన్స్ గురించి?**

శ్రీనిధి, రాశి క్యారెక్టర్స్ చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. సెకండ్ హాఫ్ లో ఒక సీన్లో రాశి ఆడియన్స్ ని పిచ్చి సర్ప్రైజ్ చేస్తుంది. క్యారెక్టర్స్ చాలా బాగుంటాయి. ఇద్దరికీ చాలా స్ట్రాంగ్ క్యారెట్స్ ఉన్నాయి.

**తెలుసు కదాకి సీక్వెల్ చేసే అవకాశం ఉందా?**

ఈ కథకైతే ముగింపు ఉంది. టిల్లుకి కూడా మేము సీక్వెల్ చేస్తామని ఎప్పుడు అనుకోలేదు.



# రెండో టెస్ట్‌లో భారత్ ఘన విజయం

## 2-0తో వెస్టిండీస్‌పై క్లీన్ స్వీప్

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్టులో టీమ్‌ఇండియా ఘన విజయం సాధించి, సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఐదో రోజు మంగళవారం 121 పరుగుల లక్ష్యఛేదనలో 63/1తో ఆటను ప్రారంభించిన భారత్ మరో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సులభంగా చేరుకుంది. కేఎల్ రాహుల్ (58 నాటౌట్; 108 బంతుల్లో ఓవర్‌నైట్ స్కోరు 25) అద్భుత హాఫ్ సెంచరీతో, సాయి సుదర్శన్ (39; 76 బంతుల్లో-ఓవర్‌నైట్ స్కోరు 30) మంచి భాగస్వామ్యాన్ని అందించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (13) త్వరగానే వెనుదిరగ్గా, యశస్వి జైస్వాల్ (8) నాలుగో రోజు ఔటయ్యాడు. ఇక విండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ రెండు, జోమెల్ వారికన్ ఒక వికెట్ తీశారు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు దిగిన టీమ్ ఇండియా 518 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ జైస్వాల్ (175), గిల్ (129) సూపర్ సెంచరీలతో రాణించగా, జైస్వాల్ రనౌట్‌గా పెవిలియన్ చేరాడు. సాయి సుదర్శన్ (87), ధ్రువ్ జురెల్ (44), నితీశ్ రెడ్డి (43) ఆకట్టుకున్నారు. వెస్టిండీస్ బౌలర్లలో వారికన్ 3, రోస్టన్ ఛేజ్ 1 వికెట్ పడగొట్టారు. ఆ తరువాత బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండిస్‌ను బౌలర్లు ముప్పు తిప్పలు పెట్టారు. కుల్‌దీప్ యాదవ్ (5/82), రవీంద్ర జడేజా (3/46) చెలరేగడంతో విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 248 పరుగులకే ఆలౌటై, ఫాలో ఆన్‌లో పడింది. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం కరేబియన్ జట్టు పోరాటాన్ని చూపించింది. జాన్ కాంప్‌బెల్ (115), షై హోప్ (103) సెంచరీలతో మెరిశారు. జస్టిన్ గ్రీవ్స్ (50 నాటౌట్), రోస్టన్ ఛేజ్ (40), జైడెన్ సీల్స్ (32) కూడా రాణించడంతో విండీస్ 390 పరుగులకే ఆలౌటైంది. ఇలా బ్యాట్స్‌మెన్, బౌలర్లు సమన్వయంగా రాణించడంతో టీమ్‌ఇండియా మరోసారి క్లీన్‌స్వీప్‌తో సిరీస్‌ను సొంతం చేసుకుంది.



### టేబుల్ టెన్నిస్‌లో..

# భారత్ నిష్క్రమణ

## సింగపూర్ చేతిలో దారుణ ఓటమి

**న్యూఢిల్లీ:** సింగపూర్ చేతిలో దారుణ ఓటమి తర్వాత ఆసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2025 నుండి భారత్ నిష్క్రమించింది. భారత్ మహిళల, పురుషుల జట్లు రెండూ క్వార్టర్ ఫైనల్ దశలోనే ఓడిపోయాయి. భువనేశ్వర్‌లో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో నాల్గవ సీడ్‌గా నిలిచిన మహిళల జట్టు సింగపూర్ చేతిలో 2-3 తేడాతో ఓడిపోయింది. ఫలితంగా పతకంపై భారత ఆశలు తొలగిపోయాయి. స్టార్ ప్యాడ్లర్ మానికా బాత్రా ఫామ్‌లో లేనట్లు కనిపించి, తన కంటే వంద స్థానాల కంటే తక్కువ ర్యాంక్‌లో ఉన్న ప్రత్యర్థి చేతిలో ఓడిపోయింది. తన మ్యాచ్‌లో 2-1తో ఆధిక్యంలో ఉన్న దియా చిటాలే, నిర్ణయాత్మక క్షణాల్లో సద్వినియోగం చేసుకోలేకపోయింది. యశస్విని ఘోర్పడే భారత్‌ను పోటీలో నిలబెట్టడానికి తీవ్రంగా పోరాడినా, చివరికి సింగపూర్ విజయం సాధించి సెమీఫైనల్లో చోటు దక్కించుకోలేకపోయింది. మరో మహిళల యాక్షన్‌లో, టాప్‌సీడ్ చైనా ఒక గంటలోపు థాయిలాండ్‌ను 3-0తో ఓడించింది, వాంగ్ మాన్యు, సన్ యింగ్షా మరియు కుయ్ మాన్ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. ఇక పురుషుల క్వార్టర్ ఫైనల్స్‌లో ఇరాన్‌కు చెందిన 15 ఏళ్ల బెన్యామిన్ ఫరాజీ ప్రపంచ నంబర్ 2 చైనాకు చెందిన లిన్ షిడాంగ్‌ను 3-2తో ఓడించాడు.





### సన్‌రైజర్స్ హైదరాబాద్‌లో..

# 'కాస్ట్లీ స్టార్ల'కు రెడ్ కార్డ్

## టీమ్ నుండి నలుగురు ఔట్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 వేలానికి ముందుగా సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ లే ఆఫ్స్ మొదలు పెట్టెంది. ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ అద్భుతమైన ఆటతీరు కనబరిచినా ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయింది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్ వంటి అద్భుతమైన టాప్ ఆర్డర్ ఉన్నప్పటికీ, వారు తమ మొదటి ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు ఓడిపోయారు. చివర్లో చెలరేగినా ప్లేఆఫ్స్ చేరుకోలేకపోయారు. కెప్టెన్ పాట్ కమ్మిన్స్ సహా అట్టిపెట్టుకున్న ఐదుగురు ఆటగాళ్లపై సన్‌రైజర్స్ రూ.75 కోట్లు ఖర్చు చేసింది. కానీ టోర్నమెంట్‌లో విజయవంతం కాలేకపోయింది. దీంతో వచ్చే ఐపీఎల్ వేలానికి గాను అట్టిపెట్టుకునే గడువు నవంబర్ 15 వరకు ఉండటంతో పేలవ ప్రదర్శన చేసిన ప్లేయర్స్‌ను పక్కనపెట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే ఈ వేలానికి ముందు మహ్మద్ షమీని వదిలేసే ఛాన్స్ ఉంది. గత సీజన్‌లో రూ.10 కోట్లకు కొనుగోలు చేసిన ఈ ప్లేయర్ 9 మ్యాచ్‌ల్లో 11.23 ఎకానమీ రేటుతో కేవలం 6 వికెట్లు మాత్రమే తీశాడు. ఫాంలేమి, గాయాల బెడద కారణంగా అతడికి వెచ్చించిన సొమ్ము భారీగా ఉంది కాబట్టి రిలీజ్ చేసి వేలంలో మళ్లీ తక్కువ ధరకు కొనే ఛాన్స్ ఉంది. ఇక ముంబై ఇండియన్స్ మాజీ ఓపెనర్ ఇషాన్ కిషన్‌ను గత మెగా వేలంలో రూ.11.25 కోట్లకు కొనుగోలు చేసింది. కిషన్ మూడవ స్థానంలో బరిలోకి దిగాడు. అతని సగటు కేవలం 26.60. ఎస్ఆర్ 138 కంటే తక్కువ ఉంది. అతను రాజస్థాన్ రాయల్స్ పై సెంచరీ సాధించి అద్భుతమైన ప్రదర్శనను ప్రారంభించినప్పటికీ, ఆ తర్వాత ఏడు మ్యాచ్‌లలో 4 కంటే తక్కువ సగటుతో కేవలం 33 రన్స్ మాత్రమే చేయగలిగాడు. ఇక చివర్లో 94 రన్స్ చేశాడు. ఈ రెండు ఇన్నింగ్స్‌లు మినహా అతడేం ప్రభావం చూపలేకపోయాడు. అలాగే ముంబైతో కలిసి రెండు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన రాహుల్ చాహర్ ఇండియన్ సర్క్యూట్‌లో అత్యంత అద్భుతమైన స్పిన్నర్లలో ఒకరు. నిజానికి, అతను గత సీజన్‌లో హైదరాబాద్ తరఫున ఒకే ఒక మ్యాచ్ ఆడి ఒక ఓవర్ మాత్రమే బౌలింగ్ చేశాడు. చాహర్ రూ.3.20 కోట్లతో సన్‌రైజర్స్‌లోకి వచ్చాడు. సో అతడ్ని వదులుకునే ఛాన్స్ ఉంది. అలాగే ఆడమ్ జంపాను కూడా రిలీజ్ చేస్తారని టాక్.

# మహిళల ఆసియా కప్‌లో భారత్ విక్టరీ

## 2-1తో కిర్గిజ్ రిపబ్లిక్ ఓటమి




**న్యూఢిల్లీ:** ఆసియా కప్-2026 క్వాలిఫయర్స్ ఓపెనరల్‌లో భారత్ అండర్ 17 మహిళల ఫుట్‌బాల్ జట్టు తొలి విక్టరీ సాధించింది. బిష్కెక్‌లోని డోలెన్ ఒముర్జాకోవ్ స్టేడియంలో మంగళవారం జరిగిన గ్రూప్ బి మ్యాచ్‌లో భారత్ మహిళా జట్టు క్వాలిఫయర్స్ ప్రచారాన్ని 2-1 తేడాతో ఆతిథ్య కిర్గిజ్ రిపబ్లిక్‌పై విజయంతో ప్రారంభించింది. 27వ నిమిషంలో ఫార్వర్డ్ పెర్ల్ ఫెర్నాండెజ్ ప్రత్యర్థి బాక్స్ లోపల పాస్‌లను త్వరగా ఇచ్చిపుచ్చుకోవడంతో భారత్ తొలి ఆధిక్యాన్ని పొందింది. అయితే, ఆతిథ్య జట్టు వేగంగా స్పందించి, 33వ నిమిషంలో అక్మరల్ సయక్‌బేవా డిఫెన్సివ్ లాప్‌ను సద్వినియోగం చేసుకుని గోల్‌ను సమం చేసింది. ఇరు జట్లు బ్రేక్ స్థాయికి చేరుకునే పరిస్థితి తలెత్తింది. రెండవ అర్ధభాగంలో భారత్ మెరుగైన పోరును కొనసాగించిన నేపథ్యంలో కిర్గిజ్ జట్టు ఎదురుదాడిలో ప్రమాదాన్ని ఎదుర్కోవడంతో హోరాహోరీగా పోరాటం జరిగింది. 90వ నిమిషంలో కెప్టెన్ జులన్ నోంగ్మైథెమ్ నిర్ణయాత్మక క్షణాన్ని సృష్టించే వరకు మ్యాచ్ డ్రా వైపు వెళుతున్నట్లు అనిపించింది. అయితే బంతికి వేగంగా స్పందించి విజేతకు గోల్ చేసి భారత్‌కు మూడు పాయింట్లు అందించింది. ఈ విజయం భారత్ జట్టుకు తమ అర్హత ప్రచారానికి ఆత్మవిశ్వాసంతో కూడిన ప్రారంభాన్ని ఇస్తుంది. క్వాలిఫయర్స్ ద్వారా మొదటిసారిగా ఎఎఫ్‌సి అండర్17 మహిళల ఆసియా కప్ ఫైనల్స్‌లో చోటు సంపాదించాలని లక్ష ్యంగా భారత్ జట్టు పట్టుదలతో ముందుకెళుతోంది. భారత్ జట్టు ఈ వారం చివర్లో తమ రెండవ, చివరి గ్రూప్ బి మ్యాచ్‌లో ఉజ్బెకిస్తాన్‌తో తలపడనుంది.

# వరల్డ్ జూ.ఛాంపియన్‌షిప్‌లో తన్వి, ఉన్నతి, రక్షిత విజయం



**న్యూఢిల్లీ:** బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్-2025ను తన్వి శర్మ, ఉన్నతి హుడా తొలి విజయం సాధించారు. నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో పతక ఆశావహులు భారత్ టాప్ సీడ్స్ తన్వి శర్మ, ఉన్నతి హుడా, రక్షిత శ్రీ ఆర్ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్ ప్రచారాలను సునాయాస విజయాలతో ప్రారంభించారు. బాలుర సింగిల్స్ విభాగంలో నలుగురు ఆటగాళ్ళు కూడా తదుపరి రౌండ్ లోకి ప్రవేశించారు. టాప్ సీడ్ తన్వి పోలాండ్‌కు చెందిన విక్టోరి యా కలెట్కాను కేవలం 11 నిమిషాల్లో 15-2, 15-1 తేడాతో ఓడించగా, ఎనిమిదో సీడ్ ఉన్నతి హాంకాంగ్‌కు చెందిన లియు హోయ్ అన్నాపై 23 నిమిషాల్లో 15-8, 15-9 తేడాతో విజ యం సాధించింది. ఆ తర్వాత రక్షిత శ్రీ కెనడాకు చెందిన లూసీ యాంగ్ సవాలును 15 -5, 15-9 తేడాతో అధిగమించి తన ప్రచారాన్ని కొనసాగించింది. అలాగే బాలుర సింగిల్స్ విభాగంలో, 11వ సీడ్ రౌనక్ చౌహాన్ శ్రీలంకకు చెందిన తిసాత్ రూపతుంగను 15-3, 15-6తో ఓడించగా, 15వ సీడ్ సూర్యాక్ష్ తావత్ టర్కియేకు చెందిన యుగిట్కాన్ ఎరోల్‌ను 15-5, 15-8తోను, లాల్తాజులా హార్మర్ యుఎస్‌ఎకు చెందిన లైలాన్ టాన్‌ను 15-11, 15-5తో ఓడించాడు. ఇక జ్ఞాన దత్తు తన సహచరులతో కలిసి 32వ రౌండ్‌లో బ్రెజిల్‌కు చెందిన జోక్విమ్ మెండోంకాను 15-10, 15-13తో ఓడించాడు.

# అంచనాలకు మించిన పసిడి!

## హైదరాబాద్‌లోనే తులం రూ.1.30 లక్షలు దాటిన వైనం

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** అంతర్జాతీయ పరిణా మాలు, ఈక్విటీ మార్కెట్లలో నెలకొన్న ఒడిదొడుకు లకు తోడు రిజర్వుబ్యాంకుల పాలసీ రేట్ల నిర్ణయాలుకూడా బంగారం ధరలను రోజురోజుకూ పెంచుతున్నాయి. గత చరిత్రలో మనంఎన్నడూ చవిచూడని అంశాలు ఇపుడు మనం చూస్తున్నాం. ఒక్కరోజులోనే 3వేల రూపాయలు పెరిగి తులం బంగారం 1.30లక్ష రూపాయలకు పెరిగిందంటే ఇన్వెస్టర్లు ఈరంగంపై ఎంతగా ఆసక్తిచూపిస్తున్నారో అవగతం అవుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువలు కూడా ఇందుకు కీలకం అవుతున్నాయి. సమీప కాలంలో లక్షలోపు చేరుతుందన్న అంచ నాలు కూడా ఎక్కడా లేవు. మంగళ వారం 24 క్యారట్ల బంగారం ధర హైదరాబాద్‌లో ఒక్కసారిగా పెరిగింది. పదిగ్రాముల 24క్యారెట్లధర రూ.3200 పెరిగి రూ.1.30 లక్షలు దాటేసింది. పదిగ్రాముల విలువలు రూ.1,30, 850గా నమోదయింది. 22క్యారెట్ల తులంబంగారం కూడా రూ.1,21,150 గా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ఒక్కరోజులోనే మూడువేలు పెరిగి రూ.1,86,200కి చేరింది. బంగారంధరలు దేశవ్యాప్తంగా కూడా రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా ఔన్స్ పసిడిధర 4115 డాలర్లకు చేరితే వెండిధరలు 51 డాలర్లకు చేరింది. 2022తోపోలిస్తే ఏడాది ఇప్పటివరకూ 50శాతానికిపైగానే ధరలు పెరిగాయి. ఈధోరణులు ఇలాగే కొనసాగితే బంగారం ధరలు తులం ఒక్కింటికి 1.50 లక్షలు దాటినా ఆశ్చర్యంలేదు.



ప్రపంచ వ్యాప్తంగా నెలకొంటున్న భౌగోళిక ఉద్రిక్తతలు, వాణిజ్య ఒప్పందాల్లో నెలకొం టున్న అనిశ్చితి వంటివి ఒక ఎత్తు అయితే వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు ప్రక టించే పాలసీరేట్లు మరోవైపు బంగారంపై ధరలను పెంచుతున్నాయి. పారిశ్రామిక వినియోగం కూడా పెరుగు తుండటంతో వెండి మార్కెట్‌కూడా ఊపందుకుం టున్నది.

ఇక చెన్నై మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్లధర రూ.1.29 లక్షలు, 22 కేరట్లు రూ.1.18 లక్షలుగా నడుస్తోంది. ముంబయిలో అయితే రూ.1,28,680 గాను, 22 కేరట్లు 1,17,950గాను ఉంది. ఇక ఢిల్లీలో పదిగ్రాముల మేలిమి బంగారం రూ.1,28,830వద్ద కొనసాగింది. 22 కేరట్లు మాత్రం రూ.1,18,100గా ఉంది. అలాగే బెంగళూరులో మేలిమి బంగారం 1,28,680గాను, 22 కేరట్లు 1,17,950గాను కొనసాగింది. కోల్‌కత్తాలో అయితే మేలిమి బంగారం రూ.1,28,680గాను, 22కేరట్లు 1,17,950గాను పలికింది.

# దిగివచ్చిన ద్రవ్యోల్బణం

వాణిజ్యం

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** టోకు ధరలసూచీ ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో స్వల్పంగా తగ్గింది. టోకు ధరల సూచీ 0.13 శాతానికి తగ్గిందని మంగళవారం కేంద్రం విడుదల చేసిన డేటా పేర్కొంది. ఆగస్టులో టోకు ధరల సూచి ద్రవ్యోల్బణం 0.52 శాతంగా ఉండగా గత ఏడాది ఇదే నెలలో 1.91 శాతంగా ఉందని నివేదిక చెప్పింది. టోకు ద్రవ్యోల్బణంలో సానుకూల ధోరణికి ఆహార ఉత్పత్తులు, ఆహారేతర వస్తువులు, రవాణా, దుస్తుల తయారీ ధరలు పెరగడమే కారణమని పరిశ్రమల మంత్రిత్వ తెలిపింది. ఆగస్టులో ఆహార ధరలు 3.06 శాతంతో పోలిస్తే సెప్టెంబర్‌లో 5.22 శాతం తగ్గాయి. అదే కాలంలో కూరగాయల ధరలు కూడా తగ్గాయి. ఆగస్టులో 14.18 శాతంతో పోలిస్తే సెప్టెంబర్‌లో కూరగాయల ధరలు 24.41 శాతం చేరాయి. ఆగస్టులో 2.55 శాతంతో పోలిస్తే తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం 2.33 శాతానికి తగ్గింది. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని ట్రాక్ చేస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ నెల ప్రారంభంలో తన బెంచ్‌మార్క్ పాలసీ రేట్లను 5.5 శాతం వద్ద మార్చలేదు. సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఎనిమిదేళ్ల కనిష్ట స్థాయి 1.5 శాతానికి పడిపోయింది. ఆహార ఉత్పత్తులు, ఆహారేతర వస్తువులు, రవాణా పరికరాలు, దుస్తుల తయారీ ధరల పెరుగుదల కారణంగా సెప్టెంబర్ 2025లో టోకు ద్రవ్యోల్బణంలో సానుకూల ధోరణి ఉందని పరిశ్రమల మంత్రిత్వశాఖ తెలిపింది. టోకుధరల సూచీ ప్రకారం ఆగస్టులో 3.06 శాతంతో పోలిస్తే సెప్టెంబర్‌లో ఆహార ధరలు 5.22 శాతం తగ్గాయి. కూరగాయల ధరలు కూడా ఇదే కాలంలో తగ్గాయి. కూరగాయల ధరలు ఆగస్టులో 14.18 శాతంతో పోలిస్తే 24.41 శాతం తగ్గాయి. తయారైన ఉత్పత్తుల ద్రవ్యోల్బణం ఆగస్టులో 2.55 శాతంతో పోలిస్తే.. 2.33 శాతానికి తగ్గింది. ఇంధనం, విద్యుత్ రంగాల్లో ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో 2.58 శాతంగా నమోదైంది.గతనెలలో3.17 శాతంగా



ఉంది.రిజర్వుబ్యాంకు తన బెంచ్‌మార్క్ పాలసీ రేట్లను ఈ నెల ప్రారంభంలో 5.5 శాతం వద్దే యథావిధిగా కొనసాగించింది. రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో ఎనిమిదేళ్ల కనిష్ట స్థాయి 1.5 శాతానికి పడిపోయిందని సోమవారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు వెల్లడించాయి. రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో గణనీయంగా తగ్గి 1.54 శాతానికి చేరుకుంది. గడిచిన ఎనిమిదేళ్లలో ఇదే కనిష్టం. అంతకుముందు నెలలో ఇది 2.07 శాతంగా నమోదైంది. కూరగాయలు, పప్పులతో పాటు ఇతర ఆహార పదార్థాల ధరలు అదుపులో ఉండడం ద్రవ్యోల్బణం తగ్గడానికి ప్రధాన కారణమని ఎన్ఎస్ఓ పేర్కొంది. 2024 సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా 5.49 శాతంగా ఉన్నది. ఆహార ద్రవ్యోల్బణం ఆగస్టులో మైనస్ 2.28 శాతంగా నమోదైంది. ఈ ఆర్థిక సంవత్సరం మరుసటి ఆరు నెలల ద్రవ్యోల్బణం అంచనాలను ఆర్‌బీఐ తగ్గించిన విషయం తెలిసిందే. నైరుతి రుతుపవనాలు, ఖరీఫ్‌లో అధిక సాగు, రిజర్వాయర్లలో భారీగా నీరు ఉండడం, ధాన్యాల బఫర్ స్టాక్ కారణంగా ఆహార ఉత్పత్తులు అదుపులోనే ఉంటాయని అంచనా వేసింది.



# సుజుకినుంచి బర్గ్‌మాన్ హైడ్రోజెన్ స్కూటర్!

**టోక్యో, అక్టోబరు 14:** భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ సుజుకి హైడ్రోజన్‌ఇంధన సెల్ స్కూటర్‌ను విడుదల చేయడానికి సిద్ధంగాఉంది. ప్రసిద్ధ బర్గ్‌మాన్ మోడల్ ఆధారంగా ఈ కొత్త స్కూటర్ ఆటోమోటివ్ ప్రపంచంలో కీలక దశను ప్రారంభించినట్లయింది. సుజుకి ఈ కొత్త మోడల్‌తో సాంప్రదాయ మోటార్‌సైకిళ్ల రైడ్ అనుభవం, ఎగ్జాస్ట్ సౌండ్‌ను మిళితం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. పర్యావరణ అనుకూల వాహనాల వైపు కదులుతోంది. ఈ వాహనంపై ప్రస్తుతం కంపెనీ పరిశోధన, అభివృద్ధి విభాగంలో అధ్యయనం జరుగుతోంది. కొత్త హైడ్రోజన్ బర్గ్‌మాన్ స్కూటర్‌ను జపాన్ మొబిలిటీ షో 2025లో ప్రదర్శించాలని నిర్ణయించింది. స్థిరమైన, పర్యావరణ అనుకూల వాహనాల శ్రేణిని అభివృద్ధి చేయడంలో సుజుకి, దీర్ఘకాలిక ఆసక్తిని ప్రదర్శిస్తుంది.

# ప్రపంచ ఆర్థికవృద్ధికి భారత్ గ్రోత్ ఇంజిన్

## ఐఎంఎఫ్ అధ్యక్షురాలు క్రిస్టాలినా జార్జివా



**న్యూయార్కు, అక్టోబరు 14:** ప్రస్తుత భారతదేశ ఆర్థిక వ్యవస్థ అద్భు తంగా ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివాచెప్పారు. భారతదేశం ప్రపంచవృద్ధికి ప్రధాన ఇంజిన్‌గా మారుతోందని ఆమె ప్రకటించారు. 2025 ఐఎంఎఫ్, వరల్డ్ బ్యాంక్ వార్షికసమావేశాలకు ముందు ఆమెవ్యాఖ్యలు ప్రాధాన్య తను సంతరించుకున్నాయి. ఈఏడాది ఐఎంఎఫ్, వరల్డ్‌బ్యాంక్ వార్షిక సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈసమావేశాలు ఈనెల18 వరకు వాషింగ్టన్ డిసిలో జరుగుతాయి. ఈ సమావేశాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, పేదరిక నిర్మూలన, అభివృద్ధి వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఇదే సమయంలో క్రిస్టాలినా చైనాగురించి కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చైనా వృద్ధి మందగిస్తోండగా, భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలకభూమిక పోషిస్తోందని ఆమెచెప్పారు. గ్లోబల్ గ్రోత్ ప్యాటర్న్‌లు మారుతున్నాయి. చైనా మందగిస్తుంటే, భారతదేశంకీ గ్రోత్ ఇంజిన్‌గా ఆవిర్భవిస్తోంది అని ఆమె స్పష్టం చేశారు. ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి మెరుగైన పాలసీలు, ప్రైవేట్ సెక్టార్ అనుకూలత, టారిఫ్ ప్రభావాలుతక్కువగా ఉండటం, సానుకూల ఆర్థిక పరిస్థితులు కారణాలుగా ఉంటాయని ఆమె తెలిపారు. ప్రపంచ వాణిజ్యంపై కూడా క్రిస్టాలినా మాట్లాడతూ మారుతున్న ట్రేడ్ టారిఫ్స్ ప్రభావం ఏ మేరకు ఉంటుందన్నది తేలాలంటే కొంత సమయం ఆగాల్సి ఉందని ఆమె చెప్పారు. ప్రస్తుత ట్రేడ్ టారిఫ్స్ కారణంగా అమెరికాలో ధరలు పెరిగి ఇన్‌ఫ్లేషన్ పెరిగే అవకాశం ఉందని, ఇది మానిటరీ పాలసీ, ఆ దేశ అభివృద్ధి మీద ప్రభావం చూపుతుందని ఆమె హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రపంచ దేశాలకు కూడా పలుసూచనలు చేశారు క్రిస్టాలినా. ప్రపంచదేశాలు రుణభారం తగ్గించు కోవాలని, అది ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలను ఉక్కిరిబిక్కిరి చేస్తుందని ఆమె హెచ్చరించారు. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతోన్న దేశాలు రెండిటిలోనూ రుణ స్థాయిలు ఇప్పటికీ పెరుగుతూనే ఉన్నాయని జార్జివా వ్యాఖ్యానించారు. క్రిస్టాలినా జార్జివా అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రస్తుత మేనేజింగ్ డైరెక్టర్. ఆమె బల్గేరియాకు చెందిన ఆర్థికవేత్త. 2019 అక్టోబర్ 1నుంచి ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబయి, అక్టోబరు 14:** స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. మార్కెట్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. ద్రవ్యోల్బణం గణాంకాల ఆధారంగా ఉదయం మార్కెట్లు లాభాల్లో మొదలయ్యాయి. అయితే, చివరివరకు అదే ధోరణిని కొనసాగించడంలో విఫలమయ్యాయి. తొలి సెషన్‌లో సూచీలు పైకి కదిలినా ఇంట్రాడే తర్వాత లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో పతనమయ్యాయి. మళ్లీ మార్కెట్లు ఏ దశలోనూ కోలుకోలేదు. సెన్సెక్స్ 82,404.54 పాయింట్లవద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 82,573.37 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్ కనిష్టంగా 81,781.62 పాయింట్లకు పడిపోయింది. చివరకు 297.07 పాయింట్ల నష్టంతో 82,029.98 వద్ద ముగిసింది.

నిఫ్టీ సైతం 81.85 పాయింట్లు తగ్గి.. 25, 145.50 పాయింట్ల వద్ద స్థిరపడింది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.8 శాతం క్షీణించగా స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒక శాతం పడిపోయింది. నిఫ్టీలో డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, బజాజ్ ఫైనాన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, టిసిఎస్, ట్రెంట్ ప్రధానంగా నష్టాలను చవిచూశాయి. మాక్స్ హెల్త్‌కేర్, అపోలో హాస్పిటల్స్, టెక్ మహీంద్రా, విప్రో, ఐసీఐసీఐ బ్యాంక్ లాభపడ్డాయి.

# ఇక జపాన్‌లోనూ భారత్ యుపిఐ సేవలు!




**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** భారత డిజిటల్ చెల్లిం పుల వ్యవస్థ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపిఐ) సేవలు మరో దేశానికి విస్తరించాయి. జపాన్‌లోకూడా మన యూపిఐ సేవలు అందు బాటులోకి రానున్నాయి. ఈ మేరకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పి సిఐ) అంతర్జాతీయ విభాగమైన ఎన్ఐపిఎల్, జపాన్‌కు చెందిన ప్రముఖ ఐటి సేవల సంస్థ ఎన్టీటీ డేటాతో మంగళవారం ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీనితో జపాన్‌కు వెళ్లే భారత పర్యాటకులకు చెల్లింపుల ప్రక్రియ మరింత సులభతరం కానుంది. ఎన్టీటీ డేటా నెట్‌వర్క్‌కు చెందిన వ్యాపార సముదాయాలు, దుకాణాల్లో భారతీయులు తమ స్మార్ట్‌ఫోన్లలోని యుపిఐ యాప్‌ల ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సులభంగా చెల్లింపులు చేయవచ్చు. దీనివల్ల అక్కడి వ్యాపారులకు కూడా వేగంగా లావాదేవీలు పూర్తికావడంతోపాటు వ్యాపారవృద్ధికి దోహదపడుతుంది. ఈ భాగస్వామ్యంపై ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ ఎండి, సిఇఒ రితేష్ శుక్లా మాట్లాడుతూ, ఎన్టీటి డేటాతో కుదిరిన ఒప్పందం జపాన్‌లో యూపిఐ సేవలకు మార్గం సుగమం చేసింది. భారత పర్యాటకులకు డిజిటల్ చెల్లింపుల అనుభవాన్ని మెరుగుపరచడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు. యూపిఐని ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి, అత్యంత విశ్వసనీయమైన చెల్లింపుల వ్యవస్థగా నిలబెట్టాలన్న మా లక్ష్యంలో ఇది భాగమని తెలిపారు. గణాంకాల ప్రకారం, ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు వరకు సుమారు 2.08లక్షల మంది భారతీయులు జపాన్‌ను సందర్శించారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 36 శాతం అధికం. పర్యాటకుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఒప్పందానికి ప్రాధాన్యత ఏర్పడింది. ఎన్టీటీ డేటా జపాన్ పేమెంట్స్ హెడ్ మసనోరి కురిహర మాట్లాడుతూ, భారత పర్యాటకులకు షాపింగ్, చెల్లింపులను మరింత సౌకర్యవంతంగా మార్చడమే మా లక్ష్యం. ఈ ఒప్పందం ద్వారా జపాన్ వ్యాపారులకు కూడా కొత్త అవకాశాలు లభిస్తాయని వివరించారు. కాగా, ఎన్టీటీ డేటా జపాన్‌లో అతిపెద్ద కార్డ్ పేమెంట్ ప్రాసెసింగ్ నెట్‌వర్క్ అయిన కాఫిస్‌ను నిర్వహిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం 15, అక్టోబర్ 2025





# విదేశాల్లో తెలుగోడి గళం..!

**హౌస్ ఆఫ్ కామన్స్, హౌస్ ఆఫ్ లార్డ్స్ సీనియర్ ఉప సభాపతులతో ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చర్చ -కమిటీ వ్యవస్థ పనితీరుతో సహా పలు అంశాలపై చర్చ**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, యూకే పార్లమెంట్‌కు చెందిన హౌస్ ఆఫ్ లార్డ్స్, హౌస్ ఆఫ్ కామన్స్ ఉప సభాపతులతో 10వ పేజీలో

### హిందూస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌కు

# మినీ రత్న హోదా




విశాఖపట్నం, అక్టోబర్ 14 ప్రభాతవార్త

హిందూస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (హెచ్ఎస్ఎల్) మంగళవారం ప్రతిష్టాత్మక మినీ రత్న హోదా లభించింది. ఈ గుర్తింపు హెచ్ఎస్ఎల్ ఆర్థిక పునరుజ్జీవనం, కార్యాచరణ నైపుణ్యం భారతదేశ సముద్ర, రక్షణ రంగాలకు పెరుగుతున్న సహకారంతో ఘనత సాధించింది. 1941లో స్థాపించబడిన హెచ్ఎస్ఎల్, భారతదేశ నౌకానిర్మాణ సామర్థ్యానికి మూలస్తంభంగా ఉంది. ఇది దేశ నావికా, వాణిజ్య నౌకాదళాలకు ఒక ప్లాట్ఫారం గా నిలిచింది. షిప్‌యార్డ్ 1980ల నుండి దీర్ఘకాలిక ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంది. 2010లో రక్షణ మంత్రిత్వ శాఖకు బదిలీ చేయబడిన తర్వాత కూడా, ప్రభుత్వ మద్దతు ఉన్నప్పటికీ దాని విలువ ప్రతికూలంగానే ఉంది. 2015 తర్వాత, హెచ్ఎస్ఎల్ ఆర్థిక నిర్వహణ, ఉత్పాదకత, సాంకేతిక ఆధునీకరణ లో లక్ష్య సంస్కరణలను అమలు చేసింది, ఇది ఒక మలుపుగా నిలబడింది. కోవిడ్ 19 సంబంధిత ఉత్పత్తి నష్టాలు సరఫరా కారణంగా 2020-21 ఆర్థిక సంవత్సరం 10వ పేజీలో

### 'గ్రేటర్'లో ప్రజాప్రతినిధులకు ఇదోక అవకాశమా..

# మరో రూ.700 కోట్ల టీడీఆర్‌ల కుంభకోణం..!

**సునాయసంగా కొట్టేయాలనే యోచనలో ఓ 'తెలుగు తమ్ముడు' -ఎలా అయినా.. టీడీఆర్‌లను పొందేందుకు విశ్వ ప్రయత్నాలు -'గ్రేటర్' టౌన్ ప్లానింగ్ అధికారులపై ఒత్తిడి -తాను చెప్పినట్లు చేయకపోతే.. పరిణామాలు తీవ్రంగా వుంటాయంటూ హెచ్చరిక అట!**



10లో

### అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో

# సందడిగా 20 ఇయర్స్ ఆఫ్ 2000-2025 ఫ్రెషర్స్ డే వేడుకలు



విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

అవంతి సంస్థల అధినేత ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్, టెక్నాలజీ లో '20 ఇయర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ అండ్ ఫ్రెషర్స్ డే - 2000- 2025' కార్యక్రమం సోమవారం కనుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమానికి

# విశాఖకు గూగుల్ డేటా సెంటర్ - నర్సీపట్నంలో యువత సంబరాలు



నర్సీపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త:

విశాఖ నగరంలో గూగుల్ సంస్థ భారీ పెట్టుబడితో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుండటం రాష్ట్రానికి ఒక చారిత్రాత్మక పరిణామం. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఢిల్లీలో ఏపీ ప్రభుత్వానికి, గూగుల్ సంస్థకు మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ?ఈ చారిత్రాత్మక ఒప్పందం పట్ల నర్సీపట్నం యువత మంగళవారం హర్షం వ్యక్తం చేసింది. రాష్ట్రానికి ఈ భారీ ప్రాజెక్టును తీసుకురావడంలో చొరవ 10వ పేజీలో

# ఐటీ విశ్వనగరంగా విశాఖ



10లో

**గూగుల్ డేటా సెంటర్ ఒప్పందం చారిత్రాత్మకం -దేశంలోనే అతి పెద్ద ప్రాజెక్టు తెచ్చిన ఘనత చంద్రబాబు, లోకేష్ లదే -యువతకు 1.88 లక్షల ఉద్యోగాలు : భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**

### ఘనంగా అవంతి కళాశాల

# నూతన విద్యార్థుల విద్యారంభోత్సవం




10లో

# విశాఖలో మరో వలపు వల..!

**వివాహం చేసుకుందామని నమ్మించి రూ.86లక్షలు కాజేసిన యువతి -సీపీని ఆశ్రయించిన తెలంగాణ యువకుడు**



10లో

### కల్తీ మద్యం విక్రయాలపై

# సిబిఐ విచారణ చెయ్యాలి



11లో



ఇంచార్జి మెట్రోపాలిటన్ కమిషనర్ గా బాధ్యతలను చేపట్టిన జిల్లా కలెక్టర్ హరేందర ప్రసాద్ ని చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. వీ ఎం ఆర్డీ ఎ లోఇరువురు ప్రస్తుతం చేపడుతున్న పలు అభివృద్ధి పనుల ప్రస్తుత స్థితి గతులపై ఇరువురు కూలంకషంగా చర్చించారు. (ప్రభాతవార్త -విశాఖపట్నం )

### మిలీనియం సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో..

# మెకానికల్, సివిల్ విద్యార్థులకు క్యాంపస్ డ్రైవ్



10లో

# లంకవానిపాలెంలో ఉపాధి హామీ పనుల నిలిపివేతపై ప్రజాగ్రహం

**గ్రామ సభల,ప్రజావేదిక కార్యక్రమాల బహిష్కరణకు నిర్ణయం : తక్షణం పనులు పునరుద్ధరించాలంటూ సర్పంచ్ వేచలపు దొరబాబు విజ్ఞప్తి**



( ప్రభాతవార్త -అనకాపల్లి)

అనకాపల్లి జిల్లా, కె.కోటపాడు మండలం పరిధి లంకవానిపాలెం గ్రామంలో గత ఒక సంవత్సరంగా ఉపాధి హామీ పథకం (ఎం జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్) కింద పనులు నిలిచిపోవడంతో గ్రామ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. జీవనోపాధి కోసం ఈ పథకంపై ఆధారపడిన వందలాది కూలీలు పనులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ఎటువంటి స్పష్టమైన కారణం లేకుండానే పనులు నిలిపివేయడంపై గ్రామస్థులు 10వ పేజీలో

# ప్రచారం జాస్తి.. ఉద్యోగాలు నాస్తి..

**డేటా సెంటర్ ఒప్పందం సారాంశం ఇదే -అదానీ భాగస్వామ్యంతోనే గూగుల్ డేటా సెంటర్ -చంద్రబాబు కుదుర్చుకున్న ఒప్పందంపై ప్రజలకు పలు సందేహాలు -రూ.22వేల కోట్ల రాయితీలకు కేవలం 200 ఉద్యోగాల కల్పనా? : సూటిగా ప్రశ్నించిన మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్**



విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

విశాఖలో గూగుల్ సంస్థను ముందుపెట్టి డేటా సెంటర్ ఏర్పాటుకు కుదుర్చుకున్న ఒప్పందానికి సీఎం చంద్రబాబు చేసుకున్న ప్రచారం జాస్తి... దీనివల్ల యువతకు కొత్తగా వచ్చే ఉద్యోగాలు నాస్తి... అని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ విమర్శించారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఒప్పందంలో రూ.22 వేల కోట్ల రాయితీలను ఇచ్చేందుకు ఒప్పుకున్న సీఎం

## విదేశాల్లో తెలుగోడి గళం..!

9వ పేజీ తరువాయి ..

చట్ట సభల పనితీరుకు సంబంధించిన అనేక కీలక అంశాలపై చర్చించారు. శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవరతో కలిసి అయ్యన్న సోమవారం ప్యాలెస్ ఆఫ్ వెస్ట్ మినిస్టర్ (యూకే పార్లమెంట్ హౌస్)లో పర్యటించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు హౌస్ ఆఫ్ లార్డ్స్ సీనియర్ డిప్యూటీ స్పీకర్‌ను హౌస్ ఆఫ్ కామన్స్ ప్రిన్సిపల్ డిప్యూటీ స్పీకర్ను వేర్వేరుగా కలిశారు. హౌస్ ఆఫ్ లార్డ్స్ (యూకే పార్లమెంట్ ఎగువ సభ) సీనియర్ డిప్యూటీ స్పీకర్ లార్డ్ గార్డినర్ ఆఫ్ కింబల్ తో 40 నిమిషాలకు పైగా జరిగిన సమావేశంలో అయ్యన్న యూకే పార్లమెంటులో కమిటీ వ్యవస్థ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఆ వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచే మార్గాలపై చర్చించారు. చట్ట సభల ద్వారా ప్రజలకు ప్రభుత్వ జవాబుదారీతనం, అలాగే ఎన్నుకున్న ప్రజల పట్ల ప్రజా ప్రతినిధుల జవాబుదారీతనం ప్రజాస్వామ్యంలో ఎంతో ముఖ్యమని వారిద్దరూ అభిప్రాయపడ్డారు. సభా హక్కులు, ప్రవర్తన కమిటీ, ప్రొసీజర్ కమిటీ వంటి వివిధ ముఖ్యమైన కమిటీలకు అధ్యక్షత వహించే లార్డ్ గార్డినర్ ఆఫ్ కింబల్, పార్లమెంట్ సభ్యులకు సంబంధించిన అంశాలను పరిష్కరించేందుకు బ్రిటిష్ పార్లమెంట్లో అందుబాటులో ఉన్న నియంత్రణపై వివరించారు. భారీ సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుని, ప్రశాంతంగా పదే పదే తమ ప్రభుత్వాలను ఎన్నుకుంటున్న భారత ప్రజాస్వామ్యం గొప్పతనాన్ని ఆయన మెచ్చుకున్నారు. ఏపీ నూతన రాజధాని అమరావతి నిర్మాణంలో ఒక బ్రిటిష్ సంస్థ కూడా పాలుపంచుకుంటోందని అయ్యన్న పాత్రుడు ద్వారా తెలుసుకుని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కృత్రిమ మేధ ద్వారా సభ్యుల హాజరు నమోదుపై ఏపీ శాసన సభలో చేపడుతున్న ప్రయోగం పట్ల లార్డ్ గార్డినర్ ఆఫ్ కింబల్ ఆసక్తి వ్యక్తం చేశారు. 800 కు పైగా సభ్యులున్న హౌస్ ఆఫ్ లార్డ్స్ లో ఈ సాంకేతికత ఎంతో ఉపయుక్తం కాగలదని, ఈ విధానాన్ని ప్రవేశపెట్టే అవకాశాలున్నాయేమో పరిశీలిస్తామని ఆయన అన్నారు. అయ్యన్న పాత్రుడు హౌస్ ఆఫ్ కామన్స్ (యూకే పార్లమెంట్ దిగువ సభ) ప్రిన్సిపల్ డిప్యూటీ స్పీకర్ నుస్రత్ ఘనీతో సమావేశమై, శాసనపరమైన విధానాలు, ఇంకా ప్రజలకు సమర్థవంతంగా ప్రాతినిధ్యం వహించడంలో చట్టసభ సభ్యుల పాత్రకు సంబంధించిన అనేక అంశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించాలని ఇరువురు ఉప సభాపతులను అయ్యన్న ఆహ్వానించారు. ఆయన వారికి మంగళగిరి శాలువా, ఏటికొప్పాక కొయ్య బొమ్మను బహూకరించారు.

## విశాఖకు గూగుల్ డేటా సెంటర్ -

9వ పేజీ తరువాయి ..

చూపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా, స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు క్యాంపు కార్యాలయం వద్ద యువకులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు, లాలమురళీకృష్ణ, నలబెల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అవంతి కళాశాల

( ప్రభాతవార్త -విశాఖపట్నం)

మాకవరపాలెం అవంతి కళాశాల ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రవేశం పొందిన నూతన విద్యార్థులకు ఘన స్వాగతం పలుకుతూ మంగళవారం నర్సీపట్నం పరిధి ఆర్ కన్వెన్షన్, స్టార్ హోమ్స్ లో ఏర్పాటు చేసిన విద్యారంభోత్సవం, ర్యాగింగ్ నిరోధం పై అవగాహన కార్యక్రమం (ఇండక్షన్ మీట్-2025)ను ఘనంగా జరిగింది.అవంతి విద్యా సంస్థల వ్యవస్థాపకులు, మాజీ పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విజయనగరం జె..ఎన్.టి.యు అకాడమిక్ ప్లానింగ్ డ్కెరెక్టర్ ప్రొఫెసర్ కె. చంద్ర భూషణ్ రావు, ప్రత్యేక అతిధులుగా విశాఖపట్టణం 13వ, ఆంధ్రా బెటాలియన్ కమాండిరగ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ నీరజ్ కుమార్, సిస్టర్ శృతి, బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ డా. సి మోహన్ రావు హాజరయ్యారు. ముందుగా ముఖ్య అతిధులచే జ్యోతి ప్రజ్వలన అనంతరం విద్యార్థినుల ప్రార్థనా గీతం తో ప్రారంభించారు. ముఖ్య అతిధి జె..ఎన్.టి.యు అకాడమిక్ ప్లానింగ్ డ్కెరెక్టర్ ప్రొఫెసర్ కె. చంద్ర భూషణ్ రావు మాట్లాడుతూ, జూనియర్ విద్యార్థుల లోని ఉన్న భయాన్ని తొలగించి చదువు మీద శ్రద్ధ చూపించే విధంగా ప్రేరేపించడానికి, గత సంవత్సరం లో చేసిన తప్పులు జూనియర్ విద్యార్థులు చేయకుండా సరిదిద్దాలన్నారు. వారికి ఉండే భయాలను తొలగించాలని సీనియర్ విద్యార్థుల కు సూచించారు.విజయాలు సాధించడానికి కావలసినవి సౌకర్యాలు అడ్డంకి కాదని దృఢ సంకల్పంతో కష్టపడి పనిచేస్తే విజయాలు మనవేంటే ఉంటాయని వివరించారు. అవంతి విద్యా సంస్థలు చ్కెర్మన్ , మాజీ పర్యాటక శాఖ మంత్రి, ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ, తమ కళాశాల ప్రాగణం ర్యాగింగ్ రహితమని, సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులు సోదరభావంతో ఉంటారని వివరించారు. మన విజ్ఞానం మన అభివృద్ధికె కాకుండా దేశాభివృద్ధికి తోడ్పడే విధంగా ఉండాలని కోరారు. మనం వినూత్నంగా ఆలోచించి కొత్త ఆవిష్కరణలు చేసినపుడే మనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంటుందని చెప్పారు. విశాఖపట్టణం 13వ ఆంధ్రా బెటాలియన్ కమాండిరగ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ నీరజ్ కుమార్ మాట్లాడుతూ, చేసే పని ఏద్కెనా మీకోసం శ్రద్ధ తో చేయండి అలాగే యుద్ధం లో సైనికుడిలా చేయాలని, అప్పుడే సత్ఫలితాలను సాధించవచ్చని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి మోహన్ రావు మాట్లాడుతూ అవంతి ఇంజనీరింగ్ కళాశాల 25 సంవత్సరాలు క్రితం గ్రామీణ ప్రాంతం లో స్థాపించి గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు బి.టెక్, ఎమ్.టెక్ వంటి టెక్నికల్ కోర్సులు తో పాటు ఎమ్.బి.ఎ., ఎమ్.సి.ఎ. వంటి ప్రొఫెషనల్ కోర్సులు ప్రవేశ పెట్టి, ఎన్.బి.ఎ, నాక్ వంటి విద్య ప్రామాణిక సంస్థల తో ఉత్తమ రేటింగ్ సాధించి 2023 లో కళాశాలకు 10 సంవత్సరాల పాటు స్వయంప్రతిపత్తి హోదా సంపాదించిందిన కళాశాల యొక్క దిన దినాభివృద్ధిని వివరించారు, అలాగే ముఖ్య అతిధులు తమ విలువైన సమయాన్ని వెచ్చించి విద్యార్థులకు మంచి విషయాలను సూచించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వాలీ బాల్ మరియు ఖో ఖో, విద్యార్థినులకు త్రో బాల్ మరియు ఖో ఖో వంటి ఆటలపోటీలను నిర్వహించి, ముఖ్య అతిథుల చేతులమీదుగా బహుమతులు అందచేసి, అవంతి క్రికెట్ కార్నివాల్ -2025 పోటీలు గోడ పత్రికను ఆవిష్కరించారు. కమాండిరగ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ నీరజ్ కుమార్ చేతులమీదుగా అవంతి కళాశాల ఎన్.సి.సి యూనిట్ లో 16 మంది కాడెట్స్ కు 'బి' ధ్రువ పత్రాలు మరియు 13 మంది కాడెట్స్ కు 'సి' ధ్రువ పత్రాలు ప్రదానం చేశారు. శత శాతం ఉత్తీర్ణత సాధించిన కాడెట్స్ మరియు ఎన్.సి.సి సమన్వయ కర్త డా. హరికిరణ్‌ను అభినందించారు. అనంతరం అతిథులను ముత్తంశెట్టి శ్రీనివాసరావు శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందచేశారు. డి.టి.ఎస్ రమేష్‌చే ఏర్పాటుచేసిన ధ్వని అనుకరణ (మిమిక్రి), విద్యార్థిని, విద్యార్థులను ఎంతగానో అలరించింది. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు చేసిన సంగీత విభావరి విద్యార్థిని, విద్యార్థులను ఎంతగానో అలరించింది. ఈ సమావేశంలో అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది 1550 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిలీనియం సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో..

విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

మిలీనియం సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్, విశాఖపట్నం విశాఖపట్నం ఆధ్వర్యంలో మెకానికల్, సివిల్ విద్యార్థుల కు "మెగా క్యాంపస్ డ్రైవ్" ఆర్కిటెక్చరల్ ఇంజనీరింగ్, కన్సల్టెన్సీ, జియోస్పేషియల్ సొల్యూషన్స్ రంగాల్లో ప్రముఖ సంస్థ అయిన జియోసిస్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ తో ఈ నెల 18న ద్వారకానగర్ క్యాంపస్‌లో నిర్వహించనున్నట్లు మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వరదా రవి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన పోస్టర్ ఆవిష్కరిస్తూ "ఈ డ్రైవ్ ద్వారా సుమారు 100 మందికి (ఫ్రెషర్స్ / అనుభవజ్ఞులు) ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. మెకానికల్, సివిల్ విద్యార్థులకు సరైన నైపుణ్యాలు ఉన్నట్లయితే మార్కెట్లో మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ విద్యార్థులకు తగిన శిక్షణను అందించి, దేశవ్యాప్తంగా ఉన్న పలు ప్రముఖ సంస్థలలో ప్లేస్మెంట్ డ్రైవ్‌ల కోసం భాగస్వామ్యం చేసిందని తెలిపారు. ఈ క్యాంపస్ డ్రైవ్‌లో పాల్గొనడానికి ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు ఉండదని, ఎక్కువమంది విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. అదనంగా, మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ వచ్చే రెండు వారాల్లో ఇంకా 2-3 ప్రధాన ఐటీ సంస్థలతో కలిసి మరో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ జి. సాగర్ మాట్లాడుతూ, "2023, 2024 మరియు 2025 సంవత్సరాల డిప్లొమా / బి.టెక్ (మెకానికల్ / సివిల్) విద్యార్థులు 6% సమగ్ర మార్కులతో పాటు ఆటోక్యాడ్లో నైపుణ్యం కలిగి ఉండాలి. అలాగే ArcGIS, ArcMap, ArcCatalog మ్యాపింగ్ అనుభవం ఉన్న వారికి అదనపు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది" అని తెలిపారు. ఇక ఆసక్తి గల అభ్యర్థులు అక్టోబర్ 18, 2025న నేరుగా ద్వారకానగర్ క్యాంపస్లో వాక్-ఇన్ ఇవ్వవచ్చని లేదా తమ రెజ్యూమ్‌ను hr@millenniumsoftsol.com కు పంపవచ్చని వెల్లడించారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు www.millenniumsoftsol.com వెబ్సైట్ సందర్శించవచ్చని లేదా 9248753098 నంబర్లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ కె. భవానీ మరియు ఇతరులు కూడా పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఆందోళనల నేపథ్యంలో విద్యుత్ శాఖ అప్రమత్తం

### -ఏపీఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీర్ జి.శ్యాంబాబు

విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త:

విద్యుత్ ఉద్యోగుల దశల వారి ఆందోళనల నేపథ్యంలో అప్రమత్తమైన విద్యుత్ శాఖ విశాఖపట్నం జోన్-1, జోన్-2, జోన్ -3, డివిజన్ల పరిధిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసినట్లు ఏపీఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీర్ జి. శ్యాంబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అక్టోబర్ 15 నుంచి విద్యుత్ ఉద్యోగుల దశల వారి ఆందోళన నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీ జి. శ్యాంబాబు సూచించారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఏపీఈపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి గారి ఆదేశాల మేరకు ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ప్రజలకు అందించేందుకు అయినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికారులు ప్రణాళికా సిబ్బందితో పూర్తి సన్నద్ధతతో ఉండాలని ఆయన ఆదేశించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు విశాఖపట్నం సర్కిల్ కార్యాలయం, జోన్ -1, జోన్ -2 , జోన్ -3 డివిజన్ కార్యాలయం నందు 24 గంటల పాటు మూడు షిఫ్టుల్లో పనిచేసే విధంగా కంట్రోల్ రూము ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు. ఏదైనా విద్యుత్ అంతరాయం లేదా ఇతర సమస్యలు తలెత్తిన సందర్భంలో ప్రజలు దగ్గరలోని విద్యుత్ సెక్షన్ కార్యాలయానికి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు లేకపోతే విశాఖపట్నం సర్కిల్ కార్యాలయం విద్యుత్ శాఖ భవన్ నందు (0891-2718091) విశాఖపట్నం జోన్ -1 (9490610019), జోన్ -2 (9490610020), జోన్ -3 (9490610722) డివిజన్ కార్యాలయం కంట్రోల్ రూమ్ లకు సంప్రదించి ఫిర్యాదు నమోదు చేసుకోవాలని సూచించారు. ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని సమస్యలను తక్షణమే పరిష్కరించనున్నట్లు విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ శ్యాంబాబు తెలిపారు.

## హిందూస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌కు ..

9వ పేజీ తరువాయి ..

తప్ప, గత 9 ఏళ్లగా హెచ్ఎస్ఎల్ 2015-16 ఆర్థిక సంవత్సరం నుండి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు నికర లాభాలను స్థిరంగా నమోదు చేసింది. ఈ పనితీరు హెచ్ఎస్ఎల్ శ్రామిక శక్తి స్థితిస్థాపకత, నిబద్ధత సామర్థ్యాన్ని సాధించింది.

## విశాఖలో మరో వలపు వల..!

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

ఆకర్షణీయమైన ఫొటోలతో అందంగా ముగ్గులోకి దింపుతారు. నాలుగు ఆకట్టుకునే మాటలతో ముంచేస్తారు. ఒక్క బలహీన క్షణంలో చేసిన పొరపాటును.. బలమైన ఆయుధంలా మార్చుకుని అందినకాడికి దోచేస్తున్నారు. సోషల్ మీడియా మాటున వలపు వల విసిరి కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నారు.ఇదే తరహాలో తాజాగా మరో వలపులో తెలంగాణా యువకుడు చిక్కకొని సర్వం పోగొట్టుకున్నాడు ..యూట్యూబ్లో రీల్స్ చేస్తూ వాట్సాప్ ద్వారా తెలంగాణ యువకునికి యువతి వలపు వల విసిరింది . అతనిని వివాహం చేసుకుందామని నమ్మించి రూ.86 లక్షలు కాల్ చేయడంతో యువకుడు విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చిని ఆశ్రయించడంతో విషయం వెలుగులోకి వచ్చింది.వేరే వేరే వ్యక్తి ద్వారా తెలంగాణకు చెందిన ఓ యువకునికి విశాఖ చినముషిడి వాడకు చెందిన ఓ మహిళ సోషల్ మీడియా వేదికగా పరిచయం చేసు కొంది. అంతే అప్పటి నుండి తెలంగాణ యువకుని కథ మారిపోయింది. తాను పోలీస్ కేసులో ఇరుక్కున్నా నని, సహాయం చేయాలంటూ సదరు కిలేడీ ట్రాప్ చేసింది .. వలపు వలలో చిక్కుకొన్న సదరు యువకుడు డబ్బులు, నగలు, బంగారాన్ని ఆమెకు భారీగా సమర్పించుకొన్నాడు ..హనీ ట్రాప్ లో చిక్కుకొని బాధితుడు రూ.1.30 కోట్లకు పైగానే మోసపోయాడు..తర్వాత బాధితుడు మెల్లగా తేరుకొని కొంత మొత్తం వెనక్కు తీసుకున్నట్టు తెల్సింది.. అయినప్పటికీ రూ. 86 లక్షలను హనీ ట్రాప్ కు సమర్పించుకున్నాడు .. తన స్నేహితుడికి జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించిన మరో యువకుడితో పాటు బాధితుడిపైనా ఆమె తిరిగి పోలీసులకు ఫిర్యాదివ్వడం గమనార్హం. దీంతో బాధితుడు ఖంగుతిని ఇదేం అన్యాయమని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ని ఆశ్రయించాడు. అయితే గతేడాది పోస్టల్ శాఖ అధికారి ఇంట్లో చోరీకి పాల్పడిన మహిళే ఇప్పుడు ఈ మోసానికి పాల్పడినట్టు పోలీసులకు ఫిర్యాదు అందినట్టు తెలుస్తుంది. ఆమెతోపా టు భర్త, కుటుంబ సభ్యులంతా ఈ దందాలో భాగస్వామ్యమైనట్టు చెబుతున్నారు. బాధితుడ్ని వలలో వేసుకుని, నగలు, బంగారం దోచేసి, భారీగా నగదు నొక్కేసిన కిలాడీ లేడీ వ్యవహారంపై ఆరా తీయలంటూ సీపీ బగ్చీ పెందుర్తి పోలీసుల్ని ఆదేశించినట్టు తెల్సింది. తనను ఐస్ చేసి మోసానికి పాల్పడిన మహిళ బారి నుంచి తప్పిం చుకునేందుకు బాధితుడు ఒకసారి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని, స్నేహితుడి చొరవతో ప్రాణాలతో బయటపడినట్టు సమాచారం. పెందుర్తి పోలీసులు దర్యాప్తు చేసి నిజానిజాలను నిగ్గుతేల్చాల్సి ఉంది ..

## లంకవానిపాలెంలో ..

9వ పేజీ తరువాయి ..

ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ నిరసనగా, ఇకపై జరగబోయే అన్ని గ్రామ సభలను బహిష్కరించాలని గ్రామ ప్రజలు నిర్ణయించారు.

**ఉపాధి హామీ పనులు పునరుద్ధరించాలి : దొరబాబు**

ఎం జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్ కింద పనులు తక్షణమే పునరుద్ధరించాలని గ్రామ సర్పంచ్ దొరబాబు కోరారు. ప్రజల హక్కులను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. గత ఒక సంవత్సరం పాటు నిలిచిపోయిన పనులకు సంబంధించిన నష్టపరిహారం ఎవరు చెల్లిస్తారో ప్రభుత్వం స్పష్టతనివ్వాలి," అని విజ్ఞప్తి చేశారు. తద్వారా, గ్రామ సర్పంచ్, గ్రామస్థులు కలిసి జిల్లా, రాష్ట్ర, కేంద్ర అధికారులకు, జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం పంపించారు. ప్రజల అభ్యర్థన మేరకు, అధికారులు వెంటనే చర్యలు తీసుకొని, ఉపాధి హామీ పథకం పనులను పునరుద్ధరించి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ప్రచారం జాస్తి.. ఉద్యోగాలు నాస్తి..

9వ పేజీ తరువాయి ..

చంద్రబాబు, దాని వల్ల కేవలం 200 ఉద్యోగాలు మాత్రమే వస్తాయనే నిజాన్ని ఎందుకు వెల్లడిరచలేక పోతున్నారని నిలదీశారు. దీనిని ప్రశ్నిస్తే మేం పెట్టుబడులకు వ్యతిరేకం అంటూ మాపై బుదరచల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో సీఎంగా వైయస్ జగన్ డేటా సెంటర్ల ఏర్పాటు వల్ల ఉద్యోగాల కల్పన స్వల్పంగా ఉంటుందని గ్రహించే, అనుబంధ కార్యక్రమాల ద్వారా పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. దానిలో భాగంగానే ఆనాడే ఆదానీతో చేసుకున్న ఒప్పందాల్లో ఏపీ ప్రయోజనాలకు పెద్ద పీట వేశారని వెల్లడిరచారు. విశాఖపట్నంలో గూగుల్‌కు చెందిన సంస్థతో డేటా సెంటర్ ఏర్పాటుపై కుదుర్చుకున్న ఒప్పందంపై ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నలకు సీఎం చంద్రబాబు సమాధానం చెప్పాలన్నారు. వాస్తవానికి ఆదానీ భాగస్వామ్యంతోనే గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఈ ఒప్పందం జరిగిందన్నారు. కానీ ఉద్దేశపూర్వకంగానే ఆదానీ పేరును బయటపెట్టకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుందన్నారు. గత ప్రభుత్వంలోనే సీఎంగా వైఎస్ జగన్ హయాంలోనే ఆదానీ డేటా సెంటర్ ఏర్పాటుకు పునాది పడిరదన్నారు. ఈ మేరకు భూముల కేటాయింపు, అనుమతుల ప్రక్రియ కూడా పూర్తయ్యిందని, ఆనాడు ఆ ఒప్పందంతో టెక్నాలజీలో భారీ పెట్టుబడులకు విశాఖను గేట్‌వే గా మార్చేందుకు సీఎంగా వైయస్ జగన్ శ్రీకారం చుట్టారన్నారు. టెక్నాలజీ అనుబంధం సంస్థలను ప్రోత్సహించడం ద్వారా భారీ ఉద్యోగ కల్పన జరగాలని కూడా సంకల్పించారన్నారు. ఒకవైపు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడం, మరోవైపు భారీగా ఉద్యోగాలను సృష్టించేందుకు చర్యలు తీసుకున్న విషయం గుర్తుచేశారు.

**ప్రజలకు నిజాయితీగా వాస్తవాలు చెప్పాలి**

దేశ ఐటీ మినిస్టర్ అశ్వనీ వైష్ణవ్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఏపీ సీఎం చంద్రబాబు సమక్షంలో గూగుల్ అనుబంధ సంస్థ రైడన్ తో విశాఖపట్నం కేంద్రంగా వన్ గిగా వాట్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఢల్లీలో ఎంవోయూ చేసుకున్నారని గుడివాడ అమర్‌నాథ్ ఆరోపించారు. విశాఖపట్నంలోని నాలుగైదు లోకేషన్లలో దాదాపు పది బిలియన్ డాలర్లు (సుమారు రూ. 87వేల కోట్లతో..) ఈ రైడన్ కంపెనీ డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతున్నట్టు ఒప్పందం చేసుకున్నట్టు ప్రభుత్వం చెబుతోంని, కంపెనీల ఏర్పాటు వల్ల స్థానిక యువతకు ఏ మేరకు లాభం ఉంటుందో చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంని ప్రశ్నించారు. సంస్థ ఏర్పాటు కోసం ప్రభుత్వం భారీగా భూములిచ్చి, రాయితీలిచ్చి ఇతర సహకారం అందిస్తున్న నేపథ్యంలో దీనిపై చర్చ జరగాన్నారు. కాగా.. ఈ నెల 10వ తేదీన ఎస్ఐపీబీ సమావేశం జరిగితే మరుసటి రోజున ఓ పత్రికలో రాష్ట్రానికి రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్టు రాశారని గుడివాడ అమర్‌నాథ్ వివరించారు. ఈ గూగుల్ డేటా సెంటర్‌కి సంబంధించి రూ. 87,520 కోట్లు పెట్టుబడులు పెట్టడానికి ప్రపోజల్ ఇచ్చిందని, అయితే.. 200 మందికి ఉపాధి లభిస్తుందని ఆ పత్రికలో రాశారని పేర్కొన్నారు.

**రాయితీలు సరే.. రాష్ట్రానికి వచ్చే రెవెన్యూ ఎంత?**

గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకి భూములకు 25 శాతం రాయితీకి కేటాయిస్తున్నారని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వివరించారు. కేపిటల్ సబ్సిడీ కింద రూ. 2200 కోట్లు ప్రభుత్వం ఇస్తోంది. ట్రాన్స్‌మిషన్ చార్జెస్, ఎలక్ట్రిసిటీ డ్యూటీ మినహాయింపు, పవర్ టారిఫ్ సబ్సిడీ కింద ఈ కంపెనీకి భారీగా రాయితీలిస్తున్నారన్నారు. కేవలం పవర్ టారిఫ్ సబ్సిడీ కింద యూనిట్ కి రూపాయి సబ్సిడీ ఇస్తున్నారు. అంటే ప్రతీ గంటకు రూ. 10 లక్షలు సబ్సిడీ ఇస్తున్నారు. రోజుకు రూ.2.40 కోట్లు ఏడాదికి దాదాపు రూ. వెయ్యి కోట్లు సబ్సిడీ ఇస్తున్నారన్నారు. ఇది కేవలం పవర్ టారిఫ్ సబ్సిడీ కింద ఇచ్చే రాయితీ మాత్రమేనని పేర్కొన్నారు. కాగా 15 ఏళ్లపాటు ఎలక్ట్రిసిటీ డ్యూటీ మినహాయింపు ద్వారా రూ. 1200 కోట్లు, 20 ఏళ్లకు ట్రాన్స్‌మిషన్ చార్జెస్ మినహాయింపు కింద రూ.4 వేల కోట్లు ... ఇలా దాదాపు రూ.22 వేల కోట్లు సబ్సిడీ ఇస్తున్నారని వివరించారు. పోలవరం ద్వారా విశాఖ నగరం, పారిశ్రామిక అవసరాల కోసం 23.44 టీఎంసీలు నీరు కేటాయించాలని 2004లో నిర్ణయించారని పేర్కొన్నారు. విశాఖ పారిశ్రామిక అవసరాల నుంచి మినహాయించుకుని 5 టీఎంసీల నీటిని డేటా సెంటర్‌కి కేటాయిస్తే దాన్ని ఎలా సర్దుబాటు చేస్తారో ప్రభుత్వమే చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో

9వ పేజీ తరువాయి .

విశాఖ జిల్లా పోలీస్ కమిషనర్ శంకబ్రతా బాగ్చీ, బాలాజీ, కె.వి.జి.డి ప్రొపెసర్ బాలాజీ, శ్రీకాకుళం ఆర్జీయూకేటి -ఐఐఐటి డైరెక్టర్ బి.వెంకట రమణ, విశాఖ జిల్లా సీఈ3 సైంటిస్ట్ డిసమీర్, విశాఖ ఇన్ఫోసిస్ గ్రూపు మెనేజర్ కోచాండ కిశోర్, బ్రహ్మ కుమారీ సేవా పీఠం సోదరి మాధురి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అవంతి సంస్థల అధి నేత ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ, అవంతి విద్యా సంస్థ 2005లో స్థాపించామని, ఏఐసీటీఈ ద్వారా ఆమోదింపబడిన విజయనగరం లోని జెఎన్‌టియు - జీవీ కి శాశ్వత అనుబంధం గా ఉన్న విద్యా సంస్థ అని అన్నారు.అంత మాత్రమే కాకుండా ఎంఎస్ఎంఈ హోస్ట్ సంస్థ గా గుర్తింపు పొందిదన్నారు. అవంతి విద్యా సంస్థలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలు ను ఆకర్షణీయమైన మరియు కార్యాచరణ ఆధారిత పారిశ్రామిక అనుభవం, వృత్తి పరమైన శిక్షణ తో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు వివరించారు. నగర పోలీస్ కమిషనర్ శంకబ్రతా బాగ్చీ మాట్లాడుతూ, ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న అవంతి విద్యాసంస్థలను అభినందించారు. కార్యక్రమంను ఉద్దేశించి ముత్తంశెట్టి ప్రియాంక మాట్లాడుతూ, ఫ్రెషర్స్ డే వేడుకలు అనేవి జరుపుకోవడానికి గల ముఖ్య కారణం కొత్త విద్యార్థులను స్నేహ పూర్వక వాతావరణం లో స్వాగితించడం, వారి ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడానికి వారి సృజనాత్మక ప్రేరణలను ప్రోత్సాహించడం తో పాటు జూనియర్లు సీనియర్లు మధ్య మంచి బందం ఏర్పరచుకొని కళాశాల లో ఒక భాగమై ఐక్యంగా ఉండేదుకు అని, విద్యార్థులు యవ్వనం లో ఎక్కువగా మారక ద్రవ్యాలకు,చెడు అలవాట్లు కు అలవాటు పడి చిన్న చిన్న నేరాలకు పాల్పడి తమ అమూల్యమైన భవిష్యత్తు ను నాశనం చేసుకుంటున్నారు.తమ తల్లితండ్రులు కు చెడ్డ పేరు తెస్తున్నారు కనుక మీరంతా అలాంటి వాటికి దూరంగా ఉంటూ మంచి క్రమ శిక్షణ తో చదువుకొని ఉన్నత స్థాయి కి ఎదగాలని కోరారు. అవంతి కళాశాల జూనియర్ సీనియర్ విద్యార్థులు అదరహో అని అనిపించేలా వెస్టరన్ డ్యాన్స్ లు ఇలా ఒకటేమిటి విభిన్న రకాల సాంస్కృతిక కార్యక్రమాలు తో విద్యార్థులు అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అవంతి గ్రూప్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలల ప్రదాన కార్యదర్శి డా.ముత్తంశెట్టి ప్రియాంక, ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ, డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ‘గ్రేటర్’లో ప్రజాప్రతినిధులకు ఇదోక అవకాశమా..

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

పేదోడి పొట్ట కూటి కోసం పాకులాడుతూ వుంటాడు.. సంపన్నులు మాత్రం డబ్బు యావతో ఏదైనా చేస్తూ వుంటారు.. పేదోడు కాస్త చిన్నపాటి తప్పు చేసేందుకు ప్రయత్నించినా.. తప్పు చేసినా.. నానా తిప్పలే. వారిపై పోలీసు కేసులు.. కేసులు మీద కేసులే. అటువంటిది ‘పెద్దల’కు మాత్రం అది వర్తించదు. కేసులూ వుండవు.. ఎందుకంటే.. పలుకుబడి వుండేవారు.. కేంద్రం, రాష్ట్రాల్లో చిన్న.. పెద్ద చట్టసభల్లో వుండేవారట. కోట్ల అవినీతి చేసినా.. కాలాయాపన వుంటుందనేది జగమెరిగిన సత్యం. ఇటువంటి కోవాలోకి వస్తోంది సులువుగా రూ.కోట్లు కొట్టేయాలనే టీడీఆర్‌ల భాగోతం. విశాఖలో ఇప్పటికే వేల కోట్ల టిడిఆర్ కుంభకోణాలు వెలుగు చూసాయి. అయితే.. 2014లోనే టీడీఆర్‌ల పేరిట కుంభకోణం చేయాలనుకున్న ఓ తెలుగు ‘తమ్ముడి’ అప్పటి జీవీఎంసీ కమిషనర్.. తమకు అవినీతి మచ్చ అంటుకోకూడదు అనుకున్నారెమో కానీ.. దీనికి సంబంధించిన అంశం పట్ల.. ఏమి చేయాలంటూ ప్రభుత్వానికి లేఖ రూపంలో ఫైల్‌ను పంపించేశారు. అప్పటి నుంచి అటుకెక్కిన ఈ అంశంలో ప్రస్తుతం కదలిక ఏర్పడింది. ప్రభుత్వం భూమిగా వున్న ఈ గిల్మెంట్ సెటిల్‌మెంట్ అనేది ప్రభుత్వ భూమే అన్నది భూ చట్టం చెబుతోంది అదే గిల్మెంట్ సెటిల్‌మెంట్ అనే అంశాన్ని అడ్డుపెట్టుకొని.. అధికారంలో వున్న ఓ తెలుగు తమ్ముడు మాత్రం రూ.700 కోట్లు కొట్టేయాలని చూస్తుండడం విశేషం. గతంలో ఇటువంటి అవినీతి అవినీతి టీడీఆర్‌ల అంశాలన్నీ వైసీపీ ప్రభుత్వంలో వచ్చేవని ఏడాది కాలంగా అందరూ చెప్పుకొచ్చారు. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా గతంలో మూలకు చేరిన అంశం టీడీఆర్‌ల రూపంలో ప్రస్తుతం వెలుగులోకి వచ్చేందుకు రెడీ అయింది. అందుకు తాజాగా మేహాద్రి రిజర్వాయర్ కు వెళ్లే రహదారిపేరిట ఇప్పుడు రూ.700 కోట్ల టిడిఆర్ కుంభకోణానికి తెరతీయడం జరిగిందని కూటమిలో వున్న ఓ కార్పొరేటర్ ఆరోపించారు. నాయుడుతోట ప్రాంతం నుంచి ఆంధ్రా సిమ్మెంట్‌కు వెళ్లే రహదారిని 2014లోనే నిర్మించారు. అది కూడా ఆ సిమ్మెంట్ కంపెనీ యాజమాన్యం ఆ రహదారిని నిర్మించారనేది సమాచారం. ఈ రహదారి నిర్మాణం ఎప్పుడో పూర్తి కాగా... అందులో ఉన్న భూములు కూడా అన్నీ ప్రభుత్వ, సింహాచలం దేవస్థానానికి చెందిన భూములుగానే వున్నాయన్నది సమాచారం. వేపగుంట, వెంకటాపురం, పొర్లుపాలెం గ్రామాల పరిధిలో 18,230.6 చ.మీలు సింహాచలం దేవస్థానం భూమి కాగా, మరో 13,487.7 చ.మీలు ప్రభుత్వ కొండపోరంబోకు, గయాలు తదితర భూములుగా 22ఏలో స్పష్టంగా పొందుపరిచారు. అసలు తొలుత ఈ రహదారికి వంద అడుగుల మేర రోడ్డు డెవలెప్మెంట్ ప్లాన్ తయారు చేసి ఏకంగా రూ.700 కోట్ల టీడీఆర్‌నుకొట్టేయడానికి అధికారంలో వున్న ‘తమ్ముడు’ విశ్వప్రయత్నాలు చేస్తున్నారనే ఆరోపణలు ఇప్పుడు నగరంలో వినిపిస్తున్నాయి. అక్కడున్న స్థానిక స్థానిక సభ్యులు వంద అడుగులు అవసరం లేదని.. 40 అడుగులు రహదారి చాలు అని స్పష్టంచేశారు. ఈ నేపథ్యలో.. ఇప్పుడు వంద అడుగుల సంగతి పక్కన పెట్టి 40 అడుగుల రహదారికి టీడీఆర్‌ను పొందేందుకు ఆ తమ్ముడు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ప్రభుత్వంలో పెండింగ్‌లో వున్న ఫైల్‌ను త్వరితగతిన కార్యరూపంలోకి తెచ్చేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో అప్పుడున్న ఓ ఎంపీ టీడీఆర్‌ల రూపంలో కోట్ల రూపాయలు కొట్టేశారనే ఆరోపణ వుంది. ప్రస్తుతం ఆ ఆరోపణలపై విచారణ జరుగుతోంది. అయితే.. ప్రస్తుతం వెలుగులోకి వచ్చిన టీడీఆర్ ఫైల్‌కు సంబంధించి.. అదే కోవకు చెందింది కాదా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇటువంటి అక్రమ టీడీఆర్‌ల అంశంపై ప్రభుత్వం దృష్టిసారించాలని పలువురు కోరుతున్నారు. ఇదే అంశంపై కఠినంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబునాయుడికి, డిప్యూటీ సీఎం వవన్‌కళ్యాణ్‌కు పలువురు ఫిర్యాదు రూపంలో కోరారు.

## విశాఖ నార్త్ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక




మాధవధార, అక్టోబర్ 14, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విశాఖ నార్త్‌కు సంబందించి మద్రిపాలెం బాలాజీ స్కూల్ ప్రాంగణం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా సాయి బాబు,కార్యదర్శిగా, రవికృష్ణ, కోశాధికారిగా జనార్ధన రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గంను పలువురు అభినందించారు.అసోసియేషన్‌లో ఉన్నటువంటి ప్రతి ప్రైవేటు పాఠశాలలకు ఎటువంటి సమస్య వచ్చినా తమ ముందుండి పరిష్కరిస్తామని నూతన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు బి.మణికుమార్ రాజు, అధ్యక్షులు బి.మురళీ మనోహర్ కోశాధికారి సీహెచ్ విఆర్ మూర్తి,శ్రీనివాస్ రావు తదితర ప్రైవేటు స్కూల్ ప్రతినిదులు ఉన్నారు.

## ఐటీ విశ్వనగరంగా విశాఖ

విశాఖపట్నం,అక్టోబర్ 14, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. ఐటీ శాఖ మంత్రి లోకేష్ కృషితో ఐటీలో విశాఖ విశ్వనగరంగా మారబోతోందని 30 ఏళ్లలో హైదరాబాద్ ఐటీ సాధించిన అభివృద్ధిని విశాఖ 10 ఏళ్లలోనే అందుకోబోతోందన్నారు. టీసీఎస్.. కాగ్నిజెంట్.. యాక్సెంచర్.. సిఫీ.. వంటి ఐటీ కంపెనీలను తీసుకువచ్చిన ఘనత చంద్రబాబు గారు.. లోకేష్ గారికే దక్కుతుంది. రాబోయే 20 ఏళ్లలో విశాఖను ట్రిలియన్ డాలర్స్ ఎకానమీ రీజియన్‌గా చేయాలని వీరిద్దరూ కృత నిశ్చయంతో ఉన్నారని చంద్రబాబు నాయుడు విజన్ హైదరాబాద్ ను ఐటీ రంగంలో అగ్రగామిగా నిలిపిందని ఇప్పుడు విశాఖ వంతు వచ్చింది. ఆల్ రోడ్స్ లీడ్స్ టు రోమ్ అన్నట్లు ఐటీ కంపెనీ ఏదైనా విశాఖ వైపు మాత్రమే చూస్తుందంటే దానికి కారణం బాబు .. లోకేష్ అని మరోవైపు డేటా సెంటర్లకు విశాఖ కేరాఫ్ అడ్రస్ కాబోతోంది. మన సముద్ర తీరం.. ఇక్కడ అందుబాటులో ఉన్న వనరులు.. డేటా సెంటర్ల ఏర్పాటుకు అనుకూల వాతావరణాన్ని ఆవిష్కరిస్తున్నాయని 87 వేల కోట్లతో విశాఖలో ఏర్పాటు చేయనున్న 1 గిగాబైట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ కోసం ఢిల్లీలో ఈరోజు గూగుల్ సంస్థతో చేసుకున్న ఒప్పందం ప్రపంచ చిత్రపటంపై విశాఖను అంతర్జాతీయ ఏఐ హబ్‌గా ఆవిష్కరించనుందన్నారు. ఆసియాలో అతిపెద్ద గూగుల్ ప్రాజెక్టును విశాఖ తీసుకు రావడానికి అహర్నిశలు శ్రమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి.. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కి అభినందనలు. ముందుండి నడిపించిన ప్రధాని మోదీకి.. కేంద్రమంత్రులు అశ్వనీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్ కి కృతజ్ఞతలు అని గూగుల్ డేటా సెంటర్ వల్ల అయిదేళ్ల (2028 - 32)లో రాష్ట్రానికి రూ. 10,518 కోట్ల స్థూల ఉత్పత్తి సమకూరడమే కాకుండా దశల వారీగా లక్షా 88 వేల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని గూగుల్ సీఈవో సుందర్ పిచ్చయ్ ప్రకటించడం యువతకు గుడ్ న్యూస్ అని గూగుల్ క్లౌడ్ ఆధారిత కార్యక్రమాల ద్వారా ఏటా రూ. 9,553 కోట్ల చొప్పున 5 ఏళ్లలో రూ. 47,720 కోట్ల ఉత్పాదకత జరుగుతుందని అంచనా. సబ్ సీ విధానం ద్వారా భారత్ నుంచి 12 దేశాలను అనుసంధానం చేయడం విశాఖ స్థాయిని విశ్వవ్యాప్తం చేస్తుందన్నారు. హైదరాబాద్ కు మైక్రో సాఫ్ట్ లా.. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ గేమ్ చేంజర్ కాబోతోంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడం సహా విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విశేష అభివృద్ధి చూడొచ్చు. మధురవాడ ఐటీ పార్కులో సిఫీ ఇన్ఫినిటీ స్పేసెస్ ప్రతిపాదించిన 50 మెగావాట్ల ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ కు మొన్న లోకేష్ గారు శంకుస్థాపన చేశారు. రూ. 1,500 కోట్లతో రెండు దశల్లో అభివృద్ధి చేయనున్న సెంటర్ వల్ల వెయ్యి మందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మరో వైపు టీసీఎస్ కూడా విశాఖలో భారీ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ఇంకా అనేక అంతర్జాతీయ కంపెనీలు డేటా సెంటర్ ప్రతిపాదనలతో ముందుకు వస్తున్నాయి. తొందర్లోనే విశాఖ అంతర్జాతీయ స్థాయి డేటా హెడ్ క్వార్టర్స్‌గా అవతరించబోతోందని మరోవైపు వచ్చే ఏడాది జూన్ నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు సిద్ధమవుతుంది. విశాఖ అభివృద్ధి ముంబయి స్థాయిలో ఉంటుందనడంలో సందేహం లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ రంగాల్లో 12 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తుండగా.. అందులో 6 లక్షల కోట్లు ఒక్క విశాఖ పరిసర ప్రాంతాల్లోనే వస్తున్నాయని చెప్పడానికి ఆనందంగా ఉందని దేశంలో సురక్షిత నగరాల్లో ఒకటిగా గుర్తింపు పొందిన విశాఖ, ఐటీ రాజధానిగా.. ఏఐ హబ్‌గా.. డేటా హెడ్ క్వార్టర్స్‌గా.. ప్రఖ్యాతి తెచ్చుకోనుందన్నారు.

### వేదాంత -విజిసిబి పోర్ట్ వారి సహకారంతో..

## క్వీన్ మేరీస్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థి ప్రతిభ

విశాఖపట్నం అక్టోబర్ 14 ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన పోటీల్లో పాత పాత పోస్ట్ ఆఫీస్ సమీపంలో ఉన్న క్వీన్ మేరీస్ గర్ల్స్ హైస్కూల్ కు చెందిన సి.హెచ్ నమ్య అనే విద్యార్థిని కరాటే పోటీల్లో అర్హత సాధించింది. ఈ నేపథ్యంలో మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా 1020మంది పాల్గొనగా అందులో 12మంది మాత్రమే అర్హత సాధించగలిగారు అందులో నమ్యకి చోటు దాకరం అన్నారు. వేదాంత హెడ్ సి ఎస్ ఆర్ అండ్ పి ఆర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ, తాము కరాటే కోచ్ దుర్గ భవాని ద్వారా శిక్షణ ఇస్తున్నామని, ఇక్కడ తర్ఫీదు పొందిన విద్యార్థిని అర్హత సాధించడం తమకు ఏంతో గర్వకారణం అని తెలిపారు. శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం మాట్లాడుతూ, పిల్లలు ఇటువంటి శిక్షణ పట్ల ఆసక్తి చూపాలని చెబుతూ.. ఇటువంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యమైన వేదాంత సంస్థను అభినందించారు. 31మంది విద్యార్థినులు వైట్ బెల్ట్ నుంచి ఎల్లో బెల్ట్ అర్హత సాధించడం కూడా ఎంతో గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపాల్ వర్మ, 39 వార్డ్ నాయకురాలు రావణమ్మ, స్కూల్ యాజమాన్యం, ప్రాజెక్ట్ మేనేజర్ అబ్బాస్, అసిస్టెంట్ మేనేజర్ అనిల్, కరాటే కోచ్ దుర్గ భవాని పాల్గొన్నారు.



## అధికారుల నిర్లక్ష్యం..
### ప్రయాణికులకు ప్రాణ సంకటం..! చెరువులుగా మారుతున్న సర్వీస్ రోడ్లు



ఆనందపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

జాతీయ రహదారిని అభివృద్ధి చేసిన అధికారులు కొన్నిచోట్ల సరైన ప్రమాణికలు పాటించకపోవడంతో సాఫీగా సాగవలసిన ప్రయాణం ప్రాణ సంకటంగా మారుతోందని ప్రయాణికులు వాపోతున్నారు. అనకాపల్లి నుంచి తగరపువలస వరకు నాలుగు వరుసల జాతీయ రహదారిని దానికి అనుసంధానంగా ఇరువైపులా సర్వీస్ రోడ్లను నిర్మించారు. అయితే రోడ్లపై ఎక్కడా నీరు నిలువ లేకుండా జాగ్రత్తలు తీసుకోవలసిన అధికారులు కొన్నిచోట్ల ఇష్టానుసారంగా ఏర్పాటు చేయడంతో వర్షం పడితే చాలు సర్వీస్ రోడ్లు నీటితో నిండిపోయి చెరువులను తలపిస్తున్నాయి. దీంతో సర్వీసు రోడ్లలో ప్రయాణం అంటేనే హడలిపోతున్నారు. ముఖ్యంగా వెల్లంకి, దుక్కవానిపాలెం, శొంట్యాం, మామిడిలోవ, మిందివాని పాలెం, దుక్కవానిపాలెం ప్రాంతాల వద్ద సర్వీసు రోడ్డు పూర్తిగా నీటితో నిండిపోతోంది. ఆయా ప్రాంతాలలో కొన్నిచోట్ల రోడ్డు కంటే పక్కన ఉన్న స్థలాలు ఎత్తుగా ఉండడంతో పాటు వర్షం నీరు బయటకు పోవడానికి కాలువలను పూర్తిస్థాయిలో నిర్మించ లేదు. అలాగే కొన్నిచోట్ల రోడ్డున ఆనుకొని ఉన్న స్థల యజమానులు కాలువలను కప్పివేసి మార్గాలను ఏర్పాటు చేసుకున్నారు. ముఖ్యంగా వెల్లంకి వద్ద నిర్మించిన కాలువల ద్వారా నీరు బయటకు పోవడానికి నిర్మించిన కాలువలు పూర్తిగా మూసుకుపోయాయి. అలాగే సర్వీస్ రోడ్డుని ఆనుకొని ఉన్న పలు విద్యాసంస్థలు హాస్టళ్ల వాడుక నీరును కాలువలలోకి విడిచి పెడుతున్నారు. దీంతో ఇక్కడ రోడ్డుపై నిత్యం నీరు ఉంటోంది. దీనివలన రోడ్డుపై ఉన్న స్పీడ్ బ్రేకర్లు కానరాకపోవడం వలన ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## గుడిలోవ దేవాలయానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

ఆనందపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని గుడిలోవలో ఉన్న ఎంతో పురాతనమైన శివాలయానికి త్రీ ఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ పలువురు నాయకులు, భక్తులు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకి ఒక వినతి పత్రం సమర్పించారు. ఎంతో పురాతనమైన శివాలయం వద్ద నిత్యం ఆకాశ గంగధార ప్రవహిస్తుందని, ప్రతిరోజు తెల్లవారుజామునే భక్తులు పూజల కోసం అక్కడికి చేరుకుంటున్నారని వివరించారు. కాగా సక్రమమైన విద్యుత్ సౌకర్యం లేకపోవడం వలన భక్తులు చీకట్లో ఇబ్బందులు పడుతూ పూజాది కార్యక్రమాలను సక్రమంగా చేసుకోలేకపోతున్నారని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు ఈ మేరకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తక్షణమే సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## పెందుర్తి రైల్వే స్టేషన్లో ఎన్ఫోర్స్మెంట్ వింగ్ తనిఖీలు
### 6.8 కేజీల గంజాయి పట్టివేత -ఇద్దరు అరెస్టు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఎ.సి.ఎన్ఫోర్స్మెంట్ వింగ్ సిహెచ్ వి.మహేష్ కుమార్ ఆదేశాల మేరకు పెందుర్తి రైల్వే స్టేషన్లో ఎన్ఫోర్స్మెంట్ వింగ్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ మేరకు ప్రకాశం జిల్లాకు చెందిన కువ్వరపు వినీల్ కుమార్, షేక్ సలీం అనే వ్యక్తుల వద్ద 6.8 కేజీల ఎండు గంజాయిని గుర్తించారు.. సుమారు రూ.40 వేలు విలువచేసే గంజాయిని స్వాధీనం చేసుకొని నేరస్తులను అరెస్టు చేసి పెందుర్తి ఎక్సైజ్ స్టేషన్‌కు తదుపరి విచారణ నిమిత్తం అప్పగించారు. ఈ తనిఖీల్లో విశాఖపట్నం ఎన్ఫోర్స్ వింగ్ సిబ్బంది ఎస్.శ్రీనివాస్, సిహెచ్.రాజేశ్వరి, ఎల్.అరుణ కుమారి, పి అప్పారావు, కే వెంకట్రావు, ఎన్ తిరుపతి రావు, ఎం.మహేశ్వరి, కేఎస్ వీరభద్ర, జి.విజయ్ కుమార్, ఏ.దేవి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల మానవతా చర్యతో యువకుడికి కొత్త జీవితం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పెందుర్తి పోలీసులు మానవతా స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ ఒక యువకుడికి కొత్త జీవితం కల్పించారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ పర్యవేక్షణలో, మత్తు పదార్థాలకు బానిసైన పితాని మణికంఠ (23) అనే యువకుడిని పోలీసులు గుర్తించారు. గంజాయి, ఆల్కహాల్ వంటి పదార్థాల వలన అతని జీవితం దిశాహీనంగా మారుతుందనే విషయాన్ని గమనించిన ఇన్స్పెక్టర్, అతడిని తిరిగి సద్వినియోగంలోకి మార్చేందుకు పెందుర్తి పరిధిలోని "న్యూ లైఫ్ రిహాబిలిటేషన్ సెంటర్ లో చేర్పించారు. ఈ మానవతా చర్యను ఆ యువకుడి కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానిక ప్రజలు అభినందించారు. సమాజం లోపాల్ని మాత్రమే కాదు, మార్పుకూ దారితీసే శక్తిగా పోలీసులు ఉన్నారనే దానికి ఈ ఘటన ఉదాహరణగా నిలుస్తోంది.

## హార్బర్, పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ త్రైమాసిక సమావేశం

మాధవధార, అక్టోబర్ 14, ప్రభాతవార్త



హార్బర్,పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ త్రైమాసిక సమావేశం మాధవధారలో గల కార్యాలయంలో హార్బర్,పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు అధ్యక్షత నిర్వహించారు. పోర్టు డి.ఎల్.బి పెన్షనర్లకు అక్టోబర్ 1వ తేదీ నుంచి క్లాస్-1, క్లాస్-2 ఉద్యోగులకు 52శాతం, క్లాస్-3, క్లాస్-4 ఉద్యోగులకు 18శాతంకు డిఏ చెల్లించారు. క్లాస్ -1,క్లాస్-2 ఉద్యోగులకు 2.8 శాతం,క్లాస్ -3,క్లాస్ -4 ఉద్యోగులకు 3శాతం పెంచిన డి.ఎను అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు వచ్చే నెలవారీ పెన్షన్లలో పెరిగిన డిఏ జమ అవుతుందని హర్షం వ్యక్తం చేశారు. జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించవచ్చునని అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ప్రకాష్ రావు తెలిపారు. త్వరలో పెన్షనర్స్ కు రావలసిన బిడబ్ల్యుఎస్ ద్వారా రావలసిన ఏరియర్స్ కూడా త్వరలో అందనున్నట్లు పేర్కొన్నారు.8వ పే కమిషన్ ఉత్తర్వులు జారీ అయిన తర్వాత పెన్షనర్స్ కు మరింత మేలు జరుగునని అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణరావు తెలిపారు.కార్యక్రమంలో హార్బర్,పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

## కోటి సంతకాల సేకరణను ప్రజా ఉద్యమంలా చేపట్టాలి..

పద్మనాభం, అక్టోబరు 14,ప్రభాతవార్త



మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు మండలంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమును ప్రజా ఉద్యమంలా చేపట్టాలని భీమిలి నియోజక వర్గ వైసీపీ ఇన్‌చార్జ్ మజ్జి చిన్నశ్రీను కోరారు. మంగళవారం పద్మనాభం వైసీపీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో ఇరవై రెండు పంచాయితీలలో ప్రతి నాయకుడు, కార్యకర్త ఇంటింటికి తిరిగి సుమారు ఆరు వేల సంతకాలను సేకరించాలన్నారు. అలాగే మండలంలో ఉన్న ఏభై మూడు గ్రామాలలో ఏడు గ్రామకమిటీలను ఏర్పాటు చేయాలని ఆయన నాయకులను ఆదేశించారు. జగన్మోహనరెడ్డి అమలు చేసిన మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేసి పేదప్రజలకు వైద్యం అందకుండా చేస్తున్న టీడీపీ ప్రభుత్వ కుతంత్రాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ఎంపీపీ రాంబాబు, నాయకులు ఆదిబాబు, బంగారప్పడు, సన్యాసినాయుడు, పద్మ,సత్యనారాయణ, ఈశ్వరరావు, పీలా గోవింద, శివరామకృష్ణ, గాదు అప్పలరాజు, సూర్యనారాయణ, ఎం.అప్పారావు, సత్యనారాయణ, పాల్గొన్నారు.

## జిఎస్టి తగ్గడంతో నిత్యావసర వస్తువులు ధరలు మరింత తగ్గాయి..

విశాఖపట్టణం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

తెలుగువారికి పండగలు అంటే ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారని వాటికోసం ప్రత్యేక తగ్గింపుతో సెప్టెంబర్ 22న ప్రారంభమైన ఈ అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని వినియోగదారులు సెల్లర్స్ ఉత్సాహవంతంగా పాల్గొన్నారని, ఆంధ్రప్రదేశ్‌లో విశేష ఆదరణ లభించిందని సంస్థ సభ్యులు సమీర్ లాల్వాని తెలిపారు. ఈ మేరకు సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, బ్యూటీ, నిత్యావసరాలలో వృద్ధి కనిపించిందన్నారు. జీఎస్టీ తగ్గడంతో నిత్యవసర వస్తువులు ధరలు కూడా తగ్గాయని ఆయన తెలిపారు.

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో పల్లా మోహిత్ కు గోల్డ్ మెడల్



గాజువాక,అక్టోబర్ 14,ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో మాస్టర్ పల్లా మోహిత్ గోల్డు మెడల్ సాధించాడు. దీంతో పారిశ్రామిక ప్రాంతానికి చెందిన పలువురు సీనియర్ బాక్సర్లు మోహిత్ను అభినందించారు. జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం, యాదవ వీధి ప్రాంతానికి చెందిన పల్లా మోహిత్ శివసాయియాదవ్ మల్కాపురం సెయింట్ జోసఫ్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. గత నెల జిల్లా స్థాయిలో జరిగిన బాక్సింగ్ పోటీలలో మోహిత్ గోల్డు మెడల్ సాధించి, రాజమండ్రిలో ఈ నెల 12,13,14వ తేది లలో జరిగిన రాష్ట్ర స్థాయి బాలుర బాక్సింగ్ పోటీలలో (30,32 కేజీల విభాగాలలో ) విజేతగా నిలిచి బాంగారు పతకాన్ని సాధించాడు. దీంతో మోహిత్‌కు కుటుంబ సభ్యులతో పాటు పలువరు సీనియర్ బాక్సర్లు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.

## న్యూమోనియా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ఆనందపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



న్యూమోనియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి చిత్స నిమిత్తం సేకరించిన మొత్తాన్ని ఆనందపురం మండలం గంభీరం గ్రామంలో ఉన్న ఓఎస్‌జి ఫౌండేషన్ సభ్యులు మంగళ వారం కుటుంభం సభ్యులకు అందజేశారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం కొఠారి గ్రామానికి చెందిన దియా అనే చిన్నారికి (సంవత్సరం 6 నెలలు) న్యూమోనియా వ్యాధి సోకింది. చిన్నారి ప్రస్తుతం శ్రీకాకుళం రిమ్స్ అస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతోంది. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం పాపను ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. తల్లితండ్రులు పేదరికంలో ఉండడంతో దాతల సయాన్ని అర్థించారు. ఈ మేరకు ఓఎస్‌జి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు దళాయి శివ, సభ్యులు దాతల నుంచి సేకరించిన రూ.20,300లను చిన్నారి తల్లి పావనికి అందజేశారు.

## 'కె-ర్యాంప్' మూవీ ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా ఉంటుంది : కిరణ్ అబ్బవరం

విశాఖపట్నం, అక్టోబర్ 14 ప్రభాతవార్త



సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "కె-ర్యాంప్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. మంగళవారం ఈ సినిమా ర్యాంప్ మీట్ ప్రెస్ మీట్ ను విశాఖలోని గ్రీన్ పార్క్ హొటల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ కె ర్యాంప్ మూవీని మేమంతా చూశాం. సినిమా చూస్తూ అన్ని ఏజ్ గ్రూప్స్ వాళ్లం చాలా ఎంజాయ్ చేశాం. సినిమా సక్సెస్ మీద కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. ఈ దీపావళికి థియేటర్స్ కు వచ్చే అన్ని వర్గాల ప్రేక్షకులను కె ర్యాంప్ ఎంటర్ టైన్ చేస్తుంది. యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ ఇది. మా టీమ్ అంతా బాగా సపోర్ట్ చేశారు. వారి సపోర్ట్ వల్లే సెట్స్‌లో ఎంతో కంఫర్ట్‌గా షూటింగ్ చేశాం. కథలో ఉన్న ఫన్ ను సెట్స్ లోనూ ఫీల్ అయ్యాం. మళ్లీ కాలేజ్ కు వెళ్లిన వైబ్ కలిగింది. ఈ మూవీ చేసిన ప్రొడ్యూసర్స్, రాజేశ్, శివకి థ్యాంక్స్. హీరోయిన్ యుక్తికి హీరోతో ఈక్వల్ ఇంపార్టెన్స్ ఉన్న క్యారెక్టర్ ఉంది. తన పర్ ఫార్మెన్స్ మీ అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ మూవీలో తాను చిల్లరగా ఉంటా, యుక్తి క్యారెక్టర్ పిచ్చిది. వీళ్లిద్దరు కలిస్తే ఎంత ఫన్ క్రియేట్ అవుతుందో థియేటర్స్‌లో చూస్తారు. ప్రమోషనల్ కంటెంట్‌లో ఇప్పటికే మీరు చూసి ఉంటారు. ఇలాంటి పిచ్చి గర్ల్ ఫ్రెండ్ ఉంటే మీకు కూడా బూతులు వస్తాయి. మ్యూజిక్ డైరెక్టర్ చేతన్‌తో నా మూడో చిత్రమిది. ఎస్ఆర్ కల్యాణమండపం, వినరో భాగ్యము విష్ణు కథ తర్వాత కె ర్యాంప్ చేస్తున్నాడు. ఆర్ఆర్‌తో మూవీ చూశాక చాలా హ్యాపీగా ఫీలయ్యా. నరేష్, సాయికుమార్ ఇలా మా ఆర్టిస్టులంతా సెట్‌లోకి రాగానే ఒక సూపర్ హిట్ మూవీకి వర్క్ చేస్తున్నామనే ఫీల్‌తో షూటింగ్ చేశాం. నరేష్ ఎనర్జిటిక్‌గా పర్ ఫార్మ్ చేశారు. మా జైన్స్ నాని మహేశ్ ఫ్యాన్, నేను పవన్ కల్యాణ్ ఫ్యాన్. ఈ ఇద్దరు ఫ్యాన్స్ మధ్య ఉండే వార్ చాలా స్పెషల్. మళ్లీ వాళ్లే మంచి ఫ్రెండ్స్ అవుతారు. అలా నేను జైన్స్ నాని ఫ్రెండ్స్ అయ్యాం. తను కథ చెబుతున్నంత సేపూ నవ్వుతూనే ఉన్నా. ఈ జర్నీలో నాని నాకొక బ్రదర్ అయ్యాడు. అతన్ని చూస్తేనే నవ్వొస్తుంది. కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్‌తో మూవీ చేసి ఒక వైబ్ క్రియేట్ చేయాలి అనుకున్నాం. అలాగే సినిమా చేశాం. ఈ చిత్రంలో కుమార్ క్యారెక్టర్ ప్లే చేసేప్పుడు చాలా ఎంజాయ్ చేశాను అని తెలిపారు.

## శభాష్ పోలీస్...
### ఆరేళ్లగా పరారీలో ఉన్న ముద్దాయిని చాకచక్యంగా పట్టుకున్న ఆరిలోవ పోలీసులు.. సీపీ శంఖబత్ర బాగ్చీ ప్రశంసలు

ఆరిలోవ, అక్టోబర్ 14, ప్రభాతవార్త





ఓ హత్య కేసులో ప్రధాన ముద్దాయి అయినా తిరుమల రాఘవ రాజు అలియాస్ టింకు సుమారు ఆరేళ్లగా కోర్టుకు హాజరు కాకుండా పోలీసులకు సవాల్ విసిరుతూ... దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్న ముద్దాయిని ఆరిలోవ సిఐ హెచ్ మల్లేశ్వర రావు తన సిబ్బందితో కలిసి ఎంతో చాకచక్యంతో పట్టుకుని అరెస్టు చేశారు. ఈ మేరకు మంగళవారం ఆరిలోవ పోలీస్ స్టేషన్లో ఏసిపి అన్నెపు నరసింహ మూర్తి, సిఐ హెచ్ మల్లేశ్వరరావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ 2011 సంవత్సరంలో బాలాజీ నగర్ ఆరిలోవ సెంట్ అనస్ స్కూల్ వెనుక ఉన్న ఖాళీ స్థలంలో పందిరి రవి అనే యువకుడ్ని పాత కక్షలు కారణంగా బాలాజీ నగర్‌కు చెందిన తిరుమల రాఘవ రాజు అలియాస్ టింకుతో పాటు ఆరుగురు వ్యక్తులు కలిసి అతి దారుణంగా కత్తులతో వీధి వీధులు వెంటాడి దాడి చేసి నరికి హత్య చేశారు. అప్పటిలో ఈ హత్య ఆరిలోవ ప్రాంత ప్రజలను భయబ్రాంతులకు గురిచేసింది. రవి అన్నయ్య పందిరి ప్రకాష్ ఫిర్యాదు మేరకు ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేసి ముద్దాయిలను అరెస్ట్ చేసి కోర్టుకి హాజరు పరిచి చార్జ్ ఫైల్ చేశారు. తదుపరి అదే ఏడాది పోలీసులు ఏడుగురుపై రౌడీషీట్లు తెరిచారు. ప్రధాన ముద్దాయి టింకు మాత్రం 2019 నుండి కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. మిగిలిన ఆరుగురిని కోర్టు వారు యావజ్జీవ కారాగార శిక్ష వేసి జైలుకు పంపించారు. ఇందులో ముద్దాయిలైన అక్క బోయిన అప్పల రాజు, ముద్దాడ అమర్నాధులు జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు. వానపల్లి శివ బెయిల్‌పై విడుదలయ్యాడు. మరో ముగ్గురు కోరాడ సాయికుమార్, సాదే వినయ్ సంపత్, షేక్ నాగూర్ మృతి చెందారు. ఏ1గా ఉన్న టింకు మాత్రం పోలీసులకు దొరకకుండా తప్పించుకొని తిరగడంతో సిఐ మల్లేశ్వర రావు కేసును ఛాలెంజింగ్‌గా తీసుకొని తన సిబ్బంది అయినా శాంతి భద్రతల ఎస్సైలు వై.కృష్ణ, శంకర్ యాదవ్, రాందాస్ సహాయంతో ఒక టీంగా ఏర్పడి ఆరు, ఏడు నెలలుగా పక్కా నిఘా వేసి డిజిటల్ వాచ్ పెట్టి ముద్దాయి సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా కానిస్టేబుల్స్ జి.అప్పారావు, వరహాల నాయుడు అనకాపల్లి జిల్లా పెదమాదిన గ్రామం రావిక మతం నక్కపల్లి మండలంలో ఎంతో చాకచక్యంతో టింకూను పట్టుకుని అరెస్ట్ చేశారు. 6 సంవత్సరాలుగా దొరకని ముద్దాయిని రాత్రి పగలు అనకుండా శ్రమపడి పట్టుకున్న సీఐ మల్లేశ్వరరావు టీంను నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ టెలిఫోన్ కాన్ఫరెన్స్లో ప్రశంసించి అభినందనలు తెలియజేశారు.

## రాష్ట్రంలో మొదటి స్థానంలో గాజువాక శ్రీనగర్ బస్తీ ఆర్.ఎస్.ఎస్ శతాబ్ది ఉత్సవాలు



గాజువాక,అక్టోబర్14,ప్రభాతవార్త

వుడా కోలనీ పేజ్ 2 అమరావతి పార్కులో ఆర్.ఎస్.ఎస్ శతాబ్ది దసరా ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరగిన విషయం విధితమే, అయితే రాష్ట్రంలో మొదటి స్థానం కైవసం చేసుకోవడం విశేషం. ఈ సందర్భంగా నిర్వాహకులు భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగ రావు మాట్లాడుతూ శ్రీనగర్ బస్తీలో తమ ఆహ్వానం మేరకు ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేసినందుకు, రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపినందుకు ముఖ్య అతిథి ప్రముఖ ఆత్యాత్మిక గురు చిన్మయి మిషన్ ప్రచారకులు శ్రీ శ్రీ రఘువీర నందా గురూజీకి ఉక్కు నగరంలోని ఆయన ఆశ్రమానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలసి సాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి పాదాభివందనం చేసి ధన్యవాదాలు తెలిపామని కేఎన్ఆర్ చెప్పారు. రాష్ట్రంలో మొదటి స్థానం రావడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. అందుకు సహకరించిన ముఖ్య వక్త గొల్లపల్లి సుబ్రమణ్యంకి, గాజువాక నగర్ సంఘ్ చాలక్ డా.శేషు ప్రసాద్‌కి, పాల్గొన్న స్వయం సేవకులకు, అధ్యాపకులకు, కోలాటం కళాకారులకు, అంకిత హైస్కూలు చైర్మన్ భవానికి, విద్యార్థులకు, మాజీ ఆర్మీ ఆఫీసర్ కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న సత్యనారాయణకి, జనసేన నాయకులు కరణం కనకారావుకి, టిడిపి నాయకులు లక్ష్మణరావుకి, యోగా గురు ఈశ్వరరావుకి, సాయిబాబా ఆలయ వేద పండితులు నాగబాబు శర్మకి, విశ్వహిందూ పరిషత్ శ్రీనివాసరావు, కృష్ణారెడ్డికి, బిఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సురేష్‌కి, ప్రజలకు, అమరావతి పార్కు అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి రమేష్‌కి, మైక్ లైటింగ్ సామియానా సప్లయర్ ముసలయ్యకి, సన్ సైన్ వీడియో గ్రఫీ యజమాని జనపరెడ్డి సురేష్‌కి ఈ సందర్భంగా అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

## కల్తీ మద్యం విక్రయాలపై సిబిఐ విచారణ చెయ్యాలి..
### రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 75వేలు బెల్టు షాపులను తొలగించాలి.. చంద్రబాబు, లోకేష్ డైరెక్షన్‌లోనే కల్తీ మద్యం వ్యవహారం నడుస్తుంది.. టీడీపీ నేతలే కల్తీ మద్యం నిందితులు -వై.ఎస్.ఆర్.సి.పి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కెకె రాజు



విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు.. కూటమి ప్రభుత్వం నకిలీ మద్యాన్ని ఒక కుటీర పరిశ్రమ గా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో తయారు చేసి ప్రజల ప్రాణాలని హరిస్తున్నటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈరోజు విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు.. ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎన్‌హెచ్-16 బిర్లా జంక్షన్ నుండి మాధవధారలో ఉన్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వారి కార్యాలయంకి ర్యాలీగా వెళ్లి కమిషనర్‌కి వినతిపత్రం అందజేశారు. ముందుగా డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కుటుంబ ప్రభుత్వ అధికారులకు వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం మరీ ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కల్తీ మద్యాన్ని ఒక కుటిర పరిశ్రమగా తయారుచేసి మద్యపాన ప్రియల ఆరోగ్యానికి తూట్లు పొడిచే విధంగా మంచినీరు కంటే ఎక్కువగా మద్యాన్ని ఏరులై పారించే విధంగా ఈ రాష్ట్రంలో మద్యం పాలసీని తీసుకొచ్చారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం పాలసీ పారదర్శకంగా ఉండాలని ఉద్దేశంతో వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ రంగంలో అబ్కారీ కొనసాగించి దఫా దఫాలుగా మద్యం షాపులను నియంత్రించే విధంగా చర్యలు తీసుకొచ్చారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం వారి కను సన్నలులోనే వారికి అత్యంత సన్నిహితులు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో కల్తీ మద్యం తయారు చేసే విధంగా వారికి అవకాశం కల్పించారని మండిపడ్డారు. ఈరోజు అన్నమయ్య జిల్లాలో గాని ఇబ్రహీంపట్నంలో గాని పరవాడలో గాని కల్తీ మద్యం తయారు చేసే డెన్‌లు స్వయంగా మీ పార్టీకి చెందిన నాయకులే కదా అని సూటిగా ప్రశ్నించారు. ఈరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే కల్తి మద్యనికి సంబంధించి సిబిఐతో విచారణ చేయాలని, వారిని వెంటనే అరెస్టు చేసి ఈరాష్ట్రంలో ఉన్న 75వేలకు పైగా ఉన్న బెల్ట్ షాపులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సాడి పద్మారెడ్డి, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, బర్కత్ అలీ, కె.వి.ఎన్ శశికళ, రాష్ట్ర ఎస్.ఇ.సి మెంబర్లు సతీష్ వర్మ, పీలా వెంకటలక్ష్మీ, అనుబంధ విభాగం జోనల్ ప్రెసిడెంట్లు అంబటి శైలేష్, ఎం.సునీల్ కుమార్, జిల్లా అనుబంధ విభాగం అధ్యక్షులు పేడాడ రమణి కుమారి, నీలి రవి, కర్రి రామారెడ్డి,వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, పైడి రమణ, బొడ్డేటి కిరణ్, భీశెట్టి ప్రసాద్, హాబీబ్, బలిరెడ్డి గోవింద్, కె.సుకుమార్, ఐ.రవికుమార్, వేణు, రాష్ట్ర అనుబంధ విభాగం నాయకులు పి.ఈశ్వరి, పైడి శ్రీను, సబ్బవరపు శ్రీను, మాజీ కార్పొరేటర్లు జి.వి.రమణి, దల్లి రామకృష్ణ రెడ్డి, నియోజక వర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు పప్పల సునీత, రాఘవులు, బద్రి, పి.అప్పారావు మాస్టర్, షేక్ బాబ్జి, హరిపట్నాయక్, మువ్వల సంతోష్, రత్నం, సొండి సురేష్, బిలాల్, లక్ష్మణ్, బాధ శ్రీను, కొట్యాడ సూర్య, జిల్లా కమిటీ నాయకులు బోగవల్లి గోవింద్, రాజాం రాజు, జక్కపూడి సత్యనారాయణ, చిరంజీవి, ఎర్రంశెట్టి శ్రీను, తిరుమలరావు, పద్మా శేఖర్, హనుమంతు, కె.చిన్న, మహేష్‌బాబు, రమణమ్మ, మహాదాస్య గోపి, బొట్ట రాజు, బంగారి సురేష్, ఢిల్లీరావు, దమయంతి, కరుణ, మౌనిక, శివప్రసాద్, రాధకృష్ణ, వల్లి, సీతాకుమారి, శ్రీను, దివాకర్ రెడ్డి, సోమన్న, కడితి రమేష్, శ్యామ్, సరస, ఎం.వి.రమణ పాల్గొన్నారు.

## సంతకాల సేకరణ కార్యక్రమాలు ప్రారంభం

విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



44వార్డు అక్కయ్యపాలెం హైవే పక్కన గ్రీన్ బెల్ట్ పార్కు వద్ద మెడికల్ కాలేజిలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాలు ప్రారంభం కార్యక్రమం ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర, పార్లమెంట్, పార్టీ మండల అధ్యక్షులు, సిటీ నాయకులు, సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, మాజీ రాష్ట్ర, మాజీ బిసి కార్పొరేషన్ చైర్మన్ అండ్ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు అండ్ సభ్యులు, కార్యకర్తలు ఇతర ప్రజా ప్రతినిధులతో కలసి పాల్గొన్న వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ పట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి పాల్గొన్నారు.

## 10వ వార్డులో బాబు షూరిటీ - మోసం గ్యారంటీ

ఆరిలోవ, అక్టోబర్ 14, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 10వ వార్డు రవీంద్రనగర్‌లో వార్డు అధ్యక్షుడు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో 'బాబు సూరిటీ- మోసం గ్యారంటీ' ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రతి గడపకు వెళ్లి కరపత్రాలు అందజేసి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మోసపు హామీలతో, అధికారం లోకి వచ్చారని తెలియజేశారు. తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు, రాష్ట్ర ఎస్సీ విభాగం అధికార ప్రతినిధి అల్లంపల్లి రాజబాబు, రాష్ట్ర ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి గుడాపాటి విక్టర్, తూర్పు మహిళ అధ్యక్షురాలు కె.శిరీష, జిల్లా కార్యదర్శి బొండా శ్రీనివాస్, తూర్పు సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడు నగిరెడ్ల పోలిశెట్టి, కంట్రేరెడ్డి కన్నబాబు, తూర్పు వాణిజ్య విభాగం అధ్యక్షుడు వైదా నారాయణరావు, ఎడ్యుకేషన్ కార్పొరేషన్ మాజీ డైరక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, కంటుబోతు తులసీరామ్ పాల్గొన్నారు.

## ఒత్తిడిని జయిస్తే ఆనందకరమైన జీవితం : డా.జి.కిషోర్ బాబు

విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



ద్వారకా నగర్ పబ్లిక్ లైబ్రరీలో నేషనల్ హెచ్ఆర్ డి నెట్ వర్క్, విశాఖపట్నం చాప్టర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో "ఒత్తిడిని జయించే విధానం "అనే అంశంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రముఖ న్యూరో ఫిజిషియన్ డా.జి.కిషోర్ బాబు (కేర్ హాస్పిటల్స్) సభికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ అనేక రకాల సమస్యలతో సతమత మవుతూ విపరీతమైన ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. నిజజీవితంలో ఎన్ని సమస్యలు వచ్చినా ముందు వాటిని తేలిగ్గా తీసుకునే ప్రయత్నం చేయాలన్నారు. ఎవరైనా సరే చక్కని ప్రణాళికలతో స్థిరత్వంగా జీవిస్తూ మానసికంగా దృఢత్వాన్ని పెంచుకోవాలని సూచించారు. అప్పుడే ఒత్తిడికి గురికాకుండా ఆరోగ్యవంతమైన జీవితంతో ఆనందంగా జీవించవచ్చునని తెలిపారు. పారిశ్రామిక సంస్థలలో పనిచేసే వారందరూ ఒత్తిడికి గురి కాకూడదని అన్నారు. నిజజీవితంలో జరిగే చిన్ని చిన్ని సంఘటనలను పెద్దవిగా భావించకుండా వాటి గురించి విపరీతంగా ఆలోచించకుండా జీవించడం ఎంతో మేలు అన్నారు. ఒత్తిడిని ఏ విధంగా జయించాలో జయించగలమె అనే విషయాలను పరిపూర్ణంగా పవర్ ప్రెజెంటేషన్ ద్వారా చక్కగా వివరించారు. చాప్టర్ ప్రెసిడెంట్ కెవి రావు స్వాగతోపన్యాసంలో ప్రారంభమైన ఈ సమావేశంలో నగరానికి చెందిన వివిధ సంస్థల మానవ వనరుల ప్రతినిధులు, విశ్వవిద్యాలయాల ఆచార్యులు పాల్గొని వారి అభిప్రాయాలు వ్యక్తపరిచారు. కార్యక్రమంలో ఆచార్య సాంబశివరావు, శేషగిరిరావు, పి.భాస్కర్ శ్రీనివాస్, ఆర్ సుధాకర్, శ్రీరాములు, కృష్ణకుమార్, శివప్రసాద్, ఎస్వియెస్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వాడ గ్రామంలో సిఈఓ నారాయణమూర్తి ఆకస్మిక పర్యటన

పద్మనాభం, అక్టోబరు 14, ప్రభాతవార్త



మండలంలో కొవ్వాడ గ్రామాన్ని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి పి.నారాయణ మూర్తి మంగళ వారం ఆకస్మిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో తిరిగి పారిశుధ్యం పనులు, ఇంటింటికి చెత్తసేకరణ, తడి పొడి చెత్తలను వేరు చేయడం, చెత్తనుండి సంపద తయారీ కేంద్రాల నిర్వాహణ, గ్రామ శుభ్రత, మంచినీటి ట్యాంక్ క్లోరినేషన్ తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ కె.రూపేష్, ఈఓఆర్ డి.రమేష్ నాయుడు సర్పంచ్ పాల్గొన్నారు.

Main tab page 12_Main tab page 12.qxd 10/14/2025 10:42 PM Page 1






## కూనవరం మండల టిడిపి అధ్యక్షుడుగా ఎడవల్లి భాస్కరరావు

**కూనవరం, అక్టోబర్ 14, (ప్రభాతవార్త**



కూనవరం మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడిగాఎడవల్లి భాస్కరరావు నియమితులయ్యారు. ఈ మేరకు రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మిరియాల శిరీషా దేవి తన క్యాంప్ కార్యాలయంలో మంగళవారం రోజున ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే శిరీషా దేవికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, నియోజకవర్గ అబ్జర్వర్ చెల్ల బోయిన శ్రీనివాసరావులకు కృతజ్ఞతలు తెలిపారు. రంపచోడవరం లో జరిగిన ఈ కార్యక్రమంలో నూతనంగా మండల అధ్యక్షుడిగా నియమితులైన భాస్కరరావును పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ తోటకూరి వెంకటేశ్వర్లు, కూనవరం మండల మాజీ ఎంపీపీ అధ్యక్షులు పొడియం అప్పారావు, మండల బీసీ సెల్ మాజీ అధ్యక్షులు సోమన సత్యనారాయణ, స్థానిక మండల పార్టీ నాయకులు తుంగల కన్నారావు, చెలకాని ఉమామహేశ్వరరావు, మడకం చిన్న, ఎమ్మ రవి, చింతం రమేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రో ప్రాజెక్టు అనుమతులు రద్దు చేస్తూ అసెంబ్లీలో సిఎం ప్రకటించాలి

### - సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం డిమాండ్

**పాడేరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



ఆదివాసీలను జల సమాధి చేసే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులను రద్దు చేస్తూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ 5 వ షెడ్యూల్ ఏరియాలో ఉన్న అల్లూరి సీతారామరాజు (ఎ.ఎస్.ఆర్.), పార్వతీపురం మన్యం జిల్లాలు, అనకాపల్లి సబ్‌ప్లాన్ ఏరియాలో పంప్డ్ స్టోరేజ్ హైడల్ ప్రాజెక్టుల ప్రతిపాదన ఆదివాసీలను తీవ్రమైన ఆందోళనకు గురిచేస్తోందన్నారు. వీటి ఏర్పాటుతో ఆదివాసీల హక్కులు, భూములు, సంస్కృతి, పర్యావరణం దారుణంగా దెబ్బతింటాయన్న ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణానికి నవయుగ, మెగా, అదానీ, శ్రీశిరిడిసాయి వంటి కార్పొరేట్ కంపెనీలకు ఆదివాసీ గ్రామసభ ఆమోదం లేకుండానే జిఓలు (51, 13, 2 నంబర్లతో ఇంధన మరియు శక్తి విభాగం) జారీ చేశారని వివరించారు. పార్వతీపురం మన్యం జిల్లాలో అదాని సంస్థలకు సంబంధించిన రెండు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు (జిఓఎమ్ఎస్. నెం.55) స్థానిక సమస్యలు, ఆదివాసీల ఆందోళనతో జూలై 29, 2025న రద్దు చేశారని తెలిపారు. సమావేశం లో సీపీఎం జిల్లా కార్యదర్శి పి. అప్పలనరస, నాయకులు కిల్లో సురేంద్ర, దీసరి గంగరాజు, బీసీహేచ్ పడల్, వి. ఉమా మహేశ్వరావు, పోతురాజు, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీతో దేశాభివృద్ధి సాధ్యం..!

**కొయ్యూరు,అక్టోబర్14, ప్రభాతవార్త**



మండలంలోని మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు జీఎస్టీ 2.0 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా. కె. సుధమార్గదర్శకత్వంలోనిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.చిట్టబ్బాయి మాట్లాడుతూ జీఎస్టి 2.0యొక్క ప్రాముఖ్యతను విద్యార్థినులకు తెలియజేశారు, అది దేశ అభివృద్ధికి, పారదర్శక పన్ను వ్యవస్థ ద్వారా వినియోగదారుల ఆదా సాధనానికి ఎలా దోహదపడుతుందో వివరించారు. జీఎస్టీ యొక్క ప్రయోజనాలు, నిజమైన బిల్లులను గుర్తించే విధానం, పన్నులను నిజాయితీగా చెల్లించాల్సిన అవసరం గురించి వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నూతన సి.ఐని మర్యాదపూర్వకంగా కలసిన ప్రజా ప్రతినిధులు ...!

**కొయ్యూరు,అక్టోబర్14, ప్రభాతవార్త**



ఇటీవల నూతనంగా నియమింపబడ్డ సి.ఐ శ్రీనివాస్ ని మంగళవారం ఎంపిపి బడుగు రమేష్ మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సి.ఐ శ్రీనివాస్ ని శాలువాతో కప్పి సన్మానించి పుష్ప గుచ్ఛంఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని పలు విషయాలు చర్చకు వచ్చాయి. పోలీసులు,ప్రజా ప్రతినిధుల మధ్య పరస్పర అవగాహన ఉంటే గ్రామాలలో శాంతిభద్రతల కల్పనకు వీలవుతుందని పరస్పరం అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, సర్పంచులు రీమెల శ్రీను, కోడా రాజబాబు,బూరుగు కుశల,జన్ని నాగేంద్ర,కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల హక్కులను తెలుసుకోవాలి: సి.డి.పి.ఓ సుజాత

**రాజవొమ్మంగి, అక్టోబరు 14, ప్రభాతవార్త**



ప్రతీ విద్యార్థిని వారి హక్కులు పట్ల అవగాహనను కలిగి ఉండాలని రాజవొమ్మంగి ఐ.సి.డి.ఎస్‌సి.డి.పి.ఓ సుజాత అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి ఏ. పి. గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమం ప్రిన్సిపాల్ షీలా అధ్యక్షతన ఐ.సి.డి.ఎస్ సీడీపిఓ సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సి.డిపిఓ సుజాత మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి, వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించిందన్నారు. మానవ హక్కుల ప్రకటనలో స్త్రీ, పురుష సమానత్వాన్ని ప్రతిబింబించేలా మ్యాన్ అన్న పదాన్ని పీపుల్‌గా మార్చిందన్నారు. రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో హెచ్.యం.నాగసుశీల అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షీలా, వార్డెన్ సమతా జోషి, అమ్మాజీ, వసంత, వెంకట్రావు, ఐ.సి.డి.ఎస్. సూపర్ వైజరు అమ్మిరాజు, అంగన్వాడీ వర్కర్లు వెంకట లక్ష్మి, సుందరమ్మ, నూకరత్నం, వరలక్ష్మి, నర్సవేణి, ఎల్. వీరలక్ష్మి, యం. వీరలక్ష్మి, ఎర్రయ్యమ్మ, సత్యవతి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**రాజవొమ్మంగి, అక్టోబరు 14, ప్రభాతవార్త**



విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి సారించాలని ఐ.సి.డి.ఎస్. సూపర్ వైజర్లు వీరయ్యమ్మ, అమ్మిరాజు గిరిజన విద్యార్థినులకు అవగాహన కల్పించారు. మంగళవారం అమినాబాద్ గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో హెచ్.యం. కొప్పు విక్టోరియా ప్రమీలారాణి అధ్యక్షతన అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాన్ని ఐ. సి. డి. ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వీరయ్యమ్మ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థినీ వ్యక్తిగత పరిశుభ్రత, పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలన్నారు. బాల్య వివాహాలు నేరమన్నారు. బాలల హక్కులపై సూపర్ వైజర్ అమ్మిరాజు అవగాహనను కల్పించారు. గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ పై వివరించారు. అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అమ్మిరాజు, కె. నాగమణి, వార్డెన్ పి. కుమారి, ఏ. చిన్నమ్మాయి, పి. మంగాదేవి, జె. వెంకటలక్ష్మి, సి.హెచ్. లావణ్య, ఏ. ఎన్. యం. మల్లేశ్వరి పాల్గొన్నారు.

# పోలవరం ముంపు బాధితుల సమస్యలు పరిష్కారానికి చర్యలు: కలెక్టర్

**రంపచోడవరం, అక్టోబర్ 14. ప్రభాతవార్త**



పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు వ్యవసాయానికి అణువుగా ఉన్న భూమిని గుర్తించి నివేదికల సమర్పించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ సమావేశపుహాల్లో పోలవరం ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో, వివిధ శాఖలకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో, తహసిల్దారులతో, ఆర్అండ్ఆర్ అధికారులతో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ద్వారా భూములు వేగవంతంగా గుర్తించే విధంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ముంపునకు గురైన చింతూరు డివిజన్‌లోని రంపచోడవరం డివిజన్ లోని బాధితులకు వ్యవసాయానికి అణువుగా ఉన్న భూమిని గుర్తించి ప్రభుత్వ భూమి, ప్రైవేట్ భూమికి సంబంధించిన నివేదికల సమర్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. గంగవరం. రాజవొమ్మంగి, అడ్డతీగల మండలంలో ఒక్కొక్క మండలంలో ఎన్ని ఎకరాలు గుర్తించింది ఆయన ఆరా తీశారు. భూములు కొనుగోలుచేసే గ్రామాలలో ఎన్ని గ్రామాలలో గ్రామసభల ద్వారా యాక్షన్ ప్లాన్ తయారు చేసింది ఆయన ఆరా తీశారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ద్వారా గిరిజనేతరులకు ఎక్కడెక్కడ స్థలములు గుర్తించినది అదేవిధంగా ప్రారంభించిన ఆర్ అండర్ ప్యాకేజీ గృహాలు ఏ విధంగా కట్టుచున్నది ఆయన ఆరా తీశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కొరకు ల్యాం డ్‌టు ల్యాండ్ ఏర్పాటు కొరకు గుర్తించిన భూము లకు మ్యాపింగ్ చేయాలని ఆయన అన్నారు. ప్రాజెక్టు ముంపు బాధితులకు నచ్చిన భూములు ఎంపిక చేయాలని ఆయన అన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీద్వారా గృహాలు నిర్మించే విధంగా టెండర్ల ప్రక్రియ ఏ విధం గా నిర్వహించింది ఆయన ఆరా తీశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి పనులకు పెండింగ్ పనులు ఉన్న వాటిని వేగవంతముగా పనులు పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఆర్అండ్ఆర్ కాలనీల వాసులకు స్మశాన వాటిక లేని వాటిని భూములు కొనుగోలు చేసి ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.

## భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు

**పాడేరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి నీ దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ జన్మదిన సందర్భంగా మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారధన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా కిడారి జన్మదిన వేడుకలు

**పాడేరు,అక్టోబర్14, ప్రభాతవార్త**





అల్లూరి జిల్లా కేంద్రంలో జి సి సి ఛైర్మెన్ కిడారి శ్రావణ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ మొదకొండమ్మ అమ్మవారి టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి, అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించరు శ్రావణ్ కుమార్ ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడూ ఉండి ఉన్నత స్థాయిలో వెళ్ళాలని కోరుతూ ప్రత్యేక పూజలు అనంతరం కేక్‌కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొంటూ జిసిసి ఛైర్మెన్ కిడారి శ్రావణ్ కుమార్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు, జిల్లా ఆసుపత్రిలో రోగులకు పాలు రొట్టెలు పంపిణీ చేసి శ్రావణ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో భారీ సంఖ్యలో తరలివచ్చిన మహిళలతో కేక్ కట్ చేసిన అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం మొదకొండమ్మ ఆలయంలో శ్రావణ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కూటమి నాయకులు మాట్లాడుతూ శ్రావణ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా పేదవారికి అన్నదానం చేయడం మహిళలకు చీరలు పంపిణీ చెయ్యడం పలు సేవా కార్యక్రమాలు చెయ్యడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని భవిష్యత్ లో మరెన్నో పుట్టిన రోజు జరుపుకుంటూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జి సి సి డైరెక్టర్ బొర్రా నాగరాజు, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మెన్ వంజంగి కాంతమ్మ, మాజీ ఎంపీపీ వర్తన పిన్నయ్య దొర, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కంబిడి జ్ఞాన్ ప్రకాష్, ఎంపీటీసీ కొమ్మ రామ సర్పంచులు లకే పార్వతమ్మ, పాలసీ సాశి భూషణ్, తామర్ల సత్యనారాయణ, బిజెపి నాయకులు సళ్ల రామకృష్ణ, పెనుమాక రవి, కుడుమల వెంకటరమణ, సర్ఫ వేమన్న, మహిళా టిడిపి నాయకులు శిరగం సూర్యకాంతం, డిపాల కుమారి, సుబ్బలక్ష్మి, మహేశ్వరి, మణి, వరలక్ష్మీ, టిడిపి నాయకులు రబ్బీ రాము, బుజ్జి, సాగర సుబ్బారావు, బుక్క జగదీష్, చప్పాలి శంకర్, తిరుపతి, వెంకటేష్, రామలింగం, ఉబ్బేటి శివ సాగర్,గడుతుల మురళి, శోభన్, దేవరాజు,అశోక్, జాన్, రవి, కోటి పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టులో ఘనంగా కిడారి పుట్టినరోజు వేడుకలు

**ముంచంగిపుట్టు అక్టోబర్ 14, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండల కేంద్రం లో మండల టిడిపి పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, ఆధ్వర్యంలో మాజీ మంత్రి, రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను మండల టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కిడారి శ్రావణ్ కుమార్ ఆయురారోగ్యాలత ఉండాలని, వారు కోరుకున్నారు. అనంతరం కేక్‌కట్ చేసి ముంచంగిపుట్టు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టెలు, బిస్కెట్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ మాట్లాడుతూ రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉంటూ సుఖ సంతోషాలతో ఉండి ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని గిరిజన ప్రాంతం అభివృద్ధికై అహర్నిశలు కష్టపడుతు ప్రజా సేవకై ముందుండి నడిపించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఆడికటియ. తిరుపతి రావు,ప్రధాన కార్యదర్శి కె జాగత్రాయ్,పి ఏసిఎస్ చైర్మన్ ఎస్ బాబూజీ, సర్పంచ్ వండేడబు లక్ష్మణ్, కె. శివశంకర్, అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి. శాస్త్రిబాబు,మాజీ మండల అధ్యక్షులు కె బలరాం, సీనియర్ టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ వంతాల. రామస్వామి, సీనియర్ నాయకులు నీలకంఠం పాత్రో, కె లైకోన్, రఘుపతి పాడల్,టీ మాణిక్యం,మాజీ సర్పంచ్ కె నీలకంఠం,మండల ఉపాధ్యాసులు పి కామేశ్వరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ఎం చిన్నిబాబు, కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## మొద్దులగూడెం గ్రామంలో పలు కుటుంబాలు ఘర్ వాపసి

**వి.ఆర్.పురం,అక్టోబర్14,ప్రభాతవార్త**



మండలంలోని రాజుపేట గ్రామ పంచాయతీ పరిధిలోగల తోటపల్లి, మొద్దులగూడెం గ్రామాల వైసిపి కి చెందిన పలు కుటుంబాల వారు మంగళవారం ఘర్ వాపసి (కాంగ్రెస్ పార్టీలో) చేరారు. సంభందిత కుటుంబాల వారంతా దశాబ్దాలుగా దివంగత నేత కె.వి రమణ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసినవారు. గత రాజకీయ పరిణామాల నేపద్యంలో వైసిపిలోకి వెళ్ళారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అండిమేలి.లీలా కృష్ణనాగేంద్ర ప్రసాద్ వారందరికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారు మాట్లాడారు. వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విధానలు నచ్చక తామంతా తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లీలాకృష్ణ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలరెడ్డి నాయకత్వంలో, జిల్లా అధ్యక్షులు శతకం.బుల్లిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ కు పూర్వవైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో సోడి.ముత్తయ్య, సోడి.ఏసు, ముసికి.గంగరాజు, కారం.అశోక్, కొవ్వాసి.రమేష్, మడకం.ప్రదీప్, అప్పన్న, పైడ్రాజు, కొవ్వసి.రవి, కొవ్వాసి.కన్నయ్యలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కడుపు సత్యనారాయణ (క్రాంతి),సయ్యద్ సర్పరాజు, కుంజా రమేష్, మడకం జనయ్య, తెలం సాయి బాబు, కారం దేవరాజు,కుంజా గాంధీ, దుర్గరావు, మడకం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## 1423 కిలోలు రేషన్ బియ్యం పట్టివేత

**రాజవొమ్మంగి, అక్టోబరు 14, ప్రభాతవార్త**



లాగరాయి గ్రామంలో 1,423 కిలోలు రేషన్ బియ్యాన్ని వ్యాన్‌లో తరలిస్తుండగా సోమవారం అర్ధరాత్రి పట్టుకొన్నట్లు రాజవొమ్మంగి తహసీల్దారు అల్లు సత్యనారాయణ తెలిపారు. వ్యాన్‌ను రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. బియ్యం తరలిస్తుండగా పట్టుబడిన వ్యక్తిపై 6 కేసు నమోదు చేసామన్నారు 32 బస్తాల్లో గల 1,423 కిలోల బియ్యాన్ని జడ్డంగి యం. ఎల్. ఎస్. పాయింట్ కు తరలించామన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దారు అల్లు సత్యనారాయణ, వీఆర్వో లు నాగేశ్వరరావు, మురళీకృష్ణ, జడ్డంగి గోడౌన్ సూపరిండెంట్ ఆర్. శ్రీనివాసరావు, కాంట్రాక్ట్ సేల్స్ ఉమెన్ లక్ష్మీ పాల్గొన్నారు.

## పెదగూడ పంచాయతీలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 14, ప్రభాతవార్త**





అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల పెదగూడ పంచాయతీ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కృషి చేయడంతో పాటు పంచాయితీ పరిధిలో గల గ్రామాల్లో త్రాగునీరు, సిసి రోడ్డు, డ్రైనేజీ వంటి సమస్య లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని అదేవిధంగా ప్రతి గ్రామంలో మంచినీటి కుళాయిలు ట్యాంకులు తో పాటు ప్రతి గ్రామానికి సిసి రోడ్డు నిర్మాణం డ్రైనేజీ నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని పెదగూడ పంచాయతీ సర్పంచ్ మండి. బాబురావు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ. పంచాయతీలోని సారథి గ్రామంలో 40 కుటుంబాల వరకు జీవిస్తున్నాయని వారికి త్రాగు నీటి సమస్య తీర్చేందుకు గ్రామంలో పంచాయితీ నిధులతో మంచినీటి ట్యాంకు మరమ్మతులు చేయించి ఆ గ్రామ ప్రజలకు త్రాగునీటిన అందు బాటులోకి తేవడం జరిగిందన్నారు.పంచాయతీ పరిధిలో గత్తు మల్దా గ్రామంలో సుమారు 30 కుటుంబాల వరకు జీవనం సాగిస్తున్నాయని వారు సైతం త్రాగునీటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు గ్రామంలో మంచినీటి ట్యాంకును ఏర్పాటు చేసి పైపుల ద్వారా గ్రామంలో త్రాగునీటి సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ప్రజలు పూర్తి సహకారం అందిస్తున్నారని సర్పంచ్ మండి. బాబురావు అన్నారు.

## నకిలీ మద్యం పాపం అంతా వైసీపీదే

**చింతూరు ప్రభాతవార్త**



చింతూరు టిడిపి మండల అధ్యక్షులు యండి జమాలాఖాన్ నకిలీ మద్యం వ్యవహారం టిడిపి కి ఎటువంటి సంబందం లేదని చింతూరు టిడిపి మండల అధ్యక్షులు యండి జమాలాఖాన్ అన్నారు. మంగళవారం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిలీ మద్యం పాపం మొత్తం వైసిపిదే అని గత వైసిపి ప్రభుత్వ హయాంలోనే జోగిరమేష్ సూచనలు మేరకే నకిలీ మద్యం తయారు చేసినట్లు నకిలీ మద్యం కేసులో ప్రధాన నింధితుడు జనార్ధనరావు సంచనల నిజాలు బయట పెట్టటంతో తేటతెల్లం అయిందని ఆయన అన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు మాజీ మండల అధ్యక్షులు యండి.జహంగీర్ యస్.టి. సెల్ నాయకులు తుర్రం ముత్తయ్యవ్యవసాయ మార్కెట్ కమిటి సభ్యులు సాల్మన్రాజుయస్.కె.యం. జాని అప్పయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముంపుపేరిట కొండరెడ్ల గ్రామాలను నిర్లక్షం చేస్తారా : సిపిఎం

**వి.ఆర్.పురం,అక్టోబర్14,ప్రభాతవార్త**



ముంపు పేరిట కొండరెడ్ల గ్రామాలను నిర్లక్షం చేస్తారా..? అని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. మంగళవారం మండల పరిధిలోని కోటారుగొమ్ము గ్రామంలో ముత్తిపోయిన.స్వామి అధ్యక్షత సిపిఎం గ్రామశాఖ సమావేశం జరిగింది. సమావేశంలో సిపిఎం నాయకులు కొండ్ల.కొండారెడ్డి పోలవరం ప్రాజక్ట్ నిర్వాసితుల సమస్యలపై మాట్లాడారు. గత 6,7 ఏండ్లుగా పోలవరం పేరుచెప్పి అధికారులు కొండరెడ్ల గ్రామాల్లో అభివృద్ధి పనులను ఆపేశారని, ఫలితంగా గ్రామాలు 25 కేళ్ళ క్రితం ఎంత వెనకబడి ఉన్నాయో, ఇప్పుడు అలా ఉన్నాయని, గ్రామాలు మనుషులు ఉన్న గ్రామాల్లా లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్యాకేజి చెల్లించి, పునరావాసం కల్పించి, గ్రామాలను ఖాళీ చేయించే వరకు అభివృద్ధి పనులను కొనసాగించాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జీడిగుప్ప,పోచవరం, ఇప్పురు గ్రామాలు మీదుగా పోచవరం, అటు జీడిగుప్ప వరకు ఆర్.టి.సి బస్సులు నడపాలన్నారు. పోలవరం ప్రాజక్ట్ నిర్మాణంతో జలగర్భంలో కలిసిపోనున్న తుమ్మిలేరు గ్రామ పంచాయతీ పరిధిలోని మారేడుపుడి గ్రామంలోని నిరుపేద కొండారెడ్ల భూములకు ప్రభుత్వం భూ నష్టపరిహారం చెల్లించాలన్నారు. సమావేశంలో సిపిఎం మండల కమిటి సభ్యులు పంకు.సత్తిబాబు ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఖాదర్ బాబు, పార్టీ సభ్యులు జోగి రెడ్డి, సరోజిని పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ కుమ్మరిపుట్ గ్రామంలో 75.50 లక్షలతో తారు రోడ్డును స్థానిక సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోని అభివృద్ధి జరుగుతుందని స్వర్గీయ సర్వేశ్వరరావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మంజూరు అయిన అన్ని రోడ్లు వైసీపీ ప్రభుత్వంలో ఆగిపోయాయని కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పంచాయతీలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నామని పంచాయితీలో అన్ని గ్రామాల్లో తారు రోడ్లు వేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కూటమి ప్రభుత్వంలో పంచాయితీ అభివృద్ధి చేసి చూపిస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ పాంగి పాండురంగస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పంచాయతీ అధ్యక్షులు చావిక్య గోపాలం వై సర్పంచ్ మధు నాగేష్ బలరం సహదేవ్ త్రినాథ్ ఆనందరావు ఇంజనీరింగ్ అసిస్టెంట్ కాంట్రాక్ట్ బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యధికారుల సమస్యలను పరిష్కరించండి

### - గిరిజన ప్రాంత వైద్యఆరోగ్య ఉద్యోగుల సంఘం ప్రభుత్వానికి వినతి

**పాడేరు. అక్టోబర్ 14, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్లోని గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారుల సమస్యలను తక్షణమే ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని వైద్య అధికారులు గిరిజన ప్రాంతంలో లేకపోవడం వలన గిరిజన ప్రజానీకానికి సంపూర్ణ వైద్య ఆరోగ్య సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కావున వైద్యది కారులు చేస్తున్న ధర్నాకు గిరిజన ప్రాంత వైద్యారోగ్య ఉద్యోగుల సంఘం తరఫున నల్లబాద్యులతో మద్దతు తెలుపుతున్నామని ప్రభుత్వం తక్షణమే స్పందించి వైద్యాధికారుల సమస్యలు పరిష్కారమయ్యేలాగా చూడాలని గిరిజన ప్రాంత వైద్యఆరోగ్య ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శెట్టి నాగరాజు; ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే జీవో నెంబర్ 143 వలన గిరిజన ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉద్యోగుల సంఖ్య తగ్గిపోయిందని,, దీనివలన ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జనభ ప్రాతిపదికన రెండు నుండి మూడు సూపర్వైజర్ పోస్టులు ఉండాల్సి ఉండగా నేడు అది కేవలం ఒకటికి కుదించుకుపోయిందన్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టిదో చూసి సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. లేదంటే భవిష్యత్తులో గిరిజన ప్రాంతంలో పనిచేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై నిరసన కార్యక్రమాలు తెలిపే ఆవశ్యకత ఏర్పడుతుందని ఆ దిశగా ప్రభుత్వం చొరవ తీసుకొని సమస్యలను పరిష్కరించాలని యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కంబిడి లక్ష్మణరావు, పడల్, మూర్తి, పీహెచ్ఎన్ ఈశ్వరమ్మ, ఎంపీహెచ్వో ప్రభాకర్ రావు, ఇతర ఏఎన్ఎంస్, ఆశ వర్కర్లు, దిబీజూ పాల్గొని నిరసన తెలియజేయడం జరిగింది.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 10/14/2025 10:42 PM Page 1






## ఎర్రవరం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**ఎలమంచిలి అక్టోబర్ 14, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలో ఎర్రవరం గ్రామంలో ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ ఆదేశాలతో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గత కొద్దిరోజులుగా ఎర్రవరం గ్రామంలో వైరల్ జ్వరాలు ఎక్కువగా ఉండటం వలన ఈ సమస్యపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రభుత్వ వైద్య సిబ్బంది ని తక్షణం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఎర్రవరం గ్రామంలో ప్రభుత్వ వైద్యులు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఎలమంచిలి పిఏసిఎస్ చైర్మన్ గోపీనాథ్, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కో కన్వీనర్ కరణం రవికుమార్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కట్ల దాను బాబు, మాజీ కౌన్సిలర్ సీయాద్రి శ్రీనివాసరావు, టిడిపి యూనిట్ ఇన్చార్జి సేనాపతి రాజా మహేష్, గొర్లె సత్తిబాబు, ప్రగడ మహేష్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## మండల వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం

**ఎలమంచిలి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



పట్టణములో ఈనెల 17, 18,తేదీలలో ఎస్.జి.ఎఫ్ మండల స్థాయి క్రీడలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఎలమంచిలి మండల కోఆర్డినేటర్ కుందురు రాజు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కబడ్డీ,ఖో ఖో,వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్,యోగా, చెస్,అథ్లెటిక్స్ విభాగాల్లో బాల బాలికలకు ఎంపికలు నిర్వహించబడతాయి. బాలుర కి 17వ తేదీన బాలికలకు 18వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపేట క్రీడా మైదానంలో ఈ క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రీడలు అండర్ 14 అండర్ 17 రెండు విభాగాలలో నిర్వహించబడతాయని., (అండర్:14 ) 112012, తరువాతపుట్టినవారు., (అండర్:17) 112009 తరువాత పుట్టిన విద్యార్థులు అర్హులని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వై.వి. రమణ మండలంలో గల పది పాఠశాలల నుంచి వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, మూర్తి, ఇందిర,శిరీష విజయ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు విద్యార్థులు ఎంపిక..

**ఎలమంచిలి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



పట్టణంలోని జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆట్ అండర్ 19,17,14, విభాగాల నుండి అంతర్ జిల్లా పోటీలకు 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయుడు మూర్తి తెలిపారు. ఈనెల విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ , నక్కపల్లి , పోర్ట్ కైలాసపురంలో జరిగిన హాకీ జిల్లాస్థాయి గవర్నమెంట్ అండ్ సెలక్షన్ నందు వీరు రాష్ట్రస్థాయి జిల్లా నుండి పోటీపడతారని తెలిపారు. ఫుట్బాల్ రాష్ట్ర స్థాయిలో గత నెల కర్నూలులో జరిగిన ఎమ్మిగనూరు లో జరిగిన పోటీల్లో జిల్లా ద్వితీయ స్థానం పొందగా పాఠశాల నుండి నలుగురు విద్యార్థినులు రతిక, మౌక్తిక, శ్రావణి, భవాని సభ్యులుగా ఉన్నారని అన్నారు. వీరందరిని ప్రధానోపాధ్యాయురాలు కే సుశీల, శిరీష, పూర్తిని అభినందించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలో 5గ్రామాలకు చెందిన 5 మంది లబ్ధిదారులకు రాష్ట్ర హోం మంత్రివర్యులు వంగలపూడి అనిత ఆదేశాలు మేరకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయా బాధితులకు హోం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు మంగళవారం ఉదయం అందజేశారు. మండలంలోని దొండవాక, రాజయ్యపేట, ఉపమాక ,వెంకట నగరం, రాజానగరం, గుడివాడ, దేవవరం గ్రామాలకు చెందిన వారికి లక్షల 88 331 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు,మాజీ జెడ్పిటిసి కురందాసు నూకరాజు, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి,వెలగా శ్రీను, దార్ల కృష్ణ,జిల్లా మత్స్యకార నాయకులు గోసల తాతారావు నెల్లిపూడి సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాఘవ, అప్పలరాజు, కొప్పిశెట్టి వాసు, కొంకిపూడి దొరబాబు, కొప్పిశెట్టి జగదీశ్వరరావు, అమలాపురం సర్పంచ్ శంకర్రావు, పిక్కి కోదయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## సజ్జలను కలిసిన "వీసం"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన పార్టీ వర్క్ షాప్ కు రాష్ట్ర పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిని సమావేశ అనంతరం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆ సమయంలో రాజయ్యపేట వద్ద జరుగుతున్న బల్క్ డ్రగ్స్ పార్క్ మత్స్యకారుల ఉద్యమానికి సంబంధించిన పలు విషయాలు ఈ ప్రాంతంలో పర్యటనకు వచ్చిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన విషయాలు వర్క్ షాపులో తెలియజేయడంతో పాటు సజ్జల రామకృష్ణారెడ్డికి పూర్తిస్థాయి వివరాలను తెలియజేశారు. ముందుగా సజ్జల రామకృష్ణారెడ్డి మత్స్యకారుల పోరాటానికి సంబంధించి పూర్తిస్థాయి విషయాలను రామకృష్ణ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ పూర్తిస్థాయిలో మత్స్యకారులకు పూర్తిస్థాయిలో అండగా ఉండమని సజ్జల చెప్పినట్లు తెలిపారు. రామకృష్ణతో పాటు సజ్జలను కలిసిన వారిలో మండల పార్టీ నాయకులు గంటా తిరుపతిరావు, తళ్ల భార్గవ్, గొర్లె గోవిందు ఉన్నారు.

## అడ్వకేట్ ఇంట్లో చోరీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి పట్టణానికి చెందిన అడ్వకేట్ తల్ల సత్యనారాయణ ఇంట్లో సోమవారం అర్ధరాత్రి దాటాక చోరీకి దొంగలు ప్రయత్నం చేశారు. ఉదయం ఇంటి తలుపులు తెరిచి ఉండటం చూసిన పొరుగింటి మహిళ ఎలమంచిలిలో ఉన్న సత్యనారాయణకు ఫోన్ చేసి చెప్పారు. అడ్వకేట్ సత్యనారాయణ ఎలమంచిలిలో ఉన్న ఇంటి వద్ద సోమవారం రాత్రి ఉండిపోయారు. విషయం తెలుసుకున్న ఇంటికి చేరుకున్న ఆయన ఇల్లంతా పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు ఫిర్యాదు మేరకు ఎస్ఐ సన్నీ బాబు ఆధ్వర్యంలో క్లూస్ టీం వచ్చి పరిశీలించారు క్లూస్ టీం ఇన్స్పెక్టర్ విజయ ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. దొంగలు ఇంట్లో వస్తువులు చెల్లాచెదురు చేశారు. ఇంట్లో చోరీ జరగలేదని ఇంటిని పరిశీలించిన తర్వాత సత్యనారాయణ తెలిపారు.

# అవంతి కళాశాల నూతన విద్యార్థుల విద్యారంభోత్సవ కార్యక్రమం

**నర్సీపట్నం,అక్టోబర్ 14,ప్రభాతవార్త**

మాకవరపాలెం అవంతి కళాశాల ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రవేశం పొందిన నూతన విద్యార్థులకు ఘన స్వాగతం పలుకుతూ 14 అక్టోబర్ 2025 అనగా మంగళవారం విద్యారంభోత్సవం, ర్యాగింగ్ నిరోధంపై అవగాహన కార్యక్రమం (ఇండక్షన్ మీట్2025) మంగళవారం నర్సీపట్నం స్టార్ హోమ్స్ ఏర్పాటు చేశారు. అవంతి విద్యా సంస్థల వ్యవస్థాపకులు, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కె.చంద్ర భూషణ్ రావు, డైరెక్టర్, అకాడమిక్ ప్లానింగ్ జెయన్టియు విజయనగరం ప్రత్యేక అతిధులుగా విశాఖపట్టణం 13వ, ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ నీరజ్ కుమార్, సిస్టర్ శృతి, బ్రహ్మ కుమారి ఈశ్వరీయ విద్యాలయ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.మోహన్ రావు హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ముఖ్య అతిధులచే జ్యోతి ప్రజ్వలన అనంతరం విద్యార్థినుల ప్రార్థనా గీతంతో ప్రారంభించారు.ముఖ్య అతిధి ప్రొఫెసర్ కె.చంద్రభూషణవు, డైరెక్టర్, అకాడమిక్ ప్లానింగ్ జె యన్ టి యు మాట్లాడుతూ ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం జూనియర్ విద్యార్థులలోని ఉన్న భయాన్ని తొలగించి చదువు మీద శ్రద్ధ చూపించే విధంగా ప్రేరేపించడానికి, గత సంవత్సరం లో చేసిన తప్పులు జూనియర్ విద్యార్థులు చేయకుండా సరిదిద్దాలని, వారికి ఉండే భయాలను తొలగించాలని సీనియర్ విద్యార్థులకు సూచించారు. విజయాలు సాధించడానికి కావలసినవి సౌకర్యాలు అడ్డంకి కాదని దృఢ సంకల్పంతో కష్టపడి పనిచేస్తే విజయాలు మనవెంటే ఉంటాయని చెప్పారు. అవంతి విద్యా సంస్థలు చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ మా కళాశాల ప్రాంగణం ర్యాగింగ్ రహితమని, సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులు సోదరభావంతో ఉంటారని తెలిపారు. మన విజ్ఞానం మన అభివృద్ధికే కాకుండా దేశాభివృద్ధికి తోడ్పడే విధంగా ఉండాలని కోరారు.విశాఖపట్టణం 13వ ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ నీరజ్ కుమార్ మాట్లాడుతూ చేసే పని ఏదైనా మీకోసం శ్రద్ధ తో చేయండి అలాగే యుద్ధంలో సైనికుడిలా చేయండి అప్పుడే సత్ఫలితాలను సాధించవచ్చని చెప్పారు. అలాగే ఆర్మీ ఎయిర్ ఫోర్స్ చేరి దేశ రక్షణలో మీరు భాగస్వాములు కావాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.మోహన్రావు మాట్లాడుతూ అవంతి ఇంజనీరింగ్ కళాశాల 25 సంవత్సరాలు క్రితం గ్రామీణ ప్రాంతంలో స్థాపించి గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు బిటెక్, ఎంటెక్ వంటి టెక్నికల్ కోర్సులతో పాటు ఎంబిఎ, ఎంసిఎ వంటి ప్రొఫెషనల్ కోర్సులు ప్రవేశ పెట్టి, ఎన్బిఎ, నాక్ వంటి విద్య




ప్రామాణిక సంస్థల తో ఉత్తమ రేటింగ్ సాధించి 2023 లో కళాశాలకు 10 సంవత్సరాల పాటు స్వయం ప్రతిపత్తి హోదా సంపాదించిందిన కళాశాల యొక్క దినదినాభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వాలీబాల్, ఖో ఖో విద్యార్థినులకు త్రో బాల్, ఖోఖో వంటి ఆటల పోటీలను నిర్వహించి, ముఖ్య అతిధుల చేతులమీదుగా బహుమతులు అందచేసి, అవంతి క్రికెట్ కార్నివాల్ 2025 పోటీలు గోడ పత్రికను ఆవిష్కరించారు. కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ నీరజ్ కుమార్ చేతులమీదుగా అవంతి కళాశాల ఎన్ సిసి యూనిట్లో 16 మంది కాడెడ్స్ కు బి ధృవపత్రాలు, 13 మంది కాడెడ్స్కు సి ధృవపత్రాలు ప్రదానం చేశారు. శతశాతం ఉత్తీర్ణత సాధించిన కాడెడ్స్, ఎన్సీసీ సమన్వయకర్త డాక్టర్ హరికిరణ్ ను అభినందించారు. అనంతరం అతిధులను ముత్తంశెట్టి శ్రీనివాసరావు శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందచేశారు. డిటిఎస్ రమేష్ చే ఏర్పాటుచేసిన ధ్వని అనుకరణ (మిమిక్రీ), సంగీత విభావరి విద్యార్థిని, విద్యార్థులను ఎంతగానో అలరించింది. అనంతరం విద్యార్థిని,విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉర్రుతలూగించాయి. ఈ సమావేశంలో అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, 1550 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలో నూతనంగా చేరిన ఉపాధ్యాయులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డీఎస్సీలో ఉద్యోగం పొందిన ఏడుగురు ఉపాధ్యాయులు సోమవారం ప్రధానోపాధ్యాయురాలు విజయ సమక్షంలో విధుల్లో చేరారు. వీరికి ఉపాధ్యాయ సంఘాలతో పాటు పాఠశాల సిబ్బంది స్వాగతం పలికారు. వీరిలో ఇంగ్లీష్ సబ్జెక్టు కు ఇద్దరు, హిందీ సబ్జెక్టు కు ఒకరు,సోషల్ స్టడీస్ సబ్జెక్టు కు ఒకరు, ఫిజికల్ సైన్స్ సబ్జెక్టు కు ఒకరు, ఫిజికల్ డైరెక్టర్ పోస్ట్ ఇద్దరు ఉన్నారు . వీరిని ప్రధానోపాధ్యాయురాలు పి. విజయ ఉపాధ్యాయులు టి. వి. రమణ, డి. శ్రీనివాస్, పి. శ్రీనివాస్ ఎం. సత్యనారాయణ అభినందనలు తెలియజేశారు.

### నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రికార్డులు పంపిణీ

పిఆర్టియు నక్కపల్లి మండల శాఖ ఆధ్వర్యం లో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగం పొంది మండలం లో కొత్తగా విధులు లో చేరిన వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు సర్వీస్ రికార్డులను ఉచితం గా మంగళవారం పంపిణీ చేశారు. నక్కపల్లి లో నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు మండల శాఖ అధ్యక్షులు టి. వి. రమణ, కార్యవర్గ సభ్యులు డి. శ్రీనివాసరావు, పి. శ్రీనివాస్, ఎం. సత్యనారాయణ తదితరులు చేతుల మీదుగా అందజేశారు.

## కాలువలు,చెరువులు సర్వే చేసి హద్దులు నిర్ణయించాలి

**మాకవరపాలెం అక్టోబరు 14, ప్రభాతవార్త**



రైతులకు సాగునీరు అందించే కాలువలు, చెరువులు సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని మండల టిడిపి నాయకులు తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు మంగళవారం మండల పరిషత్తు ఆవరణలో జరిగిన టిడిపి ప్రజాదర్బాలలో రైతులు వచ్చిన సమస్యల మేరకు కమిటీ స్పందించింది. దీనిలో భాగంగా మండల టిడిపి అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు, ప్రధాన కార్యదర్శి వబ్బలరెడ్డి వెంకటరమణ (గోవింద)ఆధ్వర్యంలో మండల నాయకులు తహసిల్దార్ బి.వెంకటరమణ కలిసారు. రైతులకు పంట భూములకు నీరు అందించే పంట కాలువలు చెరువులు ఆక్రమణ గురవుతున్నాయని, సర్వే చేసి సరిహద్దులు నిర్ణయించాలని మండల కమిటి కోరింది. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రైతులకు అత్యవసరమైన సాగునీటి కాలువలు చెరువులు అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. రెవిన్యూ అధికారులు దీనిపై స్పందించి సాగునీటి కాలువలకు చెరువులకు సరిహద్దులు నిర్ణయిస్తే అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉందన్నారు. మాకవరపాలెం మండలంలో ప్రధానంగా పాపయ్యపాలెం జాజిగాడు రిజర్వాయర్ కాలవ, మామిడిపాలెం జాజిగడ్డ రిజర్వాయర్ కాలువ సర్వే చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. ప్రధాన పంట కాలువలైన బూరుగుపాలెం ఛానల్ పైడిపాల ఛానల్, బయ్యవరం ఛానల్, కొమరవోలు రిజర్వాయర్ నుంచి తూటి పాల వచ్చే ఛానల్, సర్పానది నుంచి లచ్చెరువుకు వచ్చే మాకవరపాలెం ప్రధాన కాలువ, లచ్చన్నపాలెం మీదుగా బయ్యవరం రాళ్లకండి చెరుకు వెళ్లే కాలువను తదితర సాగునీరు ప్రవహించే కాలువను సర్వే చేపించి సరిహద్దులు నిర్ణయించి రైతులకు సహకరించాలని మండల టిడిపి కమిటీ తహసీల్దారును కోరింది. దీనిపై తాసిల్దార్ బి.వెంకటరమణ స్పందిస్తూ వర్షాలు తగ్గుముఖం బట్టి, వరి పంట తీసిన తర్వాత తప్పనిసరిగా రైతులకు అవసరమైన సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. సాగునీటి కాలువలకు సరిహద్దులు నిర్ణయించి, ఆక్రమణలను గుర్తించి రైతులకు న్యాయం చేస్తానని తహసిల్దార్ తెలియజేశారు. కార్యక్రమంలో మండల టిడిపి ఉపాధ్యక్షులు కేతిరెడ్డి చిరంజీవి, మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము, టిడిపి సీనియర్ నాయకులు పోతల రాంబాబు, దుబాసి వెంకటగిరి, వంటాకుల శ్రీరామమూర్తి, మిడతాన రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## బల్క్ డ్రగ్స్ పార్క్ వ్యతిరేక ఉద్యమానికి సిపిఐ మద్దతు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బల్క్ డ్రగ్స్ పార్కు వ్యతిరేకంగా రాజయ్యపేట గ్రామస్తులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన మత్స్యకారులు శాంతియుతంగా చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 31వ రోజుకి చేరుకున్నాయి .ఈ సందర్భంగా ఆందోళన చేస్తున్న మత్స్యకారులను మంగళవారం శిబిరం వద్ద కలసి సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని తెలిపారు. దీక్ష శిబిరాన్ని సందర్శించిన వారిలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజన్న దొరబాబు,కార్యవర్గ సభ్యులు జగ్గారావు, సన్యాసిరావు,జిల్లా సమితిసభ్యులు అర్జున్లు ఉన్నారు.

## గూగుల్ రాకతో రాష్ట్రంలో సర్వతో ముఖాభివృద్ధి: ప్రగడ

**ఎలమంచిలి**

**అక్టోబర్ 14, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. నియోజకవర్గంలోని అచ్యుతా పురంలో నీ రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా దేశంలోనే తొలిసారిగా గూగుల్ ఒక గిగా వాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ కు సంబంధించిన ఒప్పందం చేసుకున్న సందర్భంగా అచ్చుతాపురంలో మందు గుండు కాల్చి, స్వీట్లు పంచిపెట్టి సంబరాలు నిర్వహించారు. ఈ గూగుల్ డేటా సెంటర్ ద్వారా 1,33,000 కోట్ల రూపాయలు పెట్టుబడితో సుమారు రెండు లక్షల ఉద్యోగాలు కల్పించవచ్చని అన్నారు. చంద్రబాబు నాయుడు విజనరితో రాష్ట్రం లో పెట్టుబడులు ప్రవాహం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెరుగు బాపు నాయుడు, ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు, పుర్రె శ్రీనివాసరావు, కర్రీ రమణ, కూనిశెట్టి రమణ, లాలం రాజు, యాంద్ర అప్పలనాయుడు, లాలం సత్తిబాబు, నాయుడు, లాలం సురేష్, దేశంశెట్టి కాసుబాబు కాంద్రేగుల వెంకటరమణ, చొప్ప తాతారావు పాల్గొన్నారు.

## లార్వా నివారణకు గంభూషియా చేప పిల్లల విడుదల

**గొలుగొండ అక్టోబర్ 14, ప్రభాతవార్త**



దోమల వ్యాప్తిని అరికట్టేందుకు వాటి ఉత్పత్తి నివారించేందుకు నీటి కుంటలు బావిల్లో గంభూషియ చేప పిల్లలను సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి విడుదల చేశారు. పాత మల్లంపేట పంచాయతీలో మంగళవారం ఆరోగ్యశాఖ సిబ్బంది పర్యటించి దోమల వ్యాప్తిలో లార్వా ఉత్పత్తి ద్వారానే అధికమవుతుందని వాటిని నివారించేందుకు కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. దోమల ద్వారా అనేక వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని వాటిని ప్రాథమిక దశలోనే అరికట్టేందుకు గంబుషియా చేప పిల్లలు నిర్మూలిస్తాయన్నారు. ప్రజలు కూడా ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటించి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు గడ్డం ఆనంద్, వార్డు మెంబర్ బాబ్జి, ఆరోగ్యశాఖ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం కేసులో వైసీపీ రివర్స్ డ్రామా

**అనకాపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



నకిలీ మద్యం కుంభకోణం కేసులో వైసీపీ అడ్డగోలుగా దొరికిపోవడంతో ఇపుడు జగన్ రెడ్డి రివర్స్ డ్రామా మొదలుపెట్టారని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీశ్ అన్నారు. ఏదో విధంగా ప్రభుత్వంపై బురద జల్లడానికి నకిలీ మద్యం కుంభకోణం ద్వారా చంద్రబాబుపై మరో డ్రామా జోగి రమేష్ తో మొదలుపెట్టించాడని అన్నారు. నకిలీ మద్యం కుంభకోణం పై ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ తక్షణమే స్పందించి దోషులను ఎంతటి వారైనా, ఏ పార్టీ వారైనా చూడవద్దని, తక్షణమే అరెస్టులు చేసి కేసులు నమోద చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని అన్నారు. అందులో భాగంగానే తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వారి పేర్లు బయటికి రావడంతో పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని, ప్రభుత్వపరంగా సిట్ కమిటీ ఏర్పాటు చేసి లోతుగా విచారం చేయాలని ఆదేశించారని అన్నారు. ఇబ్రహీంపట్నం నుండి సామాగ్రిని ములకలచెరువు గోడౌన్ కి అన్ని ఏర్పాట్లు చేసి ఎక్సైజ్ శాఖ ద్వారా సాక్షి మీడియా విలేకరుల ముందే ఏర్పాటు చేసి దాడులు చేయించారని, కేవలం చంద్రబాబు కు నారా లోకేష్ కి సంబంధాలు ఉన్నాయని జోగు రమేష్ ప్రకటించడం వెనుక జగన్ రెడ్డి పాత్ర కనపడుతుందని అన్నారు. సిబిఐ విచారణకు జోగు రమేష్ డిమాండ్ చేయడం వెనుక అసలు కథ బయటపడిందని, జగన్ రెడ్డి పై ఉన్న సిబిఐ కేసులు, వివేకానంద రెడ్డి హత్య కేసు, సిబిఐ ఏమి చేయలేకపోయిందని ఉద్దేశంతో మద్యం కుంభకోణంలో ఉన్న మిథున్ రెడ్డి, నకిలీ మద్యం కుంభకోణం లో ఉన్న జోగి రమేష్ సిబిఐ పాట పాడుతున్నారని నాగ జగదీశ్ ఎద్దేవా చేశారు. రోజురోజుకీ వైసీపీ ఉనికి కోల్పోవడంతో వైసిపి తప్పుల మీద తప్పులు చేసి ప్రజల్లో అభాసుపాలు అవుతున్నారని నాగ జగదీష్ అన్నారు.

## చెక్కపై అబ్దుల్ కలాం చిత్రరూపం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**





మండలంలోని చిన్న దొడ్డిగల్లు గ్రామానికి చెందిన కార్పెంటర్, సూక్ష్మ కళాకారుడు దార్ల రవి మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా, టేకు చెక్కపై అబ్దుల్ కలాం రూపాన్ని అందంగా తీర్చిదిద్దాడు. దీనిని తయారు చేయడానికి రెండు గంటల సమయం పట్టిందని రవి తెలిపారు. ఈ చిత్రరూపాన్ని చూసిన పలువురు రవిని అభినందించారు.

## శ్రీ ధర్మశాస్త్ర రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ లోగో ఆవిష్కరణ

**గొలుగొండ అక్టోబర్ 14, ప్రభాతవార్త**



పాకలపాడు గ్రామంలో నూతనంగా స్థాపించిన శ్రీ ధర్మశాస్త్ర రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ లోగో ఆవిష్కరణ మరియు కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ వంకదార శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆధ్యాత్మికవేత్త, ప్రముఖ వ్యాపారవేత్త సూతపల్లి శ్రావణ్, సీనియర్ జర్నలిస్ట్ ప్రసాద్, శ్రీ వేమాంబిక స్వచ్ఛంద సంస్థ అధినేత బోలెం శివ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. మారుమూల గ్రామంలో శ్రీ ధర్మశాస్త్ర రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ అనే ఒకే వేదికపై ఐకమత్యంతో సేవా కార్యక్రమాలు చేసేందుకు కమిటీగా ఏర్పడడం సంతోష కరమైన విషయం అన్నారు. కమిటీ ద్వారా సేవా కార్యక్రమాలు అందించేందుకు నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ అభివృద్ధికి మీరు చేసే సేవా కార్యక్రమాల్లో నేను తోడు ఉంటానని ఆయన తెలియజేశారు. శ్రీ ధర్మశాస్త్ర రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ సమాజాన్ని గౌరవిస్తూ, సత్యం, ధర్మం, సేవా మార్గం చాటి చెప్పాలన్నారు. కమిటీ అధ్యక్షులుగా యిటంశెట్టి రాంబాబు, ఉపాధ్యక్షులుగా పోలిరెడ్డి నూకరాజు, సెక్రటరీగా మూకల అప్పలనాయుడు, సభ్యులుగా మాకిరెడ్డి అప్పలనాయుడు, మాకిరెడ్డి పాపమ్మ, పలిమెల నాగరాజు, లాలం రాము తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కామిరెడ్డి రామన్న, కిల్లాడ వెంకటరమణ సహా పలువురు ముఖ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించిన దాతలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్ రాయవరం మండలం గుర్రాజుపేట గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నాడు నేడు లో మంజూరు కాబడిన ఆర్వో ప్లాంట్ పనిచేయకపోవడం వలన విద్యార్థులకు మంచినీటి సౌకర్యం లేక చాలా ఇబ్బందులకు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఒకదాత ఆ ప్లాంట్ ను బాగు చేసి మంచినీటి సౌకర్యాన్ని కల్పించారు. ప్రధానోపాధ్యాయులు ఉన్నతాధికారులకు తెలియజేయగా ఈ విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు దాతలు సాగి రామరాజు విద్యార్థులు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అర్వో ప్లాంట్ మరమ్మతులు నిమిత్తము మెకానిక్ ని తీసుకొచ్చి చూపించగా మోటారు ఫిల్టర్లు పాడయినాయ్యని దాదాపుగా, రూ.36000 /వరకు ఖర్చవుతుందని చెప్పడంతో దాన్ని మరమ్మతులు చేసేందుకు ముందుకు వచ్చారు. రామ రాజు ముందుకు వచ్చి ఆయన సొంత నిధులు రూ. 36000/లు ఖర్చు చేసి, పాఠశాల విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కల్పించారు. మరమ్మత్తు చేయించి, విద్యార్థులకు తాగునీటి సదుపాయం కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీ.అప్పారావు , పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కె.శ్రీను , గ్రామ పెద్దలు,మాజీ సర్పంచ్ కురందాసు శ్రీను గారు, బుజ్జి , విద్య కమిటీ సభ్యులు,పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

Main tab page 8_Main tab page 8.qxd 10/14/2025 10:43 PM Page 1



## శివమణికి వీల్ చైర్ అందించిన ఎమ్మెల్యే

**చోడవరం, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



చోడవరం మండలం చోడవరం మండలం గౌరీపట్నం గ్రామానికి చెందిన ఎలిశెట్టి శివమణి సుమారు ఆర్ మాసాల క్రితం ప్రమాదానికి గురయ్యాడు దీంతో అతని నడుం దెబ్బతిన్నతో పాటు కాళ్ల చేతులు చచ్చు పడిపోవడంతో మంచం మీద ఉంటున్నాడు. దీంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు స్పందించి మంగళవారం అతని స్వగృహానికి వెళ్లి పరామర్శించి వీల్ చైర్ అందజేశారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కనిశెట్టి మచ్చిరాజు బొడ్డేటి నాగ గంగాధర్,సకురు కోటేశ్వరరావు,దొడ్డి కిషోర్, గౌరీపట్నం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో వణ్య జాతి మొక్కల ప్రదర్శ

**చోడవరం, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం బోటనీ విభాగం ఆద్వర్యంలో వన్య జాతి మొక్కల ప్రదర్శనను ప్రిన్సిపాల్ డా. పి .కిరణ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమలో ఇతర అధ్యాపకులు అందరూ పాల్గొన్నారు. వృక్షశాస్త్రము చదువుతున్న విద్యార్థులు అనేక వన్యజాతి మొక్కలను ప్రదర్శించి వాటి ఉపయోగాల గురించి వివరించారు. దీనిలో మన పూర్వీకులు ఉపయోగించిన అనేక మొక్కలను ఆకు కూరలను ప్రదర్శించారు. అనేక మొక్కలను ప్రదర్శించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు మెచ్చుకున్నారు.

## సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకోవాలి: ఇన్చార్జ్ తహశీల్దార్ రామారావు

**గొలుగొండ అక్టోబర్ 14, ప్రభాతవార్త**



రైతులు అర్జీదారుల పట్ల సిబ్బంది వ్యవహార శైలి మెరుగుపరచుకోవాలని ఇంచార్జ్ తహశీల్దార్ రామారావు అన్నారు. ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మండలానికి విచ్చేసిన ఆయన సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిబ్బంది వ్యవహార శైలి మెరుగుపరచుకోవాలని లేని పక్షంలో ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు. రైతులు, దరఖాస్తుదారులు పట్ల అనుసరిస్తున్న విధానం పై ఫిర్యాదులు వస్తే ఎటువంటి చర్యలు కైనా వెనకాడేది లేదని ఈ సందర్భంగా అన్నారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న వీఆర్వోలు, వీఆర్ఏలు ప్రజలకు అందుబాటులో ఉండాలని వారి సమస్యల పట్ల తక్షణ స్పందించాలని అన్నారు. పని విధానంలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వెంకటచైన్లు, ఆర్ఐలు, ఆఫీస్ సిబ్బంది,విఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలోనే అపూర్వ ఘట్టం..విశాఖ ఏవన్ హబ్‌గా ఒప్పందం

**చోడవరం, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



భారతదేశ చరిత్రలోనే ఒక అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైందనీ స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు అన్నారు. విశాఖనీ ఏఐ హబ్ గా తీర్చిదిద్దడానికి 15 బిలియన్ డాలర్ల గూగుల్ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒప్పందం చేసుకున్న సందర్భంగా మంగళవారం సాయంత్రం చోడవరంలో స్థానిక ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ రాజు ఆధ్వర్యంలో కూటమి నాయకులు కొత్త ఊరు జంక్షన్ లో సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఒప్పందం దేశ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. అందుకు దిక్సూచిగా నిలవగలదన్నారు. ఈ విషయంలో సహకరించిన ప్రోత్సహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి, కొణిదల పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి, నారాలోకేష్‌కి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాణాసంచ కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు బిజెపి అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కందర్ప రమణమూర్తి, టౌన్ టిడిపి ప్రెసిడెంట్ చిన్న, శివాలయం చైర్మన్ సురేష్, ఏడవక లక్షణ కుమార్, సకురు కోటేశ్వరరావు, షుగర్స్ కార్మిక నాయకుడు రామునాయుడు, పనస రెడ్డి, బాలి బోయిన దేవుడు, టి శ్రీను,ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు, చీపురుపల్లి సూర్యనారాయణ, ఎంపీటీసీ కొట్టాపు రూపా దేవి చిన్న, నేమాల ధనలక్ష్మి హరి తదితరులు పాల్గొన్నారు

## రెండు రేషన్ షాపులను తనిఖీచేసిన తహాశీల్దార్

**పాయకరావుపేట అక్టోబర్ 14 ,ప్రభాతవార్త**



మండలంలో చౌక డిపోల తనిఖీ కార్యక్రమానికి స్థానిక తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు శ్రీకారం చుట్టారు.మండలంలోని రేషన్ షాపులలో అవకతవకలు జరుగుతున్నాయన్న వార్త కథనాలపై స్పందించిన ఆయన మండలంలోని శ్రీరాంపురంలో గల రెండు చౌకు డిపోలు సహా రికార్డులను మంగళవారం తనిఖీ చేశారు. శ్రీరాంపురం గ్రామానికి కొద్దిగా దూరంలో ఉన్నఆ గ్రామ శివారు కొత్తూరులో రేషన్ ఉప పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఈ కార్యక్రమంలో భాగంగా అక్కడకు విచ్చేసిన తహసిల్దార్ మహేశ్వరరావుకు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.పరిశీలించిన మీదట శ్రీరాంపురం శివారుచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా తహసిల్దార్ మహేశ్వరరావు ఆ గ్రామ సమీపంలో గల పెట్రోల్ బంక్ ను కూడా తనిఖీ చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మత్స్యకారులను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుంది: సిపిఎం నేత "అప్పలరాజు"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దని గత 31 రోజులుగా మత్స్యకారులు ఆందోళన చేస్తున్నారు .పనులు ఆపించాలని , బల్క్ డ్రగ్స్ పార్క్ లో ఏర్పాటు చేసే కంపెనీలలో వాడే 5.27 మిలియన్ డాలర్లు వ్యర్థ రసాయన జలాలను( మెరైన్ అవుట్ పాల్ )సముద్రంలోకి వదలడానికి అక్టోబర్ 27 వతేదీన ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ టెండర్లు పిలవడానికి నోటిఫికేషన్ జారీ చేయడం ఎంత వరకు సమంజసమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. సీ ఆర్ జెడ్, కేంద్ర పర్యా వరణ అటవీ మంత్రిత్వ శాఖ అనుమతులు లేకుండా ఏవిధంగా టెండర్లు పిలుస్తారు అని ప్రశ్నించారు. గత ముప్పై ఒక రోజులు గా మత్స్యకారులు వేట లేకుండా, పనులు కు వెళ్ళకుండా ఆందోళన చేస్తున్న మత్స్యకారుల యొక్క మనోభావాలు, అభిప్రాయాలు ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోకుండా ఈ విధంగా టెండర్లు పిలవడం దారుణమని, మత్స్యకారులను పక్కదారి పట్టించడమేనని, వెంటనే మెరైన్ అవుట్ పాల్ టెండర్లు నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించిన తహసిల్దార్

**పాయకరావుపేట అక్టోబర్ 14 ప్రభాతవార్త**



మండలంలోని శ్రీరాంపురంలో తలెత్తిన స్మశాన వాటిక స్థల సమస్య విషయమై ఆ గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు భూ సేకరణకు ప్రతిపాదనలు రూపొందించనున్నట్లు స్థాని కతహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు తెలిపారు.ఈ మేరకు మంగళవారం ఆయన మండల టిడిపి నేత చించలపు ప్రదీప్, గ్రామ సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్, గ్రామ పెద్దలు సహా రెవెన్యూ, సర్వే విభాగాల సిబ్బందితో కలిసి ఆ గ్రామ స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించారు. గ్రామంలో స్మశానవాటికకు కేవలం మూడు సెంట్లు భూమి మాత్రమే ఉన్నందున శవ దహనం సహా కర్మకాండల ప్రక్రియలు చేపట్టడానికి ఏమాత్రం స్థలం సరిపో నందున స్మశాన వాటికకు ప్రభుత్వం అదనంగా స్థల సేకరణ చేపట్టాలన్న ప్రజా ప్రతినిధులు, గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు మండల రెవెన్యూ అధికార యంత్రాంగం స్థల సేకరణకు రంగం సిద్ధం చేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామంలోని స్మశాన వాటిక పక్కన గల సర్వే నెంబర్ 796 లో ఉన్న 26 సెంట్లు భూమిని పరిశీలిస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలను పరిశీలించిన మీదట 2013 భూ సేకరణ చట్టం (ల్యాండ్ అక్విజేషన్) ప్రకారం ఆ గ్రామ రైతు నుంచి భూ సేకరణకు ప్రతిపాదన రూపొందించిఉన్నట్లు తహసిల్దార్ మహేశ్వరరావు తెలిపారు.

## పనసారెడ్డికి ఘనంగా జన్మదిన వేడుకలు

**చోడవరం, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



చోడవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పనస రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కందర్పు రమణమూర్తి, టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, బాలిక ఉన్నత పాఠశాల చైర్మన్ గుమ్మడి సత్య సత్తిబాబు, శివాలయం చైర్మన్ సురేష్, టిడిపి యువ నాయకుడు సకురు కోటేశ్వరరావు, ఎంపీటీసీ కొట్టాపు రూపాదేవి చిన్న, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, బాలిబోయిన దేముడు పాల్గొన్నారు.

## కాఫీ రైతుల రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న మాజీ మంత్రి బాలరాజు

**గూడెం కొత్తవీధి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



మండలంలోని పెదవలస గ్రామంలో కాఫీ రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం 9వ రోజుకు చేరుకుంది. ఎన్.హెచ్ 516ఈ జాతీయ రహదారి నిర్మాణం పనుల కారణంగా తమ భూములు కోల్పోయిన 77 మంది రైతులకు తక్షణ నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ నిరసన కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు పాల్గొన్నారు. రైతులతో కలిసి దీక్షలో కూర్చునిన ఆయన కాఫీ రైతులకు న్యాయం జరిగే వరకూ నేను వారికి అండగా ఉంటాను అని తెలిపారు. రహదారి పనులు మొదలు పెట్టేసారు కనుక తక్షణమే నష్టపరిహారం చెల్లించాలన్నది కాఫీ రైతుల ప్రధాన డిమాండ్. ప్రభుత్వ నిర్లక్ష్యంతో తమ జీవనాధారం నశించిందని రైతులు వాపోతున్నారు.ఈ సందర్భంగా పలువురు రైతులు,సంఘ నాయకులు మాట్లాడుతూ నష్టపరిహారం లేకుండా పనులు కొనసాగితే, దీక్షలు మరింత ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు.

## రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా స్రవంతి

**ఏటపాక, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



మండల పరిధిలోని నందిగామ గ్రామంలో మంగళవారం రజక సంఘం సమావేశం గ్రామ అధ్యక్షులు ఐతంరాజు చంద్ర రావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు చాట పర్తి పోసి బాబు పాల్గొని మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి రజక సంఘాలను బలోపేతం చేస్తూ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా పునుగు పాటి స్రవంతిని అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా రజక సంఘం అధ్యక్షుడుగా ఏరుకొండ రామ్ ప్రసాద్ ని నియమిస్తూ నియామక పత్రాలను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చాట పర్తి శ్రీనివాస్ పాలకోడేటి సురేష్ పగిళ్ల అనిల్ దేవరకొండ రమాదేవి గాదిరాజు వెంకటేశ్వరావు గ్రామ నాయకులు నాగులంచు రామ్ ప్రసాద్ ముదిగొండ వెంకటరావు ఐతం రాజు రాంబాబు నకరికంటి సంతోష్ నాగులంచు కార్తీక్ ముదిగొండ సీత, అచ్చమ్మ, నాగులంచు కుమారి, బుచ్చమ్మ, రాజమ్మ పాల్గొన్నారు

## మంజూరైన పనులు వెంటనే పూర్తి చేయాలి

**రంపచోడవరం, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



ఏజెన్సీలోని రోడ్లు, వంతెనలు మంజూరైన వాటిని పనులు పూర్తి చేయించాలని రంపచోడవరం శాసన సభ్యులు, లెజిస్లేటివ్ చైర్మన్ మిరియాల శిరీష దేవి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ వారి దృష్టికి, రంపచోడవరం ప్రాజెక్ట్ అధికారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. అదేవిధంగా ఏజెన్సీ లోని మారుమూల గ్రామాలకు సంబంధించిన రహదారులు ఏర్పాటుకు ఫారెస్ట్ అనుమతులు అదేవిధంగా అభివృద్ధి పనులు ఏర్పాటు కొరకు జిల్లా కలెక్టర్ తో చర్చించడం జరిగింది.

## మారుమూల గ్రామాల్లో కలెక్టర్ పల్లెనిద్ర

**రాజవొమ్మంగి, అక్టోబరు 14, ప్రభాతవార్త**



అడ్డతీగల ఏకలవ్య ఇంగ్లిష్ మోడల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మంగళవారం సాయంత్రం సందర్శించారు. రాజవొమ్మంగి మండల కేంద్రంలో రాజవొమ్మంగి, అడ్డతీగల స్కూల్స్ కొనసాగేవి. దసరా సెలవులు తరువాత అడ్డతీగలకు స్కూల్ ను తరలించడం జరిగింది. అడ్డతీగల మండల కేంద్రానికి 25 కి. మీ దూరంలో ఉన్న వీరవరం పంచాయితీ చాకిరేవుల గ్రామంలో అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ రాత్రి పల్లెనిద్ర చేయడానికి వెళ్లారు. అక్కడ ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని తెలిసింది. గతంలో రంపచోడవరం ఐ. టి. డి. ఏ ప్రాజెక్టు అధికారిగా దినేష్ కుమార్ పని చేసే సమయంలో పల్లెనిద్ర కార్యక్రమాలను నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం జరిగేది. ఈకార్యక్రమంలో ఐ. టి. డి. ఓ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్, ప్రిన్సిపాల్ అరుణ్ పురోహిత్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఇ. ఇ శ్రీనివాసరావు, తహసీల్దారు దొరకయ్య అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలన కమిటీ పర్యటన

**చింతూరు అక్టోబర్ 14 ప్రభాతవార్త**



బాల్యవివాహాల నిర్మూలన కమిటీ సభ్యులు మంగళవారం చింతూరు మండలం బొడ్రాయిగూడెం గ్రామంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయకూడదని గ్రామస్తులకు తెలియజేశారు. బాల్య వివాహాల నిషేధ చట్టం 2006, సెక్షన్:15 ప్రకారం పెళ్లి చేస్తే నాన్ బెయిలబుల్ నేరమని అలాగే సెక్షన్:10 ప్రకారం బాల్య వివాహం జరిపించిన, నిర్వహించిన, ప్రణాళిక చేసిన , ఆదేశించిన వారందరికీ రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా విధించవచ్చు అని తెలియజేశారు. అంతే కాకుండా చిన్న వయసులో వివాహం జరపడం వలన తల్లికి మరియు బిడ్డకి ప్రమాదకరం అని తెలిపియున్నారు. చిన్న వయసులో గర్భం దాల్చడం వలన మాతా శిశు మరణాలు జరగడం , పిల్లలు తక్కువ బరువుతో పుట్టడం , పౌష్టికాహార లోపం, రక్తహీనత వంటి పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి అని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు ఎంపిడిఓ శ్రీనివాస్ దొర చింతూరు మండల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పి.జయలక్ష్మి పోలీస్ శాఖ నుండి కే.విజయ కుమార్, చింతూరు మండల డిప్యూటీ. ఎంపిడిఓ , సెక్టార్ పర్యవేక్షణ అధికారిణి పి.సంఘమిత్ర, ముకునూరు సచివాలయం సెక్రటరీ విద్యాసాగర్, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి మరియు విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌పై ఆందోళన వద్దు

### - పాడేరు డిఎస్‌పి షేక్ షాబాజ్ అహ్మద్

**అరకులోయ, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



అరకులోయ, అనంతగిరి, హుకుంపేట మండల ప్రజలు హైడ్రో పవర్ ప్రాజెక్టు పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, హైడ్రో పవర్ ప్రాజెక్టు కు సంబంధించిన పనులు నిలిపి వేయబడ్డాయని, దీనికి సంబంధించి గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టమైన ప్రకటన ఇచ్చినట్లు పాడేరు డి.ఎస్.పి సాబాజ్ అహ్మద్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైడ్రో పవర్ ప్రాజెక్టుపై ఆదివాసీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. దీని పైన ఎవ్వరు ఎటువంటి అపోహలు నమ్మవద్దని, ఎటువంటి ఆందోళనలకు గురికా వద్దని, హైడ్రో పవర్ ప్రాజెక్టు పనులన్నీ నిలిపివేయబడ్డాయన్నారు. అలాగే టూరిజం ముసుగులో ఎవరైనా గంజాయి వ్యాపారం చేస్తే వారిపైన ఉక్కు పాదం మోపి వారిపై పి ఐ టి, ఎన్ డిపిఎస్ యాక్ట్ మరియు ఫైనాన్షియల్ చేసి వారిని జైలు పాల్ చేసి వారి ఆస్తులని గవర్నమెంట్ కు స్వాధన్న పరుస్తామని తెలిపారు. అలాగే వారికి వస్తున్నటువంటి ప్రభుత్వ పథకాలన్నీ నిలిపివేయబడతాయన్నారు. రానున్న దీపావళి నేపథ్యంలో బాణసంచా విక్రయాలకు పోలీసు నుండి అలాగే సంబంధిత శాఖ నుండి అనుమతులను పొందాలని అన్నారు. అనుమతులు లేకుండా ఎవరైనా విక్రయిస్తే వాటిని నిలువ పరిచిన వాళ్లపైన పోలీసులు దాడి చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. టెంట్ లు విషయాలు గురించి కూడా సంబంధిత అధికారుల నుంచి అనుమతి తీసుకొని పోలీసు నుండి ఎన్ఓసి తీసుకొని పొందాలని అలాకాకుండా చేస్తే వారిపైన చట్టపరమైన చర్యలు ఉంటాయని డిఎస్పి హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐ ఎల్ హిమగిరి, ఎస్సై గోపాల్‌రావు పాల్గొన్నారు.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు.!

**నక్కపల్లి ప్రభాతవార్త**



బల్క్ డ్రగ్స్ పార్క్ ప్రక్రియ తక్షణమే రద్దు చేయాలని కోరుతూ రాజయ్యపేట తీర ప్రాంతంలో ఉన్న గంగమ్మ తల్లికి మత్స్యకార మహిళలు పసుపు ,కుంకుమ నీటిలో కలిపి బిందువులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చారు.

## నడిమి వీధిలో పోలీసుల కార్డెన్ సెర్చ్

**పాడేరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



పాడేరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల పాడేరు టౌన్ ఏరియా సమీపంలో ఉన్నటువంటి నడిమి వీధి గ్రామంలో మంగళవారం అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్ పి అమిత్ బర్దార్ ఉత్తర్వులు మేరకు పాడేరు పోలీస్ స్టేషన్ సిఐ డి దీనబంధు మరియు ఎస్ఐ ఎల్ సురేష్ ఆధ్వర్యంలో సెర్చ్ ఆపరేషన్, స్పెషల్ పోలీస్ పార్టీల సహకారంతో నిర్వహించారు. ఈ సెర్చ్ కార్యక్రమం లో భాగంగా నడిమి వీధి లో ఉన్నటు వంటి సుమారు 150 ఇండ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి వ్యాపారం చేయు నిమిత్తం వచ్చి, పాడేరు సమీప గ్రామాలై న నడిమి వీధి, చింతల వీధి, గొందూరు,బొక్కెల గ్రామాల్లో వ్యాపారం చేయడానికి వచ్చి నివాసం నిమిత్తం ఇండ్లను, షాపులను అద్దెకు తీసుకొని నివాసముంటున్నటువంటి రాజస్థాన్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఒడిస్సా తెలంగాణ మొదలైన రాష్ట్రాల లకు చెందిన వారి పూర్తి వివరాలను తెలుసుకోవాలన్నారు.

## ఉపాధి లబ్ధిదారులు ఈకేవైసీ తప్పనిసరి: ఏపీఓ రామ్ ప్రసాద్

**గూడెం కొత్తవీధి,అక్టోబర్ 14, ప్రభాతవార్త**



మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ( ఎంజిఎన్ఆర్ఇజిఎస్)లో భాగంగా ఉపాధి పొందాలనుకునే ప్రతి జాబ్ కార్డు కలిగి ఉన్న వ్యక్తికి ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాల్సిన అవసరం ఉందని ఏపీఓ రామ్ ప్రసాద్ తెలిపారు. ప్రస్తుతం ఉపాధి పనులు చేయాలంటే ముద్ర ఆధారిత హాజరు తప్పనిసరిగా అమలులో ఉన్నందున, శ్రామికుల ఈ కేవైసీ పూర్తవ్వకపోతే వారికి పని అవకాశాలు లభించవు. ఇతర ప్రభుత్వ పథకాల మంజూరులోనూ ప్రధాన పాత్ర పోషిస్తున్నందున, అది చెల్లుబాటు కావాలంటే ఈ కేవైసీ అవసరం అని స్పష్టం చేశారు.

## జీ.కే వీధిలో సులభ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన

**గూడెం కొత్త వీధి,అక్టోబర్ 14, పభాతవార్త**



జీ.కే వీధి మండల కేంద్రంలో మంగళవారం అత్యంత ఉత్సాహంగా సులభ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ ప్రాజెక్టు జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి మండల పార్టీ అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీటీసీ కిముడు శివరత్నం యొక్క 15 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న సులబ్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అనేక మంది ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. జీకే వీధి సర్పంచ్ కొర్ర సుభద్ర,వంచుల సర్పంచ్ వనపల కాసులమ్మ, గుమ్మిరేగుల సర్పంచ్ ముర్ల కమలమ్మ లకవరపేట సర్పంచ్ వీరేంద్ర ప్రసాద్, దేవరపల్లి సర్పంచ్ సిరి బాల బుజ్జి బాబు,ఎంపీటీసీలు పసుపులేటి నాగమణి, కంకిపాటి సత్యనారాయణ, కొర్ర బీమా రాజు, వైసీపీ మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సీలేరు పంప్‌స్టోరేజ్ ప్రాజెక్ట్ రద్దు

### - కాఫీ రైతుల నష్టపరిహారంపై తీర్మానం మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల ఏకగ్రీవ నిర్ణయం

**గూడెం కొత్త వీధి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**




మండలంలో సీలేరు ప్రతిపాదిత పంప్‌స్టోరేజ్ ప్రాజెక్ట్‌ను రద్దు చేయాలని మండల సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మంగళవారం జరిగిన సమావేశానికి ఎంపీపీ బోయిన కుమారి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా గాలికొండ ఎంపీటీసీ సభ్యుడు బుజ్జిబాబు మాట్లాడుతూ,"పంప్‌స్టోరేజ్ ప్రాజెక్ట్ వల్ల స్థానికులకు తీవ్రమైన నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ప్రజల జీవనాధారాలను భంగపెట్టి అభివృద్ధి కొనసాగించడం సరైనది కాదు అని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలకు సభ్యుల నుంచి సంపూర్ణ మద్దతు లభించడంతో, ప్రాజెక్టును రద్దు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయబడింది. అలాగే, జాతీయ రహదారి నిర్మాణం వల్ల నష్టపోయిన కాఫీ రైతులకు తక్షణ నష్టపరిహారం చెల్లించాలి అని ఎంపీపీ బోయిన కుమారి కోరారు. మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న సమస్యలను సంబంధిత శాఖలు పరిష్కరించాలన్న సూచనలు సమావేశంలో తీసుకొచ్చారు.ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి బాలసుందర బాబు, ఎంపీడీవో రమణబాబు, తహసీల్దార్ అన్నజీరావు,ఏడబ్ల్యుఓ వినాయకరావు, హౌసింగ్ ఎఈ లక్ష్మీ విమల, ఏపీవో రాంప్రసాద్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## యువత గంజాయి పట్ల అప్రమత్తంగా ఉండాలి: సి.ఐ

**ఎటపాక, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



గంజాయి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి అని సిఐ కనప రాజు అన్నారు. మండల కేంద్రంలో గల వై.టి.సి నందు మంగళ వారం జరిగిన గంజాయి పై అవగాహన కార్యక్రమం లో పాల్గొని ఆయన మాట్లాడారు. యువత గంజాయి పట్ల అప్రమత్తంగా ఉంటూ తల్లిదండ్రులకు మంచి పేరుప్రతిష్టలు తీసుకురావాలి అని అలాగే గౌరవం, సమాజం పట్ల బాధ్యతగా ఉండాలి అని సూచించారు. బ్రతకడం కోసం గంజాయి కి బానిస కావద్దని అన్నారు. దాని వలన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి అని గంజాయి మత్తులో పడి ఏమి చేస్తున్నామో తెలియని స్థితిలో యువత ఉండకూడదు అని అన్నారు. గంజాయి రవాణా పై ఎటువంటి సమాచారం ఉన్న దగ్గర లో ఉన్న పోలీసు వారికి సమాచారం అందించాలి అని అన్నారు.. అదేవిధంగా యువత అంతా వృత్తి ట్రైనింగ్‌లో మంచి తర్ఫీదు పొంది భవిష్యత్ కు పునాది వేసుకోవాలి అని అన్నారు., చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది, వై.టి. సి సిబ్బంది దుర్గా ప్రసాద్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో రెండవ జాతీయ సెమినార్

**జీ.కే వీధి/చింతపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లి రెండవ జాతీయ సెమినార్ ప్రధాన అంశం దేశాన్ని పరివర్తన చేయడం, ఆవిష్కరణలు, సవాళ్లు, అవకాశాలు అనే అంశంపై మంగళవారం పరిశోధనా పత్రాలను సమర్పించడం జరిగింది.ఈ జాతీయ సెమినార్ కు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ భారతి అధ్యక్షత వహించారు ప్రధాన వక్తలు ఈరోజు ముగింపు సందేశాన్ని వివరించారు ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ కె కనక కుమార్ చాంద్ మరియు కె వి కె చాంద్ పరిశోధన పత్రాలను పరిశీలించి భారతదేశానికి కావలసిన పరిజ్ఞానాన్ని సంస్కరణలను ఆవశ్యకతను పరిశోధకుల కృషిని అభినందించారు.ఈ సెమినార్ లో భాగంగా విద్యార్థిని విద్యార్థులచే పోస్టర్ ప్రజెంటేషన్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పీఎం ఉష కోఆర్డినేటర్ వి రమణ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాస పాత్రుడు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు వివిధ కళాశాల అధ్యాపకులు పాల్గొని విజయవంతంగా సెమినార్ కార్యక్రమాన్ని ముగించారని ప్రిన్సిపాల్ వివరించారు.

## డిగ్రీకళాశాలలో కృత్రిమ మేధస్సుపై జాతీయ సదస్సు

**చింతూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్రం మరియు కంప్యూటర్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై జాతీయ సెమినార్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఇన్ఫోసిస్ హెచ్ఆర్ మేనేజర్ కుంజ కిరణ్ కుమార్ ప్రధాన వక్త గా విచ్చేసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది సమస్యలను నేర్చుకుని పరిష్కరించే సామర్థం అనీ,1956లో జాన్ మేకార్తి తి। ను మొట్టమొదటిసారిగా పరిచయం చేశారని, ద్వారా మెడికల్ ఫీల్డ్, టెలి కమ్యూనికేషన్, ఏఐ గేమింగ్ వివిధ రకాలుగా ఉపయోగపడుతుందని, ఆధునిక ఉదాహరణలలో చాట్ జిపిటి, గూగుల్ జెమిని, బృహ క్లాడ్‌లను వివరిస్తూ కృ, ఏఐ సాంకేతికతను మానవాళి అభ్యుదయానికి వినియోగించుకోవడానికి తగిన వివేకం అలవర్చుకోవాలన్నారు. అనంతరం ముఖ్య అతిధి కుంజ కిరణ్ కుమార్‌ని అధ్యాపకులు,విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సమిత్రా సర్వే పూర్తి చేయాలి.. అధికారులకు సూచించిన డిపిఓ..

చీపురుపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి పంచాయతీల వారీగా నిర్వహిస్తున్న సమిత్ర సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జున రావు పంచాయతీల కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. మంగళవారం చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో డివిజనల్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. చీపురుపల్లి, గరివిడి, మెరక ముడుదాం, గుర్ల, ఆముదాల వలస, వంగర, సంతకవిటి, రాజాం, మండలాల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో రివ్యూ జరిపారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి మూడు విడతలుగా జరపవలసిన సర్వేలో ఇచ్చిన నివేదిక మేరకు జరిపిన సర్వే వివరాలను పంచాయతీలు వారికి తెలుసుకున్నారు. చీపురుపల్లి ఎంపీడీవో ఐ సురేష్, ఏవో ప్రవీణ్ కుమార్, ఏడు మండలాల పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## విధ్వంసం మీదా..మాదా..? దేశం నేతలకు వైకాపా ప్రశ్న

చీపురుపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త



రాష్ట్రంలో విధ్వంసకర పాలన జరుపుతున్నది మీరా.. మేమా.. అంటూ స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూటమి పాలకులను ప్రశ్నించారు. మంగళవారం చీపురుపల్లి వైస్సార్ పార్టీ కార్యాలయంలో జిల్లా వైస్సార్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇప్పిలి అనంతం, జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు పత్రికా సమావేశంలో మాట్లాడారు. చీపురుపల్లి శాసనసభ్యులు కళావెంకటరావు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోసం, శాసనమండలి ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ కోసం మాట్లాడుతూఉత్తరాంధ్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విమర్శలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా విజయనగరంలోను నర్సీ పట్నంలోను, పాడేరులోను, పార్వతీపురంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే పేదలకు, మధ్య తరగతి వారికి డాక్టర్ విద్య అందిద్దాము అనుకుంటే అది ఉత్తరాంధ్ర విధ్వంసమా అని వారు ప్రశ్నించారు. నేడు చంద్రబాబునాయుడు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ చేస్తే అది అభివృద్ధి అని మీరు మాట్లాడు తూ ప్రజలను తప్పుతో పట్టిస్తున్నారు. ఉత్తరాంధ్ర విద్యార్థులు కూటమి ప్రభుత్వ కుటిన రాజకీయాలను గమనిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన మీ అభివృద్ధి. చీపురుపల్లి నుండి ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన మా నాయకుడు బొత్స సత్యనారాయణ అభివృద్ధి పనులు ప్రజలు మా నాయకులు మంత్రి బొత్స సత్యనారాయణ ఉత్తరాంధ్ర కొరకు చేసిన అభివృద్ధి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఈ ప్రాంతానికి మీరు చేసిన అభివృద్ధి ఏమిటన్నది ప్రజలు గమనిస్తున్నా రన్నారు. కళావెంకటరావు మా నాయకులు బొత్స సత్యనారాయణ గని విమర్శించే ముందు, మీరు 1983 నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసారు. ప్రస్తుతం కూడా ఎమ్మెల్యేగాఉన్న మీరు ఏం వరగపెట్టారన్నారు. జిల్లా వైస్సార్ పార్టీ జెనరల్ సెక్రటరీ ఇప్పిలి అనంతం, జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, పేరిపి సర్పంచ్ కోరాడ పృథ్వి రాజ్, సీనియర్ నాయకులు కర్రోతురమణ, స్కూల్ చైర్మన్ గవిడి సురేష్ పాల్గొన్నారు.

## హత్య ఆరోపణలపై పరిశీలన : ఎస్సై ఎల్ దామోదర్‌రావు

చీపురుపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త



చీపురుపల్లి మండలంలోని పురే వలస సమీపంలో నేలబావిలో శవమై తేలిన ఎలకల రాము (26) అనే యువకుడి మరణం పైన వారి తల్లిదండ్రులు బంధువులు వ్యక్తపరుస్తున్న అనుమానాలపై సమగ్ర పరిశీలన జరుపుతున్నామని చీపురుపల్లి ఎస్సై దామోదర్‌రావు వివరించారు. మంగళవారం పాత్రికేయులైన మాట్లాడుతూ తమ కుమారుడి సహజమరణం కాదంటూ వారి తల్లిదండ్రులు వ్యక్తపరిచిన అనుమానాల పైన అదే కోణంలో దర్యాప్తు జరుగుతున్నమన్నారు. పూర్తిస్థాయి పరిశీలన జరిపి బాధితులకు న్యాయం చేయుటకు కృషి జరుపుతామన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎంపీపీ ప్రమీల

పాచిపెంట, అక్టోబర్ 14, ప్రభాతవార్త



మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపీపీ బి.ప్రమీల మంగళవారం సందర్శించారు. పాఠశాలలో కల్పిస్తున్న వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నిరుపయోగంగా ఉన్న ఆర్ఓ ప్లాంట్‌ను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు సురక్షిత త్రాగునీరు అందించాలన్న ఉద్దేశంతో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈమె వెంట వైస్ ఎంపీపీ మీసాల నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

## జడ్పీహెచ్ఎస్ స్కూల్ సందర్శించిన కలెక్టర్

రామభద్రపురం,అక్టోబర్ 14, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి అరికతోట గ్రామం జడ్పీహెచ్ఎస్ స్కూల్ సందర్శించారు. అక్కడ తాగే నీరుని పరిశీలించారు. స్కూల్ ఆవరణలో ఉన్న మొక్కలు నాటి వాటి సంరక్షణ చేయాలని చెప్పారు. మిడ్ డే మీల్స్ నాణ్యతను పాటించాలని చెప్పారు విద్యార్థులకు మెరుగైన నాణ్యత విద్య అందించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రత పాటించాలి అన్నారు విధి నిర్వహణలో అలసత్వం ఉండరాదని అన్నారు మంచి ఫలితాలు విద్యార్థులు సాధించేటట్లు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ఉన్నత పాఠశాలను ఎలిమెంటరీ స్కూల్‌ను సందర్శించారు.

## ఉల్లాస్ అక్షరాంధ్ర రెండో విడత వాలంటీర్లకు శిక్షణ

పాచిపెంట, అక్టోబర్ 14, ప్రభాతవార్త



ఉల్లాస్ అక్షరాంధ్ర రెండో విడత కార్య క్రమంలో భాగంగా మండల కేంద్రమైన పాచి పెంటలో వెలుగు కార్యాలయంలో వాలంటీర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఓ బివిజె పాత్రో మాట్లాడుతూ మండలంలో సుమారు 3 వేలు మంది మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దలని, ప్రాథమిక చదవడంతో పాటు ఆర్థిక అక్షరాస్యతపై కూడా అవగాహన కల్పించాలని కోరారు. వాలంటీర్లకు ఏవిధంగా బోధించాలి అనేది వీడియోలు ద్వారా అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి వాలంటీర్‌కు బోధనకు సంబంధించిన పుస్తకాలు అందజేశారు. వెలుగు ఏపీఎం రెడ్డి శ్రీరాములు, ఏంఈఓ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## రామతీర్థంలో ఘనంగా సుందరకాండ పారాయణ

నెల్లిమర్ల, అక్టోబర్ 14, ప్రభాతవార్త




ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం శ్రీ రామ స్వామి వారి దేవస్థానంలో ఎం.ఎస్. రామారావు గానం చేసిన సుందరకాండని. విశాఖపట్నానికి చెందిన సరిపల్లి భాస్కరమ్మ,వారి శిష్య బృందం మంగళవారం గానం చేశారు. ఈ బృందం సభ్యులు వివిధ దేవాలయాల్లో, క్షేత్రాలలో, బృంద సభ్యుల గృహాలలో 108 సార్లు సుందరకాండ గానాన్ని ఇప్పటివరకు పారాయణ చేశారు. 108 పూర్తయిన తర్వాత రామతీర్థంలో తిరిగి మంగళవారం ప్రారంభించారు. ఇప్పటికి నాలు గు సార్లు సుందరకాండ పారాయణను 108 సార్లు చొప్పున పూర్తి చేసినట్లు బృంద ప్రతినిధి సరిపల్లి భాస్కరమ్మ తెలిపారు. ఈ కార్యక్రమం లో సుమారు 50 మంది భక్త బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ రామస్వామి వారి దేవస్థానంకార్యనిర్వాహణాధికారి వై.శ్రీనివాసరావు పర్యవేక్షించారు. భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల్లో తనిఖీలు నిర్వహించాలి

జిల్లా ఎన్ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ రామచంద్రరావు

భోగాపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త




మద్యం దుకాణాల్లో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని జిల్లా ఎన్ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ పైడి రామచంద్రరావు ప్రొహిబిషన్ ఎక్సైజ్ అండ్ స్టేషన్ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను సందర్శించారు. సీఐ మరియు ఎస్సైలతో క్రైమ్ రివ్యూ జరిపి అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన మద్యం అందించే క్రమంలో మద్యం దుకాణాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలన్నారు. అలాగే మద్యం దుకాణాల గురించి అన్ని అనుమానిత ప్రదేశాల వద్ద దాడులు నిర్వహించి వాహనాలను తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రవికుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఖార్ఖానాల యజమానులకు అధికారులు నోటీసులు

సాలూరు అక్టోబర్ 14 ప్రభాతవార్త

వార్త ప్రభావం



సాలూరు పట్టణ పరిధిలో ఉన్న స్వీట్ బేకరీలు ఇంకా హోటల్స్ ఆహార కార్ఖానాల యజమానులకు మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నోటీసులు జారీ చేశారు. వార్త దినపత్రికలో వచ్చిన "ఖార్ఖానాల స్వీట్ ఈజ్ జనాలకు ఇంజ్యురియస్ హెల్త్" అనే కథనానికి స్పందించిన ప్రజారోగ్య అధికారులు మంగళవారం ఉదయం యజమానులకు హెచ్చరికలు జారీచేశారు.ఖార్ఖానాలలో తినుబండారాలు తయారు చేయడానికి ఉపయోగించబడిన రంపం పొట్టు, ఊక వీటి నుండి వెలువడిన పొగ ద్వారా వాయు కాలుష్యమై ప్రజలు ఆరోగ్యాన్ని నష్ట కలుగుతున్నందున గుర్తించారు. అలాగే పట్టణ పరిధిలో ఉన్న 15 షాపులకు నోటీసులు జారీ చేసి 24 గంటల లోపల మున్సిపల్ కార్యాలయానికి వచ్చి తమ సంజాయిషీ చెప్పుకోవాలని వార్నింగ్ ఇచ్చారు. అంతేకాకుండా నోటీసులు అందుకున్న వారు ఏడు రోజుల్లో స్వీట్ బేకరీలు హోటల్స్ కార్ఖానాలో వాడే ఊక, రంపంపొట్టు,కట్టెల పొయ్యిలు తొలగించి గ్యాస్ స్టవ్ లు వాడాలని అలాగే ఈ హెచ్చరికలు బేఖాతర చేసినవారికి వ్యాపారాల లైసెన్సులు రద్దు చేస్తామని అలాగే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని శానిటరీ ఇన్స్పెక్టర్ గట్టిగా వార్నింగ్ ఇచ్చారు.

## భారీ వర్షాలతో ఏడోంపులు గెడ్డ ఉగ్రరూపం -2 గ్రామాలకు రాకపోకలు కట్

రామభద్రపురం,అక్టోబర్ 14, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని పాతరేగ, కొత్తరేగ గ్రామాల మధ్య ఉన్న ఏడొంపులగెడ్డ సోమవారం కురిసిన వర్షాలకు ఉధృతంగా ప్రవహించడంతో రెండు గ్రామాల రాకపోకలు స్తంభించాయి. దీంతో కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లాల్సిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండల కేంద్రంతోపాటు ఇతర గ్రామాల్లో కూడా భారీ వర్షాలు కురిసాయి. దీంతో ఈ ఏడొంపులగెడ్డ ఒక్కసారిగా ప్రవాహం పెరగడంతో ఈ పాతరేగ, కొత్తరేగ గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతీ ఏటా ఈ వర్షాకాలంలో ఈ సమస్య తలెత్తుతోందని, ఇక్కడ కాజ్వే నిర్మాణం చేయాలని అధికారులను ఎన్నిసార్లు కోరినా ఫలితం లేకపోతోందని కొత్తరేగ గ్రామానికి చెందిన కోట అప్పలనాయుడు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్తరేగ, గ్రామాల మధ్య కాజ్వే నిర్మాణం చేపట్టాలని కోరారు.

## జీఎస్టీ తగ్గించడం సామాన్యులకు వరం

కొమరాడ,అక్టోబర్14, ప్రభాతవార్త



జిఎస్టీ తగ్గించడంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని కొమరాడ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఉదయ శేఖర్ పాత్రుడు ఆధ్వర్యంలో మంగళవారం గుమడ, కోటిపాం గ్రామ పంచాయతీలలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేద మధ్య తరగతి వర్గాలకు జీఎస్టీ తగ్గించడంతో రూ.15,000 వరకు ఆదా అవుతుందని తెలిపారు. పంచాయితీ కార్యదర్శి వెంకటరమణ, సిబ్బందితోపాటు గుమడ సర్పంచ్ గాయత్రి తెదేపా నాయకులు రాఘవేంద్రరావు, భానుజీ రావు, బలరాం, జగదీష్, బత్తిలి శ్రీనివాసరావు, నూకరాజు, దత్తి ధర్మ, పడాల హరిప్రసాద్, బురిడి వేణు, కాళిదాస్, అప్పలనాయుడు, గాంధీ, శరత్ వెంకటనాయుడు, జనసేన మండల పార్టీ కన్వీనర్ శ్రీకర్ ఏఎంసి వైస్ చైర్మన్ గార గౌరీ శంకర్, బుజ్జి, అనంత, బిజెపి మండల అధ్యక్షుడు సురేష్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనానికి మరమ్మతులు చేపట్టండి..

కొమరాడ,అక్టోబర్ 14, ప్రభాతవార్త



మండలంలో విక్రంపురం గ్రామంలో ఉన్న అంగన్వాడీ భవనం మరమ్మత్తులకు నోచుకోక పిల్లలు మరో పంచన ఉండ వలసి వస్తుందని కురుపాం ఏఎంసి వైస్ చైర్మన్ గార గౌరీ శంకర్ అన్నారు. ఆయన జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా ఫిర్యాదుల విభాగానికి సోమవారం ఈ మేరకు దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. అంగన్వాడి భవనం మరమ్మతులను చేపట్టి పిల్లలకు సౌకర్యం కల్పించాలని కోరినట్లు తెలిపారు. అంగన్వాడీ సెంటర్‌ను స్థానికంగా ఉన్న ఎంపీపీ స్కూళ్లలోనే నిర్వహించడం వల్ల విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవు తున్నారని అన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి దీనిపై చర్యలు చేపట్టాలని కోరారు.

## అధికారులు పని తీరు మార్చుకోండి : ఎంంసి చైర్మన్ కళావతి

కురుపాం,అక్టోబర్14 ప్రభాతవార్త



మండలంలో అధికారులు పనితీరు బాగో లేకపోవడం వల్లే కూటమ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఏఎంసీ చైర్మన్ కద్రక కళావతి అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ జె.ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో ఎంపీపీ శెట్టి పద్మావతి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ సమావేశనికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఐటీడీఏ ఎఈ మాట్లాడుతున్నప్పుడు పలువురు సర్పంచులు గిరి శిఖర గ్రామాల్లో ఎప్పుడో పనులు ప్రారంభించి నేటికీ పూర్తి చేయకపోవడంతో కనీసం గిరిజన ప్రజలు రాకపోకలు సాగించడానికి కూడా వీలు లేకుండా ఉందని ఇప్పటికైనా రోడ్లు పూర్తిచేసి ప్రజలకు రాకపోకలు సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే శివన్నపేట ఎంపీటీసీ వి.బంగారు నాయుడు మాట్లాడుతూ సంవత్సరం క్రితం చేసినటువంటి పనులకు నేటికీ బిల్లులు చేయకపోతే ఎలా అని ప్రశ్నించారు. గుజ్జువాయి సర్పంచ్ హెచ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ మా పంచాయతీ పరిధిలో జరుగుతున్నటువంటి రోడ్లన్నీ కూడా ఒక్క కాంట్రాక్ట్ కే ఇచ్చిన నేపథ్యంలో ఎక్కడా కూడా పని పూర్తి చేయకుండా కొబ్బరికాయ కొట్టి విడిచి పెట్టారని తక్షణమే రహదారి నిర్మాణ పనులు చేపట్టేలా అధికారులు కాంట్రాక్టులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారులు రాసుకొని పరిష్కారం అయ్యేలా చర్యలు పట్టాలని వారి సమక్షంలో లేనివైతే ఉన్నతాధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేసి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తహసిల్దార్ కె.జయ జడ్పిటిసి జి.సుజాత, జిల్లా కో ఆప్షన్ సభ్యులు షేక్ నిషార్, వైస్ ఎంపీపీ బి.అన్నాజీరావు, వివిధ శాఖల మండల అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## సర్వసభ సమావేశంలో డమ్మీ ప్రజాప్రతినిధులు హల్చల్..

సర్వసభ సమావేశంలో ప్రజాప్రతినిధులు అధికారులు ఉండి సమస్యలను సభ్యులు అధికారులు దృష్టికి తీసుకురావాలి కానీ కురుపాం సర్వసభ సమావేశంలో వింత పోకడగా కొనసాగుతుంటది అదే విధంగా మంగళవారం జరిగిన సర్వసభ సమావేశంలో కూడా ఉదయపురం సర్పంచ్ బి.అరుణ్‌కి బదులుగా ఆమె యొక్క భర్త అధికారులకు సమస్యలపై నిలదీశారు. అలాగే తిత్తిరి సర్పంచ్ బి.గౌరీకి బదులుగా ఆమె కుమారుడు అధికారులకు సమస్యలపై నిలదీయడం జరిగింది. అంతేకాకుండా చాలామంది ప్రజాప్రతినిధులకు బదులుగా వారి బంధువులు, మాజీ ప్రజాప్రతినిధులు కూడా సమావేశములో కూర్చుని ఉండడంతో నియంత్రించవలసిన అధికారి చోద్యం చూస్తుండడంతో పలువురు మండల అధికారులు ఆశ్చర్యార్థకంగా చూసి తప్పనిసరి పరిస్థితుల్లో సమాధానం చెప్పవలసి వచ్చింది.

## అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ రామ సుందర్ రెడ్డి

దత్తిరాజేరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త



మండలంలోని ఎస్ బూర్జు వలస మోడల్ అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ రామసుందర్ రెడ్డి మంగళవారం అకస్మాకంగా తనిఖీ చేశారు. కేంద్రంలో ఉన్న పిల్లల హాజరు రికార్డు, పిల్లలు ఎత్తు బరువులు రికార్డు స్టాక్ రికార్డు పరిశీలించారు అంగన్వాడీ సెంటర్ మౌలిక సదుపాయాలు తనిఖీ చేసి సంతృప్తి చెందారు. సెంటర్లో ఉన్న త్రాగునీరుని పరిశీలించారు. పిల్లలకు పెట్టిన భోజనాన్ని రుచి చూసి సంతృప్తి చెందారు. పిల్లలు చాలా ఏక్టివ్‌గా ఉన్నారని రోజువారి పిల్లలకు చెప్పిన పిపి వన్ పిపి టు సిలబస్ చెప్పాలన్నారు అంగన్వాడీ కేంద్ర కార్యకర్త పనితీరు సంతృప్తిగా ఉందన్నారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి మాణిక్యాల నాయుడు పాల్గొన్నారు.

## జి.ఎస్.టి రేట్లు తగ్గింపుతో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం: ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ బంగార్రాజు

నెల్లిమర్ల, అక్టోబర్ 14, ప్రభాతవార్త



జిఎస్‌టి రేట్ల తగ్గింపుతో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్చార్జ్ బంగార్రాజు అన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిఎస్టి రేట్ల బ్రోచర్ను ఆవిష్కరించారు. బంగార్రాజు మాట్లాడుతూ "పేద, మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డిఏ ప్రభుత్వం. ప్రతి కుటుంబానికి 15,000 వేలు వరకు ఆదా చేసిందని అన్నారు. వినియోగదారుల వస్తువులపై జీఎస్టీ 28% నుంచి 18%కి తగ్గించడంతో టీవీలు, ఫ్రిజ్‌లు, ఏసీలు, డీష్ వాషర్లు వంటి 375 వస్తువులు ఇప్పుడు మరింత సరసమైన ధరల్లో అందుబాటులోకి రానున్నాయని అన్నారు. టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ నార్త్ నియోజకవర్గ పరిశీ లకులు సువ్వాడ రవిశేఖర్, పార్లమెంట్ అధికార ప్రతినిధి గేదెల రాజారావు, నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజినీ, టౌన్ అధ్యక్షులు లెంక అప్పలనాయుడు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో రామ కృష్ణ రాజు, మునిస్పల్ కమిషనర్ టీ.జయరాం, డిప్యూటీ ఎంపీడీవో శంకర్ జగన్నాథం, ఏవో పి.సుదర్శనం సచివాలయం సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు ఆల్తి శ్రీనివాసరావు, బొంతు వెంకటరమణ, కరుమజ్జి గోవిందరావు, పోతల రాజప్పన్న, కాళ్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

## మందు బాబులకు ఎక్సైజ్ సురక్ష యాప్‌పై అవగాహన ఎక్సైజ్ సిఐ డి.పద్మావతి

బలిజిపేట అక్టోబర్ 14ప్రభాత వార్త

గౌరవ డిప్యూటీ కమీషనర్ అండ్ అసిస్టెంట్ కమీషనర్ విజయనగరం మరియు పార్వతీపురం జిల్లా గౌరవ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ వారి ఆదేశాల మేరకు గౌరవ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు నూతనంగా ప్రవేశపెట్టిన ఏపి ఎక్సైజ్ యాప్‌ను సురక్ష యాప్‌ను ప్రజలందరూ డౌన్లోడ్ చేసుకోవాలని మరియు లైసెన్స్ పి4 షాపుల నందు కొనుక్కొనే ప్రతి మద్యం బాటిల్‌ను ఈ యాప్ ద్వారా స్కాన్ చేసుకొని మద్యం నాణ్యతను తనికీ చేసుకోవాలని, గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించరాదని సీతానగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి తెలియజేసినారు. సదరు షాప్ యజమానులకు చట్టంలో గల నియమ నిబంధనలను పాటించాలని, మధ్యాన్ని ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలని, ఎక్కడైనా గొలుసు దుకాణాలు గాని, పొరుగు రాష్ట్రాలకి చెందిన అక్రమ మద్యం (నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్) గాని, నాటుసారాయి గాని ఏమైనా ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 14405కి లేదా 9440902373 నెంబర్‌కి తెలియపరచాలని తెలియజేసినారు.

## కన్నుల పండువగా తెప్పోత్సవం

విజయనగరం, అక్టోబరు 14, ప్రభాతవార్త ప్రతినిధి



విజయనగరం ఇలవేల్పు, ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి తెప్పోత్సవం మంగళవారం సాయంత్రం కన్నుల పండువగా జరిగింది. తన పుట్టినిల్లైన పెద్దచెరువులో పైడిమాంబ హంసరూపంలోని పడవపై మూడుసార్లు విహరించి, భక్తులను ఆశీర్వదించారు. ఈ వేడుకను తిలకించి భక్తులు పులకరించారు. అంతకుముందు అమ్మవారి వనం గుడి వద్ద వేద పండితుల ఆధ్వర్యంలో వేదసభ నిర్వహించారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## పిజిఆర్ఎస్ పై దృష్టి సారించాలి: సబ్ కలెక్టర్ వైశాలి

మక్కువ అక్టోబర్ 14 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా సబ్ కలెక్టర్ వైశాలి మక్కువ తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం సందర్శించారు. ఆమె కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కారం చూపాలని అన్నారు. రీ సర్వే పై సర్వేయర్ అసిస్టెంట్లకు పలు సలహాలు సూచనలు అందించారు. అనంతరం ఆమె ఎఫ్ పీ దుకాణాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. తహసీల్దార్ భరత్ కుమార్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## 120 లీటర్ల నాటుసారాతో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ : ఎక్సైజ్ సి.ఐ శ్రీనివాసరావు

కురుపాం, అక్టోబర్14 ప్రభాతవార్త



120 లీటర్ల నాటు సారాయితో ఇద్దరు వ్యక్తులు అరెస్టు రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం నవోదయం 2.0 కార్యక్రమంలో అమలులో భాగంగా కురుపాం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో జియ్యమవలస మండలంలో తాళ్ళుడుమ్మా, అల్లువాడ గ్రామ పరిధిలలో నాటు సారా అమ్మకాలు నిరోధించే ఉద్దేశ్యం దాడులు నిర్వహించగా 120 లీటర్లు నాటు సారాయిను వారి ద్విచక్ర వాహనాలతో రవాణా చేస్తుండగా చినమేరంగి గ్రామానికి చెందిన వెలగాడ చందు, బొమ్మాళి నవీన్ ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అలాగే అతడికి నాటు సారా సప్లయ్ చేసిన వారి కోసం తదుపరి విచారణ చేసి వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని అరెస్టు చేసిన వీరిద్దరిని జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల ఉత్సవ విగ్రహావిష్కరణ పాల్గొన్నఎమ్మెల్యే కోళ్ల దంపతులు

లక్కవరపుకోట, అక్టోబర్ 14, ప్రభాతవార్త



మండలంలోని రంగా రాయపురం గ్రామంలో గల పురాతన రామాలయంను పునరుద్దరణ చేయడంతో పాటు నూతన ఉత్సవ విగ్రహా ఆవిష్కరణ శ్రీ చిదంబర స్వామి ఆలయ శిఖర యంత్ర పూర్ణ ఖలస స్థాపన కార్యక్రమం సోమవారం నుంచి ఆలయ కమిటీ చైర్మన్ మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు దంపతులు ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభం అయ్యింది సోమవారం పలు పూజా కార్యక్రమాలు జరగగా మంగళవారం క్షీరాది వాసం జలాది వాసం ధ్యానాది వాసం సకల దేవత మండపారాధన అగ్ని ప్రతిష్ఠ తదితర పూజాది కార్యక్రమం నిర్వహించడం ఈ పూజలలో ఎస్.కోట నియోజకవర్గం ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులు పాల్గొన్నారు శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహా ఆవిష్కరణ చేసి వేద పండితుల ఆశీర్వాదములు అందుకున్నారు సర్పంచ్ కరెడ్ల రామలక్ష్మి శ్రీనివాస్ దంపతులు గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## వైద్య కళాశాలలు కాపాడుకునేందుకు కోటి సంతకాలు సేకరణ ఉద్యమం లా చేపట్టాలి శాసన మండలి విపక్ష నేత బొత్స

గరివిడి అక్టోబర్,14 ప్రభాత వార్త



ప్రభుత్వ వైద్య కళాశాలలు కాపాడుకునేందుకు కోటి సంతకాలు కార్యక్రమం ఒక ఉద్యమం లా చేపట్టాలని శాసన మండలి విపక్ష నేత,మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ వైకాపా శ్రేణులకు, కార్యకర్తలు కి పిలుపునిచ్చారు. గరివిడిలో గల బొత్స సత్యనారాయణ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన వైకాపా చీపురుపల్లి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాబోయే తరాల పేద విద్యార్థులకు వైద్య విద్య నందివ్వకుండా కూటమి సర్కారు చేస్తున్న కుటిల యత్నాలపై పార్టీ రహితంగా సమర శంఖారావం పూరించాలని ఆయన కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, గరివిడి మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు, నియోజకవర్గ వైకాపా నాయకులు ఇప్పి6అనంత్,వలిరెడ్డి శ్రీనివాసులు నాయుడు, కోట్ల విశ్వేశ్వరరావు, తాడ్డి వేణుగోపాల్ నాయుడు, మీసాల వరహాల నాయుడు, సిరువూరి వెంకట రమణ రాజు, వాకాడ శ్రీను, స్థానిక నాయకులు పాల్గొన్నారు. పెక్కుసంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు.

## సాలూరు ఏఎంసీలో రైతులతో ముఖాముఖీ : జిల్లా కలక్టర్

సాలూరు అక్టోబర్ 14 ప్రభాతవార్త



రైతులయెక్క పొలాలు ఎక్కడ ఖాళీగా ఉండకూడదని గట్లుతో సహా ప్రతిఇంచు భూమిని పంటతో కప్పి ఉంచే విధంగా ప్రణాళికలు చేయాలని అలాగే వివిధ పంటలు నూతన విధానాలు అంతర్పం టలతో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలని జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేసారు. సాలూరు పర్యటనలో భాగంగా మార్కెట్ కమిటీ యార్డ్‌లో నిర్వ హించిన రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి మన్మధ రావు, ఏడీఏ సత్యవతి ఏఓ శిరీషా పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు ఎక్సైజ్ శాఖ అడిషనల్ ఎస్‌పి

లక్కవరపుకోట, అక్టోబర్ 14ప్రభాతవార్త



జిల్లాలో మద్యాన్ని బెల్ట్ షాపుల ద్వారా అమ్మకాలు చేయకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ జిల్లా అడిషనల్ ఎస్ ఏ ఎస్ దొర తెలిపారు మంగళవారం ఎల్ కోట పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ బెల్ట్ షాపులు నియంత్రణకు కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామని ప్రతిరోజు ఏదో ఒకచోట బెల్ట్ షాప్ నిర్వహిపై కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. ఎన్నిసార్లు కేసులు నమోదు చేసిన ఎక్కడో ఒకచోట బెల్ట్ షాప్ అనేది కొత్తగా నిర్వహించడం జరుగుతుందని అయినా వీటి నియంత్రణకు తమవంతు కృషి చేస్తున్నామని తెలిపారు ఒకటి కంటే ఎక్కువ సార్లు పట్టుబడితే వారిపై మద్యం దుకాణాల లైసెన్సు రద్దు చేయబడుతుందని హెచ్చరించారు.

## విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు

మెరకముడిదాం, అక్టోబర్ 14ప్రభాతవార్త

డిఎస్సీ- 2025 నియామకాల్లో మండలంలో 36 మంది ఉపాధ్యాయులు విధుల్లో చేరినట్లు మండల విద్యాశాఖ అధికారులు ఎం చంద్రశేఖర్ మరియు టి.ధర్మశ్రీ వెల్లడించారు. ఫిజికల్ సైన్స్ 6 పోస్టులు, సోషల్ స్టడీస్ 8 పోస్టులు, గణితం 2, ఇంగ్లీష్ 3, బయాలజీ 4, హిందీ 5, తెలుగు 1, పిడి 3, సెకండరీ గ్రేడ్ టీచర్స్ 4 పోస్టులు చొప్పున మంజూరైనట్లు వారు తెలిపారు. కొత్తగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాల్సిందిగా కోరారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారులతో పాటు, మండలంలో ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## వరిలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలి : పిడి శ్రీనివాసరావు

గుర్ల, అక్టోబర్ 14, ప్రభాతవార్త



వరి,మొక్కజొన్న సాగులో సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించినట్లయితే ఆశించిన దిగుబడులు వస్తాయని విజయనగరం ఏటీఎంఎ పిడి ఆర్. శ్రీని వాసరావు రైతులకు తెలిపారు. మంగళవారం గరిక వలస గ్రామంలో మంగళవారం ఆత్మ సౌజన్యంతో రైతులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ప్రస్తుతం వరి పిలకల దశ నుండి చీర పొట్ట దశలో ఉందని తెలిపారు.ఈ దశలోనే తెగుళ్లు వస్తాయని వాటిని సరైన పద్ధతిలో నివారించుకోవాలని సూచించారు. ఏ డిఏ కోటేశ్వరరావు పలు వ్యవసాయ పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నిర్మల, గుర్ల ఇన్చార్జ్ వ్యవసాయ అధికారి నాగరాజు, గ్రామ సర్పంచ్ బెల్లాన సన్యాసమ్మ తదితరు వ్యవసాయ అధికారులు, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## విశాఖకు గూగుల్ కంపెనీ రావడం పట్ల టిడిపి శ్రేణుల సంబరాలు

నెల్లిమర్ల, అక్టోబర్ 14, ప్రభాతవార్త

విశాఖపట్నంకి గూగుల్ సాఫ్ట్వేర్ కంపెనీ రావడం పట్ల నెల్లిమర్లలో మంగళవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు చేసాయి. ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో ఈ సంబరాలు జరిగాయి. బంగారు రాజు మాట్లాడుతూ విశాఖకు ప్రతిష్టాత్మకమైన గూగుల్ కంపెనీ రావడం శుభపరిణామం అని అన్నారు. గూగుల్ కంపెనీను తీసుకురావడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషించారని అన్నారు. విశాఖ నార్త్ నియోజకవర్గ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, పార్లమెంట్ అధికార ప్రతినిధి గేదెల రాజారావు, టిడిపి నగర పంచాయతీ కమిటీ అధ్యక్షుడు లెంక అప్పలనాయుడు ,క్లస్టర్ ఇంచార్జ్ అట్టాడ శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్, రాష్ట్ర ఎస్.సి సెల్ అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, కౌన్సిలర్ కింతాడ కళావతి, పార్టీ నాయకులు కాళ్ల రాజశేఖర్త,రెడ్డి వేణు, వానపల్లి వీరభద్రరావు, తాడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## రాజాం మున్సిపాలిటీలో కుక్కల బెడదకు చర్యలు ఎక్కడ!



రాజాం, అక్టోబర్ 14 ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ రహదారులపై అలాగే పలు వీధుల్లో కుక్కలు స్వైర విహారం చేస్తూ స్థానికులకు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఒంటరిగా వెళ్లే వారిపై, అలాగే చిన్నపిల్లలు, వృద్ధులపై మూకుమ్మడిగా దాడికి పాల్పడుతున్నాయి. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి మున్సిపాలిటీలో కుక్కల బెడదను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## 12 కిలోమీటర్ల మేర అవెన్యూ ప్లాంటేషన్



సీతంపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

పర్యావరణాన్ని పరిరక్షించడానికి నేల కోతను దుమ్ము కాలుష్యాన్ని తగ్గించి, గాలి నిరోధకంగా పనిచేస్తూ నీడను అందిస్తుందనే ఉద్దేశంతో 12 కిలోమీటర్ల మేర అవెన్యూ ప్లాంటేషన్ పథకం క్రింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పవర్ స్వప్నల్ జగన్నాథ్ ఆదేశాల మేరకు పాలకొండ, సీతంపేట ప్రధాన రహదారి ఇరువైపులా ఆడలి వ్యూ పాయింట్‌కు వెళ్లే మార్గం ఇరువైపులా 12 కిలోమీటర్లు వరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉపాధి హామీ సిబ్బంది నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఆర్అండ్ బి శాఖ ప్రధాన రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు పెద్ద ఎత్తున పెరిగినప్పటికీ వాటిని తొలగించే కార్యక్రమం చేపట్టకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా రోడ్డుకి ఇరువైపులా పచ్చదనంతో పాటు నిర్వహణ ఉంటుందని ఉద్దేశంతో మొక్కల పెంపక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ విషయం ఎన్ఆర్ఈ జి ఎస్ ఏపీవో విద్యాసాగర్ వద్ద ప్రస్తావించగా కలెక్టర్ ఆదేశాల మేరకు అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టడం జరుగుతుందన్నారు.

## సుడిదోమను ప్రారంభ దశలోనే నివారించాలి



కోటబొమ్మాళి, అక్టోబర్ 14 ప్రభాతవార్త :

వరిసాగుకు సోకిన సుడిదోమను ప్రారంభ దశలోనే నివారణ చర్యలు పాటించి అంతం చేయాలని మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు రైతులకు సూచించారు. ఆయన మంగళవారం మండలం కురుడు సచివాలయం పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సుడిదోమ నివారణకు పొలంలో ఉన్న నీటిని పూర్తిగా తీసివేసి ఆరబెట్టి ఎసిఫేట్ 1.5 గ్రాముల మందును ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. ఉధృతి ఎక్కువగా ఉన్న వరి చేనుపైమెట్రోక్డెన్ మందును 0.6 గ్రాములు, లేదా డైనోఫ్యూరాన్ మందును 0.4 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి మొదులు తడిచేటట్టు సేచేయాలని రైతులకు సూచించారు. అలాగే చీడపీడల నివారణ చర్యలు గూర్చి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు రసాయన ఎరువులపైనే కాకుండా జీవన ఎరువులు వినియోగించాలని సూచించారు.వ్యవసాయశాఖ సిబ్బంది ప్రవీణ్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి వైసీపీ నాయకుల కుట్రతోనే రాజకీయం



ఇచ్ఛాపురం, అక్టోబర్ 14 ప్రభాతవార్త

తన రాజకీయ ఎదుగుదల చూసి ఓర్వలేక కొంత మంది కూటమి నాయకులు వైసీపీ నేతలతో చేతుల కలిపి తన కుటుంబ వ్యవహారాన్ని రాజకీయంగా వాడుకుంటున్నారని జనసేన నియోజకవర్గ నాయకులు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి రాజు అన్నారు. తనకు వరకట్నంపై ఆశ లేదని ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు కోటి రూపాయలు ఆఫర్ వచ్చినా తిరస్కరించానని, 10లక్షల కట్నం ఎందుకు ఆశ పడతానని అన్నారు. తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తాను జనసేన ఇన్‌చార్జ్‌గా ఎంతో మందికి ఆర్థిక సహాయం చేశానని, రోజుకు వెయ్యి రూపాయలు ఖర్చు పెట్టి రాజకీయం చేస్తున్నానని అన్నారు. తనను ఉద్దేశపూర్వకంగానే ఇంటి వద్దకు రప్పించేందుకు తన పిల్లలను బలవంతంగా తీసుకు వెళ్లడంతో వెళ్లానని, తాను దాడి చేసినప్పుడు వీడియో తీయడం చూస్తుంటే ఇందులో కుట్ర దాగి ఉందని అన్నారు. తన తల్లిదండ్రులను విడిచిపెట్టి ఇల్లరికంకు రమ్మంటున్నారని, 50 ఏళ్లు పెంచిన తల్లిదండ్రులను విడిచిపెట్టనని, అందుకే భార్యకు విడాకులు ఇచ్చానని అన్నారు. ఇప్పటికీ తన తండ్రి పాలు అమ్మి పోషిస్తున్నారని అన్నారు. తన రాజకీయ భవిష్యత్తు కోసం కుటుంబ తగాదాలను రాజకీయం చేసి వివాదాల్లోకి లాగుతున్నారని అన్నారు. తన తల్లి అన్న కుమారుడుపై దాడి చేసి గాయపరిచారని చెప్పారు. సమావేశంలో తల్లిదండ్రులు దాసరి ఆదిలక్ష్మి, దాసరి నారాయణరావు, దాసరి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బొరివంకలో కోటి సంతకాల సేకరణ



కవిటి, అక్టోబర్ 14 (ప్రభాతవార్త)

మండలం బొరివంక పంచాయితీలో శాసనసభ్యులు పిరియా సాయిరాజ్ నేతృత్వంలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీని ప్రైవేటీకరించడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నందుకు నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టారు. గ్రామ ప్రజలకు కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించి, సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామ కమిటీలు మరియు అనుబంధ కమిటీల నియామకాలపై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో పూడి నీలాచలం, శ్రీరాంప్రసాద్, దుద్ది సతీష్, దుద్ది ధర్మారావు, బెందాళం సీతారామూర్తి, బర్రెల వైకుంఠమూర్తి, వెంకటేష్, ఎల్.కింగ్, ఎరుకునాయుడు, మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

## పీఏం మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కు పాలాభిషేకం



రణస్థలం, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

రణస్థలం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించినందుకు గాను పీఏం మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు చేతుల మీదుగా పాలాభిషేకం చేశారు. అనంతరం డిప్యూటీ ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు క్లస్టర్ విధానం రద్దు చేసి, గ్రామ పంచాయతీలకు ప్రత్యేక గుర్తింపునిస్తూ ఏర్పాటు చేసినందుకు, అలాగే పంచాయతీ కార్యదర్శుల పేరును పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్లుగా పేరు మార్పినందుకు గాను పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## చాపరలో కోటిసంతకాల సేకరణ కార్యక్రమం



మెళియాపుట్టి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలసేకరణ కార్యక్రమానికి జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని, దీనిపై ప్రతీ వైఎస్సార్సీపీ కార్యకర్త నడుం బిగించాలని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మంగళవారం చాపరలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మాట తప్పారు. జగన్మోహన్‌రెడ్డి హయాంలో రూ.25 లక్షలతో ఉచిత వైద్యసేవలు అందించదాన్నారు. ప్రజలు అన్ని సేవలు దూరమయ్యాయన్నారు. గ్రామాల్లో కోటి సంతకాల సేకరణలో కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మండల కన్వీనర్ పోలాకి జయమునిరావు, సీనియర్ నాయకులు ఉర్లాన బాలరాజు, బైపోతు ఉదయకుమార్, భాస్కర దాస్, అలికాన మాధవరావు, లింగాల సంజీవరావు, కరణం శిలభూషణరావు, పాల్గొన్నారు.

## 'సజ్జల'ను కలిసిన వైసిపి నేతలు



పాలకొండ, అక్టోబర్ 14 ప్రభాతవార్త

తాడేపల్లి వైఎస్సార్సీపీ కేంద్ర పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. 17వ వార్డు కౌన్సిలర్, ఉద్యోగుల పెన్షనర్ల విభాగ వైసిపి నియోజకవర్గ అధ్యక్షులు దుప్పాడ పాపినాయుడు, వైఎస్సార్సీపీ ఉద్యోగుల పెన్షనర్ల విభాగం జిల్లా అధ్యక్షులు లిల్లి పుష్పనాథం ఉన్నారు. పాలకొండ రాజకీయ పరిస్థితులపై కొద్దిసేపు మాట్లాడారు. పార్టీ బలోపేతానికి మరింత కష్టపడి పని చేయాలని సజ్జల సూచించారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం



ఆముదాలవలస, అక్టోబర్ 14, ప్రభాతవార్త

సైబర్ మోసాల పట్ల బ్యాంక్ ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌బిఐ కౌన్సిలర్ చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను) అన్నారు. సరుబుజ్జిలి మండలంలోని బురిడివలస గ్రామంలో యూనియన్ బ్యాంకు సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ సైబర్ మోసాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేయాలని సూచించారు. అటల్ పెన్షన్ యోజన పథకం 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలు ఉన్న వ్యక్తులు కొంత నగదును బ్యాంకులో దాచుకున్నట్లయితే వృద్ధాప్యంలో బ్యాంకు ద్వారా 60 సంవత్సరాలు పైబడిన వ్యక్తులకు పెన్షన్ రూ.1000 నుండి 5000 వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇన్సూరెన్స్ల కోసం బ్యాంక్ ఇంటిగ్రేడ్ అంబుడ్స్ మాన్ టోల్ ఫ్రీ నెంబర్ 14448 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఏటీఎం కార్డ్స్ వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. బ్యాంకు వద్ద ఇబ్బందులు పడకుండా సులువుగా నగదును ఏటీఎం ద్వారా డ్రా చేసుకోవచ్చునని తెలియజేశారు. ఏటీఎం నుంచి నగదు విత్ డ్రా చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని ఖాతాదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గోవిందరాజులు, సి సి డి కనకమహాలక్ష్మి, సి ఎఫ్ భవాని,బొడ్డేపల్లి చంద్రశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హెవీ డ్రైవింగ్ లైసెన్స్‌కు 32 మంది దరఖాస్తు



శ్రీకాకుళం, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

హెవీ డ్రైవింగ్ లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు అభ్యర్థులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన హెవీ డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెవీ లైసెన్సులతో యువత డ్రైవింగ్‌లో ఉపాధి పొందవచ్చన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా హెవీ లైసెన్సు పొందుటకు లైట్ మోటారు వెహికిల్ లైసెన్సు ఉన్న ఎస్సీ అభ్యర్థులు నుండి గత నెలలో ధరఖాస్తులు కోరగా 32 దరఖాస్తులు స్వీకరించారు. 32 మంది అభ్యర్థులు కలెక్టరేట్‌కు చేరుకొని వారి సర్టిఫికేట్లు, లైట్ మోటారు వెహికల్ లెసెన్స్‌లు పరిశీలించారు. అనంతరం ఎచ్చెర్లలోని ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ పి.వి.గంగాధర్ అభ్యర్థులకు ఉన్న డ్రైవింగ్‌లో వారి నైపుణ్యాన్ని పరిశీలించారు. సర్టిఫికేట్ల పరిశీలనలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావుతో పాటు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఆర్.గడ్డెమ్మ, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ పి.వి.గంగాధర్, ఆర్టీసీ డిపో-1 డిఎం అమర సింహులు, ఆర్టీసీ పిఆర్ఓ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## 29 కిలోల గంజాయితో ఇద్దరు కర్ణాటక వాసులు అరెస్ట్



ఇచ్ఛాపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త

స్థానిక రైల్వేస్టేషన్ వద్ద 29.150 కిలోల గంజాయి తరలిస్తున్న కర్ణాటకకు చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు చెప్పారు. బళ్లారికి చెందిన అంబరీష్, ఆర్.వెంకటసాయిలను అరెస్ట్ చేసినట్లు చెప్పారు.అంబరీష్ ఆర్థిక ఇబ్బందులు దృష్ట్యా గంజాయి వ్యాపారం చేసే తమ్ముడు రాముకు చెప్పగా ఒరిస్సా రాష్ట్రం పుస్తపూర్ వెళ్లి కనుచరణ్ పండా వద్ద గంజాయి తీసుకు వస్తే ట్రిప్పునకు 10వేల రూపాయలు చొప్పున చెల్లించేందుకు అంగీకారం కుదుర్చుకుని వెంకటసాయితో కలిసి గంజాయి కొని రెండు లగేజీ బ్యాగులు, సూట్ కేస్‌లలో సర్ది ట్రైన్ ఎక్కేందుకు సిద్ధంగా ఉండగా టౌన్ ఇన్‌చార్జ్ ఎస్సై టి.రవివర్మ నిందితులను అరెస్ట్ చేసి గంజాయి సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

## విశాఖలో గూగుల్ ఏఐ హబ్‌తో యువతకి ఉద్యోగ అవకాశాలు



ఆముదాలవలస, అక్టోబర్ 14 (ప్రభాతవార్త)

విశాఖలో గూగుల్ ఏఐ హబ్‌తో యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మంగళవారం రాత్రి కాలేజీ రోడ్‌లో టపాకాయలు కాల్చి సంతోషం వ్యక్తం పరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నిరంతర కృషితో ఏపీలో రూపురేఖలు మారబోతున్నాయని అన్నారు. ఏపీ భవిష్యత్తు ను మలుపు తిప్పే అతి పెద్ద ప్రాజెక్టుకు మంగళవారం అవగాహన ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఏపీ చరిత్రలో మైలురాయిగా నిలవబోతుందని అన్నారు. భారత్ ఏఐ శక్తిలో భాగంగా ఏపీలో విశాఖపట్నం దేశంలోనే తొలి కృత్రిమ మేదస్సు కేంద్రాన్ని శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ ఏఐ హబ్‌తో రాష్ట్రానికి ఆదాయంతో పాటు యువతకు ఒక లక్ష 88 వేల ఉద్యోగా అవకాశాలు కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ పేడాడ రామ్మోహనరావు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మా మాధవి, మొదలవలస రమేష్, కూన ఆంజనేయులు, తమ్మినేని శ్రీనివాసరావు, పాతిన రమణ, పివికే రాజు, అన్నేపు భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి




వీరఘట్టం, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని ఎంపీడీవో బి.వెంకటరమణ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్, వెలుగు కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన వాలంటీర్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో గల నిరక్షరాస్యులైన వయోజనులందరి అక్షరాస్యతను పెంపొందించి రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యతను సాధించడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి పదిమంది అభ్యాసకులకు ఒక వాలంటీర్ టీచర్‌ను ఎంపిక చేసి వారి ద్వారా ఆ అభ్యాసకులకు 100 గంటలపాటు చదువు చెప్పడం ద్వారా అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన వివరించారు. ప్రభుత్వ ఉద్దేశాన్ని ఎవరు నిర్లక్ష్యం చేయకుండా శతశాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మండలంలోని 200 మంది వాలంటీర్ శిక్షణ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి.సత్యంనాయుడు, ఏపీఎం కె.రాము తదితరులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళి రోడ్డు సొగసు చూడతరమా.

### -రహదారి పొడవునా గుంతలే దర్శనం



సంతబొమ్మాళి, అక్టోబర్ 14 ప్రభాతవార్త

సంతబొమ్మాళి పాలేశ్వరస్వామి ఆలయం నుంచి సవరపేట అడ్డురోడ్డు వరకు సుమారు 2 కోలోమీటర్ల పొడవునా గుంతలు ఏర్పడి అధ్వాన్నంగా మారింది. చినుకు పడితే చాలు రోడ్డు చెరువును తలపిస్తుంది. సంతబొమ్మాళి గ్రామ సచివాలయం నుంచి లక్ష్మీపురం అడ్డు రోడ్డు వరకు పాదచారులు కూడా నడవలేని దుస్థితిలో రహదారి మారింది. నిత్యం పోర్టు కోసం గ్రావెల్ పదులు సంఖ్యలో భారీ టిప్పర్లు ఈ రహదారి వెంబడి తిరగడం వల్ల రోడ్డు ఆనవాళ్లు లేకుండా పెద్ద పెద్ద గుంతలు పడి వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. గత పాలకులు నిర్లక్ష్య పోర్టు కోసం తిరిగే భారీ వాహనాలు వల్ల సంతబొమ్మాళి రహదారి పూర్తిగా ధ్వంసమైందని చెప్పాలి. అడుగుకో గుంట పడిందంటే ఈ రోడ్డు పరిస్థితి ఎంత దారుణంగా తయారైందో అర్థం చేసుకోవచ్చు. ఇక వాహదారులు పరిస్థితి అయితే నిత్యం పీట్లు చేయక తప్పడం లేదు. పాలేశ్వర స్వామి ఆలయం నుంచి సంతబొమ్మాళి వరకు ఈ రోడ్డు పరిస్థితి మరి దారుణంగా మారింది. గోదావరి పోలమ్మ తల్లి ఆలయం వద్ద, పోలీస్ స్టేషన్ ముందు, చిన్న కానాల వరకు రోడ్డు పూర్తి స్థాయిలో బాగుచేయడం దేవుడెరుగు కనీసం గుంతలు అయినా పుడ్చాండని స్థానికులు కోరుతున్నారు.ఇటీవల సంతబొమ్మాళి. కోటబొమ్మాళి రహదారికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చేనాయుడు 2.5కోట్లు మంజూరు చేయించారు. ఈ మేరకు కోటబొమ్మాళి నుంచి లక్ష్మీపురం అడ్డు రోడ్డు వరకు పక్కా రహదారి నిర్మాణం జరిగింది. ఇక అక్కడ నుంచి సంతబొమ్మాళి పాలేశరస్వామి ఆలయం వరకు ఇంకా రోడ్డు పనులు ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి రోడ్డుపై ఏర్పడిన పెద్ద పెద్ద గోతులు కప్పి వాహన చోదకులకు, పాదచారులకు ఇబ్బంది లేకుండా చూడాలని సంతబొమ్మాళి గ్రామస్తులు, ఆటో, ద్విచక్ర వాహన దారులు కోరుతున్నారు.

## ఇద్దివానిపాలెంలో జంగిల్ క్లియరెన్స్ పనులు

### -ఎమ్మెల్యే చొరవతో సమస్యకు పరిష్కారం



కవిటి, అక్టోబర్ 14 (ప్రభాతవార్త)

మండలం ఇద్దివానిపాలెం గ్రామం నుండి కొత్త ఎన్టీఆర్ కాలనీ వరకు ఉన్న రహదారి పక్కన పెరిగిన జంగిల్ కారణంగా స్కూల్ బస్సులు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను గ్రామ ప్రజలు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌కి తెలియజేయగా, ఆయన తక్షణమే స్పందించి సంబంధిత అధికారుల ద్వారా జంగిల్ క్లియర్ చేయించారు. అలాగే, ఎన్టీఆర్ కాలనీకి వెళ్లే రహదారిలో ఏర్పడిన గుంతలను పూడ్చి త్రోవ మరమ్మతులు చేయించారు. దీంతో గ్రామ ప్రజలు, విద్యార్థులు సౌకర్యంగా ప్రయాణించ గలుగుతున్నారు. ఈ విషయంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కూటమి నాయకులు వారధి పురుషోత్తం, సొసైటీ అధ్యక్షుడు ఉప్పాడ రామారావు, త్రినాథ్, పున్నాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శపాఠశాల ఉపాధ్యాయిన్ని అభినందించిన ఎమ్మెల్యే



రణస్థలం, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

స్థానిక ఎన్ఈఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ పాఠశాలలో మంగళవారం జీఎస్టీ 2.0పై జరిగిన సెమినార్‌లో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుడితి ఈశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జీఎస్టీ 2.0 వల్ల వచ్చిన నూతన సంస్కరణలను గురించి వివరించారు. అదే విధంగా డి.సి.టి.ఓ కింజరాపు వెంకట రమణ మాట్లా డుతూ జీఎస్టీ 2.లో వచ్చిన నూతన సంస్కరణలు ఆర్థిక వ్యవస్థకు ఏవిధంగా దోహదపడుతుందో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ఎకనామిక్స్ ఉపాధ్యాయిని పద్మజ మాట్లాడుతూ సామాన్యులకు, వ్యాపారస్తులకు వినియోగదారులకు అందరికి ఏవిధంగా లాభదా యకమో తెలిపినందుకు ఆమెను ప్రశంసిస్తూ ఎమ్మెల్యే దుశ్శాలువ కప్పి సన్మానించారు. పద్మజను సత్కారం చేసినందుకు ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ పి.శ్రీధర్, ఉపాధ్యాయులు అభినందించారు.

## శ్రీముఖలింగం మెగా కంటి వైద్య శిబిరం

జలుమూరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

మండలంలోని శ్రీముఖలింగంలోని గిరిధర్ ఫిల్లింగ్ స్టేషన్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు బొంగు దొరబాబు ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వారిచే ఉచిత మెగా కంటి వైద్య శిబిరం గురువారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు క్యాంప్ కోఆర్డినేటర్ సిహెచ్ అశ్విని కుమార్ పేర్కొన్నారు. ఈ శిబిరంలో అన్ని కంటి వ్యాధులకు ఉచితంగా కంటి పరీక్షలు జరిపి, అవసరమైతే వారికి ఉచితంగా వైద్య సేవ పథకము ద్వారా ఆపరేషన్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## సకాలంలో వైద్యం అందక వృద్ధురాలు మృతి

### ఏ వైద్యులు సమ్మెలో, సమయపాలన పాటించని స్టాఫ్ నర్స్




సంతబొమ్మాళి, అక్టోబర్ 14, ప్రభాత వార్త

నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సాయంత్రం దుర్గాసి సావిత్రి (63) అనే వృద్ధురాలు అస్వస్థతకు గురై మృతి చెందింది. వివరాల్లోకి వెళితే పాత లింగూడు గ్రామానికి చెందిన సావిత్రి నౌపడ గ్రామానికి చెందిన బంధువుల ఇంట్లో ఆదివారం జరిగే కార్యక్రమానికి వచ్చింది. మంగళవారం వంటిలో నీరసంగా ఉందని నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్యం చేయించుకుంది. డాక్టర్లు సమ్మెలో ఉండటం వలన సిబ్బంది ఆమెకు టాబ్లెట్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇచ్చారని బంధువులు తెలిపారు. ఇంటికి వచ్చిన ఆమె స్పృహ కోల్పోయింది. స్పృహ కోల్పోయిన ఆమెను బంధువులు వెంటనే ఆస్పత్రుకి తీసుకు వచ్చారు. అక్కడ ఉన్న సిబ్బంది తక్షణమే వైద్యం అందించి సిపిఆర్ చేసి, సమ్మెలో ఉన్న వైద్యాధికారిణుల ఆధ్వర్యంలో, అలాగే ఆసుపత్రికి నియమించిన ప్రత్యేక విద్యాధికారిణి సలహాలతో వైద్యం అందించినప్పటికీ ఆమె ప్రాణాలు దక్కలేదు. సమ్మెలో ఉన్న వైద్యాధికారులు ఆధ్వర్యంలో వైద్య చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం టెక్కలి తీసుకెళ్లేందుకు 108 మనం కోసం వేచి చూసేలో ఆమె మరణించింది. ఆమెకు సరైన సమయానికి నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది స్పందించి తక్షణమే వైద్యం అందించిన సావిత్రమ్మ మృతి చెందిందని కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. సమ్మెలో ఉన్న మానవత దృక్పథంతో తక్షణమే స్పందించిన వైద్యాధికారిణులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## సమయం పాలన పాటించని స్టాఫ్ నర్స్

నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్టాఫ్ నర్స్ ల కొరత ఉంది. అయితే ఉన్న ఇద్దరు స్టాఫ్ నర్స్ లను ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఒకరిని, సాయంత్రం 6 గంటల నుంచి మరొకటి రోజు ఉదయం 8 గంటల వరకు ఒకరిని విధులు నిర్వహించాలని వైద్యాధికారులు డ్యూటీ చార్ట్ నియమించినట్లు తెలుస్తోంది. అయితే ఆరు గంటలకు రావాల్సిన స్టాఫ్ నర్స్ సుమారుగా గంట ఆలస్యంగా రావడం విశేషం. ఏదేమైనా జిల్లా వైద్యాధికారులు సిబ్బంది సమయపాలన పాటించాలని, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆసుపత్రిలో సిబ్బంది సమయపాలన పాటించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు స్టాఫ్ నర్సుల కొరత లేకుండా చూడాలని సిబ్బంది సమయపాలన పాటించేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు..

## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి



సంతకవిటి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

మండలంలోని బెల్లాని గ్రామానికి చెందిన కరణం సంతోష్ సోమవారం గడ్డి మందు తాగి మృతి చెందారు. ఏఎస్సై వాసుదేవరావు తెలిపిన వివరాలు ప్రకారం సంతోష్ చెల్లికి పెళ్లి సంబంధం ఖాయం అయింది. అదే గ్రామంలోనే వేరే అబ్బాయితో ఖాయమైంది. ఆ పెళ్ళికొడుకు సంతోష్‌కి నచ్చలేదు. సంబంధం వద్దని తల్లిదండ్రులకు చెప్పడం జరిగింది. వాళ్లు వినకపోవడంతో మనస్థాపానికి గురై సోమవారం గడ్డి మందు తాగి ఇంటికొచ్చి స్పృహ తప్పి పడిపోవడంతో శ్రీకాకుళం రిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. సోమవారం రాత్రి సంతోష్ మృతి చెందారు. తండ్రి నారాయణరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

## కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ



కోటబొమ్మాళి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేసానుసారం మండలం చిన్నసాన, జీయన్నపేట, తర్లిపేట, చీపుర్లపాడు పంచాయతీలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం యొక్క పోస్టర్ ఆవిష్కరణ చేసిన అనంతరం చిన్న బమ్మిడి, పెద్ద బమ్మిడి, ఎత్తురాళ్లపాడు గ్రామాల్లో టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు హేమసుందర్ రాజు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రామారావు, జెడ్పీటీసీ వెంకటరావు, నందిగాం ఎంపీపీ శ్రీరామ్మూర్తి, స్థానిక సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు అప్పలస్వామి, ఎంపీటీసీ బొడ్డు అప్పన్న, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు వినోద్, పేడాడ వెంకటరావు, బాగాది దివాకర్, జనార్ధన్ రెడ్డి, వైస్ ఎంపీపీ దుక్క రోజారామక్రిష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కాళ్ళ సంజీవ్, గొద్దు చిరంజీవి, పొన్నాడ మోహన్, కార్యకర్తలు, మహిళలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి కృషి చేయండి



ఆమదాలవలస, అక్టోబర్ 14 (ప్రభాతవార్త)

జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. జనసేన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొను టకు వచ్చిన జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ మరియు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను ఆముదాలవలస జనసేన మండల నాయకులు వీరగొట్టపు బాలమురళి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. బాలమురళి మండలంలో ఉన్న సమస్యలను మంత్రి మనోహర్‌కు వివరించారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు

బూర్జ, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలో జరుగు సంతకాల సేకరణకు కార్య కర్తలు ఉత్సాహంగా పాల్గొనాలని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షులు ఖండాపు గోవిందరావు కోరారు. రాష్ట్ర గవర్నర్‌కు కోటి సంతకాలు సమర్పించేందుకు మండలంలో జరుగు కార్యక్రమంకు ఆముదాలవలస వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ పాల్గొంటున్న రచ్చ బండ, సంతకాలు సేకరణ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలనువిజయవంతం చేయాలని కోరారు.

## రెవెన్యూ, ఆరోగ్య సేవల్లో వేగం పెంచాలి -కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్




శ్రీకాకుళం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

ప్రభుత్వ సేవలను ప్రజల గుమ్మం దాకా చేరవేయడమే తమ ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవల్లో నాణ్యత, వేగం పెంపుతో ప్రజలలో సానుకూల అభిప్రాయం నెలకొల్పాలని ఆయన సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్, ఎస్‌డీసీ, కేఆర్ఆర్‌సీ, పీజీఆర్ఎస్ వంటి రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులు, కోర్టు కేసులు నిర్దేశిత గడువులోగా పరిష్కరించాల న్నారు. తహశీల్దార్లు, ఎంపీడీవోలు ఈ అంశంపై ప్రాధాన్యతనివ్వాలని ఆదేశించారు. ఈనెల 18వ తేదీలోగా ఈ పంట వివరాల నమోదు ప్రక్రియ నూరు శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలో సీజనల్ వ్యాధుల నివారణకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నగరంలో ప్రధాన రోడ్లపై పశువుల సంచారాన్ని నిరోధించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే వాటి యజమానులపై కేసులు పెట్టాలని సూచించారు. పాఠశాలలు, వసతి గృహాల్లో నీటి నాణ్యత పరీక్షలు గురించి అడిగారు. ఆరోగ్య రంగంపై మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలని, డయాగ్నోస్టిక్ సేవలు, మందుల పంపిణీ అంతరాయం లేకుండా కొనసాగాలన్నారు. అలాగే, సామాజిక సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం పెంచాలని, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ బాధితుల పరిహారం చెల్లింపులు ఆలస్యం కాకుండా వెంటనే మంజూరు చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమానికి సంబంధించిన డాక్యుమెంటేషన్‌ను మొబైల్ యాప్ ద్వారా పకడ్బందీగా పూర్తి చేయాలని వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, ఇతర జిల్లా స్థాయి అధికారులు, ఆర్డీవోలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జిఎస్టీ తగ్గుదలపై వినియోగదారుల అవగాహన



కవిటి, అక్టోబర్ 14 (ప్రభాతవార్త)

జిఎస్టీ తగ్గుదల నేపథ్యంలో గ్రామాల వ్యాప్తంగా వినియోగదారులకు అవగాహన కల్పించడంలో ఎంపీడీవో త్రినాధ్ ముందడుగు వేస్తున్నారు. కవిటి పరిసర ప్రాంతాల్లోని మెడికల్ షాపులు, సిమెంట్ దుకాణాలు, బట్టల షాపులు వంటి వ్యాపార సంస్థల యాజమాన్యానికి ప్రభుత్వం నిర్ణయించిన తగ్గిన రేట్లకు అనుగుణంగా సరుకులు విక్రయించాలంటూ సూచించారు. అలాగే వినియోగదారులు కూడా ఈ రేట్ల గురించి తెలుసుకొని లాభపడాలని ఎంపీడీవో త్రినాథ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్ రెడ్డి, జీవన్ తదితరులు పాల్గొన్నారు.